Estd 1938

ఆంధ్రప్రభ

www.prabhanews.com

Journalism first!

ముహూర్తం

శ్రీ విళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంతఋతువు, చైత్ర మాసం, తిథి: శుద్ధ షష్ఠి మ. 12.13 వరకు, అనంతరం సప్తమి; నక్షత్రం: రోహిణి సా. 5.09 వరకు, అనంతరం మృగశిర; అమృతకాలం: మ. 2.00 నుండి 3.30 వరకు; వర్జ్యం: ఉ. 9.35 నుండి 11.07 వరకు; దుర్ముహూర్తం: ఉ.8.24 నుండి 9.12 వరకు, తదుపరి మ. 12.24 నుండి 1.12 వరకు; రాహుకాలం: ఉ. 10.30 నుండి 12.00 వరకు; యమగండం: మ. 3.00 నుండి 4.30 వరకు;

సంపుటి:56 • సంచిక: 341 • శుక్రవారం 23 మార్చి 2018 • హైదరాబాద్ • పేజీలు:12+4 • వెల: 5.00• Published from:Hyderabad | Vijayawada | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Kurnool | Suryapet | Anantapur | Nellore | Nizamabad



తప్పు జరిగింది మన్నించండి

- యూజర్ల డేటా భద్రత మా బాధ్యత
- భారత్‌లో ఎన్నికల్లోపే జాగ్రత్తలు తీసుకుంటాం: జుకర్‌బర్గ్

శాన్‌ఫ్రాన్సిస్కో: ఫేస్‌బుక్ సిఇఒ మార్క్ జుకెర్‌బర్గ్ ఐదు రోజుల మౌనవ్రతం వీడారు. అతిపెద్ద విశ్వాసఘాతుకానికి మన్నింపు కోరారు. తప్పిదాలను అంగీకరించారు. ట్రంప్‌తో సంబంధం ఉన్న డేటా మైనింగ్ కంపెనీ ప్రమేయంతో ఒక గోప్యత కుంభకోణం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో యూజర్ డేటా పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలను ప్రస్తావించారు. డేటా మైనింగ్ కంపెనీ కేంబ్రిడ్జి అనాలిటికా ప్రమేయమున్న కుంభకోణాన్ని ప్రస్తావిస్తూ జరిగిన దానికి నేను సారీ చెబుతున్నాను అని జుకెర్‌బర్గ్ తెలిపారు. ఫేస్‌బుక్‌కు తన యూజర్స్ డేటా పరిరక్షించాల్సిన ఒక బాధ్యత ఉందని సిఎన్ఎన్‌కు బుధవారం ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆయన అన్నారు. అలా చేయడంలో విఫలమైన పక్షంలో ప్రజలకు సేవ చేసే అవకాశం మనకు ఉండదు అని జుకెర్‌బర్గ్ తెలిపారు. ఇంటర్వ్యూలో రెండు ప్రశ్నలకు

⇨ 2వ పేజీలో...

ఆ డేటా మా వద్ద లేదు



కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్

2 లో



డేటా చోరీపై మీదంతా కట్టుకథ

కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ

తాటి, ఈత చెట్లపై పన్ను రద్దు

- లైసెన్సుల గడువు ఐదేళ్ల నుంచి పదేళ్లకు పెంపు
- టిఎఫ్‌టి కార్మికులకు కూడా పింఛన్లు
- టిసిఎస్‌లోకి మార్పులకు అవకాశం
- 5 ఎకరాల్లో గౌడ భవన నిర్మాణానికి రూ. 5 కోట్లు
- సామాజిక విధ్వంసానికి అడ్డుకట్ట
- గీత వృత్తిదారులపై సీఎం కేసీఆర్ వరాల జల్లు

ఆంధ్రప్రభ, హైదరాబాద్: కుల వృత్తుల పునర్ వికాసానికి ప్రాధాన్యతనిస్తున్న తెలంగాణ ప్రభుత్వం వృత్తిదారుల అభ్యున్నతికి మరోసారి తన మానవీయ దృక్పధాన్ని చాటుకుంది. గ్రామీణ జీవిత, ఆర్థిక వ్యవస్థ పరిపుష్టికి కీలక నిర్ణయం తీసుకున్నది. కులాల వారీగా పలు పథకాలు, సంక్షేమ చర్యలకు శ్రీకారం చుడుతున్న సర్కార్ గురువారం శాసనసభలో గౌడ కులస్తుల సంక్షేమంపై కీలక నిర్ణయం వెలువరించింది. గీత వృత్తిదారుల కడుపు నింపేలా సీఎం కేసీఆర్ చల్లని వరాలను కురిపించారు. గీత వృత్తిదారులు సమస్యలపై ముఖ్యమంత్రి శాసనసభ సాక్షిగా కీలక ప్రకటన చేశారు. గురువారం శాసనసభ వేదికగా ఎన్నాళ్లుగానో గౌడ కులస్తులు ఆశతో ఎదురుచూస్తోన్న ఆకాంక్షలను సీఎం కేసీఆర్ నిజం చేశారు. కుల వృత్తిపై మాట్లాడిన ఆయన ఈత, తాటి చెట్లపై పన్నును ఎత్తివేశారు. చెట్లపై పన్నులు వేసే విధానాన్నే సమూలంగా రద్దు చేస్తున్నామని ఆయన స్వయంగా ప్రకటించారు. అంతే కాకుండా ఇప్పటివరకు గీత కార్మికులపై భారంగా ఉన్న చెట్లపన్ను బకాయిలను మాఫీ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. గౌడ కులస్తుల సామాజిక, ఆర్థిక, రాజకీయ వికాసం కోసం గౌడ భవనం నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఇందుకోసం 5 ఎకరాల భూమిని, రూ.5కోట్లను మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. కీలకమైన సొసైటీల రెన్యూవల్ గడువును ఐదేళ్లనుంచి పదేళ్లకు పెంచుతున్నామని చెప్పారు. టిఎఫ్‌టి నుంచి టిసిఎస్ లోకి మారాలని దరఖాస్తు చేసుకున్న వారికి పది రోజుల్లో బదలాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. టిఎఫ్‌టి కార్మికులకు కూడా పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. తద్వారా రాష్ట్రంలోని మరో 30వేల గీత కార్మిక కుటుంబాలకు ప్రభుత్వ ఆసరా లభించనుంది. శాసనసభలో ప్రశ్నోత్తరాలు ముగిసిన తర్వాత స్వల్ప విరామం అనంతరం

⇨ 3వ పేజీలో...

గౌడ సంఘాల సంబురాలు



అజ్మీర్ దర్గాకు సీఎం చాదర్



మళ్లీ మనమే అధికారంలోకి

2 లో

- మూడు సర్వేల్లోనూ అవే ఫలితాలు
- ఈసారి గతంలో కన్నా భిన్నమైన తీర్పు
- కాంగ్రెస్ వ్యూహంపై కేసీఆర్ ధ్వజం

రిజర్వేషన్లపై అద్వానీ దౌత్యం

- బీజేపీ కురువృద్ధుడితో తెరాస ఎంపీల భేటీ
- పార్లమెంటులో పట్టువీడక నిరసనలు

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: తెలంగాణలో రిజర్వేషన్ల కోటా పెంచుకునే అధికారం రాష్ట్రాలకు ఇవ్వాలని ఆందోళన చేస్తున్న టీఆర్ఎస్ ఎంపీలు బీజేపీ కురువృద్ధుడు అద్వానీని కలుసుకున్నారు. గురువారం సభ వాయిదా పడిన అనంతరం ఆయనను సభలోనే కలుసుకున్నారు. రాష్ట్రంలో జనాభా దామాషాలో రిజర్వేషన్లు పెంచుకునేందుకు రాష్ట్రాలకు అధికారం ఇవ్వాలనే అంశాన్ని ఆయనకు వివరించారు. ప్రభుత్వంతో ఈ అంశంపై మాట్లాడి చర్చకు ఒప్పించాలని కోరారు. ఈ అంశం కోసమే తాము లోక్‌సభలో ఆందోళనకు దిగుతున్నామని తెలిపారు. అద్వానీ సైతం ఇది ముఖ్యమైన అంశమని అభిప్రాయపడినట్లు తెలిసింది. ఈ అంశంపై ప్రభుత్వం నుంచి స్పష్టత ఇప్పించాల్సిన అవసరముందని అభిప్రాయం వ్యక్తం చేశారు. స్పీకర్ సుమిత్రామహాజన్‌ను కలిసి సభ జరిపేందుకు టిఆర్ఎస్ ఎంపీలు ప్రస్తావించిన అంశాలపై ప్రభుత్వం నుంచి స్పష్టత తీసుకోవాలని కోరారు.



గురువారం లోక్‌సభలో అద్వానీతో తెరాస ఎంపీలు

పెద్దల సభకు నేడే పోలింగ్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాజ్యసభ ఎన్నికల పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యేలు ఓటు హక్కు వినియోగించుకునేందుగాను పోలింగ్ బూత్‌ను అసెంబ్లీలోని కమిటీ హాల్‌ను సిద్ధం చేశారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు జరగనుంది. ఫలితాలు కూడా తేలనున్నాయి. కాగా రాష్ట్రం నుంచి ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలకు గాను నలుగురు అభ్యర్థులు బరిలో ఉన్న విషయం తెలిసిందే. అధికార టీఆర్ఎస్ పార్టీ నుంచి బండా ప్రకాశ్ ముందిరాజ్,

⇨ 3వ పేజీలో...



మాక్ పోలింగ్‌లో సీఎం కేసీఆర్

- తెలంగాణ భవన్ నుంచి నేరుగా అసెంబ్లీకి ఎమ్మెల్యేలు
- ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల దాకా
- సాయంత్రం 5 గంటలకు కౌంటింగ్...ఫలితాలు
- టీడీపీ, బీజేపీ, సీపీఎం ఓటింగ్‌కు దూరం
- కోమటిరెడ్డి, సంపత్‌కు ఓటు హక్కు లేనట్టే

యూపీలో ఉత్కంఠ భరితం

10 లో



రాజ్యసభ అభ్యర్థి సంతోష్‌తో గువ్వల బాలరాజు సెల్ఫీ



ఇంద్రావతి మిగులు నీళ్లు కాళేశ్వరానికి!

3 లో

- పోలవరం నిలువ నీరు కావేరికి
- నదుల అనుసంధానానికి కేంద్ర పథకం
- నీటి వెతలు తీర్చేందుకు కృషి: జల సంరక్షణ దినోత్సవంలో కేంద్ర మంత్రి గడ్కరీ

రాజకీయాల్లోకి లక్ష్మీనారాయణ



- స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు
- రాజకీయ పార్టీ యోచనలో?
- ఇప్పటికే పవన్‌తో చర్చలు?
- జోరుగా ప్రచారం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : మహారాష్ట్ర కేడర్‌కు చెందిన తెలుగు ఐపీఎస్ అధికారి లక్ష్మీనారాయణ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించారు. అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఏడీజీపీ) హోదాలో ఉన్న లక్ష్మీనారాయణ గురువారం స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తును ఆయన మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని స్వయంగా కలిసి అందజేసినట్టు సమాచారం. సమాజంలో మార్పు తీసుకురావాలని, కలుషితమైన రాజకీయాలను పూర్తిగా మార్చాలన్న ఉద్దేశంతో ఆయన రాజకీయ రంగ

⇨ 2వ పేజీలో...



గ్రాట్యుటీ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

- సీలింగ్ పది నుంచి ఇరవై లక్షలకు పెంపు.. నో జీఎస్టీ
- పెరిగిన మెటర్నిటీ సెలవులు సర్వీసులో భాగమే
- చర్చ లేకుండా సభ ఆమోదం
- ఉద్యోగులందరికీ ప్రయోజనమని ప్రధాని ట్వీట్

3 లో



తెలుగు రాష్ట్రాలపై ఆపరేషన్ గరుడ

10 లో

- దక్షిణాది కబ్జాకు ఆపరేషన్ ద్రవిడ
- ఏడాది నుంచే వ్యూహాత్మకంగా అమలు
- ఆంధ్రప్రదేశ్‌పై ఉన్నతస్థాయి కుట్ర
- నటుడు శివాజీ సంచలన ప్రకటన



ఆర్థిక నేరస్థులు మా మీద కేసులా?

10 లో

- మూడు పార్టీలు ఒక్కటై విమర్శిస్తున్నాయి
- విభజన హామీలపై వదిలేది లేదు
- పోలవరంపై రూ. 42 వేల కోట్లు ఇవ్వాలి
- శాసనసభలో ఏపీ సీఎం చంద్రబాబు



అజ్మీర్ దర్గాకు సీఎం కేసీఆర్ చాదర్

ఆంధ్రప్రభ, హైదరాబాద్: ఉర్సు ఉత్సవాల సందర్భంగా అజ్మీర్ దర్గాకు సమర్పించే చాదర్‌ను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గురువారం ప్రగతి భవన్‌నుంచి సాగనంపారు. ఈ సందర్భంగా చాదర్‌ను కొద్దిసేపు నెత్తిన పెట్టుకుని సీఎం కేసీఆర్ కొంత దూరం నడిచారు. ఆ తర్వాత ముస్లిం మతపెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మహమూద్‌అలీ, ఎమ్మెల్సీలు ఫరీదుద్దీన్, ఫారూక్ హుస్సేన్, ఎమ్మెల్యే షకీల్, వక్ఫ్ బోర్డు చైర్మన్ సలీం, మక్కా మసీద్ ఇమాం ఉస్మాన్ క్షబంది, మైనార్టీ సంక్షేమ సలహాదారు ఎకె ఖాన్, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ ఫసీయుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్స్‌తో గుత్తా భేటీ



హైదరాబాద్, ఆంధ్రప్రభ: జిల్లా రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్స్‌తో రాష్ట్ర రైతు సమన్వయ సమితి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంట ఉత్పత్తుల కొనుగోలును సక్రమంగా సకాలంలో జరిగేలా సమన్వయ సమితి సభ్యులు చొరవ చూపాలన్నారు. త్వరలో జిల్లా, మండల స్థాయి రైతు సమన్వయ సమితి సభ్యులకు ఏడు విడుతలలో రెండు రోజుల చొప్పున శిక్షణా కార్యక్రమాలు ఉంటాయన్నారు. రైతు వేదికల నిర్మాణం బహుళార్ధక లక్ష్యంతో నిర్మించనున్నట్లు చెప్పారు. కోఆర్డినేటర్లు అభివృద్ధికి వారధులుగా నిలవాలని ఆయన కోరారు. రైతులు నిరాశ, నిస్పృహలకు లోనుకాకుండా వారికి భరోసా, అండగా నిలువాలని కోరారు.

పరీక్ష రాసిన ఆర్మూర్ ఎమ్మెల్యే



ఆర్మూర్‌రూరల్, ప్రభ న్యూస్ : నిజామాబాద్ జిల్లా, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి హైదరాబాద్‌లో గురువారం ప్రారంభమైన ఎల్ఎల్ఎం పరీక్షలు రాశారు. పదవిలోకి రాక ముందు జీవన్ రెడ్డి ఎల్ఎల్‌బి పూర్తి చేసి న్యాయవాదిగా కొనసాగారు. 2014లో జరిగిన శాసన సభ ఎన్నికలలో ఆర్మూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై కొనసాగుతున్నారు. ఎమ్మెల్యేగా బిజీగా ఉంటునే ఉన్నత విద్య అభ్యసించడం కోసం ఎల్ఎల్ఎం పరీక్షలను రాయడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

రాజకీయాల్లోకి లక్ష్మీనారాయణ

(మొదటిపేజీ తరువాయి)



ప్రవేశం చేయాలని సంకల్పించినట్టు ఆయన సన్నిహితుల ద్వారా తెలిసింది. కడప జిల్లాకు చెందిన లక్ష్మీనారాయణ శ్రీశైలం ప్రాజెక్టు రైట్‌బ్యాంకు కాలనీలో ఇంటర్మీడియట్ వరకు చదివి వరంగల్‌లోని ఎన్ ఐటిలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించారు. ఆ తర్వాత సివిల్ సర్వీసెస్‌కు సిద్ధమై ఐపీఎస్‌ను సాధించారు. బాల్యం నుంచే అంబేద్కర్, స్వామి వివేకానంద బోధనలపట్ల ఆయన ఎంతో ఆకర్షితులయ్యారు. సత్యం కంప్యూటర్స్, ఓబుళాపురం మైనింగ్ కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాలతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి అక్రమాస్తుల కేసులో లక్ష్మీనారాయణ కీలకపాత్ర పోషించి ఆ కేసులన్నింటిని తిరగతోడారు. సిబిఐ జాయింట్ డైరెక్టర్‌గా సుదీర్ఘ కాలం పనిచేసిన లక్ష్మీనారాయణ చురుకైన పాత్ర పోషించడంతో పాటు అనేక కీలక కేసులను చేదించారు. ఓబుళాపురం మైనింగ్ కేసులో తానే స్వయంగా బళ్ళారి వెళ్ళి గాలి జనార్దన్‌రెడ్డిని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఈ వ్యవహారం జాతీయ స్థాయిలో పెను సంచలనాలకు దారితీసింది. ఎమ్మార్ ప్రాపర్టీస్ కేసు దర్యాప్తులోనూ లక్ష్మీనారాయణ కీలకపాత్ర పోషించారు. విధి నిర్వహణలో ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన లక్ష్మీనారాయణ స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేయడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఆయన ఏ పార్టీలో చేరుతారు? సొంతంగా పార్టీని ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నారా? అనే అంశంపై చర్చోపచర్చలు సాగుగుతున్నాయి. అత్యంత విశ్వసనీయ వర్గాల కథనం ప్రకా రం.. కొత్త పార్టీ ఏర్పాటుకే ఆయన మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. జనసేన అధ్యక్షుడు, నటుడు పవన్ కళ్యాణ్ ఇదివరకే అనేక దఫాలు పార్టీ ఏర్పాటుకు సంబంధించి లక్ష్మీనారాయణతో చర్చలు జరిపినట్టు ప్రచారం జరుగుతోంది. అయితే లక్ష్మీనారాయణ పవన్ కళ్యాణ్ ఆహ్వానంపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఆయన సమీప బంధువు ఒకరు చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న రాజకీయ వ్యవస్థకు ధీటుగా కొత్త పార్టీని ఏర్పాటు చేయాలన్నదే లక్ష్మీనారాయణ ఆలోచనగా తెలుస్తోంది. స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకున్న లక్ష్మీనారాయణ ఇది ఆమోదం పొందితే హైదరాబాద్ లేదా విజయవాడకు వచ్చి పార్టీ ఏర్పాటు లేదా ఇతర రాజకీయ పక్షాలతో కలిసి పని చేసేది, లేనిది ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

కొత్త పార్టీ ఏర్పాటుపై ఆయన ఇప్పటికే తెలుగు రాష్ట్రాలతో పాటు జాతీయ స్థాయిలో ఉన్న ఆయా రంగాల నిష్ణాతులు, రాజ్యాంగ నిపుణులు, రాజకీయవేత్తలతో సుదీర్ఘ మంతనాలు జరిపినట్టు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న పరిస్థితులను బేరీజు వేసి భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన రాజకీయ పక్షాలు ఆయా సామాజిక వర్గాలకు అనుబంధంగా, అండగా పని చేస్తున్న నేపథ్యంలో కొత్త పార్టీకి అవకాశం ఉంటుందని ఆయన భావిస్తున్నట్టు సమాచారం. మరో పదేళ్ళు పోలీస్ శాఖలో ఉన్నత స్థాయిలో పనిచేసే అవకాశం ఉన్నప్పటికీ ప్రస్తుతం ఉన్న రాజకీయ వ్యవస్థను చూసి విసిగి వేసారిపోయిన ఆయన వచ్చే ఎన్నికల నాటికి కొత్త పార్టీ స్థాపించి మార్పు కోసం కృషి చేయాలని భావిస్తున్నట్టు సమాచారం. శని, ఆదివారాల్లో ఆయన హైదరాబాద్ వచ్చే అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆయన తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ముఖ్యులతో సమావేశమై చర్చించే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది.

కాళేశ్వరం పరిధిలోకి అప్పర్ మానేరు

- పనులు గడువులోగా పూర్తి చేయాలి
- దసరా నాటికి 9వ ప్యాకేజీ పూర్తి
- మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ ఆదేశం



హైదరాబాద్, ఆంధ్రప్రభ: అప్పర్ మానేరు ప్రాజెక్టును కాళేశ్వరం పరిధిలోకి తీసుకరావాలని గురువారం జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో నిర్ణయించారు. అప్పర్ మానేరు ప్రాజెక్టు (నర్మాల) 2.2 టీఎంసీల రిజర్వాయర్ కాగా చాలా కాలంగా పూడుకు పోయిందని మంత్రి కేటీఆర్ తెలి పారు. ఈ ప్రాజెక్టు పూడికతీతకు చర్యలు తీసుకోవాలని ఇరి గేషన్ మంత్రి హరీష్‌రావు అధికార యంత్రాంగాన్ని ఆదేశిం చారు. నర్మాలకు వెళ్ళే కాలువలను రూ.38 కోట్లతో మరమ్మ త్తులు చేయనున్నట్లు హరీష్‌రావు చెప్పారు. అలాగే నర్మాల ప్రాజెక్టు గెస్ట్‌హౌజ్‌ను ఆధునీకరించాలని కూడా ఆయన ఆదేశించారు.

కాళేశ్వరం ప్యాకేజీ 9 పనులను వచ్చే దసరా(అక్టోబర్ 19) నాటి కల్లా పూర్తి చేయాలని మంత్రులు ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన 9,10,11,12 ప్యాకేజీల పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్‌లు పేర్కొన్నారు. గురువారం అసెంబ్లీ కమిటీ హాలులో నాలుగు ప్యాకేజీలకు చెందిన టన్నెల్స్, పంప్‌హౌజ్, సర్జ్‌పూల్, మెయిన్ కెనాల్స్, డిస్ట్రిబ్యూటరీలు ఇతర పనులను వారు సమీక్షించారు. మెడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజ్‌లు పంప్ హౌజ్ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నట్లుగానే మిగితా ప్యాకేజీల పనులు కూడా అదే వేగంతో జరపాలని ఆదేశించారు. ఈ పనులు గడువులోగా పూర్తి చేయాలన్నారు. నాలుగు ప్యాకేజీల కింద 3,51,150 ఎకరాలు సిరిసిల్లా, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాలలో సాగులోకి రానున్న విషయాన్ని మంత్రులు గుర్తు చేశారు. ఎలాంటి అలసత్వం, జాప్యం లేకుండా చూడాలన్నారు. ప్యాకేజీ 9 కింది 86,150 ఎకరాలు, ప్యాకేజీ 10 కింద 30వేల ఎకరాలు, ప్యాకేజీ 11 కింద 1,10,000 ఎకరాలు, ప్యాకేజీ 12 కింద 1.25 లక్షల ఎకరాలను సాగులోనికి తీసుకురానున్నట్లు మంత్రులు తెలిపారు. ఇకపై ప్రతివారం టార్గెట్ ప్రకారం పనులు జరగాలని సూచించారు. కాలయాపన జరిగితే మాత్రం కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని మంత్రులు హెచ్చరించారు.

కాళేశ్వరం ప్రాజెక్టును ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, అన్ని ప్యాకేజీల పనులు శరవేగంగా పూర్తి చేయాలని కోరారు. 9,10,11,12 ప్యాకేజీల పరధిలో సిరిసిల్లా జిల్లాలో 253 చెరువులు నింపనున్నట్లు అధికారులు చెప్పారు. తమ జిల్లాలో మొత్తం 625 చిన్న తరహా నీటి వనరులు ఉన్నాయని, వీటైనన్ని ఎక్కువ చెరువులను నింపడం ద్వారా జిల్లాను మోడల్‌గా మార్చాలని కలెక్టర్ కృష్ణ భాస్కర్, ఇరిగేషన్ ఉన్నతాధికారులను మంత్రి కేటీఆర్ కోరారు. వచ్చే వానాకాలం కాళేశ్వరం నుంచి సాగునీటిని సరఫరా చేసేందుకు మూడు షిఫ్టులలో యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నట్లు హరీష్‌రావు తెలిపారు. అదే స్ఫూర్తితో ఇతర ప్యాకేజీలో పనులు జరగాలన్నారు. ఇకపై ప్రతి గంట, ప్రతి రోజు కీలకమేనని ఆయన అన్నారు. ప్రధాన కాలువతో పాటు డిస్ట్రిబ్యూటరీల పనులు కూడా ఏకకాలంలో జరగాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు చెన్నమనేని రమేష్. రసమయి బాలకిషన్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

జూన్ కల్లా కాళేశ్వరం పంపుల వెట్ రన్

ఎట్టి పరిస్థితుల్లోనూ జూన్ కల్లా కాళేశ్వరం ప్రాజెక్టు పంపుల వెట్‌రన్ నిర్వహించాలని మంత్రి హరీష్‌రావు ఆదేశించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలతో పాటు మూడు పంప్‌హౌజ్‌ల పనులను ఆయన సమీక్షించారు. పంపులు, మోటార్లు, ఇతర పరికరాలను సరఫరా చేసే సంస్థలు ఇందుకు అనుగుణంగా ప్రణాళికబద్ధంగా పనిచేయాలన్నారు. బిహెచ్ఈఎల్ సంస్థ ఉన్నతాధికారులతో పాటు వివిధ దేశాల పంపులు, మోటార్ల కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమీక్షించారు. షిప్పింగ్ వల్ల ఆలస్యమ్యే పక్షంలో ఆయా యంత్రాలను ఎయిర్ కార్గో ద్వారా దిగుమతి చేయాలని ఆదేశించారు. ప్యాకేజీ 6,8 పనులను కూడా సమీక్షించారు. ఇందులో వాడనున్న 139 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం గల పంపు ఆసియా ఖండంలోనే లేదని విదేశీ సంస్థల ప్రతినిధులు తెలిపారు. చారిత్రక ప్రాజెక్టుగా రూపుదిద్దుకుంటున్న మూడు బ్యారేజీలు, మూడు పంపు హౌజ్‌ల నిర్మాణం వైపు దేశమంతా చూస్తున్నట్లు హరీష్‌రావు చెప్పారు.

మళ్లీ అధికారం మనదే

- మూడు సర్వేల్లోనూ అనుకూల ఫలితాలు
- రాజ్యసభ ఎన్నికల్లో ఓడుతామని తెలిసినా కాంగ్రెస్ అభ్యర్థిని నిలబెట్టింది
- సీఎం కేసీఆర్ ధ్వజం



హైదరాబాద్, ఆంధ్రప్రభ : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోనూ టీఆర్ఎస్ తిరిగి అధికారాన్ని కైవసం చేసుకుంటుందని ఈ విషయంలో ఎటువంటి అనుమానాలకు తావులేదని సీఎం కేసీఆర్ చెప్పారు. ఇటీవల నిర్వహించిన మూడు సర్వేలలో అనూహ్య ఫలితాలు వచ్చాయని గతంలోకన్నా భిన్నంగా ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారని పేర్కొన్నారు. శుక్రవారం జరగనున్న రాజ్యసభ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ప్రగతి భవన్‌లో పార్టీకి చెందిన ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. శుక్రవారం ఉదయం 7 గంటల కల్లా మంత్రులు, ఎమ్మెల్యేలంతా ప్రగతి భవన్ చేరుకోవాలని ఆయన సూచించారు. 7.29 గంటలకు ప్రత్యేక బస్సుల్లో శాసనసభకు బయలుదేరాలని ఒకేసారి ఎమ్మెల్యేలంతా లైన్‌లో నిలబడి ఓటు వేయాలని సూచించారు. కాంగ్రెస్‌కి సంఖ్యాబలం లేకపోయినా అభ్యర్థిని నిలబెట్టిందని ఇంతకన్నా దౌర్భాగ్యం మరొకటి ఉంటుందా అని కేసీఆర్ ప్రశ్నించారు. తెరాస అభ్యర్థులు ముగ్గురు విజయం సాధిస్తారని ఆయన చెప్పారు. రాజ్యసభ ఎన్నికలకు సీఎం కేసీఆర్ నలుగురు మంత్రులను ఇన్‌చార్జీలుగా నియమించిన సంగతి తెలిసిందే. మంత్రులు ఈటల రాజేందర్, హరీష్‌రావు, కేటీ రామారావు, జగదీశ్వర్‌రెడ్డిల పర్యవేక్షణలో తెరాస అభ్యర్థులు పోలింగ్‌లో పాల్గొంటారు. రాజ్యసభ పోలింగ్ ఎన్నికల ముఖ్య అధికారి రజత్‌కుమార్ పర్యవేక్షణలో జరగనున్నాయి. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే పోలింగ్ సాయంత్రం 4 గంటల దాకా సాగనుంది. 5 గంటలకు ఓట్ల లెక్కింపు జరగనుంది. పోలింగ్, ఓట్ల లెక్కింపునకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తిచేశారు. శాసనసభలోని కమిటీ హాల్‌లో పోలింగ్ జరగనుంది. శాసనసభ కార్యదర్శి నర్సింహాచారి ఈ పోలింగ్‌కు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారు.

తెలంగాణలో రైతు ఆత్మహత్యలు తగ్గాయ్

- పార్లమెంటులో కేంద్రమంత్రి రాధామోహన్ సింగ్ వెల్లడి



హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణ రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు తగ్గాయని సాక్షాత్తూ కేంద్రమే ఘనాంకాలను వెల్లడిం చింది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి రాధామోహన్‌సింగ్ ఈ మేరకు పార్లమెంట్‌కు వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలో 2016 సంవ త్సరంలో 632 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడి నట్లు ఆయన పార్లమెంట్‌లో ప్రకటిం చారు. 2015లో 1358 రైతు ఆత్మహత్యలు చోటుచేసుకున్నాయని, నేషనల్ క్రైం రికార్డ్ బ్యూరో లెక్కల ప్రకారం ఇది 2016తో పోలిస్తే సగానికి సగం పడిపోయిందన్నారు.

ఐటీ కారిడార్‌లో మహిళా రక్షణకు డ్రోన్ కెమెరాలు

- ఐటీ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : సైబరాబాద్ పరిసర ప్రాంతాల్లోని ఐటి మహిళా ఉద్యోగుల భద్రత కోసం డ్రోన్ కెమెరాలు వినియోగించాలన్న అంశాన్ని పరిశీలిస్తున్నామని ఐటిశాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ చెప్పారు. సైబరాబాద్ పరిధిలోని పోలీస్ స్టేషన్లు ఈ డ్రోన్ కెమెరాలను ఆపరేట్ చేస్తాయని, ఆపదలో ఉన్న వ్యక్తి తమ ఫోన్ ద్వారా ఎస్ఓఎస్ కాల్ చేస్తే, సదరు వ్యక్తి ఎక్కడ ఉన్నది గుర్తించి వెంటనే సహాయం అందించేందుకు పోలీస్ బృందాలు స్పంది స్తాయని ఆయన చెప్పారు. ఇటీవల నిర్వహించిన హ్యాకథాన్‌లో ఈ డ్రోన్ కెమెరా లను ప్రద ర్శించారని జయేష్ రంజన్ గుర్తుచేశారు. దీనికి సంబంధించి అధ్య యనం పూర్త యిన తర్వాత నిర్దిష్టమైన కార్యాచరణ అమలు చేస్తామని జయేష్ రంజన్ చెప్పారు.

రాజ్యసభ ఎన్నికలకు భాజపా దూరం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాజ్యసభ ఎన్నికలకు దూరంగా ఉండాలని భాజపా నిర్ణయించింది. పార్టీ జాతీయ నాయకత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు శుక్రవారం జరిగే ఎన్నికలకు గైర్హాజరు కానుంది. ఈ విషయాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. తెరాస, కాంగ్రెస్ పార్టీలకు సమాన దూరం పాటించాలన్న ఉద్దేశ్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. పార్లమెంట్‌లో తెరాస ఎంపీలు సభా కార్యక్రమాలకు అడ్డు తగలడాన్ని ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు కనీసం ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకుగానీ, నిరసన తెలిపే అవకాశాన్ని కూడా శాసనసభలో తెరాస ఇవ్వడం లేదని విమర్శించారు. అలాంటి పార్టీ లోక్‌సభ, రాజ్యసభలో ఎలా సమావేశాలకు అడ్డుతగులుతారని ఆయన ప్రశ్నించారు. వారు చేస్తున్న ముస్లీం రిజర్వేషన్ల డిమాండ్ కోర్టులు కొట్టివేసిన విషయం, రాజ్యాంగ విరుద్ధమని తెలిసి కూడా ఓట్ల కొరకు ఆడుతున్న డ్రామా నటకమని లక్ష్మణ్ మండిపడ్డారు. వారికి ప్రజలు తగిన సమయంలో బుద్ధిచెబుతారన్నారు.

పేదల మేలు కోసం అవసరమైతే నిబంధనలు సడలిస్తాం

- వాటిని బూచిగా చూపి ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దు
- అధికారులకు మంత్రి కేటీఆర్ వార్నింగ్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: మాది పేదల పక్షపాతి ప్రభుత్వం... అనవసరంగా ప్రజలను ఇబ్బందులు పెట్టొద్దు... నిబంధనలను సాకుగా చూపించి మీ చుట్టూ.... కార్యాలయాల చుట్టూ తిప్పొద్దంటూ అధికారులకు మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. అవసరమైతే పాత నిబంధనలను మార్చి అయినా సరే పేదలను ఆదుకుంటామన్నారు. అప్పుడే తాము కలలు కంటున్న బంగారు తెలంగాణ సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వ స్థలాలలో ఎన్నో సంవత్సరాలుగా నివసిస్తున్న పేదప్రజల ఇండ్లను రెగ్యులరైజ్ చేసే విధంగా నివేదికలను రూపొందించాలని మంత్రి కేటీఆర్ ఆదేశించారు. గురువారం అసెంబ్లీ సమావేశ మందిరంలో వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు. మంత్రులు తలసానిశ్రీనివాస్ యాదవ్, ఇంద్రకరణ్ రెడ్డిలతో కలిసి సనత్‌నగర్ నియోజకవర్గంలో అనేక సంవత్సరాలుగా మగ్గుతున్న సమస్యల పరిష్కారించేందుకు మంత్రి కేటీఆర్ దృష్టి సారించారు. పేదప్రజలకు మేలు చేసే విధంగా సిఎం కేసీఆర్ పలు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారన్నారు. ప్రధానంగా జీహెచ్ఎంసీ, దేవాదాయ, కార్మిక శాఖలకు చెందిన స్థలాలలో ఎన్నో సంవత్సరాలుగా నివాసం ఏర్పర్చుకుని ఉంటున్న పేద ప్రజలందరికి జీవో 58, 59ల ప్రకారం రెగ్యులరైజ్ చేసే విధంగా నివేదికలు రూపొందించాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. పేద ప్రజలకు మేలు జరుగుతుందంటే పాత నిబంధలను సడలించేందుకైనా తమ ప్రభుత్వం సిద్దంగా ఉంటుందన్నారు. ఈ విషయాన్ని అధికారులు ఇప్పటికైనా గుర్తించాలని హితవు పలికారు. నిబంధల విషయాన్ని పక్కనపెట్టి వాస్తవ పరిస్తితులను బట్టి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జీరా కాంపౌండ్‌లోని 134 ఇండ్ల రెగ్యులరైజేషన్‌కు 816 జీవోకు కొనసాగింపుగా మరో నూతన ఉత్తర్వులు జారీ చేసేందుకు రెవిన్యూ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తివారి, జిల్లా కలెక్టర్ యోగితారాణాలు తదనుగుణంగా నివేదికలు రూపొందించాలని మంత్రి కేటీఆర్ ఆదేశించారు. ఆదయ్యనగర్, రాంగోపాల్‌పేట, న్యూబోయిగూడలలో ఉన్నటువంటి 637 ఇండ్లను కూడా జీవో 58,59 ప్రకారం ఫ్రీహోల్డ్ చేయాలన్నారు. సికింద్రాబాద్ ఓల్డ్ జైల్‌ఖానా ప్రాంతంలోని వడ్డెరబస్తీలో నివసిస్తున్న 11 ఇండ్లను కూడా రెగ్యులరైజ్ చేయాలని ఆదేశించారు. రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని జీరా ప్రాంతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న దేవాదాయశాఖ స్థల బదలాయింపు విషయంలో దేవాదాయ శాఖ, జిల్లా రెవిన్యూ యంత్రాంగం సంయుక్తంగా ఈ విషయంపై చర్చించాలని మంత్రి సూచించారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ, దేవాదాయ చట్టం ప్రకారం ట్రస్టీకి చెందిన స్థలాన్ని ప్రజాప్రయోజనాల కోసం సేకరించాల్సి వస్తే డబ్బులు చెల్లించాలనేది నిబంధనలలోఉన్నదని, ఈ విషయాన్ని మరోమారు అధికారులతో సమావేశమై ప్రజలకు అనుకూలంగా చర్యలు తీసుకుంటామన్నారు. సజన్‌లాల్‌స్ట్రీట్, నాలా బజార్‌లలో నివసిస్తున్న వారి ఇండ్లను, నాగరాజేశ్వరీ నగర్‌లో ఉన్నటువంటి కార్మికశాఖకు చెందిన స్థలంలో నివసిస్తున్నవారికి కూడా ఇళ్ళ రెగ్యులరైజ్ చేయాలని మంత్రి కేటీఆర్ ఆదేశించారు. బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో మెట్రోరైల్ ఆధ్వర్యంలో నిర్మించడానికి ప్రతిపాదించిన మల్టీలెవల్ పార్కింగ్ పనులకు దేవాదాయశాఖ నుంచి అనుమతి లభించినందున ఆ పనులు ప్రారంభించాలని మెట్రోఎండి ఎన్వీఎస్.రెడ్డిని ఆదేశించారు. సికింద్రాబాద్ ఓల్డ్ జైల్‌ఖానాలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థలంలో మల్టీలెవల్ పార్కింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసేందుకు మెట్రో, జీహెచ్ఎంసీ అధికారులు పరిశీలించి నివేదికలు రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు, నియోజకవర్గం కార్పొరేటర్లు పాల్గొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

జుకెర్‌బర్గ్ ఆచితూచి సమాధానమిచ్చారు. ఉదాహరణకు అది సరైన పని అయిన పక్షంలో కాంగ్రెస్ ముందు వాంగ్మూలాన్ని సంతోషంగా ఇస్తానని అన్నారు. కాంగ్రెస్ ఏం తెలుసుకోవాలని ఆశిస్తుందనే దానిపై ఆధారపడి ఫేస్‌బుక్‌కు చెందిన మరింత మంది అధికారులు సాక్షులు కావచ్చేమోనని తెలిపారు. ఒకానొక దశలో ఫేస్‌బుక్, ఇతర ఇంటర్నెట్ దిగ్గజాలపై నియంత్రణకు అనుకూలంగా మాట్లాడారు.

తప్పు జరిగింది మన్నించండి



కనీసం సరైన నియమ, నిబంధనలు ఉండాలని తెలిపారు. ఆన్‌లైన్ పొలిటికల్ యాడ్లకు చెల్లింపులు జరిపిన వారి వివరాల వెల్లడి లాంటివి జుకెర్‌బర్గ్ ఆకాంక్షించారు. సమాఖ్య చట్టంలో అలాంటి నిబంధనలను పొందుపరిచేందుకు ఒక బిల్లు రావాలని అన్నారు.

కుంభకోణం వెలుగులోకి రాకమునుపే ఫేస్‌బుక్ అలాంటివి చోటు చేసుకోకుండా అత్యంత కీలకమైన చర్యలను అప్పటికే చేపట్టిందని జుకెర్‌బర్గ్ తెలిపారు. ఉదాహరణకు 2014లో యూజర్ డేటాకు వెలుపలి యాప్స్ యాక్సెస్‌ను అది తగ్గించింది. అయితే చేపట్టిన చర్యల్లో కొన్ని ఏడాది తర్వాత కానీ పనిచేయలేదు. ఈ మధ్య మాసాల్లో కేంబ్రిడ్జి డేటాను యాక్సెస్ చేసుకోవడంలో అనుమతించింది. చేయాల్సింది చాలా ఉందని జుకెర్‌బర్గ్ అన్నారు. సిఎన్ఎన్ ఇంటర్వ్యూ ప్రసారం కావడానికి కొద్ది గంటల ముందు ఆయన చేసిన ఫేస్‌బుక్ పోస్ట్‌లో అనేక అంశాలను ప్రస్తావించారు. ఆడిట్‌కు అంగీకరించని డెవలపర్లపై నిషేధం విధిస్తామని తెలిపారు. ప్రజలు మూడు నెలల కాలంలో ఒక యాప్‌ను వినియోగించని పక్షంలో అలాంటి వారి డేటాను సదరు యాప్ డెవలపర్ యాక్సెస్ చేయలేరని చెప్పారు. డెవలపర్ ఫేస్‌బుక్‌తో ఒక కాంట్రాక్టుపై సంతకం చేసి, యూజర్ ఆమోదం పొందిన తర్వాత అందుబాటులో ఉండే డేటా యూజర్ పేర్లు, ప్రొఫైల్ ఫోటోలు, ఇ-మెయిల్‌కు మాత్రమే పరిమితమవుతుంది. యాప్‌లు ఎవరి డేటాను దుర్వినియోగం చేసుకున్నదీ ప్రజలకు తెలియపరుస్తామని ఫేస్‌బుక్ విడిగా చేసిన ఒక పోస్ట్‌లో పేర్కొంది.

భారత్‌లో ఎన్నికల్లోపే ఫేస్‌బుక్‌లో భద్రతా ఫీచర్లు

వాషింగ్టన్: భారత్ లాంటి దేశాల్లో ఎన్నికలకు ముందే ఫేస్‌బుక్‌లో భద్రతా ఫీచర్లు పొందుపరచనున్నట్టు ఫేస్‌బుక్ సిఇఒ మార్క్ జుకెర్‌బర్గ్ తెలిపారు. వార్తలను తారుమారు చేసి ఎన్నికలను ప్రభావితం చేసే నకిలీ ఖాతాలను గుర్తించేందుకు ఫేస్‌బుక్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఎఐ) టూల్స్ లాంటి భద్రతా ఫీచర్లను పొందుపరుస్తుందని న్యూయార్క్ టైమ్స్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. 2017లో ఫ్రాన్సు ఎన్నికల సందర్భంగా తొలిసారిగా అలాంటి ఒక టూల్‌ను పొందుపరిచినట్టు చెప్పారు. ఎన్నికలను ప్రభావితం చేయడానికి ఫేస్‌బుక్ ఉపయోగపడుతున్నదనే అభియోగంపై జుకెర్‌బర్గ్ తొలిసారిగా స్పందించారు.

డేటా చోరీపై మీదంతా కట్టుకథ

రాహుల్ ట్వీట్



న్యూఢిల్లీ: ప్రభుత్వం ఇరాక్‌లో 39 మంది భారతీయుల మృతిపై దృష్టిని మళ్ళించడానికే కాంగ్రెస్ డేటా చోరీకి పాల్పడిందనే కట్టుకథను అల్లిందని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ మేరకు రాహుల్ గురు వారం ఒక ట్వీట్ చేశారు. 39 మంది భారతీయుల మృతిపై అసత్యం చెప్పడం ప్రభుత్వానికి సమస్యగా మారిందని ఆయన అన్నారు. అందుకు పరిష్కారంగా కాంగ్రెస్, డేటా చోరీపై ఒక కథను అల్లిందని తెలిపారు. ఫలితంగా మీడియా నెట్‌వర్క్‌లు ప్రలోభా నికి గుర య్యాయని అన్నారు. 39 మంది భారతీయులు రాడార్ నుంచి అదృశ్యమై పోవడం తో సమస్య పరిష్కారమైపోయింది అని రాహుల్ ట్వీట్ చేశారు.

మృతుల కుటుంబాలకు ఏం సమాధానం చెబుతారు?

ఇరాక్‌లోని మసూల్‌లో అపహరణకు గురైన తర్వాత 39 మంది భారతీయుల దుర్మరణంపై మోడీ సర్కారు దేశాన్ని నాలుగు సంవత్సరాల పాటు ఎందుకు తప్పుదారి పట్టించిందని కాంగ్రెస్ పార్టీ కమ్యూనికేషన్ల ఇన్ చార్జీ రణదీప్ సూర్జేవాలా నిలదీశారు. మోడీ సర్కారు, సుష్మాజీ నాలుగు సంవత్సరాలు తమను ఎందుకు తప్పుదోవ పట్టించాయని మృతుల కుటుంబాలు ప్రశ్నిస్తున్నాయని ఆయన అన్నారు. అంతేకాక మరణించిన తేదీని ప్రభుత్వం ఎందుకు వెల్లడించలేదు? ఇన్ని సంవత్సరాలు వారు జీవించి ఉన్నారనేందుకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ(ఇఎం) వద్ద ఏమి ఆధారం ఉంది? కుటుంబాలకు పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం ఎందుకు అంగీకరించడంలేదు? అని కూడా వారు ప్రశ్నిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కమ్యూనికేషన్ల ఇన్‌చార్జీ అన్నారు.

ఆ డేటా మా వద్ద లేదు



న్యూఢిల్లీ: ఇరాక్‌లో 39 మంది భారతీయుల మృతిపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ శవరాజకీయాలు చేస్తున్నారని బీజేపీ నేత, కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ ఆరోపించారు. గురువారమిక్కడ మీడియాతో మాట్లాడుతూ అత్యంత దుర దృష్టకరమైన పరిస్థితుల్లో మరణించిన భారతీయుల మృతదేహాలపై రాజకీయాలు చేయవద్దని రాహుల్ గాంధీకి చెబుతున్నాను అని ఆయన అన్నారు. వేర్వేరు దేశాల్లో జరిగిన ఎన్నికలను ప్రభావితం చేసేందుకు ఫేస్‌బుక్ లాంటి వేదికల నుంచి చట్టవిరుద్ధంగా ప్రజల డేటాను కైవసం చేసుకుందని ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంబ్రిడ్జి ఎనాలిటికా సేవలను కాంగ్రెస్ పార్టీ వినియోగించుకున్నదని మంత్రి నొక్కి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సదరు కంపెనీ సేవలు వినియోగించుకుందనే వార్తలు గతేడాది అక్టోబర్, నవంబర్ మాసాల్లో మీడియాలో వచ్చినప్పటికీ విపక్షం ఎన్నడూ తోసిపుచ్చలేదని అన్నారు. బిజెపి బుధవారం ఆ అంశాన్ని లేవనెత్తడంతో ప్రస్తుతం స్పందిస్తున్నదని తెలిపారు. గుజరాత్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో కేంబ్రిడ్జి ఎనాలిటికా జాడలు కనిపించాయని రవిశంకర్ ప్రసాద్ చెప్పారు. అది రాష్ట్రంలో ఒక విషపూరితమైన, వేర్పాటువాద ప్రచారాన్ని చేసిందని ఆరోపించారు. సదరు కంపెనీ పాత్రపై కాంగ్రెస్ పార్టీ ఒక కుట్రపూరితమైన మౌనాన్ని పాటిస్తున్నదని అన్నారు. దాంతో అసలు ఆ పార్టీకి ఈ దేశాన్ని నడిపే ఒక సామర్థ్యం ఉందా అని ప్రశ్నించాల్సి వస్తున్నదని కేంద్ర మంత్రి తెలిపారు. కేంబ్రిడ్జి అనాలిటికా భాగస్వామి అయిన ఒక భారతీయ కంపెనీ బిజెపి, దాని భాగస్వామ్య పక్షాలకు పనిచేసిందనే వార్తలపై విలేకరులు ప్రశ్నించినప్పుడు తమ పార్టీ సదరు విదేశీ కంపెనీతో ఎప్పుడూ కూడా ఎలాంటి సంబంధాలను కలిగి ఉండలేదని ప్రసాద్ స్పష్టం చేశారు.

పెద్దల సభకు నేడే పోలింగ్


రాజ్యసభ ఎన్నికల మాక్ పోలింగ్‌లో పాల్గొని ఓటేస్తున్న ఎమ్మెల్యేలు


తెరాస శాసన సభాపక్ష సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి)

బడుగుల లింగయ్యయాదవ్, జోగినపల్లి సంతోష్‌కుమార్‌లు బరిలో ఉండగా.. ప్రధాన ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నుంచి కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్ పోటి చేస్తున్నారు. అధికార టీఆర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు అభ్యర్థులు విజయం సాధించడానికి సరిపోను సభ్యులు ఉన్నారు. అయితే టీడీపీ, బీజేపీతో పాటు సీపీఎం పార్టీకి చెందిన ఎమ్మెల్యే కూడా రాజ్యసభ ఎన్నికల ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు మాత్రమే ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం ఉంది. టీడీపీ, బీఎస్పీ, వైకాపాకు చెందిన ఎమ్మెల్యేలు టీఆర్ఎస్‌లో చేరడంతో వారి సంఖ్య 82కు చేరుకున్నది. ఎంఐఎంకు చెందిన 7 గురు ఎమ్మెల్యే మద్దతు టీఆర్ఎస్‌కే ఉంటుందని ఆ పార్టీ చీఫ్ ప్రకటించిన విషయం తెలిసిందే. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ తెలంగాణ భవన్ నుంచి నేరుగా పోలింగ్ కేంద్రానికి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఇక ఓటు వేసే సమయంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా టీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఇప్పటికే రెండుసార్లు మాక్ పోలింగ్ కూడా నిర్వహించారు. సీఎం చంద్రశేఖర్‌రావు కూడా ఆ పార్టీ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలతోనూ సీఎల్పీ నేత జానారెడ్డి, టీ పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు పలువురు ముఖ్యనేతలు గురువారం రాత్రి సమావేశమై ఓటింగ్‌లో అనుసరించే విధానంపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీకి మాత్రం అసెంబ్లీ లెక్కల ప్రకారం 19 మంది సభ్యులు ఉండగా, మరొక స్వతంత్ర ఎమ్మెల్యేతో కలిపి మొత్తం 20 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో 7 గురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌ను వీడి టీఆర్ఎస్‌లో చేరిన విషయం తెలిసిందే. దీంతో వారి సంఖ్య 13కు చేరింది. అయితే ఇటీవలనే అసెంబ్లీలో ఘటనతో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్‌కుమార్‌ల సభ్యత్వం రద్దు కావడంతో కాంగ్రెస్ సంఖ్య 10కి పడిపోగా స్వతంత్ర అభ్యర్థితో కలిపి 11 మంది సభ్యులు ఉన్నారు. అయితే కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్‌లోకి వెళ్లిన ఏడుగురు ఎమ్మెల్యే లకు కాంగ్రెస్ పార్టీ విప్ జారీ చేసిన విషయం తెలిసందే. దీంతో ఆ ఏడుగురు ఎమ్మెల్యేలు ఓటింగ్‌కు హాజరవుతారా..? లేక దూరంగా ఉంటారనే అనే అంశంపైన చర్చగా మారింది. టీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యేలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నప్పటికి తమ పార్టీకి చెందిన ముగ్గురు అభ్యర్థులు విజయం సాధిస్తారని గులాబీ వర్గాలు చెబుతున్నాయి.

గ్రాట్యుటీ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

- గ్రాట్యుటీ సీలింగ్ పది నుంచి ఇరవై లక్షలకు పెంపు.. నోటాక్స్
- పెరిగిన ప్రసూతి సెలవులు సర్వీసులో భాగమే
- చర్చ లేకుండా సభ ఆమోదం
- ఉద్యోగులందరికీ ప్రయోజనమని ప్రధాని మోడీ ట్వీట్



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : కోట్లాది ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు శుభవార్త. పేమెంట్ గ్రాట్యుటీ బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. లోక్‌సభ కూడా మార్చి 15వ తేదీన ఆమోదం తెలపడంతో ఇక ఇది చట్ట రూపం దాల్చనుంది. ఈ నూతన చట్టంలో పన్ను లేని గ్రాట్యుటీ మొత్తాన్ని పది లక్షల నుంచి 20 లక్షల వరకు పెంచారు. మెటర్నిటీ సెలవుల పెంపును సర్వీసులో భాగంగా కొనసాగించనున్నారు. గురువారం రాజ్యసభలో ఎటువంటి చర్చ లేకుండానే పేమెంట్ గ్రాట్యుటీ బిల్లుకు ఆమోదం తెలిపింది. కార్మిక శాఖ మంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్ ఈ బిల్లును చర్చ లేకుండా పాస్ చేయాలని విజ్ఞప్తి చేశారు. దానికి అనుగుణంగానే సభ్యులు బిల్లు పాసయ్యేందుకు సహకరించారు. 1972 పేమెంట్ ఆఫ్ గ్రాట్యుటీ చట్టం ప్రకారం వరుసగా అయిదేళ్లు ఉద్యోగంలో కొనసాగిన వారు గ్రాట్యుటీ పొందేందుకు అర్హులు. ఇప్పటివరకు పన్నులేకుండా పది లక్షల రూపాయల వరకు గ్రాట్యుటీని పొందే వీలుండేది. అయితే తాజాగా పాసైన బిల్లు ప్రకారం పన్ను లేని 20 లక్షల రూపాయల గ్రాట్యుటీ ని పొందే అవకాశం కలుగుతుంది. ఈ సీలింగ్‌ను పరిస్థితులకు అనుగుణంగా పెంచుకునం దుకు చట్ట సవరణ అవసరం లేకుండా, ఎప్పటికప్పు డు కార్యానిర్వాహక ఉత్తర్వులతో పెంచుకునే అవకాశాన్ని కల్పించారు. దీంతో మెటర్నిటీ సెలవులను సైతం సర్వీసుల భాగంగా పరిగణించ నున్నారు. ఇప్పటిదాకా 12 వారాల ప్రసూతి సెలవులు ఉండగా, దాన్ని 26వారాలకు పొడగించారు. ఈ సెలవులను కూడా గ్రాట్యుటీలో భాగంగా సర్వీసు పరిధిలోకి తీసుకుంటారు. ఏడో వేతన సంఘం సిఫారసులతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు భారీగా వేతనాలు పెరగ్గా, దాంతో పాటు గ్రాట్యుటీ సొమ్ము కూడా పెరిగింది. ఆ నేపథ్యంలో గ్రాట్యుటీ సీలింగ్‌ను 20లక్షల వరకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పనిలో పనిగా దీన్ని అన్ని రంగాలకు ఉద్యోగులకు వర్తింపజేయడం విశేషం. ఈ చట్ట సవరణతో ఉద్యోగులందరికీ మేలు జరుగుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ట్వీట్‌చేశారు.

ఇంద్రావతి మిగులు నీళ్లు కాళేశ్వరానికి!

- పోలవరం నిలువ నీరు కావేరికి
- నదుల అనుసంధానానికి కేంద్ర పథకం
- నీటి వెతలు తీర్చేందుకు కృషి: జల సంరక్షణ దినోత్సవంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



న్యూఢిల్లీ: మహారాష్ట్రలోని ఇంద్రావతి నది మిగులు నీటిని తెలంగాణాలోని కాళేశ్వరానికీ,ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం నిలువ నీటిని కావేరికి మళ్ళించడం ద్వారా తమిళనాడు, కర్నాటకలతోసహా రెండు రాష్ట్రా ల్లో నీటి వెతలు తీర్చేందుకు కేంద్రం ఒక ప్రాజెక్టును ప్రాధాన్య క్రమంలో అమలు జేస్తోందని కేంద్ర జలవనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు.ఆయన ఈరోజు ఢిల్లీలో ఫిక్కీ నిర్వహించిన జల సంరక్షణ దినోత్సవం కార్యక్రమంలో ప్రసంగిస్తూ, వీలైన చోట్ల, వీలైన మేరకు ప్రతి నీటి బొట్టును ఆదా చేసేందుకు గల అవకాశా లను పరిశీలిం చి అమలు జేయాలనుకుంటున్నట్టు చెప్పారు. పోలవరం నిలువ నీటిని కృష్ణా నదిలోకి, అక్కడి నుంచి పెన్నానదికి మళ్ళిం చడం. తద్వారా కావేరీకి మళ్ళించడం ఈప్రాజెక్టులోని ముఖ్యాంశమని చెప్పారు.ఏటా 3000 శతకోటి ఘనపుటడు గుల గోదావరి జలాలు సముద్రంలో వృధాగా కలుస్తున్నాయని ఆయన అన్నారు. వెయ్యి శతకోటి ఘన పుటడుగుల నీటి ని కరవు ప్రాంతా లకు తరలిస్తే ఎన్నో సామా జి క,ఆర్థిక మార్పు లు వస్తాయని ఆయన అన్నారు. 300 శతకోటి ఘనపుటడుగుల నీటిని తొలుత గోదావరి నుంచి పోలవరం ప్రాజెక్టు ద్వారా కృష్ణా నదిలోకి మళ్ళించడం జరుగుతుందని చెప్పారు. ఆతర్వాత పెన్నా నదిపై నున్న సోమశిల జలాశయానికి మళ్ళించి క్కడి నుంచి తమిళనాడులో కావేరీపై గల గ్రాండ్ ఆనకట్టకు తరలించడం జరుగుతుం దని కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు చెప్పారు. పైపుల ద్వారా వంద శతకోటి ఘనపుటడుగుల నీటిని కావేరీకి మళ్ళించడం జరుగుతుం దని ఆ అధికారి చెప్పారు. దేశంలో మొత్తం30 నదుల అనుసంధా నం కార్యక్రమాలు ఉన్నాయనీ, వీటిలో ఐదు కార్యక్రమాల పని ఈ ఏడాది ప్రారంభంఅ వుతుందని గడ్కరీ చెప్పారు. అలాగే, ఉత్తరప్రదేశ్‌లో కెన్-బెట్వా నదుల అనుసంధాన కార్యక్రమం ద్వారా ఉత్తరప్రదేశ్ ,మధ్యప్రదేశ్ లకుప్రయోజనం చేకూరుతుందని చెప్పారు.

ప్రతినీటి బొట్టును పొదుపుగా వాడుకోవాలి

నీటిని పొదుపుగా వాడుకునేందుకు జల సంరక్షణ దినోత్సవం సందర్భంగా ప్రతిపౌరుడు ప్రతినబూనాలని దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు ఇచ్చారు.జలశక్తి ప్రాధాన్యతను ప్రజలకు వివరించడంకోసమే జల సంరక్షణ కార్యక్రమాన్ని ఏటా నిర్వహించడం జరుగుతోందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాగునీటికీ, సాగునీటికి ఇబ్బందులు లేకుండా చేసుకోవడానికి ప్రతి నీటి బొట్టును పొదుపుగా వాడుకోవాలని ఆయన పిలుపు ఇచ్చారు

తాటి, ఈత చెట్లపై పన్ను రద్దు

(మొదటిపేజీ తరువాయి)

సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ సభనుద్దేశించి గౌడ కులస్తుల సంక్షేమంపై ప్రకటన చేశారు. తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసేందుకు ప్రభుత్వం బహుముఖాలుగా పనిచేస్తోందని, ప్రధానంగా వ్యవసాయాభివృద్ధి, నీటి వనరుల అభివృద్ధి, కుల వృత్తులకు ప్రోత్సాహం వంటి కార్యక్రమాలను అమలు చేస్తోందని స్పష్టం చేశారు. గ్రామీణ వనరులను ఆశ్రయించి బతుకుదెరువు చేసుకుంటున్న వారి బతుకులను కాపాడటం, మరింత మెరుగు పర్చేందుకు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇలాంటి కులు వృత్తుల్లో వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న గౌడ సామాజిక వర్గం ప్రధానమైందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కల్లుగీత వృతతిగా జీవించే గౌడ కులస్తులు సమైక్య రాష్ట్రంలో తీవ్ర నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ గ్రామీణ జీవనంపై అవగాహన, పట్టింపులేని సమైక్య పాలకుల చర్యల మూలంగానే కల్లుగీత వత్తి మనుగడ ప్రశ్నార్థకమైందన్నారు. నాటి సమైక్య పాలనలో వీరికి ఎలాంటి అండ లభించలేదన్నారు. లిక్కర్‌లాబీల ప్రలోభాలకు తలొగ్గి కల్లు దుకాణాలను నిర్దాక్షిణ్యంగా మూసేసిన తీరును గుర్తు చేశారు. అప్పటి తెలంగాణ నేతలు ఈ దుర్మార్గాన్ని అడ్డుకోకపోగా వంత పాడటం దౌర్భాగ్యమన్నారు. గుడుంబా మహమ్మారి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుంటే కండ్లప్పగించి వేడుక చూశారని ఆరోపించారు. ఈ సామాజిక విధ్వంసంతో ప్రజల ఆరోగ్యం పాడై, గీత వృత్తి కల్లోలంలో పడిందన్నారు. తాను తెలంగాణ ఉద్యమ సమయంలో గీత సమస్యలపై పదేపదే ప్రస్తావించానని, అధికారంలోకి వస్తే కల్లు దుకాణాలను తెరిపిస్తామన్న హామీ మేరకు హైదరాబాద్‌లో దుకాణాలు తెరిపించామని గుర్తు చేశారు. గౌడ కులస్తుల అన్యాయాలను పరిష్కరించి, సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. గీత కార్మికులు చెట్టుపైనుండి పడి మరణించినా, శాశ్వత అంగవైకల్యం పొందిన కార్మికులకు పరిహారం చెల్లించడంలో గత ప్రభుత్వం తీవ్ర జాప్యం చేసిందన్నారు. తెలంగాణ ఏర్పడే నాటికి ఉన్న రూ. 6.38కోట్ల బకాయిలను ఏక కాలంలో చెల్లించామని చెప్పారు. అప్పటివరకు అరకొరగా ఇస్తున్న పరిహారాన్ని మానవీయ దృక్పథంతో పెంచామని చెప్పారు. గతంలో ఉన్న సాయం రూ. 2 లక్షలనుంచి రూ. 5 లక్షలకు పెంచినట్లు వెల్లడించారు. తెలంగాణకు హరిత హారంలో భాగంగా ఈత, ఖర్జూర మొక్కలను పెద్ద ఎత్తున నాటే కార్యక్రమం చేపట్టామని, ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా కోటి 70 లక్షల మొక్కలు నాటినట్లు చెప్పారు. రాబోయే కాలంలో చెరువు కట్టల మీద, చెరువు శిఖం, వాగుల వెంట, వొర్రలెవెంట, నదీ ప్రవాహానికి ఇరువైపులా ఈత, ఖర్జూర మొక్కలు విరివిగా నాటుతామని స్పష్టం చేశారు .

గౌడ, గీతవృత్తి ప్రకటనపై సీఎంకు కృతజ్ఞతలు

తెలంగాణ గౌడ సంఘాల సమన్వయ కమిటీ



హైదరాబాద్,ఆంధ్రప్రభ: రాష్ట్రంలోని గౌడ, కల్లుగీత వృత్తిదారుల సంక్షేమం తోపాటు అభివృద్ధిపై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అసెంబ్లీలో చేసిన ప్రకటనపై తెలంగాణ గౌడ సంఘాల సమన్వయ కమిటీ హర్షం ప్రకటించింది. గౌడ సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్ గురువారం సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో గౌరవ చైర్మన్ డాక్టర్ ఈడా శేషగిరిరావు గౌడ్, వర్కింగ్ చైర్మన్లు అంబాల నారాయణగౌడ్, ఎలికట్టె విజయ్‌కుమార్ గౌడ్, కోఆర్డినేటర్ గడ్డమీది విజయ్‌కుమార్ గౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలు మంద సుష్మా గౌడ్ తదితరులు ఉన్నారు. ముఖ్యంగా చెట్టుపన్ను రద్దుతోపాటు గౌడ భవనానికి 5 ఎకరాలు, రూ. 5 కోట్లు గీత వృత్తిదారుల ప్రమాదబీమా రూ. 5 లక్షల పెంపు వంటి వాటిపై ప్రకటన కల్లుగీత వృత్తి వారికి ఎంతో మేలు చేస్తుందన్నారు. అదేవిధంగా లైసెన్సు రెన్యువల్‌ను 5 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాలకు పెంపు చేయడంతో ఎంతో ఊరట లభిస్తుందని వారు స్పష్టం చేశారు.

గౌడ కులస్తుల సంబురాలు

గౌడ, కల్లుగీత వృత్తిదారుల సంక్షేమం తోపాటు అభివృద్ధిపై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అసెంబ్లీలో చేసిన ప్రకటనపై గౌడ కులస్తులు, కల్లుగీత కార్మికులు ఆనందోత్సహాలతో సంబురాలు చేసుకున్నారు. రాజకీయాలకు అతీతంగా గౌడ సంఘాలు వేడుకలు జరుపుకున్నాయి. సీతాఫల్‌మండీలోని ఎమ్మెల్యే కార్యాలయం దగ్గర సంబురాలు మిన్నంటాయి. టిఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు తీగుల్ల రామేశ్వర్ గౌడ్, కార్పొరేటర్లు ధనుంజయ్‌గౌడ్, సామల హేమ గౌడ్‌తోపాటు వివిధ గౌడ సంఘాల నేతలు బాల్‌రాజ్‌గౌడ్, నరసగౌడ్, దశరథ్‌గౌడ్, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గీతన్నలకు కేసీఆర్ నిజమైన నేత: ఎంపీ బూర నర్సయ్యగౌడ్

ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గీతన్నలకు నిజమైన నేత అని భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏ ప్రభుత్వం కూడా గీత కార్మికులను పట్టించుకోలేదని గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలి పారు. గీతా కార్మికుల సంక్షేమాన్ని దృష్టి లో పెట్టుకుని తాటిచెట్లపై చెల్లించే పన్ను రద్దు, నగరంలో గౌడ భవనం కోసం 5 ఎకరాల భూమితో పాటు నిర్మాణానికి రూ. 5 కోట్లు కేటాయించడంపైన ఎంపీ హర్షం వ్యక్తం చేశారు.

తొట్టెం కంపెనీపై సీబీఐ కేసు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : బ్యాంకులకు రూ. 1394.13 కోట్లను బాకీ పడ్డ హైదరాబాద్‌కు చెందిన ఒక ప్రైవేట్ కంపెనీపై సిబిఐ కేసు నమోదు చేసింది. వెంటనే బంజారాహిల్స్‌లోని కంపెనీ కార్యాలయంతో పాటు డైరెక్టర్ల ఇళ్ళపై దాడులు జరిపి సోదాలను నిర్వహించింది. బంజారాహిల్స్‌లోని కొన్నేళ్ళ క్రితం తొట్టెం పేరుతో ఒక సంస్థను తొట్టెం కవిత మరికొంత మంది డైరెక్టర్లుగా ఏర్పాటు చేశారు. ఈ సంస్థ ఈపీసీ కాంట్రాక్టర్లకు కావాల్సిన ఎస్టిమేషన్ తదితర పనులను చేసి పెట్టేది. రోడ్డు నిర్మాణం, నీటి ప్రాజెక్టుల డిజైనింగ్, భవనాల నిర్మాణం తదితర వాటికి ఈపీసీ తయారు చేసి సదరు కాంట్రాక్టర్లకు అందించేది. తాము చేసే ప్రాజెక్టు పనులను చూపించి తొట్టెం సంస్థ వేర్వేరు బ్యాంకుల నుంచి రూ. 1394.43 కోట్లను రుణంగా పొందింది. ఆ తర్వాత జూన్ 2012 నుంచి తీసుకున్న రుణాలను చెల్లించడం లేదు. దీంతో బ్యాంకర్లు సదరు సంస్థ ఆస్తులను నాన్ పర్‌ఫార్మెన్స్ అసెట్స్‌గా ప్రకటించాయి. అప్పటి నుంచి బ్యాంకర్లు సంస్థతో సంప్రదింపులు జరుపుతున్నా ఫలితం కనిపించడం లేదు. దీంతో సంస్థ నిర్వాకంపై కొన్నాళ్ళ క్రితం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇండస్ట్రియల్ ఫైనాన్స్ బ్రాంచ్ సిబిఐకి ఫిర్యాదు చేసింది.

విత్తు విపత్తుకు ఏదీ కట్టడి

- కఠినమైన విత్తన చట్టం అవసరమంటున్న నిపుణులు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నియంత్రణ పంచాయతీ
- లొసుగులతో పేట్రేగుతున్న వ్యాపారుల సిండికేట్
- ప్రతియేటా అన్నదాతలను నిండా ముంచుతున్నా కిమ్మనలేని దుస్థితి
- నేటికి 1966 నాటి చట్టమే... పట్టుబడితే జరిమానా రూ.500 మాత్రమే
- విత్తనమే శత్రువుగా మారి వ్యవసాయ రంగం కుదేలు
- నకిలీవని తేల్చేలోపే టన్నులకొద్దీ విత్తనాలు వ్యవసాయ క్షేత్రాలకు..
- నష్టం అంచనా ప్రతియేటా రూ. 5వేల కోట్లు!



హైదరాబాద్, ఆంధ్రప్రభ : విత్తు విపత్తు ప్రభుత్వాలను సైతం సవాలు చేస్తోంది. కట్టడి చేసే అధికారాలు లేక సీడ్ విజిలెన్స్ విభాగం అధికారులు నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. నేటికీ 1966నాటి విత్తన చట్టమే అమల్లో ఉండడంతో నామమాత్రపు చర్యలతోనే అక్రమాక్కులు బయటపడుతు న్నా రు. కట్టడికి ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా విత్తన వ్యాపారులు సిండికేట్‌గా మారి లొసుగులే అదునుగా పేట్రేగిపోతు న్నారు. ప్రతియేటా అన్నదాతను నిండా ముం చుతున్నా కిమ్మనలేని దుస్థితి నెలకొంది. ఎక్కడై నా నకిలీ విత్తనాలు పట్టుబడితే బాద్యునికి విధిం చే జరిమానా గరిష్టంగా రూ.500 మాత్రమే. అంతకు మించి అధికారులు చర్యలకు పూనుకుం టే వారు న్యాయస్థానాలను ఆశ్రయించి మొట్టి కాయలు వేయిస్తున్నారు. పంటకు ప్రధానమైన విత్తనమే శత్రువుగా మారి అన్నదాతలను వెంటాడుతున్న నకిలీ విత్తనా లకు అడ్డూ, అదుపూ లేకుండా పోతోం ది. నియంత్రణకు ప్రభుత్వం ఎన్నిరకాలుగా ప్రయత్నాలు చేస్తున్నా అవేవీ ఉపయో గకరంగా కనిపించడం లేదు. పెట్టుబడుల భారం విపరీతం గా పెరిగి, రకరకాల విపత్తులతో, చివరకు గిట్టుబాటు కాని ధరలతో సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటున్న వ్యవసాయ రంగానికి నకిలీ విత్తనాల బెడద మనుగడను ప్రశ్నార్థకం చేస్తోంది. ఏ రకం విత్తనాలైనా... వాటిని భూమిలో వేస్తేతప్ప అవి నకిలీవో, ఒరిజినల్‌వో తెలుసు కోలేని పరిస్థితి నెలకొంది. దీంతో వ్యవసాయా ధికారులు, టాస్క్‌ఫోర్స్ బృందాలు కూడా ఏమీ చేయలేక పోతున్నా యి. దీంతో వ్యవసా యాన్నే నమ్ము కున్న రైతులకు విత్తనమే ప్రధాన శత్రు వు గా మారుతోంది.



ప్రతియేటా ఇదేతంతు..

వ్య వ సాయ రంగం కుదేలవుతోంది. ప్రభుత్వప రంగా ఎన్ని ప్రోత్సాహకాలు, రాయితీలు అందించినా అవి ఆశించిన ఫలితా లను ఇవ్వ లేకపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో నూతన విత్తన చట్టం తీసుకు రావ డం ఆవశ్యకమని సామా జిక, వ్యవ సాయరంగ నిపుణులు చెబుతున్నప్పటికీ, ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల మధ్య పంచాయతీ కొనసాగుతోంది. ఘరానా మోసాలకు అనేక మార్గాలను కనుగొన్న ప్రస్తుత పరిస్థితుల్లో 1966 నాటి విత్తన చట్టంలో ఉన్న లొసు గులు వ్యాపారు లకు వ రంగా మారుతు న్నా యి. వి త్తన పంపి ణీలో అక్రమాలకు పాల్పడినా, నకిలీ రకాలు సరఫరా చేసినా, నాసిరకం విత్తనాలు తయారు చేసినా సీడ్ యాక్ట్ ప్రకారం ఐదు వందల రూపాయలు మాత్రమే జరిమానా ఉండడంతో అక్రమ వ్యాపారులకు డీలర్లకు లెక్కలేకుండా పోతోంది. ఏటా కోట్లాది రూపా య ల అక్రమ సంపాదనకు పాల్ప డుతున్న వారు ఒకవేళ పట్టుబడినా ప్రభు త్వం విధించే జరిమానా అతి తక్కువ ఉండడం తో యదేచ్ఛగా వ్యాపా రాలు సాగిస్తున్నారు.

నియంత్రణకు మానవ వనరుల కొరత

నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రాకముందుగానే అరికట్టడానికి ప్రభుత్వం వద్ద సరైన మానవ వనరులు, యంత్రాంగం లేదు. బాద్యుల్ని గుర్తించి నియంత్రించడంలో టాస్క్‌ఫోర్స్ అధికారుల్లో చిత్తశుద్ధి కొరవడుతోంది. అదును చూసి సరిగ్గా సీజన్ ప్రారంభంలోనే ఆ విత్తనాలను మార్కెట్లో కి ప్రవేశపెడుతున్న అక్రమార్కులు మాత్రం రెండు చేతులా సంపాదిస్తున్నారు. ఒక్కసారిగా లక్షల టన్నుల వివిధ రకాల విత్తనాలు గ్రామస్థాయికి చేరుకోవడంతో వాటిని పరిశీలించి పట్టుకోవడానికి అధికారులకు సమయం సరిపోవడంలేదు. ఆ విత్తనాలు నకిలీవన్న విషయం తెలుసుకునేలోపే టన్నులకొద్దీ విత్తనాలు వ్యవసాయ క్షేత్రాలకు చేరుతున్నాయి. భూమిలో వేసిన వారంపది రోజులకు గానీ అవి మొలకెత్తకుంటే తప్ప నకిలీవన్న విషయం బహిర్గతం కావడంలేదు. ఆ తర్వాత టాస్క్‌ఫోర్స్ బృందాలు రంగంలోకి దిగి విచారణ జరిపేలోగా పుణ్యకాలం కాస్త గడిచిపోతోంది. ముఖ్యంగా ఎక్కువ ధరలు పలికే పత్తి, మిరప, ఉల్లి విత్తనాల విషయంలో కల్తీ ఎక్కువగా జరుగుతోంది.

సత్యం బ్రూయాత్, ప్రియం బ్రూయాత్
నబ్రూయాత్ సత్యమప్రియం, ప్రియంచ నానృతం బ్రూయాత్

ఆంధ్రప్రభ

శుక్రవారం 23 మార్చి 2018

కల్లోల సాగరంలో విద్యాకుసుమం!

ఆఫ్ఘనిస్తాన్‌లోఎంత మార్పు...తాలిబన్ల పాలనలో గడపదాటని యువతులు ఇప్పుడు చదువుకుంటున్నారు. అడ్డాల్లో పిల్లలతో పరీక్షలకు హాజరవుతున్నారు. ఇదంతా తాలిబన్లపాలన సంస్కృతి అంతానికి చిహ్నమనుకోవచ్చు, లేదా, తాలిబన్ల దాడులకు సైతం వెరవకుండా ముస్లిం మహిళల్లో విద్యా వ్యాప్తి కోసం యూసఫ్ మలాలా కృషి ఫలితం అనుకోవచ్చు. యూసఫ్ మలాలా తాలిబన్ల దాడిలో తీవ్ర గాయాలతో చావు, బతుకుల మధ్య కొట్లాడి చివరికి మృత్యుంజయురాలైన సంగతి తెలిసిందే. తాలిబన్లపాలనలో మహిళల పరిస్థితి చాలా దారుణంగా ఉండేది. మహిళలను గడపదాటనిచ్చేవారు కారు. బురఖా లేకుండా ఒక్క క్షణం కూడా తిరగనిచ్చేవారు కారు. మహిళల హక్కులను కాలరాసేవారు. తాలిబన్ సంస్కృతి ఇప్పటికీ, ఆఫ్ఘన్ సరిహద్దులోని స్వాత్ లోయలో అమలులో ఉంది. స్వాత్ లోయలో తాలిబన్లు సమాంతర పాలన సాగిస్తున్నారు. అక్కడ ప్రభుత్వ ఉత్తర్వులను ఎవరూ ఖాతరు చేయరు. తాలిబన్లది మధ్యయుగాల నాటి అరాచకపాలన..రాక్షస పాలన.. తాలిబన్లను తలదన్నే రీతిలో ఇప్పుడు ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా (ఐసీస్) ఉగ్రవాదుల దాడులు మానవజాతికే మచ్చ తెస్తున్నాయి. ఇరాక్‌లో 39 మంది నిస్సహాయులైన బందీలను హత్య చేసిన తీరు ఇందుకు తాజా నిదర్శనం. ఆఫ్ఘన్ రాజధాని కాబూల్‌లో కొద్ది రోజుల క్రితంనాటి మారణ కాండ తాలిబన్లూ, ఐసీస్ ఉగ్రవాదులూ కలిస్తే ఎలా ఉంటుందనడానికి ప్రత్యక్ష నిదర్శనం. ఇంతటిమారణ హోమం లోనూ, ఆఫ్ఘని స్థాన్‌లో పరీక్షలు యథావిధిగా జరుగుతున్నాయన్నా, వాటికి మహిళలు హాజరవుతున్నారన్నా ఆశ్చర్యం కలిగించే విషయమే. ఆఫ్ఘన్‌లోని డేకుండీ ప్రావిన్స్‌లోనిల్లీ సిటీలో జహాన్ తాబ్ అనే యువతి రెండు నెలల పసికందును అడ్డాల్లో పెట్టుకుని పరీక్షా కేంద్రానికి హాజరైన దృశ్యం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయినప్పుడు యావత్ ప్రపంచం దిగ్భ్రాంతి చెందింది. మహిళలకు కుల, మత, జాతి, ప్రాంతాల వివక్ష లేకుండా పట్టుదల, కార్యదీక్ష ఎక్కువ. జహాన్ తాబ్ భర్త పేద కుటుంబానికి చెందిన రైతు. తాను చదువుకుని కుటుంబాన్ని ఆదుకోవాలన్న పట్టుదలతో ఆమె పరీక్షలకు హాజరవుతోంది. ఇప్పటికే ఇద్దరు బిడ్డలకు తల్లయిన తాబ్ మూడో బిడ్డను రెండు నెలల క్రితం ప్రసవించింది. కుటుంబ, మత సంప్రదాయాలకు ఏమాత్రం ఇబ్బంది లేకుండానే చదువు కొనసాగించడం ఆమెలోని పట్టుదలకు అద్దం పడుతోంది. తాబ్ వంటి మహిళలు ఎంతో మంది చదవుకుని ఉద్యోగాలు చేయాలని కలలు కంటున్న వారెంతో మంది ఆఫ్ఘనిస్థాన్‌లో ఉన్నారు. ఆఫ్ఘనిస్థాన్ తాలిబన్ల పాలనను అంతమొందించేందుకు జరిగిన పోరులో కాబూల్, కాందహార్‌లతో సహా పెక్కు నగరాలు, పట్టణాలు ఛిద్రమయ్యాయి. అనేక గ్రామాలు నామరూపాలు లేకుండా పోయాయి. ఆఫ్ఘన్ పునర్నిర్మాణ కార్యక్రమం పద్నాలుగు సంవత్సరాలుగా కొనసాగు తున్నా పూర్తి కాకపోవడానికి తాలిబన్లు మాత్రమే కాకుండా, పాక్ కేంద్రంగా పని చేస్తున్న హఖానీ గ్రూపు ఉగ్రవాదుల దాడులు కూడా ముఖ్యకారణం. హఖానీ గ్రూపు ఉగ్రవాదులపై చర్యలు తీసుకోనందుకే పాక్ ప్రభుత్వానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సాయాన్ని నిలిపి వేశారు. ఆఫ్ఘనిస్థాన్ పునర్నిర్మాణంలో భారత్ ఎంతో సాయపడు తోందని ట్రంప్ అనేక సందర్భాల్లో ప్రశంసించారు. భారత్ నుంచి కాబూల్ చేరుకుంటున్న సహాయ సామగ్రిని తాలిబన్లు, ఇతర ఉగ్రవాదులు మధ్యలోనే నిలిపివేసి, సహాయసంస్థల కార్యకర్తలపై దాడులు చేయడం నిత్యకృత్యమయింది. తాలిబన్లపాలన అంతమైనా, ఆఫ్ఘనిస్థాన్‌లో గంజాయి సాగు, ఎగుమతులు యథేచ్ఛగా సాగుతు న్నాయి. వాటిని అడ్డుకుంటున్నందుకు ప్రతీకారంగా కూడా తాలిబన్లు దాడులు చేస్తున్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు కేంద్రంగా కాబూల్, కాందహార్ పేరు మోసాయి. చదువు, ఉద్యోగాల పట్ల ఆసక్తి ఉన్న యువకులను సైతం ఇలాంటి అక్రమ వ్యాపారాల్లో దింపుతు న్నారు. గతంలో తాలిబన్లు స్వాధీనం చేసుకున్న విద్యా సంస్థలను సంకీర్ణ దళాలు క్రమంగా ఖాళీ చేయిస్తున్నాయి. దాంతో సంకీర్ణ దళాల వాహన శ్రేణులపై తరచూ తాలిబన్లు దాడులకు దిగుతున్నారు. దాదాప పద్నాలుగు సంవత్సరాల నుంచి తాలిబన్ నగరాలు ,పట్టణాలు సంకీర్ణ దళాల అధీనంలో ఉన్నా, తాలిబన్లను భద్రతాదళాలు పూర్తిగా తరిమి కొట్ట లేకపోయాయంటే వారికి స్థానికుల నుంచి సాయం అందుతోందన్న ఆరోపణలు నిరాధారం కాదు. స్థానికులలో తాలిబన్లకు స్థానికుల్లో భయం చేత కొందరు, అభిమానం వల్ల కొందరు సాయపడుతున్నారు. కాబూల్‌లోని భారత దౌత్య కార్యాలయం సమీపంలో ఎన్నో సార్లు దాడులు జరిగాయి. ఆఫ్ఘన్ నుంచి సంకీర్ణ దళాల ఉప సంహరణకు అమెరికా తనకు తాను విధించుకున్న గడువులను పొడిగించుకుంటూ పోతోంది. నాటో దళాలు లేనిదే ఆఫ్ఘన్‌లో భద్రత లేదన్న వాస్తవాన్ని ట్రంప్ గ్రహించారు. ఆయన సంకీర్ణ దళాల ఉప సంహరణ గురించి మాట్లాడటం లేదు. ఇప్పటికే కొనసాగుతున్న దళాలకు అదనంగా మరికొంతమంది సైనికులను ఆఫ్ఘన్ పంపించారు. ఆఫ్ఘనిస్థాన్‌పై దాడి తర్వాత అమెరికా ఇంతవరకూ పాక్ కి మూడు ట్రిలియన్ డాలర్ల సాయంఅందించింది. ఇందులో అత్యధిక భాగం తాలిబన్లు, హఖానీ గ్రూపు, అల్ ఖైదా ఉగ్రవాదులను అరికట్టడానికే. పాక్ మాత్రం అమెరికా నుంచి సాయం అందుకుం టూనే ఉగ్రవాదానికి ఊపిరినిస్తోంది. అందుకే, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాక్ పేరు చెబితే మండిపడుతున్నారు.


కాషాయానికి కషాయం!

ఎండాకాలంలో కమలం పార్టీకి వణుకుపుట్టింది. హిమాలయాల మీదుగా వచ్చే చల్లని గాలులు దీనికి కారణం కాదు. లోక్‌సభ ఉప ఎన్నికల్లో వీచిన వ్యతిరేక పవనాలు బీజేపీ వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. సాధారణ ఎన్నికలు ఏడాది దూరంలోనే ఉన్న క్రమంలో ఈ వ్యతిరేక పవనాలు దక్షిణాదికి వ్యాపిస్తే కాషాయదళం భవిష్యత్తు అగమ్యగోచరమే కాగలదు.

ఉత్తరభారతంలో అతిపెద్ద హిందీ భాషా రాష్ట్రాలైన యుపి, బీహార్‌లలో 3 లోక్‌సభ స్థానాలలో పరాజయం బిజెపి ప్రతిష్ట క్షీణిస్తోందనడానికి ప్రబలనిదర్శనం. రెండు దశాబ్దాలుగా ప్రత్యర్థులుగా ఉన్న మాయావతి బిఎస్‌పి - అఖిలేష్ సమాజ్‌వాదీ పార్టీ ఈ ఉప ఎన్నికల్లో అవగాహనకు రావడం, నిషద్ పార్టీ, పీస్ పార్టీ, సిపిఎం, ఫార్వర్డ్ బ్లాక్, ఎన్‌సిపి, అజిత్‌సింగ్, ఆర్‌ఎల్‌డి పార్టీలు మద్దతు కూడగట్టడంలో అఖిలేష్ ప్రదర్శించిన చాణక్యంతో ఈ విజయం సాధ్యమైంది. కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ ఎదురులేని అధికారం చెలాయిస్తున్నా, యుపిలో కమలం పార్టీయే అధికారంలో ఉన్నా 2 చోట్ల బిజెపి ఓడిపోవడం చూస్తే ఉత్తరాదిలో మోడీకి ఎదురుగాలి వీస్తోందనడానికి స్పష్టమైన నిదర్శనం. 2017లో 403 స్థానాలు గల యుపి శాసనసభకు ఎన్నికల్లో బిజెపి మూడింట రెండువంతులు 325 స్థానాలు గెలిచి, 48.7 శాతం ఓట్లు సాధించి అప్రతిహతంగా పురోగమించడంతో ఠాకూర్ సామాజికవర్గానికి చెందిన యోగి ఆదిత్యనాథ్, కుశ్వాహో బిసి వర్గానికి చెందిన కేశవ ప్రసాద్ మౌర్య తమ తమ లోక్‌సభ స్థానాలకు రాజీనామా చేసి యుపి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులుగా పదవీ బాధ్యతలు చేపట్టారు. యుపి అసెంబ్లీ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీకి 47 సీట్లు, 1.8 శాతం ఓట్లు, మాయావతి బహుజన సమాజ్ పార్టీకి 22.2 శాతం ఓట్లు, 19 సీట్లు వచ్చాయి. ఎస్‌పి, బిఎస్‌పిల ఓట్లు మొత్తంగా 40.8 శాతం అయినా బిజెపి కంటే తక్కువే. 2014 లోక్‌సభ ఎన్నికల్లో యుపిలోని 80 లోక్‌సభ స్థానాలకు గాను బిజెపి స్వయంగా 71, మిత్రపక్షం అప్నాదళ్ 2, మొత్తం 73 సీట్లు గెలిచి, 43.3 శాతం ఓట్లు సాధించగా, సమాజ్‌వాదీ పార్టీ 5 సీట్లు, 22.2 శాతం ఓట్లు, బిఎస్‌పికి ఒక్కసీటు రాకున్నా 19.6 శాతం ఓట్లు, కాంగ్రెస్ 2 లోక్‌సభ స్థానాలు గెలిచాయి.

బీహార్‌లో 2014 ఎన్నికల్లో గెలిచిన అరారియా లోక్‌సభ స్థానాన్ని, జెహనాబాద్ అసెంబ్లీ స్థానాన్ని రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీ భారీ మెజారిటీతో నిలుపుకోవడం ఆ రాష్ట్రంలో సామాజిక న్యాయశక్తులు, పార్టీలు మళ్ళీ బలం పుంజుకుంటున్నాయనడానికి నిదర్శనం. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో లాలూప్రసాద్ ఆర్‌జెడీ, కాంగ్రెస్, జితిన్‌రాం మాంజీ హిందూస్థాన్ అవామీ మోర్చాలతో మహాకూటమిని కూర్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి నితిశ్‌కుమార్ ఆ తర్వాత లాలూ, ఆర్జేడీతో విభేదాలు తీవ్రం కావడంతో మళ్ళీ పాత నేస్తం బిజెపితో జట్టుకట్టి కమలంతో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పరచారు. మహాకూటమి తరఫున గెలిచిన నితీశ్‌కుమార్ రాజకీయ అవకాశవాదంతో కమలనాథులతో కలిసిపోవడాన్ని బీహార్ ప్రజలు హర్షించలేదని ఈ ఉపఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. బబువా అసెంబ్లీ స్థానాన్ని బిజెపి నిలుపుకోవడం వారికి కొంత ఊరట.

పశు దాణా అవినీతి కేసులో శిక్షపడి ఆర్జేడీ అధినేత జైలులో ఉన్నా ఆయన కుమారుడు తేజస్వి ప్రసాద్ యాదవ్ అరారియా లోక్‌సభ, జెహనాబాద్ అసెంబ్లీ స్థానంలో పార్టీని విజయపథంలో నడిపించడంలో సఫలీకృతుడయ్యారు. గతంలో బిజెపితో జట్టుకట్టిన బీహార్ మాజీ సిఎం జితిన్‌రాం మాజీ ఇటీవల ఆర్జేడీ కూటమిలో చేరడంతో వారికి మహాదళితుల మద్దతు లభించినట్లైంది. పెద్ద హిందీ రాష్ట్రాలైన యుపి 80, బీహార్ 40 మొత్తం 120 లోక్‌సభ స్థానాల గెలుపోటములు 2019 ఎన్నికల్లో కేంద్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చే పార్టీ కూటములను నిర్ణయించడంలో కీలకపాత్ర వహించనున్నాయి. 2017 నుండి ఇప్పటివరకు జరిగిన అమృతసర్, శ్రీనగర్, మలప్పురం, గురుదాస్‌పూర్, అజ్మీర్, అల్వార్, తేలచేరియా, కోరఖ్‌పూర్, ఫూల్‌పూర్, అరారియా వంటి 10 లోక్‌సభ స్థానాలకు జరిగిన ఉప



ఎన్నికల్లో అధికార బిజెపి ఓటమిని బట్టి చూస్తే ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని ఎన్‌డిఏకు ముఖ్యంగా మోడీ - అమిత్‌షాల అహంకార పూరిత, నియంతృత్వ, నిర్లక్ష్య ధోరణికి, ప్రజావ్యతిరేక పాలనపై ఆగ్రహం పెల్లుబుకుతోందనడానికి స్పష్టమైన సంకేతం. సొంత రాష్ట్రం గుజరాత్‌లో మాయోపాయాలతో స్వల్ప మెజారిటీతో సాధించిన విజయం, ఇటీవల త్రిపురలో కేవలం 4155 ఓట్లు ఆధిక్యంతో 19 ఎక్కువ సీట్లు గెలిచి, వామపక్షాల కోటకు గండికొట్టి అధికారంలోకి రావడం, నాగాలాండ్, మేఘాలయలో మిత్రపక్షాలతో కలిసి సంకీర్ణ ప్రభుత్వాలను ఏర్పరచడంతో తమకు ఎదురు లేదని కమలనాథులు అహంకరిస్తూ వచ్చారు. అదీగాక ఎన్‌డిఏలో భాగస్వాములైన శివసేన, తెలుగుదేశం వంటి మిత్రపక్షాలను అవమానించడమే పనిగా పెట్టుకున్నారు. సరైన చర్చ, నిర్దిష్ట కార్యాచరణ లేకుండా ఆంధ్రప్రదేశ్‌ను రెండుగా విభజించిన ఫలితంగా భారీ లోటును, రాజధాని నగర నిర్మాణం, పరిశ్రమల స్థాపన పోలవరం వంటి బహుళార్థ సాధక ప్రాజెక్టు నిర్మాణం వంటి ఎన్నో కీలక కర్తవ్యాలను నిర్వహించాల్సిన ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం నిధులివ్వకుండా కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తున్న మోడీ నిరంకుశ ధోరణికి నిరసనగా తెలుగుదేశం పార్టీ తాజాగా ఎన్‌డిఏ నుండి వైదొలగింది. ఎన్‌డిఏ భాగస్వామిగా ఉన్న బీహార్ రాష్ట్రీయ లోక్ సమతా పార్టీ కూడా రేపోమాపో ఎన్‌డిఏ నుండి వైదొలగనుంది. బీహార్ ఉప ఎన్నికల ఫలితాల నేపథ్యంలో లోక్ జనశక్తి పార్టీ అధినేత కేంద్రమంత్రి రామ్‌విలాస్ పాశ్వాన్ దళిత ఎంపిలకు విందులిచ్చి తాజా పరిస్థితిని సమీక్షించడం యుపిఏ కన్వీనర్ సోనియాగాంధీ ఈ నెల 20న మిత్రపక్షాలతో సమావేశం కావడం చూస్తే దేశంలో రాజకీయ వేడి రాజుకుని లోక్‌సభకు ముందే ఎన్నికలొచ్చే పరిస్థితి రావచ్చునంటున్నారు. ఇప్పటికే మిత్రపక్షం శివసేన దూరమైంది. ప్రస్తుతం లోక్‌సభలో బిజెపి బలం కేవలం 273. సాధారణ మెజారిటీకి ఒకటి మాత్రమే ఎక్కువ. తెలుగుదేశం, జగన్ వైఎస్‌ఆర్ పార్టీలు ఎన్‌డిఏ సర్కారుపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన నేపథ్యంలో మిత్రపక్షాలు దూరమై, మరికొందరు బిజెపి ఎంపిలు వ్యతిరేకంగా ఓటేస్తే మోడీ ప్రభుత్వ పతనం ఖాయం. త్రిపురలో బిజెపికి 43 శాతం ఓట్లు, 35 సీట్లు రాగా, సిపిఎం ఫ్రంట్‌కు 42.7 శాతం ఓట్లు, 16 సీట్లు వచ్చాయి. ఇండిజినస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర వంటి వేర్పాటువాద శక్తులతో జతకట్టినా ఓట్ల తేడా కేవలం 0.3 శాతమే. మేఘాలయలో 2,

నాగాలాండ్‌లో 12 సీట్లు మిత్రపక్షాల పొత్తుతో కమలం పార్టీ గెలిచింది. అస్సాంలో గణపరిషత్, బోడో పీపుల్స్ ఫ్రంట్ పొత్తుతో బిజెపికి అధికారంలోకి వచ్చింది. గోవా, మణిపూర్‌లలో కాంగ్రెస్ ఎక్కువ సీట్లు గెలిచినా ధనం, పదవులు ఎరవేసి కమలం ప్రభుత్వాలను ఏర్పరిచింది. అరుణాచల్‌ప్రదేశ్‌లో టోకుగా ఎంఎన్‌ఏలను కొని కమలం పార్టీ ప్రభుత్వాన్నేర్పరిచింది. తాజాగా మహారాష్ట్రలో కాంగ్రెస్ - ఎన్‌సిపిలు చేరువై వచ్చే ఎన్నికల్లో సమైక్యంగా పోటీచేసే యోచనలో వున్నాయి. కర్ణాటకలో బిజెపి గెలవడం అంత సులువుగా లేదు.

ఎన్‌డిఏ నుండి వైదొలగిన తెలుగుదేశంతో వామపక్షాలు పొత్తు పెట్టుకుంటే మెరుగైన ఫలితాలు రావచ్చు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్‌లలో అధికారంలో ఉన్న బిజెపిపై అసంతృప్తి రేగుతున్నట్లు ఉప ఎన్నికలు, స్థానికసంస్థల ఎన్నికల ఫలితాలలో స్పష్టమైంది. పెద్దనోట్ల రద్దు, తగు ఏర్పాట్లు లేకుండా జిఎస్‌టి అమలు, బ్యాంకుల మొండి బాకీలు రూ.10 లక్షల కోట్లకు చేరడం, వేల కోట్లు, రుణాలు తీసుకున్న ఆర్థిక నేరస్థులు విదేశాలకు పారిపోయినా మోడీ సర్కారు నిర్లక్ష్యంగా వ్యవహరించడం, ఖాతాదార్లపై బ్యాంకులు కనీస నిల్వ పేరిట భారీ జరిమానాలు వేయడం, ఉద్యోగ, ఉపాధి కల్పనలో, గ్రామీణ దుస్థితి తొలగింపు, పంటలకు గిట్టుబాటు ధరల కల్పనలో విఫలమైన మోడీ సర్కారుపై దేశమంతటా ఎదురుగాలి వీస్తోంది. ఈ జనాగ్రహం ప్రభంజనమైతే మోడీ ప్రభుత్వానికి ముందుంది ముసళ్ళపండుగ.

-పతకమూరు దామోదర్ ప్రసాద్,
9440990381

ప్రశ్నించే హక్కును కాపాడుకుందాం!

ప్రశ్నించే హక్కు తెలంగాణ మట్టిలో, గాలిలో, నీటిలోఉంది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక ఈ భావజాలాన్ని మసకబార్చేందుకు కుట్ర జరుగుతోం దనిపిస్తోంది. ప్రశ్నించే భావజాలాన్ని ఉద్యమకాలంలోనే ముఖ్యమంత్రి కెసిఆర్ గుర్తించారు. జాయింట్ యాక్షన్ కమిటీకి నేతృత్వం వహించిన కోదండరామ్ తన అనుమతి లేకుండానే సాగరహారం, మిలియన్ మార్చ్ నిర్వహిస్తే, ప్రజల నుంచి విశేషమైన స్పందన లభించింది. దానిని చూసి తనపార్టీతో సహా తానుకూడ అనివార్యంగా ఆ మిలియన్ మార్చ్ ఉద్యమంలో భాగస్వాములయ్యారు. పైకి తాను భాగస్వామి అయినా, అంతర్గతంగా కేసీ ఆర్ మాత్రం ఆగ్రహంగానే ఉన్నారు. ప్రశ్నించే భావజాలంఎప్పటికైనా ప్రమాదమని గుర్తించారు. తానుఅధికారంలోకి వస్తే ఈభావజాలం తనకూ, తన పాలనకూ ఆటంకంగా మారుతుందని భావించారు. ఇందుకోసం టిఆర్ ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో రూపకల్పన పేరిట మేధావులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ సమావేశానికి పత్రికరంగ ప్రతినిధులను కూడా ఆహ్వానించారు. వారందరినీ భావోద్వేగాలకు గురి చేసి తన వైపునకు తిప్పుకున్నారు. స్వతహాగా సునిశితమైన ఆలోచన కలిగిన కేసీఆర్ ఆట, పాటకున్న బలాన్ని అంచనా వేశారు. కళాకారులను ఒక పథకం ప్రకారం ఉపాధి పేరుతో అందరినీ తన దారికి తెచ్చుకున్నారు. కవులు, కళాకారులను తన వైపునకు తిప్పుకున్నారు. తన మాటకువ్యతిరేకం చెపితే అధికారులకు ప్రాధాన్యత లేని పదవులను కట్టబెట్టారన్న భయంతో కొందరూ, రిటైరైన తర్వాత సలహాదారుల పదవులపై ఆశతో మరి కొందరూ అధికారులంతా ఆయన భజనపరులుగా మారిపోయారు. అలాగే, కవులూ, మేధావులూ కొందరు ఆయన నిర్ణయాలను ప్రశ్నిస్తే ఏమవుతుందోనన్న ఆందోళనలో ఉన్నట్టు కనిపిస్తోంది. సమైక్య పాలనలో లేని రీతిలో ఐపీసీ 506, 507 సెక్షన్లను మార్పు చేసేందుకూ, సామాజిక మాధ్యమాల్లో విమర్శిస్తే జైళ్ళలో పెట్టేందుకూ కుట్రలు జరుగుతున్నాయి. ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభం అయిన పత్రికా వ్యవస్థనూ వదిలి పెట్టలేదు. తెలంగాణ ఉద్యమంలో భాగంగ మీడియా ప్రతినిధులు మిలిటెంట్ తరహాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని విమర్శించారు. తాను స్వయంగా టీన్యూస్, నమస్తే తెలంగాణ పత్రికలను ఏర్పాటు చేయించి మీడియా స్వేచ్ఛను ఉపయోగించుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై అవి తీవ్ర స్థాయిల విమర్శలు చేశాయి. అధికారంలోకి రాగానే పరిస్థితి మారిపోయింది. తెలంగాణ ప్రజాప్రతినిధులకు వ్యతిరేకంగా ఒక ఛానల్‌లో వచ్చిన కథనాన్ని అడ్డుపెట్టుకుని రెండు చానల్స్ ప్రసారాలనుఏడాది పాటు నిలిపివేయించారు. తనకు తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాసిన లేదా వెలువరించిన మీడియాకుప్రభుత్వ ప్రకటనలు నిలిపివేయించారు. ప్రశ్నించేవారందరినీ అరెస్టు చేయించి జైళ్ళకు పంపడం నిత్యకృత్యం అయింది. మంద కృష్ణ మాదిగ వంటి వారిని రోజుల కొద్దీ జైళ్ళలో మగ్గేట్టు చేశారు. తెలంగాణ ఏర్పడితే సామాజిక న్యాయం జరుగుతుందనీ, పౌరహక్కులు ఉంటాయని స్వేచ్ఛా, సౌభ్రాతృత్వాలు వెల్లివిరుస్తాయని ఆశించాయి. ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. మేధావులు, ప్రజా సంఘాల వారు ఇలాంటి ధోరణులను చూస్తూ ఊరుకోవడం దారుణం. సొంతపార్టీలో సైతం అంతర్గత ప్రజాస్వామ్యం అనేపదాన్ని లేకుండా చేసి ప్రశ్నించే గొంతులను కాలరాసి, ప్రశ్నించే గొంతులను నులిమేస్తున్న కేసీఆర్ తీరుపై కళాకారులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, పౌర హక్కుల సంఘాల నేతలు, నిజాయితీగల అధికారులు మేల్కోవాలి, అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ లో వచ్చిన మార్పును గమనించాలి. తెలంగాణగడ్డకు ఉన్న సహజత్వాన్ని ప్రశ్నించే తత్వాన్నీ, పోరాడే గుణాన్ని కాపాడుకోవాలి. ఆ ఉద్యమ భావజాలమే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష.



-డాక్టర్ శ్రవణ్ దాసోజు,
అధికార ప్రతినిధి, తెలంగాణ కాంగ్రెస్

అధ్యయన శీలి భగత్ సింగ్

నన్ను ఉరితీసిన తర్వాత నా విప్లవ భావాలు ఈ సుందరమైన మాతృభూమి అంతటా వ్యాపిస్తాయి. బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు, బతికున్న భగత్‌సింగ్ కంటే చనిపోయిన భగత్‌సింగ్ మరింత ప్రమాదకారి. మా భావాలు మన యువతను ఆవహిస్తాయి. స్వాతంత్ర్యం కోసం, విప్లవం కోసం పరితపించేట్లు చేస్తాయన్న దృఢమైన విశ్వాసాన్ని భగత్‌సింగ్ ఉరిశిక్ష ప్రకటించిన అనంతరం వ్యక్తం చేశాడు.

భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ 24 ఏళ్ళకే దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికంబం ఎక్కిన త్యాగశీలురు. ఇంక్విలాబ్ - జిందాబాద్, సామ్రాజ్యవాద్ ముర్దాబాద్ అని వారిచ్చిన నినాదాలు యావ జ్జాతికి స్ఫూర్తిదాయకంగా మారి సామ్రాజ్యవాదులను గడగడ లాడించాయి. భగత్‌సింగ్‌లో విశిష్టమైన ప్రత్యేక లక్షణాలు ఉన్నాయి. ఆయనో గొప్ప అధ్యయనశీలి, ఆలోచనాపరుడు. అందుకే విప్లవం, సోషలిజం, దేవుడు, మతం, టెర్రరిజం, హోల్‌టైమర్ల ఆవశ్యకత, పార్టీ పని ఎక్కడ, ఎలా చేయాలి. అనే విషయాలపై అభిప్రాయాలను స్పష్టంగా వివరించాడు.




నేడు భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ వర్ధంతి

కేవలం నమ్మడం - మరీ గుడ్డిగా నమ్మడం చాలా ప్రమాదకరమైంది. అలాంటి అంధ విశ్వాసం మన మెదళ్ళను మొద్దుపరిచి అభివృద్ధి నిరోధకులుగా తయారు చేస్తుందని అంటూ విప్లవమనే ఆయుధం ఆధునిక ఆలోచనలతో పదునెక్కుతుంది అంటారు భగత్‌సింగ్. అభ్యుదయం కోసం నిలబడే ప్రతి వ్యక్తీ పాత విశ్వాసాలకు సంబంధించిన ప్రతిదాన్ని ప్రశ్నించాలి. తాను నాస్తికుడనని ఆయన ప్రకటించుకున్నాడు. 1926లోనే భగత్‌సింగ్ ఈ జగత్తునంతటినీ సృష్టించి, అదుపు చేసి నడిపించే ఒక దేవుడున్నాడనే సిద్ధాంతానికి ఏ మాత్రం ఆధారం లేదని అన్నారు. అతీతమైన శక్తిపట్ల నమ్మకాన్ని, దైవ భావాన్ని నిరాకరించాడు. నా ఉద్దేశంలో మానవుడు తనకున్న పరిమితులను, బలహీనతలను, లోపాలను దృష్టిలో ఉంచుకుని దేవుడనే సర్వశక్తిమంతుడిని ఊహలోకి తెచ్చుకున్నాడు అని భగత్‌సింగ్ అన్నాడు. మానవుడు ప్రకృతిలో ఒక భాగం. మానవుడి ఆలోచనలు భౌతిక వాస్తవంలో నుండి పదార్థం నుండి ఉద్భవిస్తున్నాయి. మతం మానవుడిని సృష్టించలేదు, మానవుడే మతాన్ని సృష్టించాడు అని భౌతికవాదం చెబుతుంది. అందుకే భగత్‌సింగ్ భౌతికవాది.

భగత్‌సింగ్ స్వయంగా రూపొందించిన నౌజవాన్ సభ నిబంధనావళిలో మత సంబంధమైన వాదనలను, ఆలోచనలను, ప్రచారం చేసే సంఘాలతో గానీ, పార్టీలతోగానీ సంబంధం ఉండకూడదు అనే అంశం పొందుపరచడం చూస్తే భగత్‌సింగ్ దూరదృష్టి అర్థం అవుతుంది. మతం అన్నది పూర్తిగా ఒక మనిషి వ్యక్తిగత వ్యవహారమని పేర్కొని లౌకికవాద దృష్టిని ప్రదర్శించారు. మతాన్ని రాజ్యంకోసం, రాజ్యాధికారం కోసం, రాజకీయాల కోసం వాడుకోవడం మత మౌఢ్యం. వేరొక మతం వారిని ద్వితీయశ్రేణి పౌరులని పేరుపెట్టడం మత మౌఢ్యం. అందుకే తమ రాజకీయావసరాల కోసం ఎన్ని పార్టీలు అవకాశ వాదంతో వివిధ సందర్భాలలో మతోన్మాదులతో అంటకాగినా, వారిని రాజకీయంగా ఒంటరి వానిగా చేయాలనే వైఖరితోనే సిపిఎం సూత్రబద్ధంగా వ్యవహరిస్తోంది. భగత్‌సింగ్ భావాలు ఇంత పరిపక్వంగా ఉండటానికి కారణం ఆయన నిరంతర అధ్యయన శీలిగా ఉండటమే. రాజారామశాస్త్రి మాటల్లో చెప్పాలంటే భగత్‌సింగ్ పుస్తకాలను తినేసేవాడు. ఉరికంబం వద్దకు తీసుకువెళ్ళడానికి జైలు అధికారులు భగత్‌సింగ్ ఉండే సెల్ వద్దకు వెళ్ళినప్పుడు, చివరిక్షణాల్లో కూడా ఆయన అధ్యయనంలో నిమగ్నమై ఉండటం చూసి వారు ఆశ్చర్యపోయారు. నేటితరం భగత్‌సింగ్ నుండి సామ్రాజ్య వ్యతిరేక పోరాట వారసత్వం, త్యాగం, నిరంతర అధ్యయనం, మార్క్సిజం, సోషలిజం భావాల ప్రాధాన్య తను గుర్తించడం మొదలైనవాటిని స్ఫూర్తిగా తీసుకోవాలి.

-బండారు రవికుమార్

నిశ్శబ్దంలా ఏ శబ్దమూ గొప్పగా చెప్పలేదు



సాయినాథ్ సంభాషణం

తోటపల్లి సాయినాథ్
9394449777

చాలా మంది తరచుగా అడిగే ప్రశ్న సినిమాకి మాటలు ఎలా రాయాలి అని. ఒక సినిమాకి డైలాగ్ రాయడమనేది డైరెక్టర్ ట్రెండ్‌ని బట్టీ ఉంటుంది. రచయితలకూ ఒక్కో ట్రెండ్ ఉంటాయి. ముళ్ళపూడి వెంకట రమణ, జంధ్యాల, ఆత్రేయ, సత్యానంద్.. ఇలా ఒక్కొక్కరిదీ ఒక్కో పద్ధతి. పరచూరి స్టైల్ ఒకటి.. నాదో స్టైల్.. పరుచూరి స్టైల్ ఒకటి. ఎవరి శైలి వారిది. విశ్వనాథ్ గారితో పనిచేసినప్పుడు ఆల్ ది టైమ్ నేను సెట్ మీదే ఉన్నాను. అలా ఉండాల్సిన అవసరమేంటనే సందేహం చాలామందిలో కలగచ్చు. ఉదాహరణకి స్వాతిముత్యం సినిమా ఉంది. తొమ్మిది నెలలు చర్చించుకుని షూటింగ్‌కి వెళ్ళాం. మరో తొమ్మిదినెలలు షూటింగ్ జరిగింది. ఇంత కాలమూ టెక్నీషియన్స్‌తో సహా అందరం సెట్స్‌పైనే ఉన్నాం. ఈ సమయంలో కథలో విపరీతమైన మార్పులు చోటుచేసుకున్నాయి. గొంగళీపురుగు నుంచి సీతాకోక చిలుక వచ్చినట్లన్న మాట. అంత గొప్పగా కథ రూపుదిద్దుకుంది. మామూలుగా అయితే షూటింగ్‌కు ముందే ఎప్పుడెప్పుడు ఏమేం చేయాలనేది నిర్ణయమై పోతాయి. అవుట్ డోర్ షూటింగ్‌కు రైలెక్కుతాం. అప్పుడు మాత్రం రేపటి సన్నివేశం ఏమిటనేదే చూసుకుంటాం. ప్రతి రోజూ సాయంత్రం డైరెక్టర్-రైటర్ సమావేశమవుతారు. రేపటి సీన్స్ గురించి మాట్లాడుకుంటారు. విశ్వనాథ్‌గారితో అలాక్కాదు. ఉదయాన్నే ఆయనతో కూడా షూటింగ్ ఎక్కడయితే అక్కడికి వెళ్ళాలి. ఆయన కూడా రమ్మనే వారు. ప్రతి షాట్‌కీ వెంట ఉండే వాడిని. షూటింగ్‌లో ఫస్ట్ డైలాగ్ ఏమిటో తెలుసుకుని అప్పటికప్పుడు మార్చేవారు విశ్వం గారు. ప్రతి డైలాగ్ ఇలాగే మారిపోయేవి. స్వాతిముత్యంలో రాధికది విడో పాత్ర. కమల్‌హాసన్ మతిస్థిమితం లేని పాత్ర. రాధికని పెళ్ళాడి ఇంటికి తీసుకొచ్చిన తరవాత సుత్తి వీరభద్రరావు కమల్‌ని కొట్టినప్పుడు రాధిక అడ్డుకుని కర్ర ఇస్తుంది. ఆ తరవాత సన్నివేశం మనకి తెలిసిందే. అప్పటి వరకూ కమల్‌కు అండగా ఉన్న బామ్మ నిర్మల ఆ దృశ్యం చూసి, తృప్తిగా కన్నుమూయాలి. మొదట మేము అనుకున్నది అంతే. అక్కడ మార్పు జరిగింది. దెబ్బలు తిన్న కమల్ మోకాలు దెబ్బని గోక్కుంటూ ఉంటాడు. రాధిక కొడుకు గోడకున్న సున్నాన్ని గోకుతుంటాడు. అదే సమయంలో గుమ్మానికున్న బొట్టు తీసి రాధికకి పెట్టమని నిర్మల చెప్పి కళ్ళు మూస్తుంది.

అందరూ గొల్లుమంటారు. ఇక్కడే అసలు మార్పు చేశారు విశ్వం గారు. అప్పుడు కమల్ ఏడవకూడదు. ఏమీ తెలియదు కాబట్టి. అదే సమయంలో కమల్‌ని ఆశ్చర్యంగా చూస్తుంటుంది రాధిక. ఆ సమయంలో కమల్ ఏమాత్రం సంబంధం లేని డైలాగ్ చెప్పాలి. ఆ డైలాగ్‌ని అప్పటికప్పుడు పుట్టించి రాశాం. అదే ...చిట్టీ! ఆకలేస్తోంది అన్నం పెట్టవా!!.. ఇది విని రాధిక దిగ్భ్రాంతి చెందుతుంది. ఒక పక్క పసిపిల్లాడు గోడగోకుతుంటే... కమల్ తన పుండు గోక్కుంటూ అన్నం పెట్టమని అడగడం.. ఈ సన్నివేశాన్ని చాలా అద్భుతంగా పిక్చరైజ్ చేశారు విశ్వంగారు. పసిపిల్లల్లాంటి ఇద్దర్నీ రాధిక చూస్తుంటుంది. ఇది స్క్రిప్ట్‌లోనే లేదు.

తరవాత, రాధిక పిల్లాణ్ణీ, కమల్నీ తీసుకుని రైల్లో బయలుదేరుతుంది. నైట్ ఎఫెక్టులో తీశారా సన్నివేశం. ఒకపక్కన పిల్లాడు పడుకుంటే.. మరోపక్కన భర్త కమల్ రాధిక భుజంపై తలపెట్టి నిద్రపోతుంటాడు. చిట్టీ ఆకలేస్తోంది అనే ఒక్క డైలాగ్ చెప్పినంతగా ఏ డైలాగూ అంత వివరంగా కమల్ పరిస్థితిని వివరించలేదు. పరిణతి చెందిన మేధస్సును స్పష్టంగా తెలిపిన ఆ మాట ఆఖరిక్షణంలో సెట్లో రాసిందే. రైల్లో బాబు, కమల్ నిద్రపోతుండడం కూడా తరవాత సృష్టించిందే.

మరోసంఘటన సితారలోది. ప్రభాకర రెడ్డి భానుప్రియకి చెప్పాల్సిన డైలాగ్.. ఈ సంఘం.. సమాజం.. ఎల్లో జర్నలిజం ఎలాంటివో చెప్పాలన్నారు. ఒకే ముక్కలో ఎఫెక్టివ్‌గా చెప్పాలని కూడా తెలిపారు. మగాళ్ళు వెధవలండీ.. ఎప్పుడూ ఆడదంటే సెక్స్ కోణంలోనే ఆలోచిస్తారు తప్ప.. తమతో సమానమని గుర్తించరు అనే మాట ఇందులో రావాలని వంశీగారు నన్నడిగారు. అప్పటికప్పుడు నేనో మాట రాశాను. పసిపిల్లకి పాలిచ్చే తల్లిలో కూడా సెక్స్ వెతికే మహానుభావులున్న మగ ప్రపంచమమ్మా ఇది. చాలామంది మగాళ్ళు దున్నపోతుల్లానే ఆలోచిస్తారు అంటూ రాశా. ఆఖరి క్షణంలో నేను రాసిన మంచి డైలాగుల్లో అదొకటి.



పుణ్య స్త్రీ సినిమాలో భార్యాభర్తల బంధం గురించి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడతాడు. వాచ్‌మ్యాన్ కుమార్తెని ప్రేమించి పెళ్ళాడిన స్నేహితుడు క్యాన్సర్‌తో చనిపోతూ.. ఆమెను పెళ్ళిచేసుకోమని రాజేంద్ర ప్రసాద్‌ను కోరతాడు. అది విన్న వెంటనే స్నేహితుడికి లెంపకాయ కొడతాడు. ఆడదానికి రక్షణ ఇవ్వాలంటే తాళి తప్ప వేరే మార్గం లేదా అని ప్రశ్నిస్తాడు. స్నేహితుడు, అన్న ఉండకూడదా.. అని అడుగుతాడు. తండ్రిలాగో బాబాయి లాగో ఒక పెద్ద లాగో చూడచ్చు కదా అంటాడు.

ప్రతి మగాడూ ఆడదాన్ని పశువులాగే చూడాలా..తాళి కడితేనే మాట్లాడాలా అనేది ఆ డైలాగ్. చర్చిలోకి వెళ్ళి దేవుడితో నా ఫ్రెండుకి ఇలాంటి ఆలోచనలు ఇచ్చావేంటయ్యా అని అంటాడు. ఆ అమ్మాయంటే నాకు వేరే ఉద్దేశమేమీ లేదు. ఆ అమ్మాయి కోసం పెళ్ళి మానేసి మరీ బతుకుతానంటాడు.

ఆ అమ్మాయికీ క్యాన్సర్ వచ్చి చనిపోతుంది. ఆ సినిమాలో ఈ డైలాగులకు నాకు వందల కొద్దీ ఉత్తరాలొచ్చాయి. దృశ్య ప్రధానమైన చిత్రంలో అన్ని అంశాలూ చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. ఈ జ్ఞానం డైలాగ్ రైటర్‌కి ఉండాలి. రెండు మాటలు రాయాల్సిన చోట ఒకమాటే వాడాలి. సైలెంట్‌గా వెళ్ళిపోదామంటే ఒక్క మాట కూడా రాయకపోవడమే ఉత్తమం. నిశ్శబ్దం చెప్పినంత గొప్పగా ఏ శబ్దమూ చెప్పలేదు. అందుకే డైలాగులు అత్యంత క్లుప్తంగా ఉండాలి. దృశ్య ప్రధానంగా డైలాగ్‌ను చెప్పగలిగిన వాడే రైటర్.

బాక్సు బద్దలైపోతుంది.. ఫేస్ టర్నింగ్ ఇచ్చుకోండి.. వంటి చిరంజీవి డైలాగులు బాగా పేలాయి. అలాగే డైలాగులుండాలి. నా దారి రహదారి అనే డైలాగ్ ఎలా పేలిందో ఎవరూ చెప్పనక్కరలేదు. రజనీకాంత్, చిరంజీవి, రామ్‌చరణ్, అల్లు అర్జున్, మహేశ్‌బాబు.. వీళ్ళందరికీ డైలాగ్ ట్రెండ్ ఒక్కొక్క సినిమాకి ఒక్కోలా ఉంటుంది. మహేశ్‌బాబును పరిశీలిస్తే.. పోకిరి చిత్రం నుంచి అతని డైలాగ్ ట్రెండ్ మారిపోయింది. శ్రీమంతుడులో చాలా సింపుల్‌గా.. ఎఫెక్టివ్‌గా ఉంటాయి. రాబోయే సినిమాలోని భరత్ అనే నేను అనే డైలాగ్ కచ్చితంగా బాగుంటుందనిపిస్తోంది. స్వర్ణ కమలంలో నేను రాసిన అర్థం చేసుకోరూ! అనే డైలాగు భానుప్రియ చెప్పిన తీరుతో మరింత ఎఫెక్టివ్‌గా మారింది. ఆ డైలాగుని ఇప్పటికీ చాలామంది నాకు గుర్తుచేస్తారు. టీవీలలో స్వర్ణ కమలం వచ్చినన్ని సార్లు ఏ సినిమా రాదేమో. ఎన్ని సార్లు చూసిన బోరు అనిపించని చిత్రమది. వింటున్న నాకే అపూర్వమైన సంతృప్తినిచ్చిన సినిమా స్వర్ణకమలం. అట్ట సూడమాకయ్యా అంటూ రాసిన డైలాగ్ చాలా పాప్యులర్ అయ్యింది. ఈ రోజుకీ నువ్వు ఆరోజును మరచిపోలేదు కాబట్టి నువ్వు మారాజువేనయ్యా అనే డైలాగూ అంతే. కోటీశ్వరుడైనప్పటికీ పూజకెళ్ళొస్తానని చెప్పి.. తను దాచుకున్న సామానుతో చెప్పులకు దణ్ణం పెడుతున్నావే.. వృత్తి పట్ల నీ శ్రద్ధే నిన్ను పైకి తీసుకొచ్చిందని అంటుంది. అప్పుడు చిరంజీవి ఓ మాటంటాడు.

తన నీడ తనకు కనిపించాలంటే వెలుగు తోడుంటేనే గానీ కుదరని పని.. ఏ మగాడైనా పైకి రావాలంటే ఆ పక్కన ఆడది కూడా అంత తోడూ నీడలా ఉండాలి అనే డైలాగు నేను రాశాను. ఆర్టిస్టును బట్టీ డైలాగు హైలైట్ అవుతుందనడానికి చిరంజీవి గారు స్వయం కృషిలో చెప్పిన తీరే ఉదాహరణ.

రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ

(భారత ప్రభుత్వము)

బహిరంగ ప్రకటన

(జాతీయ రహదారుల చట్టము 1956లోని సెక్షన్ 3-జి (3) క్రింద నోటీసు, ఎన్.హెచ్-161పై సంగారెడ్డి-నాందేడ్-అఖోల సెక్షన్‌లోని కి.మీ. 79.850 నుండి కి.మీ.134.650 మరియు కి.మీ.135/582 నుండి కి.మీ.136/118 వరకు నాలుగు లేన్ల రహదారి విస్తరణ కొరకు)

నెం.ఎ/10/2016 **తేది :22.03.2018**

కామారెడ్డి జిల్లా, బాన్సువాడ రెవెన్యూ డివిజన్ పరిధిలో 161 నెంబరు జాతీయ రహదారి కి.మీ. కి.మీ 79.850 నుండి కి.మీ.134.650 మరియు కి.మీ.135/582 నుండి కి.మీ. 136/118 వరకు విస్తరణ చేయు నిమిత్తం భారత ప్రభుత్వ అధికార పత్రంలో అసాధారణ భాగం-II, విభాగం 3, ఉప విభాగం (ii) మార్చి 09, 2018 తేదీలో ప్రచురించబడిన నోటిఫికేషన్, ఎస్.ఓ 1057(ఇ)లో పేర్కొనబడిన ప్రకారం జాతీయ రహదారుల చట్టం, 1956 లోని సెక్షన్ 3-డి(2) క్రింద దిగువ షెడ్యూల్‌లో సూచించిన నిర్మాణములు, చెట్లు వగైరాలతో కూడిన భూములు ఎటువంటి వివాదములు లేకుండా భారత ప్రభుత్వానికి సంక్రమించినవి. ఈ భూములందు గల నిర్మాణములపై ఆసక్తి గల వ్యక్తులు స్వయంగా లేదా మధ్యవర్తి ద్వారా, న్యాయ సలహాదారు ద్వారా వారి భూములలో గల నిర్మాణములకు సంబంధించిన అసలు పత్రములు మరియు వాటి నకలు ప్రతులను తీసుకొని సంబంధిత అధీకృత అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, బాన్సువాడ వారి సమక్షంలో, దిగువ పట్టికలో పేర్కొన్న తహసీల్దార్ వారి కార్యాలయములో ఆయా గ్రామాలకు ఎ దురుగా సూచించిన తేదీలలో హాజరయి నిర్మాణముల పట్ల వారికి గల హక్కును ధృవపరుచు కోవలసిందిగా, తెలియజేయవలసిందిగా కోరడమైనది.

క్ర. సంఖ్య	జిల్లా పేరు	మండలం పేరు	గ్రామం పేరు	విచారించు స్థలం	తేదీ మరియు సమయం
1	కామారెడ్డి	నిజాంసాగర్	వెలుగునూరు నర్సింగరావుపల్లె మంగళూరు	తహసీల్దార్ కార్యాలయం నిజాంసాగర్	02 ఏప్రిల్ 2018 ఉ॥10.00గం॥ల నుండి మ॥1.00గం॥
2		పిట్లం	పిట్లం చిన్నకొడపగల్ ధర్మారం	తహసీల్దార్ కార్యాలయం పిట్లం	02 ఏప్రిల్ 2018 మ॥2.00గం॥ల నుండి సా॥5.00గం॥
3		పెద్ద కొండపగల్	బేగంపూర్ జగన్నాథపల్లి పెద్దకొండపగల్ చిన్నతక్కెడపల్లె	తహసీల్దార్ కార్యాలయం పెద్ద కొడపగల్	03 ఏప్రిల్ 2018 ఉ॥10.00గం॥ల నుండి మ॥1.00గం॥
4		బిచుకుంద	మల్కాపూర్ (కొడపగల్ పట్టి) శాంతాపూర్ ఫత్లాపూర్ కాందార్‌పల్లె రాజోల	తహసీల్దార్ కార్యాలయం బిచుకుంద	04 ఏప్రిల్ 2018 ఉ॥10.00గం॥ల నుండి మ॥1.00గం॥
5		జుక్కల్	కౌలాస్ ఖేమ్‌రాజ కల్లాలి	తహసీల్దార్ కార్యాలయం జుక్కల్	03 ఏప్రిల్ 2018 మ॥2.00గం॥ల నుండి సా॥5.00గం॥
6		మద్నూరు	పెద్దఎక్లారా రూసేగాం సేకాపూర్ మైనూరు మద్నూరు వాడిఫతేపూర్ పెద్దషెక్కర్గా సుల్తాన్‌పేట	తహసీల్దార్ కార్యాలయం మద్నూరు	04 ఏప్రిల్ 2018 మ॥2.00గం॥ల నుండి సా॥5.00గం॥

షెడ్యూల్

తెలంగాణ రాష్ట్రంలో, కామారెడ్డి జిల్లాలో జాతీయ రహదారి నెం.161 యొక్క కి.మీ. 79.850 నుండి కి.మీ. 134.650 మరియు కి.మీ. 135/582 నుండి కి.మీ.136/118 **(సంగారెడ్డి - నాందేడ్ - అఖోల సెక్షన్)** వరకు గల భూ భాగంలో ఉన్న కట్టడాలతో లేదా కట్టడాలు లేకుండా, సేకరించవలసిన భూముల యొక్క సంక్షిప్త వివరణ.

సర్వే నెం.	భూమి యొక్క రకము	భూమి యొక్క స్వభావం	విస్తీర్ణం చ.మీ. లలో	భూమి యజమానులు / ఆసక్తిగల వ్యక్తుల పేర్లు /కట్టడాలు
1	2	3	4	5
మండలం : 1.నిజాంసాగర్				**గ్రామం : (2) వెలుగునూరు**
225	ప్రభుత్వ	మెట్ట	1524.114	ప్రభుత్వ భూమి
226	ప్రభుత్వ	మెట్ట	2224.089	ప్రభుత్వ భూమి
229	ప్రభుత్వ	మెట్ట	1347.759	ప్రభుత్వ భూమి
230	ప్రభుత్వ	మెట్ట	2169.589	ప్రభుత్వ భూమి
231	ప్రభుత్వ	మెట్ట	202.614	ప్రభుత్వ భూమి
232	ప్రభుత్వ	మెట్ట	1013.07	ప్రభుత్వ భూమి
మండలం : 1.నిజాంసాగర్				**గ్రామం : (3) నర్సింగరావుపల్లె**
16	ప్రైవేట్	మెట్ట	572	కె.మైసవ్వ భర్త సాయిలు చిలక విఠల్ తండ్రి బాలయ్య చిలక లింగయ్య తండ్రి బాలయ్య రాజబోయిన రాములు తండ్రి మైసయ్య రాజబోయిన నారాయణ తండ్రి వెంకయ్య కూర్మ కిష్టయ్య తండ్రి బాలయ్య రామాగౌడ్ తండ్రి భూమాగౌడ్ గైని విఠల్ తండ్రి గంగయ్య : (జిఐ షెడ్) (నివాసం) గైని శ్యామల భర్త మోహన్‌దాస్: (ఆర్‌సిసి కప్పు) (నివాసం) చిలక కిష్టయ్య తండ్రి లింగయ్య :(జిఐ షెడ్)(కమర్షియల్) చిట్టికొర్ల మీరాబాయి భర్త నారాగౌడ్ చిలక కిష్టయ్య తండ్రి లింగయ్య చిలక కిష్టయ్య తండ్రి లింగయ్య
23	ప్రైవేట్	మెట్ట	8	సాయిరెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి
24	ప్రైవేట్	మెట్ట	406	దామోదర్ రెడ్డి తండ్రి నర్సింహారెడ్డి
29	ప్రైవేట్	మెట్ట	608	మూతల సాయిలు తండ్రి వెంకయ్య మూతల సాయిలు తండ్రి రామయ్య మూతల బాలవ్వ భర్త గంగారాం
30	ప్రైవేట్	మెట్ట	102	వరే గోపాలకృష్ణ తండ్రి
28	ప్రైవేట్	మెట్ట	873	మూతల సాయిలు తండ్రి వెంకయ్య మూతల సాయిలు తండ్రి రామయ్య మూతల బాలవ్వ భర్త గంగారాం
మండలం : 1. నిజాంసాగర్				**గ్రామం : (4) మంగలూరు**
165	ప్రభుత్వ	మెట్ట	35291	ప్రభుత్వ భూమి
మండలం : 2. పిట్లం				**గ్రామం : (1) పిట్లం**
870	ప్రైవేట్	మెట్ట	607.842	మంచి స్వాతి భర్త విజయ్‌కుమార్ : ఒక బోరు ఎం.మాధవి తండ్రి విజయ్‌కుమార్ : ఒక బోరు
880	ప్రైవేట్	మెట్ట	22.249	పోతురాజు భూమవ్వ భర్త బాలయ్య బర్దాల రంజిత్ సింగ్ తండ్రి హరిలాల్ పోతురాజు దుర్గయ్య తండ్రి లక్ష్మయ్య
879	ప్రైవేట్	మెట్ట	1645.499	మొగందుల నారాయణ తండ్రి నాగయ్య :ఒక బోరు లక్ష్మి భర్త కుషాల్‌రావు అబ్దుల్ రషీద్ తండ్రి జబ్బార్
877	ప్రైవేట్	మెట్ట	891.109	బత్తిలి అంజయ్య తండ్రి రాములు : ఒక బోరు బత్తిలి రామవ్వ భర్త అంజయ్య
80	ప్రైవేట్	మెట్ట	7246.074	వాసరి రమేష్ తండ్రి పున్నయ్య రజనీకాంత్‌రెడ్డి తండ్రి శ్రీనివాస్‌రెడ్డి
893	ప్రైవేట్	మెట్ట	2065.55	సయ్యద్ అజాజ్ తండ్రి అహ్మద్ సయ్యద్ ముసిదొద్దీన్ తండ్రి వహీదొద్దీన్ సయ్యద్ అజాజ్ తండ్రి అహ్మద్ నజీరుద్దీన్ తండ్రి ఇమామ్‌సాబ్
84	ప్రైవేట్	మెట్ట	848.664	రుక్మిణిబాయి భర్త విఠల్
854	ప్రైవేట్	మెట్ట	1114.377	కలకుంట్ల సంగంనాథ్ తండ్రి గోవిందరావు పుట్నాల లక్ష్మీనారాయణ తండ్రి బాలయ్య
855	ప్రైవేట్	మెట్ట	2735.289	ఓం శివ ధర్మకాంటా గంగశ్రీనివాస్ తండ్రి గంగయ్య చిట్టారి శాంతమ్మ భర్త సంజు
869	ప్రైవేట్	మెట్ట	1267.161	గంగశ్రీనివాస్ తండ్రి గంగయ్య కుమారి రాములు తండ్రి గంగారాం కాసాని నర్సింహులు బంకుల కృష్ణారెడ్డి తండ్రి విఠల్ రెడ్డి
81	ప్రభుత్వ	మెట్ట	3930.949	ఏలమ్మ కుంట శికమ్
93	ప్రభుత్వ	మెట్ట	1516.061	చరాయి
94	ప్రభుత్వ	మెట్ట	1871.235	ఖారాజ్ ఖాతా
97	ప్రభుత్వ	మెట్ట	6385.180	గైరాన్
99	ప్రభుత్వ	మెట్ట	774.426	చరాయి
100	ప్రభుత్వ	మెట్ట	8269.254	చరాయి
103	ప్రభుత్వ	మెట్ట	1180.634	ఖారాజ్ ఖాతా
మండలం : 2. పిట్లం				**గ్రామం : (2) చిన్నకొడపగల్**
726	ప్రైవేట్	మెట్ట	433.555	లింగగొండ తండ్రి దుర్గొండ అంబుగౌండ తండ్రి లింగగొండ జామాబాయి భర్త నరేందర్
713	ప్రైవేట్	మెట్ట	196.181	ఎర్కుల లక్ష్మయ్య తండ్రి పోచయ్య గాజుల గౌస్ తండ్రి హుస్సేన్‌సాబ్ కిరణ్ తండ్రి గంగాధర్ విష్ణు తండ్రి బాలయ్య
375	ప్రైవేట్	మెట్ట	1986.057	ముక్రొద్దీన్ తండ్రి హాజీ హబ్బుదులా వేణుగోపాల్ తండ్రి రామయ్య
329	ప్రైవేట్	మెట్ట	506.535	జగదీష్ తండ్రి మనోహర్ బాబు
764	ప్రైవేట్	మాగాణి	21.187	ఎరుకల పోచయ్య తండ్రి లక్ష్మయ్య
770	ప్రైవేట్	మెట్ట	3545.745	రోడ్డు కొట్టం వెంకట్‌రాములు ఎర్కల పోచయ్య తండ్రి లక్ష్మయ్య : ఎసి పైకప్పు, నివాసం
714	ప్రైవేట్	మెట్ట	288.598	కటిక్య రాములు తండ్రి శివరాజు బొంతల పండరి తండ్రి రాములు బొంతల లింగవ్వ భర్త హనుమంతు మాతు తండ్రి విఠల్
727	ప్రైవేట్	మెట్ట	550.772	యామ బాలయ్య తండ్రి బుచ్చయ్య పోచయ్య తండ్రి బుచ్చయ్య హన్మాన్‌గౌడ్ తండ్రి రామాగౌడ్ నార్‌గౌడ్ తండ్రి రామాగౌడ్ భీంరావు తండ్రి కటిక్య విఠల్ కమరి తుకారాం తండ్రి పోచయ్య : జిఐ పైకప్పు, నివాసం
751	ప్రైవేట్	మెట్ట	2330.061	వాసుదేవరావు తండ్రి విఠల్‌రావు వెంకట్‌రావు తండ్రి బుంగరావు యామబాలయ్య తండ్రి బుచ్చయ్య :యు/సి ఒక బోరు
813	ప్రైవేట్	మెట్ట	223.525	జంగం సుభద్ర భర్త నర్సింహులు
814	ప్రైవేట్	మెట్ట	104.974	బాలుగొండ తండ్రి రాంగొండ భీరవ్వ భర్త గంగొండ
733	ప్రైవేట్	మెట్ట	111.248	మేథరి బాల్‌రాజు తండ్రి హన్మాండ్లు కొట్టం వెంకట్‌రాములు తండ్రి బాలయ్య
734	ప్రైవేట్	మెట్ట	29.484	శ్రీనసం సంతోష్ తండ్రి భద్రయ్య ఆర్.నర్సింహారెడ్డి తండ్రి నర్సంరెడ్డి
728	ప్రైవేట్	మెట్ట	285.649	మహ్మద్ హుస్సేన్ ఖాన్ తండ్రి అలోకన్ బచ్చ విష్ణుమూర్తి తండ్రి కరయ్య
679	ప్రైవేట్	మెట్ట	602.007	షేక్ గౌస్ తండ్రి ఎద్దులు : జిఐ షెడ్ కమర్షియల్ జీమ రాములు తండ్రి సాయిలు నస్కర్ నారాయణ తండ్రి నర్సప్ప:ఆర్‌సిసి పైకప్పు,కమర్షియల్ జీనా రాములు తండ్రి నర్సప్ప : ఆర్‌సిసి పైకప్పు, కమర్షియల్ బోయిన నారాయణ తండ్రి సాయన్న : నివాసం కం కమర్షియల్ 2012 జీనా అశోక్ తండ్రి సాయన్న షేక్‌గౌస్ తండ్రి సాయన్న : ఆర్‌సిసి పైకప్పు కమర్షియల్ అన్నారాములు తండ్రి సాయన్న తడ్కల్ గ్రామం పట్టాదారులు
775	ప్రైవేట్	మాగాణి	458.410	నర్మల రుక్కవ్వ భర్త నారాయణ రవి తండ్రి నారాయణ :నివాసం ప్రభుత్వ భూమి నారాయణ తండ్రి ఆగమయ్య : నివాసం
776	ప్రైవేట్	మాగాణి	545.993	రోడ్డు లాయకలి తండ్రి కాసపలి : జి.పి అనసూయ భర్త శ్రీనివాస్ రెడ్డి బాలమణి భర్త బాలయ్య చింతల గోపాల్ రెడ్డి తండ్రి కిష్టారెడ్డి ప్రభుత్వ భూమి విఠల్ రెడ్డి తండ్రి కిష్టారెడ్డి బెస్త నాగమణి భర్త బాలయ్య
777	ప్రైవేట్	మాగాణి	506.535	శంకర్ తండ్రి సుధాకర్
787	ప్రైవేట్	మెట్ట	1635.320	నానుయల్ అంజయ్య తండ్రి బాలయ్య దర్గ సుభీరా బేగం భర్త ఐసాబ్: ఎన్‌పి నివాసం గడ్డమీద పెంటయ్య తండ్రి రామయ్య
667	ప్రైవేట్	మెట్ట	157.575	గడ్డమీద యల్లయ్య తండ్రి లింగయ్య గడ్డమీద యల్లయ్య తండ్రి ఎల్లయ్య
663	ప్రైవేట్	మెట్ట	156.061	గోపాల్‌రావు తండ్రి తుకారాం చాకలి విఠల్ తండ్రి పాపయ్య
774	ప్రైవేట్	మెట్ట	254.409	గడ్డమీద గంగయ్య తండ్రి రాములు: శాశ్వత నివాసం
95	ప్రైవేట్	మెట్ట	15468.223	దొడ్ల మొగులయ్య తండ్రి రామయ్య పోచయ్య తండ్రి రామయ్య నరేందర్ తండ్రి మాలుగొండ మొగులయ్య తండ్రి పీరయ్య
85	ప్రైవేట్	మెట్ట	120.228	పాపగొండ తండ్రి మాలుగొండ దుర్గొండ తండ్రి పాపగొండ పాపగౌండ తండ్రి లింగుగొండ చిన్న దత్తుగొండ తండ్రి లింగగొండ కాంగ్ గొండ గెండ తండ్రి బాల్గొండ గొడ్డెంగొన్ గంగగొండ తండ్రి మాలుగొండ గొడ్డెంగొన్ గంగగొండ తండ్రి మాలుగొండ రాజ్‌గిరి రామయ్య తండ్రి సాయిగొండ
86	ప్రైవేట్	మెట్ట	3181.606	వెంకట్రాం రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి
89	ప్రైవేట్	మెట్ట	958.481	దుర్గ గొండ తండ్రి సాయి గొండ బీరవ్వ భర్త బీరుగొండ సాయిగొండ తండ్రి సాయిగొండ నరేంధర్ జానక
90	ప్రైవేట్	మెట్ట	1132.118	జానకి భర్త నరేందర్ రాజ్‌గిరి గంగొండ తండ్రి రాంగొండ మాల్లుగొండ తండ్రి రాంగొండ
93	ప్రైవేట్	మెట్ట	202.614	బాల్గొండ తండ్రి రాంగొండ
94	ప్రైవేట్	మెట్ట	1087.487	పోచయ్య తండ్రి రామయ్య మొగులయ్య తండ్రి రామయ్య మొగులయ్య తండ్రి పీరయ్య గంగొండ తండ్రి బాల్గొండ
827	ప్రైవేట్	మాగాణి	1823.526	మాగి రాముల్ల తండ్రి పాపయ్య బ్యాగరి హన్మంతు తండ్రి రామయ్య విఠల్ తండ్రి రామయ్య లచ్చవ్వ భర్త పాపయ్య గంగొండ తండ్రి బాల్గొండ దత్త స్వరూప భర్త సంతోష్
826	ప్రైవేట్	మాగాణి	607.842	వడ్ల వెంకవ్వ తండ్రి చంద్రయ్య
825	ప్రైవేట్	మాగాణి	853.595	దుర్గ సాయవ్వ తండ్రి భీమయ్య
637	ప్రైవేట్	మెట్ట	24.934	రెడ్డి హన్మాండ్లు తండ్రి సాయిలు రెడ్డి పోచయ్య తండ్రి బాలరాజు
632	ప్రైవేట్	మెట్ట	62.055	జానకి భర్త నరేందర్
639	ప్రైవేట్	మెట్ట	60.354	ఉప్పరి గంగారాం తండ్రి మధు ఉప్పరి తుల్జవ్వ భర్త బాగయ్య
638	ప్రైవేట్	మెట్ట	72.497	కొకొండ జమలై భర్త నరేందర్
646	ప్రైవేట్	మెట్ట	235.218	నర్సిమ శర్మ తండ్రి కిష్టయ్య ప్రేమిల బాయి భర్త అచ్చుతరావు
780	ప్రైవేట్	మాగాణి	2.430	జగదీశ్వర్‌రెడ్డి తండ్రి గోపాల్‌రెడ్డి
832	ప్రైవేట్	మాగాణి	2394.308	చాకలి శైలు తండ్రి బాలయ్య అంబవ్వ భర్త కిష్టయ్య
817	ప్రైవేట్	మెట్ట	79.461	వడ్ల గంగవ్వ భర్త హన్మాండ్లు బల్గొండ భర్త అంగొండ వడ్ల రాములు తండ్రి మాణిక్యం అన్నారం భూమవ్వ భర్త పీరయ్య
739	ప్రైవేట్	మెట్ట	883.157	అన్నారం రాములు తండ్రి గంగయ్య అన్నారం వీరవ్వ తండ్రి గంగయ్య అన్నారం భారతి భర్త రాములు
712	ప్రైవేట్	మెట్ట	810.456	చిన్న పీరయ్య తండ్రి కాడయ్య దత్తు రాములు తండ్రి రాములు
668	ప్రైవేట్	మెట్ట	12.564	ఎం. దత్త గౌడ్ తండ్రి విఠల్ గౌడ్ అనిశవ్వ భర్త రామగౌడ్ సంగవ్వ భర్త విఠల్ గౌడ్
824	ప్రైవేట్	మాగాణి	101.307	బోయిని రుక్కవ్వ భర్త భూమయ్య భూమవ్వ భర్త పర్వయ్య బోయిని సాయన్న తండ్రి లక్ష్మయ్య బోయిని హన్మంత్ తండ్రి లక్ష్మయ్య లచ్చవ్వ భర్త విఠల్
87	ప్రైవేట్	మెట్ట	1971.565	నర్సింహారెడ్డి తండ్రి నారాయణ రెడ్డి సుద్గార్ ప్రియాంక తండ్రి గంగయ్య సుద్గార్ నందిని తండ్రి గంగయ్య సతీస్ కోమ్లే తండ్రి దశరథ్
302	ప్రైవేట్	మెట్ట	3063.004	భూమయ్య తండ్రి రామయ్య
303	ప్రైవేట్	మెట్ట	2171.031	విజయ లక్ష్మి తండ్రి ప్రసాద్
828	ప్రైవేట్	మాగాణి	1544.733	మాంగలి బజరంగ్ తండ్రి ప్రభు
325	ప్రైవేట్	మెట్ట	6483.648	కొంచెం రాజేందర్ ప్రసాద్ తండ్రి నర్సింహులు
323	ప్రైవేట్	మెట్ట	1423.414	కుమ్మరి వుల్లవ్వ భర్త గంగారాం సధాశివ్ తండ్రి రాములు దప్పు రాములు తండ్రి రాములు
711	ప్రైవేట్	మెట్ట	669.206	బొంతల శంకర్ తండ్రి భూమయ్య బాలాజీ రావు తండ్రి తులిసి రావు మాగి రాములు తండ్రి గంగారాం లింగ గౌడ్ తండ్రి శంకర్ గౌడ్ మాగి హన్మాండ్లు తండ్రి రాములు కళావతి భర్త కేరోభరావు మోహన్ తండ్రి విఠ్ల చింతల శ్రీను తండ్రి రాజయ్య : జి1 పై కప్పు కమర్షియల్
681	ప్రైవేట్	మెట్ట	405.228	చింతల శ్రీను తండ్రి రామయ్య బచ్చలి రుక్కవ్వ భర్త నారాయణ బొంతాలి నాగవ్వ భర్త హన్మాండ్లు
680	ప్రైవేట్	మెట్ట	506.535	రజియ బేగం భర్త అబ్దుల్ హమీద్ : జి1 షెడ్ నివాసం కమర్షియల్ మామద్ గౌస్ తండ్రి మీరన్ సాబ్ : జి1. షెడ్ నివాసం కమర్షియల్ మీరన్గల్ బాలమణి భర్త విఠల్ గౌడ్ : ఆర్‌సిసి పైకప్పు నివాసం కమర్షియల్ బోయిని మాణిక్యం తండ్రి భూమయ్య: ఆర్‌సిసిపైకప్పు,జి1 షెడ్, నివాసం కమర్షియల్ ప్రభుత్వ భూమి రోడ్
319	ప్రైవేట్	మెట్ట	1027.918	కోం కృష్ణారెడ్డి తండ్రి గంగారెడ్డి జగదీశ్ తండ్రి మన్వర్ బాబు : ఆర్‌సిసి పై కప్పు కమర్షియల్ 2001, ఒక బోర్ సబ్‌స్టేషన్ : ఒక బోర్
318	ప్రైవేట్	మెట్ట	49.218	బచ్చ మనోహర్ తండ్రి గంగయ్య : వైర్ ఫెన్సింగ్, ఒక బోరు అన్నారం బాలయ్య తండ్రి భూమయ్య చింతల సాయారెడ్డి తండ్రి గంగారెడ్డి అన్నారం రాములు తండ్రి గంగారం
381	ప్రైవేట్	మెట్ట	3214.824	అన్నారం భారతి భర్త గంగారాం బోయి కిష్టయ్య తండ్రి సాయన్న పోచుగౌండ తండ్రి పోచుగౌండ బోయి మాణిక్యం తండ్రి భూమయ్య బండారి పోచుగౌండ తండ్రి పోచుగౌండ
750	ప్రైవేట్	మాగాణి	1519.605	అనారం భర్త రాములు యామ బాలయ్య తండ్రి బుచ్చయ్య పెంటమ్మ భర్త ప్రకాశ్ హున్న సాహెబ్ రెడ్డి బాలయ్య తండ్రి పీరయ్య
831	ప్రైవేట్	మాగాణి	1788.247	చాకలి కిష్టవ్వ భర్త సాయిలు చాకలి నర్సంలు తండ్రి లింగయ్య చాకలి సాయిలు తండ్రి బాలయ్య పర్వయ్య తండ్రి బీరుగౌండ గంగొండ తండ్రి బాల్గొండ పర్వుగౌండ తండ్రి బాల్గొండ బీరవ్వ భర్త బీరుగౌండ గొంగొండ తండ్రి బాల్గొండ పర్వుగొండ తండ్రి బాల్గొండ పోచవ్వ భర్త మల్గొండ
829	ప్రైవేట్	మాగాణి	1076.849	మాగి రాములు తండ్రి పాపయ్య కొండ జానకి భర్త నరేంధర్ గుట్టమీది సాయిలు తండ్రి బాలయ్య పురుషోత్తం తండ్రి గంగయ్య బాలయ్య తండ్రి గంగయ్య
830	ప్రైవేట్	మాగాణి	331.926	ప్రభుగొండ తండ్రి బాల్గొండ
320	ప్రైవేట్	మెట్ట	2675.291	పద్మారాం కిషన్ తండ్రి అంజయ్య
321	ప్రైవేట్	మెట్ట	1804.050	జగదీశ్ తండ్రి మన్వర్ బాబు
749	ప్రైవేట్	మెట్ట	222.759	యమా బాలయ్య తండ్రి బుచ్చయ్య తుకారాం తండ్రి సంతోష్‌రావు
740	ప్రైవేట్	మెట్ట	68.144	అన్నారం భారతి భర్త రాములు
635	ప్రైవేట్	మెట్ట	197.459	బంజ మన్మాడ్ అప్ప తండ్రి రామప్ప వడ్ల వెంకవ్వ భర్త చంద్రయ్య రోడ్
379	ప్రైవేట్	మెట్ట	1367.654	బోయిని మాణిక్యం తండ్రి భూమయ్య
783	ప్రైవేట్	మాగాణి	353.152	చాకలి సాయిలు తండ్రి కిష్టయ్య చాకలి విఠల్ తండ్రి పాపయ్య లింగయ్య తండ్రి రామయ్య కిష్టయ్య తండ్రి యల్లయ్య మొగలయ్య తండ్రి బాలయ్య కిష్టయ్య తండ్రి యల్లయ్య అబ్దుల్ సత్తార్ తండ్రి మల్లన్న గిరిగౌండ తండ్రి రాంగొండ కర్లే గులాం గౌస్
810	ప్రైవేట్	మాగాణి	478.820	దత్తు గొండ తండ్రి లింగుగొండ
640	ప్రైవేట్	మెట్ట	101.501	లింగంపేట్ సాయిలు తండ్రి బాలయ్య అంజమ్మ తండ్రి దత్తురాం
మండలం: 2 పిట్లం				**గ్రామం: (3) ధర్మారం**
72	ప్రైవేట్	మెట్ట	997.759	రాజ్‌గిరి సంగవ్వ భర్త గంగొండ రాజ్‌గిరి సాతవ్వ భర్త దత్త గొండ బోయిని మైసయ్య తండ్రి బాలయ్య గాయిని ప్రవయ్య తండ్రి ఆగమయ్య రాజ్‌గిరి లక్ష్మి భర్త అంభుగౌండ రాజ్‌గిరి లక్ష్మి భర్త అంభుగౌండ
71	ప్రైవేట్	మెట్ట	3332.303	గాయిని పోచవ్వ భర్త పోచయ్య గాయిని దేవయ్య తండ్రి గంగయ్య మాసిదేవి భూమయ్య తండ్రి రామయ్య మాసిదేవి లచ్చవ్వ భర్త నాగయ్య మాసిదేవి భూమయ్య తండ్రి రామయ్య మాసిదేవి లచ్చవ్వ భర్త రామయ్య
70	ప్రైవేట్	మెట్ట	244.323	గాయిని పోచవ్వ భర్త పోచయ్య
68	ప్రైవేట్	మెట్ట	2846.369	అలరపు సంతోష్ రెడ్డి తండ్రి హన్మంత్ రెడ్డి గంధారి మాణిక్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి
67	ప్రైవేట్	మెట్ట	322.965	కటకె లక్ష్మణ్ తండ్రి రాములు కటకె రాఘువీర్ తండ్రి రాములు
65	ప్రైవేట్	మెట్ట	176.115	యాంహ నారాయణ తండ్రి పెంటయ్య
64	ప్రైవేట్	మెట్ట	22772.528	శ్రీరాం సందీప్ తండ్రి భద్రయ్య చాంద్‌పాష తండ్రి ఇబ్రహీం దేమి ప్రశాంత్ తండ్రి లక్ష్మణ్ శ్రీరాం రాజేశ్వర్ తండ్రి శివయ్య దేమి ప్రశాంత్ తండ్రి లక్ష్మణ్
76	ప్రైవేట్	మెట్ట	7179.538	లధ గోపాల్ తండ్రి భాగయ్య మీరాన్ అలీ తండ్రి షేక్‌అలీ అన్నారం లింగవ్వ ప్రభుత్వ భూమి
75	ప్రైవేట్	మెట్ట	3825.806	సాయవ్వ భర్త అబు గొండ భీతి ఆగవ్వ భర్త సాయిలు బీతి భూమయ్య తండ్రి బేతయ్య విరాల నర్సయ్య తండ్రి బాల్‌రాం
74	ప్రైవేట్	మెట్ట	4527.407	శివ్ గొండ తండ్రి దేవ్ గొండ మారెడ్డి గంగమ్మ భర్త బాల్ రెడ్డి పరాన కెరొభ రావు తండ్రి మారుతి రావు బాల్‌గొండ తండ్రి రాంగొండ కొంగొండ బాల్‌గొండ తండ్రి రాంగొండ
73	ప్రైవేట్	మెట్ట	3435.891	రాజ్‌గిరి సాయవ్వ భర్త సాయి గొండ అన్నారం రాములు తండ్రి గంగయ్య
146	ప్రైవేట్	మెట్ట	6888.876	బడ్డి షాబు తండ్రి అల్ల బకాష్ జిన్న బాలయ్య తండ్రి కిష్టయ్య దడ్ల రామయ్య తండ్రి రామయ్య కుర్లేపు లక్ష్మణయ్య తండ్రి రామయ్య కుర్లేపు శివయ్య తండ్రి రామయ్య కుర్లేపు శివయ్య తండ్రి రామయ్య కుర్లేపు లక్ష్మయ్య తండ్రి రామయ్య కుర్లేపు శివయ్య తండ్రి రామయ్య కుర్లేపు లక్ష్మయ్య తండ్రి రామయ్య రెడ్డి పోచయ్య తండ్రి బాల్‌రాజ్ రెడ్డి పోచయ్య తండ్రి బాల్‌రాజ్ రెడ్డి పోచయ్య తండ్రి బాల్‌రాజ్
77	ప్రైవేట్	మెట్ట	6684.899	దుంపల గంగామణి భర్త సాయిలు దుంపల గంగామణి భర్త పోచయ్య అలీహసన్ తండ్రి బాసుమయ్య దండ్ల రామయ్య తండ్రి రామయ్య గాయిని ప్రవీణ్ కుమార్ తండ్రి దేవయ్య గాయిని సులోచన భర్త దేవయ్య
52	ప్రైవేట్	మెట్ట	102.00	ప్రభుత్వ భూమి
55	ప్రైవేట్	మెట్ట	910.93	ప్రభుత్వ భూమి
56	ప్రైవేట్	మెట్ట	405.00	ప్రభుత్వ భూమి
38	ప్రైవేట్	మెట్ట	2429.14	ప్రభుత్వ భూమి
మండలం: 3. పెద్ద కొడప్‌గల్				**గ్రామం: (1) బేగంపూర్**
26	ప్రైవేట్	మెట్ట	101.307	స్వరూప భర్త సాయ గౌడ్
మండలం: 3. పెద్ద కొడప్‌గల్				**గ్రామం: (2) జగన్నాథపల్లె**
8	ప్రైవేట్	మెట్ట	2922	విఠల్ రెడ్డి తండ్రి నాగిరెడ్డి
9	ప్రైవేట్	మెట్ట	2330.061	బన్సీలాల్ తండ్రి జలం సింగ్
10	ప్రైవేట్	మెట్ట	6585	బన్సీలాల్ తండ్రి జలం సింగ్ గురుదాస్ తండ్రి జోర్మల్ మోహన్‌లాల్ తండ్రి జలం సింగ్
12	ప్రైవేట్	మెట్ట	3749	మోహన్‌లాల్ తండ్రి జలం సింగ్ బన్సీలాల్ తండ్రి జలం సింగ్ గురుదాస్ తండ్రి జోర్మల్
13	ప్రైవేట్	మెట్ట	405.228	బన్సీలాల్ తండ్రి లాల్ సింగ్
14	ప్రైవేట్	మెట్ట	101.307	విఠల్ రెడ్డి తండ్రి నాగిరెడ్డి
15	ప్రభుత్వ	మెట్ట	3545.745	అటవీ కార్యాలయం అటవీ భూమి జైరాం తండ్రి పుల్యా రాములు తండ్రి పోచయ్య బస్ స్టేషన్ గురుదాస్ తండ్రి జోర్మల్ షేక్ గౌస్ తండ్రి మహమ్మద్ హుస్సేన్ నారాయణ తండ్రి గొండానాయక్ జైరాం తండ్రి పుల్యా రాములు తండ్రి పోచయ్య
16	ప్రైవేట్	మెట్ట	2330.061	శ్రీరాం, భద్రయ్య తండ్రి శివరాం జైరాం తండ్రి పుల్యా
27	ప్రైవేట్	మెట్ట	1316.991	భిక్యా తండ్రి భామన్య భిక్యా తండ్రి భామన్య
28	ప్రైవేట్	మెట్ట	810.456	కన్నా తండ్రి సిమల్ కన్నా తండ్రి సిమల్
41	ప్రభుత్వ	మెట్ట	42852.861	ప్రభుత్వ భూమి
మండలం: 3. పెద్ద కొడప్‌గల్				**గ్రామం: (3) పెద్ద కొడప్‌గల్**
71	ప్రభుత్వ భూమి	మెట్ట	1924.890	ప్రభుత్వ భూమి
234	ప్రైవేట్	మెట్ట	1519.605	పల్లి హన్మా గౌడ్ తండ్రి రామా గౌడ్
233	ప్రైవేట్	మెట్ట	1823.526	తోట లింగబోయి తండ్రి సాయబోయి
230	ప్రైవేట్	మెట్ట	2228.754	అంగ్రెజ తండ్రి చందు & జైపాల్ తండ్రి జోర్మల్ రవీందర్ తండ్రి ఠాకూర్ బి. గురుదాస్ తండ్రి రైలా బి. మోహన్‌లాల్ తండ్రి సాయిమల్ మోతిలాల్ తండ్రి రామ క్రిష్ణ అహ్మద్ హుస్సేన్ తండ్రి ఇస్మాయిల్ జలం సింగ్ తండ్రి కార్వ బి.నారాయణ తండ్రి కార్వ జైలాల్ తండ్రి జోర్మల్ డి. గురుదాస్ తండ్రి రాయల్ మోహన్‌లాల్ తండ్రి రామకృష్ణ ఇషాముద్దీన్ తండ్రి ఇస్మాయిల్
231	ప్రైవేట్	మెట్ట	202.614	జోషి శ్రీధర్ రావు తండ్రి శ్రీనివాస్ రావు
232	ప్రైవేట్	మెట్ట	4356.201	జంగం నాగభూషణం తండ్రి రాములు బాసప్ప తండ్రి కాంతప్ప
236	ప్రైవేట్	మెట్ట	192.331	తోట లింగాబాయి తండ్రి సైదాబాయి
242	ప్రైవేట్	మెట్ట	3113.392	జమిని బాయ్ భర్త ముకుంద్
266	ప్రైవేట్	మాగాణి	405.228	మహెమెద బేగం భర్త ఇస్మాయిల్
267	ప్రైవేట్	మాగాణి	810.456	వాడల వజ్రమణి భర్త విఠల్
268	ప్రైవేట్	మాగాణి	303.921	ఎల్. సుగుణవ్వ భర్త తిరమల్ రెడ్డి
271	ప్రైవేట్	మాగాణి	1418.298	ఎల్. సుగుణవ్వ భర్త తిరమల్ రెడ్డి
272	ప్రైవేట్	మాగాణి	1924.833	ఎల్. సుగుణవ్వ భర్త తిరమల్ రెడ్డి
273	ప్రైవేట్	మాగాణి	506.535	ఎల్. సుగుణవ్వ భర్త తిరమల్ రెడ్డి
275	ప్రైవేట్	మాగాణి	465.849	కుర్తల హన్మాండ్లు భర్త గౌరయ్య పేరెడ్డి సాయవ్వ భర్త గంగారాం
281	ప్రభుత్వ	మాగాణి	695.662	ప్రభుత్వ భూమి పి.పి.
285	ప్రైవేట్	మెట్ట	43670.511	పి. జానార్ధన్ రెడ్డి తండ్రి ఆగం రెడ్డి పి. సంజీవ రెడ్డి తండ్రి ఆగం రెడ్డి
286	ప్రైవేట్	మెట్ట	1461.036	నాగమణి భర్త ఆగం రెడ్డి పి. ఆగం రెడ్డి తండ్రి భూంరెడ్డి
39	ప్రైవేట్	మెట్ట	101.307	సునీత భర్త నారాయణ
464	ప్రైవేట్	మెట్ట	1230.838	ప్రభుత్వ భూమి పి.పి.
473	ప్రైవేట్	మెట్ట	542.158	గంగాబాయ్ భర్త శివాబాయ్
480	ప్రైవేట్	మాగాణి	453.810	ఎల్. లక్ష్మి భర్త వీరా రెడ్డి: రెండు బోర్లు
481	ప్రైవేట్	మాగాణి	1062.917	మోహన్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి : ఒక బోరు
483	ప్రైవేట్	మెట్ట	4698.420	మరెపల్లి భూమవ్వ భర్త ప్రభయ్య బాల్‌లింగాని లచ్చవ్వ భర్త సాయిలు ప్రభుత్వ భూమి
485	ప్రభుత్వ	మెట్ట	709.149	ప్రభుత్వ భూమి కె.కె
486	ప్రైవేట్	మెట్ట	607.842	ఎర్రయ్య కుంట (ప్రభుత్వ భూమి)
490	ప్రభుత్వ	మెట్ట	2078.282	ప్రభుత్వ భూమి పి.పి. ప్రభుత్వ భూమి పి.పి. సజని బాయ్ భర్త బాల్‌సింగ్ ప్రభుత్వ భూమి పి.పి. గోరియా రాములు తండ్రి లచ్చుమయ్య ప్రభుత్వ భూమి పి.పి.
495	ప్రైవేట్	మాగాణి	810.456	పైరెడ్డి గంగారాం తండ్రి బుచ్చన్న పైరెడ్డి రాములు తండ్రి బుచ్చన్న
496	ప్రైవేట్	మాగాణి	3417.995	గోపిబాయ్ భర్త గురుదాస్
497	ప్రైవేట్	మాగాణి	154.390	గోపిబాయ్ భర్త గురుదాస్
503	ప్రైవేట్	మెట్ట	183.646	యమునా భాయ్ భర్త హరిలాల్ మునిబాయ్ భర్త రాందాస్
504	ప్రైవేట్	మెట్ట	2560.612	రామోతి బాయ్ భర్త మోహిదాస్ యమునా బాయ్ భర్త హరిలాల్
505	ప్రైవేట్	మెట్ట	1412.578	ప్రభుత్వ భూమి ఔట్ సైట్
506	ప్రైవేట్	మెట్ట	911.763	మున్నీ బాయ్ భర్త రాందాస్ యమునా బాయ్ భర్త హరిలాల్
507	ప్రైవేట్	మెట్ట	2758.636	మున్నీ బాయ్ భర్త రాందాస్ : ఒక బోరు యమునా బాయ్ భర్త హరిలాల్ : ఒక బోరు
508	ప్రైవేట్	మెట్ట	1519.605	మున్నీ బాయ్ భర్త రాందాస్ యమునా బాయ్ భర్త హరిలాల్
55	ప్రైవేట్	మెట్ట	1454.238	సాయవ్వ భర్త రామయ్య : ఒక బోరు
59	ప్రైవేట్	మాగాణి	3444.438	చిప్ప నారాయణ భర్త మొగలయ్య: ఒక బోరు అన్సూజ భర్త నారాయణ
60	ప్రైవేట్	మాగాణి	1001.944	జి. గంగారాం తండ్రి రామయ్య
62	ప్రైవేట్	మాగాణి	703.640	బి. బాల్‌రాం తండ్రి రామయ్య బి. నర్సింలు తండ్రి రామయ్య బి. విఠల్ తండ్రి రామయ్య బి. విఠల్ తండ్రి రామయ్య
63	ప్రైవేట్	మాగాణి	370.274	బి. విఠల్ తండ్రి రామయ్య బి. బాల్‌రాం తండ్రి రామయ్య బి. నర్సింలు తండ్రి రామయ్య జి. కాశీరాం తండ్రి రామయ్య జి. విఠల్ తండ్రి రామయ్య
64	ప్రైవేట్	మాగాణి	619.417	మోహన్ లాల్ తండ్రి బాదల్ సింగ్
మండలం: 3. పెద్ద కొడప్‌గల్				**గ్రామం: (4) చిన్న తక్కడపల్లె**
49	ప్రైవేట్	మెట్ట	2735.289	ఆదర్శ తండ్రి సంగమేశ్వర్ గౌడ్ మెత్రి సాయిగొండ తండ్రి పీర్‌గొండ
48	ప్రైవేట్	మెట్ట	5685.532	మలిపటేల్ ఉమ భర్త బందయ్యప్ప గంగామణి భర్త బస్వంత్‌రావు బైరాడర్ ప్రశాంత్ తండ్రి నాగనాథ్ బైరాడర్ కాలిబాయ్ భర్త మాదవ్ రావు ఎస్‌కె ఇబ్రహీం తండ్రి బాబు బైరాడర్ ప్రశాంత్ తండ్రి నాగనాథ్
42	ప్రైవేట్	మెట్ట	2023.467	హన్మంత్‌రావు/విఠల్ రావు విఠల్ తండ్రి రామన్న గంగారం తండ్రి విఠల్
44	ప్రైవేట్	మెట్ట	3427.563	బెలిజె ప్రభు తండ్రి హన్మంతు బెలిజె మల్లేష్ తండ్రి గాలప్ప
7	ప్రైవేట్	మెట్ట	1386.550	బెలిజె విఠల్ తండ్రి హన్మంతు ఇన్‌స్పెక్షన్ బంగ్లా బెలిజె శంకర్ తండ్రి హన్మంతు బెలిజె మల్లేష్ తండ్రి గాలప్ప రెసిడెన్షియల్ కం టైల్డ్ రూఫ్ బైరాడర్ గంగారాం తండ్రి బస్వంత్ రోడ్డు
62	ప్రభుత్వ	మెట్ట	81.624	గైని మధు రామవ్వ భర్త మత్తయ్య ప్రభుత్వ భూమి
61	ప్రైవేట్	మెట్ట	506.535	వాగు
రోడ్డు	ప్రభుత్వ	మెట్ట	607.842	రోడ్డు
మండలం: 4. బిచ్‌కుంద				**గ్రామం: (1) మల్కాపూర్ (కొడప్‌గల్‌పట్టి)**
45	ప్రైవేట్	మెట్ట	6382.341	దశరథ్ తండ్రి పార్డాస్ నశహరి తండ్రి పార్డాస్
46	ప్రైవేట్	మెట్ట	6078.420	పండరి తండ్రి బుజయ్య సాయవ్వ భర్త రాములు బాలయ్య తండ్రి బుజయ్య
47	ప్రైవేట్	మెట్ట	3748.359	కిష్టవ్వ భర్త విఠల్
48	ప్రైవేట్	మెట్ట	1316.991	అప్రోస్ తండ్రి ఇసామొద్దీన్
49	ప్రైవేట్	మెట్ట	3545.745	సాయిగొండ తండ్రి నారగొండ కుమ్మరి సాయన్న తండ్రి గంగారాం
50	ప్రైవేట్	మెట్ట	5571.885	రాం గొండ తండ్రి నర్సిగొండ గోపాల్ తండ్రి తుకారాం రాజయ్య తండ్రి సాయన్న
37	ప్రైవేట్	మెట్ట	2026.140	లచ్చవ్వ భర్త హన్మాండ్లు నారాయణ తండ్రి లాలయ్య
38	ప్రైవేట్	మెట్ట	2532.675	చిన్న పోచయ్య తండ్రి వితోభ అశోక్ తండ్రి పెద్ద పోచయ్య నారాయణ తండ్రి లాలయ్య
41	ప్రైవేట్	మెట్ట	911.763	హన్మాండ్లు తండ్రి ఎల్లప్ప దీపావళి భర్త శ్రీరాం ఆనంద్‌కుమార్ నారాయణ తండ్రి బలరాం నారాగౌడ్ తండ్రి వెంకా గౌడ్ పోచా గౌడ్ తండ్రి వెంకా గౌడ్ హన్మా గౌడ్ తండ్రి వెంకా గౌడ్ చాంద్‌పాషా తండ్రి ఇబ్రహీం
42	ప్రైవేట్	మెట్ట	202.614	గంగారాం తండ్రి బాగు గోనద్ అంజవ్వ భర్త గంగారాం
43	ప్రైవేట్	మెట్ట	709.149	దశరథ్ తండ్రి పార్డాస్ నరహరి తండ్రి పార్డాస్
44	ప్రైవేట్	మెట్ట	303.921	దశరథ్ తండ్రి పార్డాస్ నరహరి తండ్రి పార్డాస్
మండలం: 4. బిచ్‌కుంద				**గ్రామం: (2) శాంతాపూర్**
412	ప్రైవేట్	మెట్ట	3748.359	హనుమప్ప తండ్రి వీరప్ప రాయిని సాయిలు తండ్రి మారుతీ
413	ప్రైవేట్	మెట్ట	3545.745	మేత్రి అంజవ్వ భర్త సాయిగొండ
399	ప్రైవేట్	మెట్ట	2431.368	కిషన్ తండ్రి నాగమయ్య రాజేందర్ తండ్రి నారాయణ నారాయణ తండ్రి సర్దార్
398	ప్రైవేట్	మెట్ట	1722.219	నారాయణ తండ్రి సర్దార్ పెద్ద గంగారాం తండ్రి బాలయ్య
397	ప్రైవేట్	మెట్ట	2026.140	నారాయణ తండ్రి సర్దార్ దీప్‌చంద్ తండ్రి దేవ్‌జీ
396	ప్రైవేట్	మెట్ట	1316.991	దీప్‌చంద్ తండ్రి దేవ్‌జీ నారాయణ తండ్రి సర్దార్ సర్పొద్దీన్ తండ్రి ఇస్మాయిల్ ఖర్పొద్దీన్ తండ్రి నిజాముద్దీన్ గులాముద్దీన్ తండ్రి సర్పొద్దీన్ సత్తెవ్వ భర్త గంగారాం
395	ప్రైవేట్	మెట్ట	2026.140	ఖర్పొద్దీన్ తండ్రి నిజాముద్దీన్ గులాముద్దీన్ తండ్రి సర్పొద్దీన్ సత్తెవ్వ భర్త గంగారాం
394	ప్రైవేట్	మెట్ట	911.763	సుందరవ్వ భర్త లాలు జ్యోతి భర్త అశోక్
404	ప్రైవేట్	మెట్ట	3039.210	మోతిలాల్ తండ్రి బామన్య
403	ప్రైవేట్	మెట్ట	3140.517	జయత్‌రాం తండ్రి బామన్య పారుబాయ్ భర్త చందు
402	ప్రైవేట్	మెట్ట	1722.219	పారుబాయ్ భర్త చందు రాజేందర్ తండ్రి నారాయణ: ఒక బోరు
401	ప్రైవేట్	మెట్ట	1519.605	పారుబాయ్ భర్త చందు రాజేందర్ తండ్రి నారాయణ: ఒక బోరు
400	ప్రైవేట్	మెట్ట	202.614	పారుబాయ్ భర్త చందు కిషన్ తండ్రి ఆగమయ్య
మండలం: 4. బిచ్‌కుంద				**గామం: (3) ఫత్లాపూర్**
271	ప్రైవేట్	మెట్ట	14329.461	లక్ష్మవ్వ భర్త పోచాబాయ్ నర్సవ్వ భర్త పర్వన్న నాగలక్ష్మి భర్త శ్రీనివాస్ కె. ప్రతిభ భర్త శివకుమార్ శ్రీనాథ్ అగర్వాల్ తండ్రి గుల్పోచంద్ అగర్వాల్ యాదవ్ రావు తండ్రి బాల్‌సింగ్ పీరాజీ తండ్రి హన్మాండ్లు పార్వతి భర్త పరమేష్ ఎన్ల. మహేంద్ర తండ్రి క్రిష్ణ పార్వతి భర్త రమేష్ లక్ష్మన్ తండ్రి రాజన్న ఇందిరాబాయ్ భర్త లక్ష్మణ్ లక్ష్మీబాయ్ భర్త రాములు నరసన్న తండ్రి పర్వన్న
272	ప్రైవేట్	మెట్ట	11143.770	యాదవ్ రావ్ బేస్లింగ్ పీరాజీ తండ్రి హన్మాండ్లు హన్మాండ్లు తండ్రి రాజన్న నామమణి భర్త సాయన్న అంజవ్వ భర్త హన్మాండ్లు మారుతీ తండ్రి సంగప్ప వచ్చలబాయ్ భర్త హన్మాండ్లు
274	ప్రైవేట్	మెట్ట	3771.931	జేసు క్రిష్ణ తండ్రి విదాయక్ రావు కానోపి వైర్ కంచె పేవ్‌మెంట్ కమర్షియల్ వైర్ ఫెన్సింగ్ 2009 భారత్ హెచ్.పి. పంప్ రాజమణి భర్త శివకాంత్ నవీన్ కుమార్ తండ్రి సుభాష్ జేసు క్రిష్ణ తండ్రి విదాయక్ రావు
275	ప్రైవేట్	మెట్ట	1069.228	శాంతాబాయి భర్త జయప్రకాష్ ఓంప్రకాష్ తండ్రి భాషన్న 1.మాధవరావు తండ్రి చందర్ 2.చందర్ తండ్రి లచ్చయ్య 1.పి.యాదవరావు తండ్రి కామయ్య 2.గౌవరవ్వ భర్త మొగలయ్య శాంతాబాయి భర్త జయప్రకాష్ ఓంప్రకాష్ తండ్రి భాషన్న పార్వతి భర్త రాములు శంకర్‌రావు తండ్రి హన్మాండ్లు ఈశ్వరీబాయి భర్త దిగంబర అశోక్ తండ్రి అంబ్రేష్
279	ప్రైవేట్	మెట్ట	1418.298	అశోక్ తండ్రి అంబరీష్ చంద్రబాగ తండ్రి బాలరాజు రోడ్డు
278	ప్రైవేట్	మెట్ట	506.535	రాంబాయ్ భర్త భీమయ్య లక్ష్మీబాయ్ భర్త యాదవ్ రావు
276	ప్రైవేట్	మెట్ట	418.130	నాఘనాథ్ తండ్రి లచ్మయ్య లక్ష్మీబాయ్ భర్త లక్ష్మణ్: జి1 రూఫ్ రెసిడెన్సియల్ పీరయ్య తండ్రి పీరయ్య : జి1 రూఫ్ఆర్‌సిసి రూఫ్ రెసిరడెన్షియల్ హన్మాండ్లు తండ్రి రాములు చంద్రవ్వ భర్త సంగయ్య ఎం. చందర్ తండ్రి శివరాం బెగరి విఠల్ తండ్రి లాలయ్య బి. శంకర్ తండ్రి మొగులయ్య ఎం. చందర్ తండ్రి శివరాం బి. లాలయ్య తండ్రి పీరయ్య బి. హన్మాండ్లు తండ్రి విఠల్ బి. సంగీత భర్త కుమార్
282	ప్రైవేట్	మెట్ట	303.921	బి. అంజవ్వ భర్త రాములు బి. శాంతవ్వ భర్త శంకర్
183	ప్రైవేట్	మెట్ట	10029.393	ఎస్‌కె. ఇలియాజ్‌బాబా తండ్రి షాదుల్లా ఎస్‌కె. కలీం తండ్రి ఖమృద్దీన్ అమీనా బీ భర్త యూసఫ్ వీరగొండ తండ్రి యల్గొండ ఎన్.నర్సారెడ్డి తండ్రి సంగారెడ్డి గంగామణి భర్త మారుతీ గోదావరి భర్త సాయిరాం తండ్రి గోలు గుండ సవిత భర్త నర్సింలు నాగ్‌నాథ్ పటేల్ తండ్రి గంగారాం రాములు తండ్రి హన్మాండ్లు అమీనా బీ భర్త యూసఫ్ హెచ్.రాములు తండ్రి హన్మాండ్లు పీయాజీ తండ్రి రాములు హెచ్ విఠల్ తండ్రి పర్వన్న రాములు తండ్రి హన్మాండ్లు జి. శ్రీ క్రిష్ణనాయ తండ్రి మోతిలాల్ కె. భీం రెడ్డి తండ్రి విఠల్ రెడ్డి ప్రతాప్ రెడ్డి తండ్రి భీం రెడ్డి అశోక్ తండ్రి మాదప్ప పార్వతిబాయ్ తండ్రి మాదయ్య సిద్దప్ప తండ్రి హవప్ప సూర్యకాంత్ తండ్రి హవప్ప శంకర్ తండ్రి హవప్ప సంతోష్ తండ్రి హవప్ప
140	ప్రైవేట్	మెట్ట	856.110	1. సిద్దప్ప తండ్రి హవప్ప 2. సూర్యకాంత్ తండ్రి హవప్ప 3. శంకర్ తండ్రి హవప్ప
141	ప్రైవేట్	మెట్ట	9826.779	4. సంతోష్ తండ్రి హవప్ప 5. లక్ష్మిబాయ్ భర్త హవప్ప భీంరావు పటేల్ తండ్రి మారుతి రావు
138	ప్రైవేట్	మెట్ట	1446.192	జి. శ్రీక్రిష్ణయ్య తండ్రి మోతిలాల్ మోతిలాల్ తండ్రి శరత్ చంద్ భీంరావు తండ్రి మారుతి రావు కమరుద్దీన్ తండ్రి యూసఫ్
123	ప్రైవేట్	మెట్ట	296.941	భీంరావు తండ్రి మారుతి రావు బస్వరాజ్ పటేల్ తండ్రి మారుతి రావు టెంపుల్ శివలాల్
126	ప్రైవేట్	మెట్ట	6466.197	నందునాయక్ తండ్రి రాజారాం ఖలీల్ తండ్రి చాంద్ కమ్రుద్దీన్ తండ్రి యూసఫ్ జయతున్ బీ భర్త అహ్మద్ సాబ్ కమ్రుద్దీన్ తండ్రి యూసఫ్ షేక్ నబీ సాబ్ తండ్రి అహ్మద్ సాబ్
128	ప్రైవేట్	మెట్ట	7496.718	అబ్బుబాకర్ తండ్రి నన్నే సాబ్
129	ప్రైవేట్	మెట్ట	13555.131	సుజాత భర్త శంకర్ 1. నాగనాథ్ తండ్రి పీరయ్య 2. నాగుబాయ్ భర్త బన్స్వంత్ బసవ్వ తండ్రి లక్ష్మయ్య రాంగొండ తండ్రి మల్లు గొండ నాగభూషణ్ తండ్రి పోచయ్య రాజు తండ్రి పోచయ్య నాగ్నాద్ తండ్రి పీరయ్య 1. నాగ్నాద్ తండ్రి గంగారాం 2. నాగుబాయ్ భర్త పీరయ్య నాగనాత్ తండ్రి గంగారం
మండలం: 4. బిచుకుంద				**గ్రామం: (4) కందార్‌పల్లె**
66	ప్రైవేట్	మెట్ట	8687.42	సాయిలు తండ్రి పీరాజి బగిరతి బాయ్ తండ్రి రాములు అంజని బాయ్ తండ్రి లాలాబాయ్ జెట్టి మల్లేష్ తండ్రి శంకర్ ఆర్‌సిసి రూఫ్ కమర్షియల్, 2005 హన్మాండ్లు తండ్రి సిద్ది రాములు: జి1 షెడ్ కమర్షియల్ నారం శ్రీహర్ష తండ్రి శ్రీ రాములు
64	ప్రైవేట్	మెట్ట	6888.88	శివాజీ తండ్రి జెమ్యస్: ఎసి రూఫ్ రెసిడెన్షియల్ సుభాష్ : ఎసి రూఫ్ రెసిడెన్షియల్ కమ్లాబాయ్ తండ్రి నారాయణ : జి1 రూఫ్ రెసిడెన్షియల్ మొల్ల బాబు ప్రభుత్వ భూమి (శిఖం)
171	ప్రైవేట్	మెట్ట	19856.2	విజయ తండ్రి నాగనాత్: జి1 షెడ్ ఆర్‌సిసి రూఫ్ కమర్షియల్ రెసిడెన్షియల్ 2012 ఒక బోరు హుల్బా తండ్రి విఠల్ శంకర్ తండ్రి హన్మంత్ కర్గెట్టి రాములు తండ్రి గంగారాం కె. హన్మంతు తండ్రి గంగారాం హెచ్. హన్మంత్ తండ్రి విఠలప్ప రాము నాయక్ తండ్రి దేవ్‌సింగ్ : జి1 రూఫ్ రెసిడెన్షియల్, జి1 రూఫ్ రెసిడెన్షియల్, ఎసి రూఫ్ కమర్షియల్ మసీద్ తండ్రి మాజీద్ శంకరప్ప తండ్రి పార్త్యప్ప గురు సిద్దప్ప తండ్రి పార్త్యప్ప లక్ష్మిబాయ్ తండ్రి మారుతి: ఆర్‌సిసి రూఫ్,కాంపౌండ్ వాల్ పులబాయ్ తండ్రి మారుతి:2007తో నివాస ప్రహరీ గోడ, టైల్డ్ పైకప్పు నివాసం రాధాబాయ్ తండ్రి లచ్చమన్న: ఆర్‌సిసి పైకప్పు టైల్డ్ పై కప్పు నివాసం 2005 రోడ్డు దేవాలయం పాఠశాల ఏరియా పాఠశాల భవనం హీరాబాయ్ తండ్రి భూంబాయ్: టైల్డ్ పైకప్పు, నివాసం పీరాజి తండ్రి శివలింగ్ మీరాబీ తండ్రి హైదర్‌సాబ్ : టైల్డ్ పైకప్పు సుభాష్ పటేల్ తండ్రి సాదు పటేల్ ఆర్‌సిసి పైకప్పు నివాసం: ఒక బోరు గంగారాం గొండ తండ్రి లక్ష్మి గొండ:ఎసి పైకప్పు నివాసం మారుతి గొండ తండ్రి లక్ష్మి గొండ చిన్న గంగారాం తండ్రి లక్ష్మణ్ టైల్డ్ పైకప్పు నివాసం ఆర్‌సిసి పైకప్పు నివాసం కమర్షియల్ 1987 (2 బోర్లు) రాములు తండ్రి లక్ష్మణ్ ఇటు గొండ తండ్రి లక్ష్మ గొండ మంటిగె శంకరప్ప తండ్రి హనుమంతరావు: జి1 పైకప్పు నివాస కమర్షియల్ జి1 షెడ్ కమర్షియల్ ఎస్ దేవిదాస్ తండ్రి లక్ష్మారావు.
				ఎండి జాఫర్ తండ్రి మహ్మద్ సాబ్ : ఎసి పైకప్పు నివాసం ఎండి మహ్మద్ సాబ్ తండ్రి బాబు సాబ్ టైల్డ్ పైకప్పు నివాసం ఎండి హైదర్‌సాబ్ తండ్రి బాబు సాబ్ జి1 పైకప్పు కాంపౌండ్ గేట్ 2007తో కమర్షియల్ ప్రహరీ గోడ (1 బోరు) కంటి రాములు తండ్రి గంగారాం టైల్డ్ పైకప్పు నివాసం 2012 గుడ్లవార్ కాసవ్వ తండ్రి సాయిలు జి1 పైకప్పు నివాసం, జి1 పైకప్పు నివాసం గుడ్లవార్ సంగవ్వ తండ్రి గంగారాం టైల్డ్ పైకప్పు జి1 పైకప్పు నివాసం 2007 ఎం.పార్వతి తండ్రి శేషారావు డి.నాగనాథ్ తండ్రి లక్ష్మణ్ గొండ హెచ్.ప్రకాష్ తండ్రి రామప్ప హన్మాండ్లు తండ్రి సాయన్న

(మిగతా 6వ పేజీలో)

గీత కొత్త పార్టీ?

- సామాజిక న్యాయ లక్ష్యంతో కొత్తబాట
- ఆత్మాభిమానం దెబ్బతినడంతో పార్టీ వీడానన్న ఎంపీ



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: అధికార టీడీపీతో పోటీగా విభజన హామీలు, ప్రత్యేక హోదా అంశాలపై వైఎస్సార్సీపీ పార్లమెంట్ ఉభయ సభల్లో గళమెత్తుతుంటే... ఆ పార్టీ అరకు ఎంపీ కొత్తపల్లి గీత మౌనముద్రలో ఉన్నారు. పార్టీని వీడుతున్నారని, బీజేపీలో చేరబోతున్నారని రకరకాలుగా కొన్నాళ్లుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. తాము ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి గీత మద్దతు ఇవ్వలేదంటూ ఆ పార్టీ చీఫ్ విప్ వైవీ సుబ్బారెడ్డి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. దానికామె ధీటుగానే జవాబు చెప్పారు. అసలు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది... సొంత పార్టీ పైనే ఎందుకు విమర్శలు చేస్తున్నారు... అరకు ఎంపీ భవిష్యత్ కార్యాచరణ ఏంటి... అనే అంశాలపై ఆంధ్రప్రభ ప్రతినిధి సంప్రదించగా తన మనసులోని మాటలను కొత్తపల్లి గీత బయటపెట్టారు.

షోకాజ్ నోటీసు మీద మీ స్పందనేంటి?

నాలుగు రోజులుగా విప్ నాకు నోటీసులు పంపిస్తున్నారు కానీ ఇప్పటి వరకు అవిశ్వాస తీర్మానం ముందుకు కదల్లేదు. ముందుకు కదలని అవిశ్వాసంపై చీఫ్ విప్ వైవీ సుబ్బారెడ్డి పని గట్టుకుని షోకాజ్ నోటీస్ ఇచ్చారు. ఇందులో 10వ షెడ్యూల్‌ను కూడా ప్రస్తావించారు. 10వ షెడ్యూల్ ప్రకారం విప్‌కు వ్యతిరేకంగా ఓటు వేస్తే చర్య తీసుకోవాలని ఉంది. నేను విప్‌కి వ్యతిరేకంగా ఓటు వేయలేదు కదా? నన్ను వేధించాలన్న ఉద్దేశంతోనే షోకాజ్ నోటీస్ ఇచ్చారు. నేను పార్టీలో చేరినప్పటి నుంచి ఈ వేధింపులు ఎదుర్కొంటున్నాను.

మీరు విప్‌ను ధిక్కరించారని వైకాపా నేతలు చెబుతున్నారు. మీ జవాబేంటి?

ఎంపీగా ప్రధానిని కలవడం బాధ్యత. నియోజకవర్గానికి రావాల్సిన వాటి గురించి అడుగుతాను. రాష్ట్ర పరిస్థితులను ఆయనకు వివరిస్తాను. విప్‌ను నేను గౌరవిస్తాను. ఆయన ఆదేశాలు పాటిస్తాను. పార్టీ నుంచి దూరంగా ఉంటున్నది నా ఆత్మాభిమానాన్ని కాపాడుకోవడం కోసమే అయినా సరే విప్ ఎప్పుడు జారీ చేసినా దాన్ని పాటిస్తూనే ఉన్నా. పార్లమెంటు లోపల విప్‌కి ఎంత పవర్ ఉంటుందో నాకు తెలుసు ఇష్టమున్నా లేకున్నా, ఆ పార్టీ నుంచి ఎన్నికయ్యాను కాబట్టి ఆ విప్‌ను ఎప్పుడూ ధిక్కరించే పరిస్థితి రాదు. కేవలం వ్యక్తిగత కక్షతో, కక్ష సాధింపు కోసం మాత్రమే షోకాజ్ నోటీసులు ఇచ్చారు.

ప్రధాన మంత్రికి మీరు ఇన్ఫార్మర్‌గా పని చేస్తున్నారని అంటున్నారు?

ఆంధ్రప్రదేశ్‌లో ఏం జరుగుతున్నదో తెలుసుకోలేని పరిస్థితిలో ప్రధాన మంత్రి లేరు. ఆయనకు ఐబీ అనే నిఘా సంస్థతో పాటు ఇంకా అనేక మార్గాలున్నాయి. రాష్ట్రంలో జరిగే వాటి గురించి నేనే వెళ్లి చెప్పాల్సిన అవసరం లేదు. నేను వెళ్లి కలిసినప్పుడల్లా అరకు నియోజకవర్గ సమస్యల గురించే చెబుతాను. నిన్న కలిసినప్పుడు కూడా సమస్యల గురించే ప్రస్తావించాను.

మీ పార్టీ పేరు, సైద్ధాంతిక లక్ష్యాలు, బలాబలాలు ఏంటి?

కొత్త పార్టీ పెట్టే యోచనలో ఉన్నాము. విధివిధానాలు ఎలా ఉండాలనే దానిపై చర్చిస్తున్నాము. త్వరలోనే మా పార్టీ సిద్ధాంతాలు, ఇతర వివరాలను వెల్లడిస్తాను. పార్టీ ప్రకటన చేసే సమయంలోనే అవన్నీ ప్రకటిస్తాము. నా బలం ప్రజలే తప్ప మరేదీ కాదు. వారి మనోభావాలను అర్థం చేసుకుని అందుకు అనుగుణంగా పని చేసుకుంటూ పోతాము. మహిళలు, వెనుకబడిన వర్గాల కోసం పోరాడబోతున్నాను. ఆర్థికంగా వెనుకబడిన సామాజిక వర్గాలకూ చేయూతనివ్వాలని భావిస్తున్నాము.

వైఎస్సార్సీపీ, టీడీపీ చేస్తున్న ప్రత్యేక హోదా పోరాటం పై మీ అభిప్రాయం

ఇదంతా ఒక డ్రామా. ప్రజలను భ్రమల్లో పెట్టడానికి చేస్తున్న డ్రామా. ప్రజా ప్రయోజనాలు ముఖ్యమనుకుంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి, సామరస్యంగా సమస్యను పరిష్కరించుకుని, నిధులు తెచ్చుకుని రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే పరిస్థితి ఉండేది. రాష్ట్రం, ప్రజలు ఏమైపోయినా ఫర్వాలేదనుకుంటు, ఆందోళనలు చేస్తూ రాష్ట్రాన్ని నిప్పుల కొలిమిగా మార్చేస్తున్నారు. ఇవన్నీ రాజకీయ నాయకుల నాటకాలు తప్ప వాటి మీద నాకు సదభిప్రాయం లేదు.

పేపర్ 'లీక్' కలకలం

- ఎంఈవోతో పాటు 10మంది ఉపాధ్యాయులు సూత్రధారులు
- జిల్లా విద్యాధికారిపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు
- ప్రైవేటు స్కూళ్ళతో కుమ్మక్కవుతున్న ఉన్నతాధికారులు
- ఆ ఎంఈఓపై ఆదినుండి వివాదాలే
- చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై సతీష్

జగిత్యాల, ప్రభన్యూస్ : భావిభారత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడానికి విద్యాబుద్దులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు సభ్యసమాజం తలదించుకునేలా 10వ తరగతి ప్రశ్న పత్రాలు లీకు చేస్తూ పోలీసుల దాడుల్లో పట్టుబడడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మండల విద్యాధికారి అండదండలతో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌తో పాటు మరో 10మంది ఉపాధ్యాయులు ప్రశ్నపత్రాల లీకేజీలో సూత్రదారులుగా ఉన్నట్లు తెలిసింది. పోలీసుల దాడుల్లో వాట్సాప్ ద్వారా పేపర్ లీక్ చేస్తున్న మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సత్యనారాయణ గౌడ్ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోగా మిగిలిన వారు అక్కడి నుంచి పారిపోయారు. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై జిల్లావిద్యాశాఖలో పనిచేసే ఓ బడా అధికారికి సంబంధాలున్నట్లు ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 18 మండలాల్లో 68 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సంవత్సరం 13,636 మంది పరీక్షలు రాస్తున్నారు. సమస్యాత్మక 16 ప్రైవేటు, 6 ప్రభుత్వ పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేయగ, 68 సెంటర్లను తనిఖీలు చేయడానికి 4గురు అధికారులను మాత్రమే ఏర్పాటు చేసారు. 10వ తరగతి పరీక్షలు పకడ్బందీ నిర్వహిస్తామని గొప్పలు చెప్పుకున్న విద్యాశాఖ అధికారులు తీరా ప్రభుత్వ మోడల్ స్కూల్‌లోనే పేపర్ లీక్ జరగడంతో జగిత్యాల జిల్లా విద్యాశాఖలో జరుగుతున్న అవినీతి అధికారుల తీరుకు నిదర్శనం. పేపర్ లీకు వెనుక విద్యాశాఖలో ఓ ఉన్నతాధికారి హస్తం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొన్ని ప్రైవేట్ స్కూళ్ళ యాజమానులతో మిలాకత్ అయి ఉత్తీర్ణత శాతం పెంచడానికి భారీ మొత్తంలో ముడుపులు చేతులు మారినట్లు విమర్శలున్నాయి. పేపర్ లీకేజీ చేయడానికి నూతన టెక్నాలజీ తెలిసిన ఇద్దరు వ్యక్తులను వారికి అనుకూలమైన సెంటర్లకు సదరు అధికారి పంపుతున్నట్లు విద్యాశాఖలో పనిచేస్తున్న కొందరు ఉపాధ్యాయులు తెలపడం కొసమెరుపు. కొడిమ్యాల మండలం జెడ్పి హైస్కూల్‌లో పేపర్ లీకేజీ జరుగుతుందనే పక్క సమాచారంతో ఎస్సై సతీష్ దాడులు చేయడంతో అసలు విషయం బహిర్గతం అయింది. సెల్‌ఫోన్‌లో వాట్సాప్ ద్వారా పేపర్ లీకేజ్ చేస్తున్నారని ఎస్సై చూసి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బత్తిని సత్యనారాయణ గౌడ్‌ను రెడ్ హండెడ్‌గా పట్టుకోగా, ఎంఈఓ వెంకటేశ్వర్‌రావుతో పాటు 10 మంది టీచర్‌లు పారిపోయారు. ఈ సంఘటనకు బాధ్యులైన ఉపాధ్యాయులను సస్పెండ్ చేశారు. పేపర్ లీక్‌కు బాద్యులేన ఎంఈవో, ఉపాధ్యా యులపై కేసులు నమోదు చేసినట్లు సీఐ నరేంధర్ తెలిపారు.



'వీడియోలకు గడువు ప్లీజ్..'

హైదరాబాద్,ఆంధ్రప్రభ: తెలంగాణ శాసనసభలో మార్చి 12న జరిగిన ఘటన దృశ్యాలకు సంబంధించిన ఒరిజినల్ వీడియో ఫుటేజీలను సమర్పించేందుకు మరికొంత గడువు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం హైకోర్టును అభ్యర్ధించింది. దీంతో హైకోర్టు కౌంటర్ తో పాటు వీడియో ఫుటేజీలను కూడా సమర్పించాలని తెలంగాణ సర్కారుతో పాటు తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శిని ఆదేశించింది. ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.శివశంకరరావు గురువారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. తదుపరి విచారణ వచ్చే మంగళవారానికి వాయిదా వేశారు.

'ఇబ్బంది పెట్టాలన్నదే కేంద్రం లక్ష్యం'

అమరావతి, ఆంధ్రప్రభ : విభజన వల్ల నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరిన్ని ఇబ్బందులు పెట్టాలన్న లక్ష్యంతో పనిచేస్తుందని, న్యాయం చేయాలనే భావన ఏ కోశానా లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కొంతకాలంగా కేంద్రం భిన్న వైఖరిని అవలంభిస్తోందన్నారు. అవిశ్వాసంపై చర్చ జర గకుండా ఉండేందుకే పదే పదే సభను వాయిదా వేస్తోందని, ఈ వాయిదాల పర్వం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటో ప్రజలకు తెలుసన్నారు. ఇదిలా ఉంటే ఆ మూడు పార్టీల పెడ ధోరణి పరాకాష్టకు చేరిందని కేవలం తనను, తెలుగుదేశం పార్టీపై బురదజల్లడమే ఉమ్మడి అజెండాగా పనిచేస్తున్నాయని బీజేపీ, వైసీపీ, జనసేన పార్టీలపై మండిపడ్డారు.ఈ మూడు పార్టీలు కలిసి తనపై ముప్పేట దాడి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

పరీక్షల విధుల నుంచి తప్పించాలి

- ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యచరణ సమితి

హైదరాబాద్,ఆంధ్రప్రభ: ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాల్లో తగిన పోలీసు బందోబస్తు చేయకుండా అక్కడక్కడా జరుగుతున్న సంఘటనలను బూచిగా చూపుతూ ఉపాధ్యాయులను సస్పెన్షన్లతో బలిచేస్తున్నారని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి విమర్శించింది. గురువారం జరిగిన జాక్టో సమావేశం 10వ తరగతి పరీక్షల నిర్వహణ, పరిణామాలపై సమీక్ష నిర్వహించింది. ఎస్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి భుజంగరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఎక్కడైనా పొరపాట్లు జరిగితే పరీక్షల విధుల నుండి ఉపాధ్యాయులను తొలగించా లని గానీ వారిపై సస్పెన్షన్ ప్రక్రియకు వెంటనే స్వస్తి చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

గ్రూప్-2 అవకతవకలపై నివేదిక

హైదరాబాద్, ఆంధ్రప్రభ :రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన గ్రూపు-2 ఉద్యోగాల నియామక ప్రక్రియలో భాగంగా నిర్వహించిన పరీక్షకు సంబంధించిన 5000 ఓఎమ్మార్ షీట్లను పరిశీలించిన అనంతరం న్యాయవాదుల కమిటీ నివేదికను సీల్డు కవరు లో ఉంచి గురువారం హైకోర్టుకు సమర్పించారు. ఈ నివేదిక ప్రతులను ప్రతివాదులైన న్యాయవాదులకు అందజేయాలని హైకోర్టు ఆదేశించింది. ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావు గురువారం ఈ మేరకు ఆదేసాలు జారీ చేశారు.

పాఠశాల విద్యకు ప్రత్యేక టెక్నికల్ సర్వీస్

హైదరాబాద్,ఆంధ్రప్రభ: తెలంగాణ పాఠశాల విద్యా శాఖ తనకు ప్రత్యేకంగా టెక్నికల్ సర్వర్‌ను ఏర్పాటు చేసుకుంది. టెక్నికల్ సర్వర్‌లో ప్రధానంగా యుడైస్ వివరాలతోపాటు ఇతర వివరాలను కూడా నిక్షిప్తం చేసుకోవడం కోసం ప్రత్యేకంగా ఈ సర్వర్‌ను ఉపయోగించనుంది. ఇందుకోసం రూ. 40 లక్షలతో 512 జిబి సామర్థ్యం గల సర్వర్‌ను ఏర్పాటు చేసుకుంది. త్వరలోనే దీని సామర్థ్యాన్ని పెంచుకొని సర్వశిక్ష అభియాన్, కెజిబివిల వివరాలతోపాటు విద్యార్థుల హాజరును కూడా ఈ సర్వర్ ద్వారా ఆన్‌లైన్‌లో సేకరించేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇందుకోసం పాఠశాల విద్యా శాఖ కమిషనరేట్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. వీటి కోసం ప్రత్యేక గదులను ఏర్పాటు చేయనున్నారు.

బయోడేటాల సవరణకు అవకాశం

హైదరాబాద్,ఆంధ్రప్రభ: మహిళా, శిశు సంక్షేమ శాఖలోని సూపర్‌వైజర్స్- గ్రేడ్-1, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ గ్రేడ్-1 పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ బయోడేటాలో తప్పులను సరిచేసుకోవడం కోసం అవకాశం కల్పించినట్టు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి ఏ వాణిప్రసాద్ తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులోని బయోడేటాలోని తప్పులను సరిచేసుకోవడం కోసం 24 నుంచి 27 వరకు అవకాశం కల్పించినట్టు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

అభ్యర్థులు వివరాలివ్వాలి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: స్థానిక సంస్థలలో పోటీ చేస్తున్న అభ్యర్దులు తమ వ్యక్తిగత సమాచారాన్ని తప్పుగా అందిస్తున్నారన్న ఫిర్యాదులు వెల్లువెత్తుండడంతో రాష్ట్ర ఎన్నికల కమిషన్ కొత్త నిబంధనలను తీసు కవచ్చింది. ఇకపై పోటీ చేసే అభ్యర్దులంతా తమ క్రిమినల్ కేసులకు సంబం ధించిన వివరాలు, ఆస్తులు, అప్పులు, విద్యార్హతలను కూడా ఎన్నికల రిట ర్నింగ్ అధికారులకు అఫ్విడవిట్ రూపంలో సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

వాణిజ్య పన్నుల శాఖలో పదోన్నతులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ:వాణిజ్య పన్నులశాఖలో అసిస్టెంట్ కమిషనర్లుగా ముగ్గురు అధికారుల పదోన్నతిని ఖరారు చేస్తూ డిపిసీ(డిపార్ట్‌మెంటల్ ప్రమోషనల్ కమిటీ) నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వారికి రోస్టర్ పాయింట్లను నిర్దేశించింది. 2017-18 ప్యానెల్ ఏడాదిలో భాగంగా వావీ జగన్నాథం, ఇ దీపారెడ్డి. ఎస్ శాంత కమారిలను అసిస్టెంట్ కమిషనర్లుగా పదోన్నతికి గుర్తిస్తూ డిపీసి నిర్ణయం తీసుకుంది.

ప్రిసైడింగ్ అధికారిగా నాగమారుతిశర్మ

హైదరాబాద్,ఆంధప్రభ: భూ సేకరణ, పునరావాసం, రీ సెటిల్మెంటు అథారిటీ కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారి పోస్టును క్రియేట్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. నూతన భూ సేకరణ చట్టంలోని సెక్షన్51 ప్రకారం జిల్లా రిటైర్డ్ జడ్జి నాగమారుతీ శర్మను ప్రిసైడింగ్ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరక ఆయనకు నెలకు రూ. 51,550 నుంచి రూ. 63070 వేతనాన్ని వర్తింపజేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఆర్‌డబ్ల్యుఎస్‌కు రూ.71.29కోట్లు

హైదరాబాద్,ఆంధప్రభ: గ్రామీణ తాగునీటి సరఫరా విభాగానికి ప్రభుత్వం రూ.71.29కోట్లు విడుదల చేసింది. 2017-18 బడ్జెట్‌లో భాగంగా ఆర్‌డబ్ల్యుఎస్ ఈఎన్‌సీకి ఈ నిధులు విడుదల చేసింది. రాష్ట్రంలో తాగునీటి పథకాలకు రుణాలు పొందిన నాబార్డ్, హడ్కో, టీడీడబ్ల్యుఎస్‌సీఎల్ తదితర ఆర్థిక సంస్థలకు బకాయిలు చెల్లించేందుకు ఈ నిధులు విడుదల చేస్తున్నట్టు ఈ మేరకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ది శాఖ ప్రభుత్వ కార్యదర్శి స్మితా సబర్వాల్ ఉత్తర్వులు జారీ చేశారు.

(5వ పేజీ తరువాయి)

				టైల్డ్ పైకప్పు ప్రహరీ గోడ నివాసం 2002
				బి.స్నేహలత తండ్రి గణేష్
				సునీత తండ్రి గంగాధర్ పటేల్
				చవన్ సకరాం తండ్రి శంకర్
				పులారిసాధ్య తండ్రి బాబురావు
				నర్సుబాయ్ తండ్రి శేషారావు
				వడ్లరాజు తండ్రి దిగంబర్
				కె.పింకాబాయ్ తండ్రి ఈశ్వర్
				టైల్డ్ పైకప్పు నివాసం కమర్షియల్
				నాగనాథ్ తండ్రి మారుతి గొండ
				కె.విశ్వనాథ్ తండ్రి మారుతి గొండ
				టైల్డ్ పైకప్పు ప్రహరీ గోడ
				గేట్ 2007తో నివాస ప్రహరీ గోడ
				లక్ష్మి తండ్రి గంగారాం
				మోండ్‌కర్ గంగవ్వ తండ్రి ఎ.సిద్ధిరాం
				దేవ్‌కతె ధన్‌రాజ్ తండ్రి తుకారాం
				గొండ హన్మాండ్లు తండ్రి విఠల్ : జి1 పైకప్పు కమర్షియల్
				కుర్రకుటె గీత తండ్రి మస్నాజి : జి1 పైకప్పు కమర్షియల్
				కుర్రకుటె గంగారాం తండ్రి మస్నాజి
				కుర్రకుటె హన్మంతు తండ్రి మస్నాజి
				కుర్రకుటె హుల్లాజి తండ్రి మస్నాజి
				శర్నప్ప
				రాములు
				యాదవరావు తండ్రి హన్మగొండ
				పెట్రోల్ పంప్ (హన్మాండ్లు)
				పర్వవ్వ తండ్రి నాగయ్య
				బాబు గంగారాం తండ్రి గంగారాం
				ఆర్‌సిసి పైకప్పు నివాసం 2002
				బస్ స్టాప్
				పర్వవ్వ తండ్రి నాగయ్య
				నౌసా నాయక్ తండ్రి రాంసింగ్
				కుర్‌కుటి లాలయ్య తండ్రి పర్వయ్య
74	ప్రైవేట్	మెట్ట	1114.377	కుర్రకుటె శంకర్ తండ్రి శివరాం
				కుర్రకుటె చందర్ తండ్రి శివరాం
				కుర్రకుటె గంగారాం తండ్రి శివరాం
169	ప్రైవేట్	మెట్ట	405.228	వెంకట్ రావు తండ్రి విఠల్ రావు :
				ఆర్‌సిసి పైకప్పు కమర్షియల్ రెండు బోర్లు
167	ప్రైవేట్	మెట్ట	506.535	సాయిలు తండ్రి లాలయ్య
166	ప్రభుత్వ	మెట్ట	8205.867	సిద్ధిరామప్ప తండ్రి మొగుల్‌కోడ్ మఠం
				ఎం.గంగాధర్ తండ్రి సాయిలు
36	ప్రైవేట్	మెట్ట	12967.3	మల్లికార్జున్ తండ్రి బసంత్‌రావు
				గోదావరి తండ్రి మాణిక్ రావ్ : ఒక బోరు, ఒక ఓపెన్
				గంగామణి తండ్రి విజయనాథ్
				రాచప్ప తండ్రి వైద్యనాథ్
37	ప్రైవేట్	మెట్ట	7091.49	మీనాబాయ్ తండ్రి రాచప్ప
				రాజశేఖర్ తండ్రి నాగ్‌నాథ్
				గొల్ల లక్ష్మణ్ తండ్రి హన్మంతు
43	ప్రైవేట్	మెట్ట	7395.411	నర్సప్ప తండ్రి హన్మంతు
				శంకర్ తండ్రి హన్మంతు
				చంద్రశేఖర్ తండ్రి నాగ్‌నాథ్
42	ప్రైవేట్	మెట్ట	8205.867	గొల్ల లక్ష్మణ్ తండ్రి హన్మంతు
				సారూబాయ్ తండ్రి విఠల్
				గంగారాం తండ్రి మల్లన్న
				మీనాబాయ్ తండ్రి లక్ష్మణ్
				బాలవ్వ తండ్రి చాతురప్ప
73	ప్రభుత్వ	మెట్ట	5065.35	ప్రభుత్వ భూమి
				ప్రభుత్వ భూమి
మండలం : 4. బిచుకుంద				గ్రామం : (5) రాజోల
192	ప్రభుత్వ	మెట్ట	654.984	చెరు శికం
194	ప్రైవేట్	మెట్ట	359.575	ఎడ్ల గంగవ్వ భర్త నాగయ్య
				భగీరథి బాయ్ భర్త సిద్ధయ్య
				చిన్న బాలయ్య తండ్రి భూమన్న
				బలరాం తండ్రి భూమన్న
				అజయ్‌కుమార్ తండ్రి విశ్వనాథ్
				మదన్ కుమార్ తండ్రి వెంకట్రావ్
				మొగలయ్య తండ్రి నర్సన్న : జి1 షెడ్ కమర్షియల్
				మనోహర్ తండ్రి నర్సన్న
				ఇండియన్ పెట్రోల్ పంప్
				ఇంద్రసేనారెడ్డి తండ్రి నరసింహారెడ్డి
191	ప్రైవేట్	మెట్ట	9124.125	చాక్లి హన్మంతు తండ్రి భూమయ్య
				నాగయ్య తండ్రి లాలయ్య
				గంగారాం తండ్రి లాలయ్య
				ఇ.రాములు తండ్రి మొగులయ్య
				హన్మంతు తండ్రి శివలింగయ్య
				సాయన్న తండ్రి సాయన్న
				భూమయ్య తండ్రి సాయన్న
				గోవింద్ తండ్రి పీరాజి : ఒక బోరు
				లక్ష్మీబాయ్ భర్త పెద్ద బాలయ్య
				ఎడ్ల గంగయ్య తండ్రి రామయ్య
				ఎడ్ల గంగవ్వ భర్త నాగయ్య
				ఎడ్ల గంగయ్య తండ్రి రామయ్య
మండలం : 5. జుక్కల్				గ్రామం : (1) కౌలాస్
67	ప్రైవేట్	మెట్ట	303.921	1.శ్రీమతి లక్ష్మీబాయ్ భర్త రాంకిషన్
				2.శ్రీబత్తిని శంకర్ తండ్రి ఆశన్న
68	ప్రైవేట్	మెట్ట	5369.271	1.శ్రీ బత్తిని శంకర్ తండ్రి ఆశన్న
				2.లక్ష్మి భర్త రాంకిషన్
69	ప్రైవేట్	మెట్ట	2,330.061	1.యోగితా సింగ్ భర్త జయపాల్ సింగ్
				2.పురుషోత్తం అగర్వాల్ తండ్రి శ్రీనివాస్ అగర్వాల్
70	ప్రైవేట్	మెట్ట	2026.14	1.సంగవ్వ భర్త ఈరన్న
				2.షాదుల్లా తండ్రి
				3.ధరం/మేఘ
				4.వాట్‌వాత్ సంజయ్ తండ్రి రాజేశ్వరరావు
				5.గంగారాం తండ్రి బాలయ్య
				6.రసూల్ మియా తండ్రి హనీమియా
				7.శివగొండ తండ్రి లచ్చగొండ
				8.ఎస్.కె.అక్తర్ తండ్రి హుస్సేన్
				9.అహ్మద్ బీ భర్త యూసఫ్ ఖాన్
				10.విఠల్ తండ్రి గంగయ్య
74	ప్రైవేట్	మెట్ట	3241.824	1.మైదారి గంగారాం తండ్రి పోసన్న
				2.విఠల్ తండ్రి గంగన్న
75	ప్రైవేట్	మెట్ట	2127.447	1.శంకర్రావు తండ్రి బల్వంత్‌రావు
				2.సంగవ్వ భర్త ఎర్రయ్య
				3.ఎ.శైలజ భర్త నాగ్‌నాథ్
				4.పి.వెంకటేష్ తండ్రి శంకర్
				5.పి.రజిత భర్త నారాయణ
				6.మొయినుద్దీన్ తండ్రి లాల్ అహ్మద్
				7.బాబు తండ్రి అబ్బాస్ మియా
				8.ఖాజాబి భర్త ఫకీర్ అహ్మద్
				9.సర్దార్ బీ భర్త ఫకీర్ సాబ్
				10.గౌస్ బీ భర్త ఫకీర్ సాబ్
				11.బేజనా బీ భర్త బాబు సాబ్
				12.సయ్యద్ సాబ్ తండ్రి గోర్ సాబ్
				13.మౌలానా బీ భర్త సుల్తాన్ సాబ్
				14.ఎ.శైలజ భర్త నాగయ్య
				15.పి.వెంకటేష్ తండ్రి శంకర్
				16.పి.రజిత భర్త నారాయణ్ణ
				17.మొయినుద్దీన్ తండ్రి లాల్ అహ్మద్
				18.దౌలత్ రావ్ తండ్రి గోవింద్ రావ్
				19.ఎ.మారుతి తండ్రి విఠల్
				20.షాదుల్ సాబ్ తండ్రి మసూన్ అలీ
				21.షాబాస్ సాబ్ తండ్రి సయ్యద్ సాబ్
84	ప్రైవేట్	మెట్ట	4356.201	1.బద్దె హన్మాండ్లు తండ్రి లచ్చమయ్య
				2.బద్దె శశికళ తండ్రి లచ్చమయ్య
				3.బగనాం మిన్నిబీ భర్త మహ్మద్
				4.బండప్ప తండ్రి ఎర్రప్ప
				5.డి.సంజీవ్ కుమార్ తండ్రి విఠల్ రావ్
				6.సంజీవ్ కుమార్ భర్త నారాయణరావు
				7.విశ్వనాథ్ తండ్రి శంకర్రావు
54	ప్రైవేట్	మెట్ట	1114.377	సంతోష్ అగర్వాల్ తండ్రి హరినాయక్
94	ప్రైవేట్	మెట్ట	3748.353	1.జిన్నా బలరాం తండ్రి పర్బన్న
93	ప్రైవేట్	మెట్ట	4153.587	శ్రీకాంత్ తండ్రి జనార్ధనరావు
92	ప్రైవేట్	మెట్ట	5153.587	హన్మంత్ రెడ్డి తండ్రి లింగారెడ్డి
91	ప్రైవేట్	మెట్ట	2735.289	కుర్ర నాగవ్వ భర్త లచ్చన్న
97	ప్రైవేట్	మెట్ట	4761.429	1.ప్రకాశ్ తండ్రి నాగ్‌నాథ్‌రావు
				2.సుభాష్ తండ్రి నాగ్‌నాథ్‌రావు
				3.సంతోష్ తండ్రి నాగ్‌నాథ్‌రావు
97	ప్రైవేట్	మెట్ట	6990.183	హన్మాండ్లు తండ్రి నాగ్‌నాథ్‌రావు@లింగూరాం
98	ప్రైవేట్	మెట్ట	3748.359	1.చిన్న గంగప్ప తండ్రి విశ్వనాథప్ప
				2.మహనాథప్ప తండ్రి విశ్వనాథప్ప
99	ప్రైవేట్	మెట్ట	3343.131	మహదేవ్ మందిర్ ఇనాం : టెంపుల్, ఒక బోరు
మండలం : 5. జుక్కల్				గ్రామం : (2) కేంరాజ కల్లాలి
134	ప్రైవేట్	మెట్ట	5065.350	మొగులయ్య తండ్రి బాలయ్య
				అబ్బయ్య తండ్రి లచ్చయ్య
				దూరూబాయ్ భర్త దౌలాయ
136	ప్రైవేట్	మెట్ట	7091.490	బి.గంగారాం పీద తండ్రి మొగులన్న
				భరత్‌బాయ్ తండ్రి బాశెట్టి
				బి.మారుతి తండ్రి హన్మంతు
				బి.మాణిక్ తండ్రి రామన్న
119	ప్రైవేట్	మెట్ట	4749.520	పాకల రాములు తండ్రి శివన్న : ఒక బోరు
				మారుతి రావు తండ్రి హన్మంతరావు
				బలరాం తండ్రి లచ్చమన్న
				తిప్ప నాయక్ తండ్రి లస్మియ
				సుంకరి కేశవ్వ భర్త పండరీ
135	ప్రైవేట్	మెట్ట	7395.411	బి.గుండాయప్ప తండ్రి ఎర్రాయప్ప
90	ప్రైవేట్	మెట్ట	4557.157	సుంకరి గంగార తండ్రి బాగన్న
				తోట పెద్ద మొగులయ్య తండ్రి లాలయ్య
				తోట మొగులయ్య తండ్రి లాలయ్య
				విశ్వనాథరావు తండ్రి శివరాం పటేల్
89	ప్రైవేట్	మెట్ట	9320.244	ఉమాకాంత్ రెడ్డి తండ్రి విఠల్ రెడ్డి
121	ప్రైవేట్	మెట్ట	709.149	బాబర్ జాని తండ్రి మౌలాన
120	ప్రైవేట్	మెట్ట	1626.016	పాకల రాములు తండ్రి శివరాం
				పాకల గోవింద్ తండ్రి రామన్న
				పాకల నాగమణి భర్త గంగారాం
95	ప్రైవేట్	మెట్ట	2431.368	నడిమిదొడ్డి రాజు తండ్రి బాలయ్య
				నడిమిదొడ్డి పండరీ తండ్రి బాలయ్య
				నడిమిదొడ్డి లచ్చమయ్య తండ్రి పీరయ్య
96	ప్రైవేట్	మెట్ట	814.417	పరమేష్ గొండ తండ్రి మారుతి గొండ
				బాశెట్టి తండ్రి ఆశాయన్న
				మాలవ్వ భర్త బాశెట్టి
				కమరి పండరి తండ్రి విటోబ
మండలం : 6.మద్నూర్				గ్రామం : (1) పెద్ద ఎక్లార
191	ప్రైవేట్	మెట్ట	1956.129	డి.దశరథ్ తండ్రి రాజయ్య
				డి.విజయ్ తండ్రి దశరథ్
				నగేష్ గౌడ్ తండ్రి బాలాగౌడ్
				హన్మ గౌడ్ తండ్రి రామాగౌడ్
				శంకర్రావు తండ్రి శ్రీనివాసరావు
				కె.కాశీనాథ్ పటేల్ తండ్రి వితోబ
				పి.బసవరాజ్ తండ్రి గంగారాం
				టి.అశోక్ పాటిల్ తండ్రి బస్వంతరావు
				ఎం.సంగ్రాం పటేల్ తండ్రి బాసప్ప : జి1 షెడ్ కమర్షియల్
				సంజయ్ తండ్రి బస్వంత్
				టి.బాపూరావు తండ్రి గోపినాథ్
				పి.రమేష్ తండ్రి విఠల్
				ఇంద్రసేనారెడ్డి
				రాజుల్లా రోడ్ (క్రాస్ రోడ్)
				పి.రమేష్ తండ్రి విఠల్
161	ప్రభుత్వ	మెట్ట	9369.131	విఠల్ తండ్రి పీరయ్య
				గోవింద్ తండ్రి పీరయ్య
				మస్నాజి తండ్రి పీరయ్య
				కల్వర్టు & వాగు
158	ప్రభుత్వ	మెట్ట	5515.305	సాయిలు తండ్రి హన్మంత్ &
				యాదవరావు తండ్రి హన్మంత్
				కల్వర్టు + వాగు
				కల్వర్టు + వాగు
164	ప్రభుత్వ	మెట్ట	20224.367	ప్రభుత్వ ఎస్‌డబ్ల్యుఆర్ పాఠశాల(బాలికలు):
				2 బోరులు, వాటర్ ట్యాంక్
162	ప్రైవేట్	మెట్ట	607.842	బస్వంత్ తండ్రి భూమన్న
163	ప్రభుత్వ	మెట్ట	101.307	బస్వంత్ తండ్రి భూమన్న
171	ప్రైవేట్	మెట్ట	1620.912	శెట్టి బస్వంత్
మండలం : 6.మద్నూర్				గ్రామం : (2) రుసెగాం
71	ప్రైవేట్	మెట్ట	16107.786	హన్మంతు తండ్రి శివరాం
				లక్ష్మీబాయ్ భర్త సంగ్రాం
				ప్రభు తండ్రి నాగన్న
				లింగూరాం తండ్రి లచ్చెబు
				అబ్దుల్ సయ్యద్ తండ్రి సుక్రు
74	ప్రైవేట్	మెట్ట	10319.405	హుల్లయ్య తండ్రి పోచయ్య
				గంగాబాయ్ భర్త జాలయ్య
				లక్ష్మీబాయ్ తండ్రి బాలయ్య
				శోభ భర్త కిషన్ గోపాల్
				కాంబ్లె మాధవి భర్త మల్లు
				షేరున్నీసా బేగం భర్త షేక్ అబ్దుల్ కరీం
				పంచలి శివాజి తండ్రి లక్ష్మణ్
				బునగిరి రామలక్ష్మి భర్త సురేష్
75	ప్రైవేట్	మెట్ట	11042.463	శివరాజ్ తండ్రి రేవన్ పటేల్
				జాదవ్ అశోక్ తండ్రి నివార్తి
				సాయన్న తండ్రి చిన్న గంగారాం
				విఠల్ తండ్రి నర్సన్న
				రోడ్ (కొడిచెర్ల)
79	ప్రైవేట్	మెట్ట	11000.151	రోడ్ (కొడిచెర్ల)
				చిన్న గంగారాం తండ్రి లచ్చబు
				బండి గంగారాం తండ్రి లచ్చబు
				నాగయ్య తండ్రి లక్ష్మయ్య
				రానుబా తండ్రి గంగారాం
				విఠల్ తండ్రి గంగారాం
15	ప్రభుత్వ	మెట్ట	1519.605	హుల్లాజి తండ్రి సాయన్న
				లక్ష్మణ్ తండ్రి సాయన్న
18	ప్రభుత్వ	మెట్ట	7953.82	మారుతి తండ్రి సాయన్న
				హుల్లాజి తండ్రి సాయన్న
				శంకర్ తండ్రి సాయన్న
				మారుతి తండ్రి ఎర్రయ్య
				మారూబాయ్ భర్త మారుతి
				రోడ్డు (రుసెగాం)
మండలం : 6.మద్నూర్				గ్రామం : (3) శేకాపూర్
70	ప్రభుత్వ	మెట్ట	3616.724	విఠల్ తండ్రి హుల్లాజి
				గణపతి తండ్రి జాలిబా
				లక్ష్మీబాయ్ భర్త తిప్పన్న
				నిబీర్ షా తండ్రి సుల్తాన్
				నిహాజ్ తండ్రి మోల్ సాబ్
				ముసీద్ తండ్రి ఇబ్రహీం
				మంజూర్ తండ్రి ఇబ్రహీం
				జరీనా భర్త అజీద
				లాలు తండ్రి లక్ష్మన్న
				పర్జానా బేగం భర్త అబ్బాస్
				జి.లక్ష్మణ్ భర్త విఠల్
				జె.సాయిలు తండ్రి హుల్లన్న
				షాయాజి తండ్రి రాజారాం
				సుభాష్ తండ్రి పెంటయ్య
				డబ్ల్యు గంగమణి భర్త సాయిలు
				బి.రమేష్ తండ్రి రాజు
				ఎస్.సంజీవ్ తండ్రి విఠల్
				ఇ.రమ తండ్రి గుండాజీ
మండలం : 6.మద్నూర్				గ్రామం : (4) మైనూర్
38	ప్రైవేట్	మెట్ట	6813.574	భూమయ్య తండ్రి వీరయ్య
				చిన్న హన్మాండ్లు తండ్రి వీరయ్య
				రామయ్య తండ్రి వీరయ్య
				సంగయ్య తండ్రి వీరయ్య
				గంగవ్వ భర్త వీరయ్య
				శేషారావు తండ్రి వీరయ్య
				సాయిలు తండ్రి గంగారాం
				గంగవ్వ తండ్రి లింగయ్య
				పెద్ద వీరయ్య తండ్రి హన్మంతు
				నిర్మల తండ్రి వెంకన్న
				ఎం.విఠల్ రావు తండ్రి గుండేరావ్
				టెంపుల్ ఏరియా
39	ప్రైవేట్	మెట్ట	3999.980	పద్మలత భర్త శ్రీనివాస్‌గౌడ్ : వైర్ కంచె ఎంఎస్ గేట్
219	ప్రైవేట్	మెట్ట	1389.035	సాయిలు తండ్రి హన్మంతు (పూర్తి నెంబర్)
220	ప్రైవేట్	మెట్ట	405.228	మధు తండ్రి లచ్చన్న
235	ప్రైవేట్	మెట్ట	2127.447	కళావతి భర్త దత్తాత్రిరావు
234	ప్రైవేట్	మెట్ట	1316.991	సయ్యద్ ముంతాజ్ భర్త సయ్యద్ ఖాజా
				నన్నేషా తండ్రి మదర్‌షా
				జలీషా తండ్రి మౌలాన్‌షా
				నాగూర్ షా తండ్రి బురాన్ షా
				హుస్సేన్ షా తండ్రి మహబూబ్ షా
238	ప్రైవేట్	మెట్ట	1072.705	గోదావరి బాయ్ భర్త మాధవరావు
				గోవింద్ తండ్రి రామప్ప
217	ప్రైవేట్	మెట్ట	1346.108	విఠల్ తండ్రి లింగప్ప
				గంగాసాగర్ తండ్రి సత్రప్ప
253	ప్రైవేట్	మెట్ట	1056.480	పెద్ద సాయాబోయ్ తండ్రి శివబోయ్
				సాయాబోయ్ తండ్రి సాయాబోయ్
				సాయాబోయ్ తండ్రి చిన్న సాయాబోయ్
254	ప్రైవేట్	మెట్ట	8910.121	ప్రభుత్వ భూమి
261	ప్రైవేట్	మెట్ట	995.568	నాగనాథ్ తండ్రి సిద్దన్న లక్ష్మణ్ తండ్రి భాగన్న
247	ప్రైవేట్	మెట్ట	911.763	ప్రభుత్వ భూమి
196	ప్రైవేట్	మెట్ట	583.355	పరమేశ్ తండ్రి గంగారాం
				సుసిల్వార్ తండ్రి శంకర్
				వెంకటేశ్ తండ్రి రాములు
				లక్ష్మణ్ తండ్రి గోవింద్
192	ప్రభుత్వ	మెట్ట	6197.555	బాలబోయి భర్త నాగబోయి
				సువబోయి భర్త నాగబోయి
				ప్రభుత్వ భూమి
193	ప్రైవేట్	మెట్ట	6281.034	గిరీశ్ తండ్రి విఠల్‌రావ్
				గోదావరి బాయి భర్త మాదవరావ్
194/2	ప్రైవేట్	మెట్ట	3039.21	హనుమంతరావు తండ్రి రామన్న
				సిద్దరాం తండ్రి రామ్మన్న
195/2	ప్రైవేట్	మెట్ట	1823.526	శంకర్ తండ్రి బస్వంత్
203/2	ప్రైవేట్	మెట్ట	4660.122	విఠల్ తండ్రి రామన్న
				మాదవరావ్ తండ్రి రామన్న
				హనుమంతరావుట తండ్రి రామన్న
				సిద్దరాం తండ్రి రామన్న
70	ప్రైవేట్	మెట్ట	7205.24	బండివార్ కామన్న తండ్రి లక్ష్మణ్
				నాగనాథ్ తండ్రి సిద్దప్ప
				లక్ష్మణ్ తండ్రి బాగన్న
				నాగనాథ్ తండ్రి సిద్దప్ప
				చిన్నహన్మంత్ తండ్రి వీరయ్య
				పెద్ద గంగారం తండ్రి గణపతి
				లక్ష్మిబాయి భర్త హన్మంత్
				నాగనాథ్ తండ్రి హన్మంత్
263	ప్రైవేట్	మెట్ట	1620.912	లక్ష్మణ్ తండ్రి బాగన్న
				నాగనాథ్ తండ్రి సిద్దప్ప
244	ప్రైవేట్	మెట్ట	1722.219	లంకాల్‌వార్ సాయిబాబా తండ్రి సాయిలు
243	ప్రైవేట్	మెట్ట	415.245	సయ్యద్ ముంతాజ్ తండ్రి సయ్యద్ ఖాజా
242	ప్రైవేట్	మెట్ట	270.281	గోవింద్ తండ్రి రామప్ప
241	ప్రైవేట్	మెట్ట	709.149	సయ్యద్ ముంతాజ్ తండ్రి సయ్యద్ ఖాజా
202	ప్రైవేట్	మెట్ట	2177.681	సిదరామ్ తండ్రి రామన్న
				గంగారం తండ్రి రామన్న
				షేఖ్ అహ్మద్ తండ్రి బాబుమియా
65	ప్రైవేట్	మెట్ట	440.273	సంగయ్య తండ్రి వీరయ్య
				రామయ్య తండ్రి వీరయ్య
				పెద్ద హన్మంత్ తండ్రి వీరయ్య
				చిన్న హన్మంత్ తండ్రి వీరయ్య
				బూమయ్య తండ్రి వీరయ్య
				ప్రభుత్వ భూమి
46	ప్రభుత్వ	మెట్ట	9112.677	ప్రభుత్వ భూమి
				ప్రభుత్వ భూమి
				ప్రభుత్వ భూమి
				ప్రభుత్వ భూమి
				ప్రభుత్వ భూమి
మండలం : 6. మద్నూర్				గ్రామం : (5) మద్నూర్
314	ప్రైవేట్	మెట్ట	565.302	వెంకన్న తండ్రి ఈరన్న
				హన్మాండ్లు తండ్రి ఈరన్న
				బాలరాజు తండ్రి విఠల్
315	ప్రైవేట్	మెట్ట	292.692	కిష్టన్న తండ్రి ఈరన్న
				సాయిలు తండ్రి ఈరన్న
				హన్మాండ్లు తండ్రి ఈరన్న
				వెంకటన్న తండ్రి ఈరన్న
316	ప్రైవేట్	మెట్ట	250.901	కిష్టన్న తండ్రి ఈరన్న
313	ప్రైవేట్	మెట్ట	1082.343	మహేష్ తండ్రి పాండురంగ
311	ప్రైవేట్	మెట్ట	818.836	మహేష్ తండ్రి పాండురంగ
321	ప్రైవేట్	మెట్ట	163.806	పార్వతి బాయి భర్త లక్ష్మణ్
				సంజు & సాయిలు తండ్రి ఎల్లప్ప
				వితాబాయి భర్త వెంకన్న
309	ప్రైవేట్	మెట్ట	1127.785	గంగారాం తండ్రి బాగన్న
263	ప్రైవేట్	మెట్ట	3222.606	రమేశ్ తండ్రి గంగారాం (మొఘా రోడ్డు)
276	ప్రైవేట్	మెట్ట	3241.824	విజయ్ తండ్రి దయానంద్
				మల్లారి స్వామి తండ్రి వెంకటేశ్
279	ప్రైవేట్	మెట్ట	3647.052	గంగారాం తండ్రి బాగన్న
				గంగాబాయి భర్త రమ
				గంగారాం తండ్రి నర్సింహులు
278	ప్రైవేట్	మెట్ట	5166.657	శ్రీనివాస్ తండ్రి గంగారాం
72	ప్రైవేట్	మెట్ట	190.257	కుషుమాబాయి భర్త భగ్వాన్‌రావ్
				శంకర్ తండ్రి రావుసాబ్
				ఇమ్మాజీరావ్ తండ్రి నాగరావ్ (సోనాల రోడ్డు)
75	ప్రైవేట్	మెట్ట	2200.650	ఆంజన్‌బాయి భర్త భీమ్‌రావ్
				పోసన్న తండ్రి భాష్‌లింగ్
				1. అంజన్‌బాయి భర్త భీమ్‌రావ్
				2. నారాయణ తండ్రి పోషన్న
323	ప్రైవేట్	మెట్ట	423.362	బాలన్న తండ్రి అశోక్
214	ప్రైవేట్	మెట్ట	817.692	సత్తెవ్వ భర్త రాములు
215	ప్రైవేట్	మెట్ట	136.057	అంజవ్వ భర్త నారాయణ
224	ప్రైవేట్	మెట్ట	259.87	హన్మాండ్లు తండ్రి సాయన్న
221	ప్రైవేట్	మెట్ట	6527.768	లచ్చవ్వ భర్త విఠల్
				రామన్న తండ్రి ఈరన్న (వాగు)
117	ప్రైవేట్	మెట్ట	795.101	కె.మహేశ్ తండ్రి గంగాధర్
				కె. భాస్కర్ తండ్రి గంగాధర్
				కె. ఇంద్రాబాయి భర్త గంగాధర్
				కె.ప్రభాకర్ తండ్రి గంగాధర్
				కె.ప్రభాకర్ తండ్రి గంగాధర్
115	ప్రైవేట్	మెట్ట	158.423	సాయన్న తండ్రి మల్లన్న
62	ప్రైవేట్	మెట్ట	746.333	కులకర్ణి భాస్కర్ తండ్రి అనంతరావ్
66	ప్రైవేట్	మెట్ట	118.427	శశికళ భర్త గోవిందరావ్
69	ప్రైవేట్	మెట్ట	370.208	అంతుబాయి భర్త రామ్‌చందర్
31	ప్రైవేట్	మెట్ట	2687.289	సత్తెవ్వ భర్త గంగారామ్
మండలం : 6. మద్నూర్				గ్రామం : (6) వాడిఫతేపూర్
30	ప్రైవేట్	మెట్ట	21331.549	గంగారామ్ తండ్రి వితోభా
				కమలాబాయి భర్త వితోభా
				బాబురావ్ తండ్రి మోనాజీ (ఇతరులు)
				ప్రవీణ్ కుమార్ తండ్రి ప్రేమ్ కుమార్
33	ప్రైవేట్	మెట్ట	3039.21	రుక్మిణీ బాయి భర్త భూమన్న
34	ప్రైవేట్	మెట్ట	4356.201	రాంచందర్ తండ్రి పర్భన్న
				నాగనాథ్ తండ్రి మొగ్లాజీ
మండలం : 6. మద్నూర్				గ్రామం : (7) పెద్దషెక్కర్గా
200	ప్రభుత్వ	మెట్ట	13676.445	కొత్త చెరువు
201	ప్రైవేట్	మెట్ట	17627.418	యం.డి. ఇస్తాక్ తండ్రి ముస్తాక్ (ఇతరులు)
				అబ్దుల్ గఫార్ తండ్రి ఉస్మాన్‌సాబ్ (ఇతరులు)
				మొహినుద్దీన్ తండ్రి ఉస్మాన్‌సాబ్ (ఇతరులు)
202	ప్రైవేట్	మెట్ట	4862.736	గోజె సంజీవ కె. శ్యామ్‌రావ్ (ఇతరులు)
203	ప్రైవేట్	మెట్ట	3039.2	గోజె సంజీవ కె. శ్యామ్‌రావ్ (ఇతరులు)
204	ప్రైవేట్	మెట్ట	4964.043	గోజె సంజీవ కె. శ్యామ్‌రావ్ (ఇతరులు)
206	ప్రైవేట్	మెట్ట	12156.84	వగ్మాడె హుల్లాయి తండ్రి మష్నాయి ఒక బోరు
				జీజాబాయి భర్త రామ్‌చందర్
				సుమన్‌బాయి భర్త పండరి
				సీమఫర్ హండె కెలూర్
మండలం : 6. మద్నూర్				గ్రామం : (9) సుల్తాన్‌పేట్
189	ప్రభుత్వ	మెట్ట	7800.639	చొప్పేవార్ శంకర్ తండ్రి రుక్మిణీబాయి
				1. సైలు తండ్రి హుల్లన్న
				2. చొప్పేవార్ శంకర్ తండ్రి రుక్మిణీబాయి
				1. హిదాయత్ తండ్రి అమీర్‌షా
				2. చొప్పేవార్ శంకర్ తండ్రి రుక్మిణీబాయి
				1. జరీనా బేగం భర్త యం.డి. హుస్సేన్
				2. చొప్పేవార్ శంకర్ తండ్రి రుక్మిణీబాయి
				1. అష్మా బేగం భర్త ఇస్మాయిల్
				2. చొప్పేవార్ శంకర్ తండ్రి రుక్మిణీబాయి
				గంగవ్వ భర్త ఈరన్న
				తిమ్మన్న తండ్రి గుండన్న
				అడవి కొరకు ప్రభుత్వ భూమి
				చొప్పేవార్ శంకర్ తండ్రి రుక్మిణీబాయి
	వెరశి మొత్తం		1063611.64	

సం/- రాజేష్ గుప్తా, డిప్యూటీ సెక్రటరీ

F.No. NHAI/PIU-HYD/NH-161/S-N-A/GC/1/2016

సం/- ఎస్.రాజేశ్వరరావు

Revenue Divisional Officer/ Competent Authority for Land Acquisition (N.H.161) NHAI, Banswada

పౌర సరఫరాల్లో కొత్త ఒరవడి

●రైతులకు కనీస మద్దతు ధర లభించేలా చర్యలు ●రబీ కార్యాచరణపై జాయింట్ కలెక్టర్లతో మంత్రి ఈటల వీడియో కాన్ఫరెన్స్



హైదరాబాద్, ఆంధ్రప్రభ: పౌర సరఫరాల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలను అరికట్టి, లోపాలను అధిగమించి కొత్త ఒరవడికి పునాది వేయడం జరిగిందని ఆర్థిక, పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. పౌర సరఫరాల శాఖ చేపట్టిన ఐటి ప్రాజెక్టులు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. 2017 - 18 రబీ కార్యాచరణపై గురువారం కమిషనర్ సివి ఆనంద్‌తో కలిసి మంత్రి రాజేందర్ జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ పాస్ నెట్‌వర్క్ సమస్యలు, రేషన్ పోర్టబిలిటీ, గోదాముల్లో సిసి కెమెరాల పనితీరు పరిశీలన, కిరోసిన్ బకాయిల వసూలు, దీపం కనెక్షన్‌లు తదితర అంశాలపై ఈ కాన్ఫరెన్స్‌లో చర్చించారు. గతంలో రైతులు తాము పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాసేవారని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిందన్నారు. గతేడాది రబీలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పౌర సరఫరాల శాఖ 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు రైతుల నుంచి కొనుగోలు చేసి రికార్డు సృష్టించిందన్నారు. ఇంత భారీ ఎత్తున ధాన్యం దిగుబడి అయినా కూడా ఎక్కడా ఏ చిన్న సమస్య తలెత్తలేదన్నారు. ఈ రబీలోనూ పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్ళను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎక్కడా ఇబ్బంది కలుగకుండా కనీస మద్దతు ధర లభించేలా చర్యలు చేపట్టాలన్నారు. పౌర సరఫరాల శాఖ విషయంలో జెసిలు మరింత దృష్టికేంద్రీకరించాలని, ఇటీవల శాఖ చేపట్టిన సంస్కరణలు, ముఖ్యంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ గోదాముల్లో సిసి కెమెరాలు, రేషన్ వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు తరువాత రేషన్ బియ్యం అక్రమ రవాణా పూర్తిగా తగ్గిపోయిందన్నారు. బియ్యం అక్రమార్కులపై పిడి కేసులు సైతం నమోదు చేయడం జరిగిందన్నారు.

ఎక్కడి నుంచైనా రేషన్ సరుకులు తీసుకునే విధానం లబ్ధిదారులకు చాలా ప్రయోజనకరంగా ఉందన్నారు. దీని వల్ల దూరం సమస్య తీరడంతో పాటు రేషన్ డీలర్ల వైఖరిలో స్పష్టమైన మార్పు వచ్చిందన్నారు. రేషన్ సరుకులు తీసుకెళ్ళమని లబ్ధిదారుని చుట్టూ డీలర్లు తిరిగే పరిస్థితి వచ్చిందన్నారు. గోదాముల్లో కూడా సంస్కరణలు చేపట్టి సిసి కెమెరాలను ఏర్పాటు చేయడంతో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఏప్రిల్ తర్వాత కొత్త రేషన్ కార్డుల ముద్రణను ప్రారంభిస్తామని, ఈ కార్డులను ఇతర సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగించకూడదని, బియ్యం అవసరం ఉన్న వారే కార్డులు తీసుకోవాలని ఆయన అన్నారు.

పౌరసరఫరాల శాఖ కమిషనర్ సివి ఆనంద్ మాట్లాడుతూ, ఈ ఏడాది ఖరీఫ్‌లో 18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, ఈ రబీలో 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గోనె సంచుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్లను ఆదేశించారు. ఏ కొనుగోలు కేంద్రంలో ఎన్ని గోనె సంచులు అవసరమనే విషయాన్ని గుర్తించి ముందుగానే అక్కడ గన్నీ సంచులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గతంలో ఐటి ప్రాజెక్టుల అమలులో తెలంగాణ పౌర సరఫరాల శాఖ దేశంలో 24వ స్థానంలో ఉండగా, నేడు మొదటి స్థానానికి చేరామన్నారు. ఇప్పటి వరకు 12 రాష్ట్రాల అధికారులు మన ఐటి ప్రాజెక్టులను అధ్యయనం చేయడం జరిగిందన్నారు. ఆహారభద్రత కార్డులకు మరింత మెరుగైన సేవలు, త్వరితగతిన సరుకులు అందించడానికి వీలుగా ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు ఖచ్చితంగా వారికి సరుకులు అందేలా చూడాలని, ఈ తేదీలోపు సరుకుల పంపిణీ ప్రక్రియ ముగిసేలా చర్యలు తీసుకోవాలని జెసిలకు సూచించారు. రాష్ట్రంలో 23 లక్షల మందిఆహార భద్రత కార్డు దారులకు ఎల్‌పిజి గ్యాస్ కనెక్షన్‌లు లేవని, త్వరితగతిన వీరికి దీపం పథకం కింద ఎల్‌పిజి కనెక్షన్‌లు మంజూరు చేసి గ్రౌండింగ్ చేయాలని జెసిలకు సూచించారు.

ఎఫ్‌సిఐ బకాయిలపై దృష్టి సారించాలి

ధాన్యం, సిఎంఆర్ రవాణా చార్జీలకు సంబంధించి, గోనె సంచుల తరుగుదల, ఆర్‌డి సెస్, సొసైటీ కమీషన్, నిల్వలు, నిర్వహణ చార్జీలకు సంబంధించి వివిధ పద్దుల కింద ఎఫ్‌సిఐ నుంచి రావాల్సిన బకాయిలపై జిల్లా స్థాయిలో జెసిలు ప్రధానంగా దృష్టిసారించాలని, ముఖ్యంగా ఎఫ్‌సిఐ రీజినల్ మేనేజర్లతో సమన్వయం చేసుకోవాలని కమిషనర్ సూచించారు.

'దురంతో' బోగీలో షార్ట్‌సర్క్యూట్

హైదరాబాద్ (మోండా), ప్రభ న్యూస్ : ప్లాట్‌ఫాంపై ఆగి ఉన్న దురంతో ఎక్స్‌ప్రెస్ రైల్లో జరిగిన స్వల్ప అగ్నిప్రమాదం ప్రయాణికుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా చేసింది. అధికారులు సకాలంలో స్పందించడంతో ముప్పుతప్పింది. ప్రయాణికులు, అధికారుల కథనం ప్రకారం గురువారం మధ్యాహ్నం 1:25 గంటల ప్రాంతంలో సికింద్రాబాద్ స్టేషన్‌లో ఒకటవ నెంబర్ ప్లాట్‌ఫాంపై దురంతో ఎక్స్‌ప్రెస్ ఆగింది. కొద్దిసేపటిలో రైలు బయలుదేరుతుందనగా ఏసీ 3 బోగీ నుంచి ఒక్కసారిగా దట్టమైన పొగలు వెలువడటంతో ప్రయాణికులు భయాందోళనకు గుర్రై, రైలు దిగి పరుగు లంకించుకున్నారు. విషయం తెలుసుకున్న జీఆర్పీ పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. రైల్వే టెక్నికల్ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ఏసీ బ్యాటరీ లూజ్ కనెక్షన్ కారణంగా షార్ట్ సర్క్యూట్ జరిగిందని, సమస్యను సరిదిద్దామని ఇక ఎలాంటి ఇబ్బంది లేదని తెలపడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం రైలు గంట ఆలస్యంగా బయలుదేరి వెళ్లింది.

జాబితాలో అవకతవకలుంటే నిలదీస్తా



హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఏఐసీసీ సభ్యుల నియామకంలో సీనియర్లకు అన్యాయం జరిగితే పార్టీ సమావేశంలో నిలదీస్తానని ఏఐసీసీ కార్యదర్శి వి. హనుమంత రావు తెలిపారు. గురువారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఏఐసీసీ జాబితాను రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం గోప్యంగా ఉంచడం సరికాదని, వెంటనే ఆ జాబితాను బయటపెట్టాలని వీహెచ్ డిమాండ్ చేశారు. పార్టీకి చెందిన ఇద్దరు శాసన సభ్యుల సభ్యత్వాల రద్దుపై.. టీఆర్‌ఎస్‌కు కౌంటర్ ఆలోచన చేయాల్సి ఉందన్నారు. మంత్రి కేటీఆర్‌ను సీఎం కుర్చీలో కూర్చో బెట్టడానికే కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ డ్రామాలు ఆడుతున్నారన్నారు. గిరిజన, ముస్లిం రిజర్వేషన్లపై టీఆర్ఎస్ ఎంపీలు నాలుగేళ్లుగా ఎందుకు మాట్లాడలేదన్నారు.

జానా, ఉత్తమ్‌లకు ఓటమి తప్పదు

●టీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల వీరేశం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: పూర్వపు నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాల్లో టీఆర్ఎస్ విజయం సాధిస్తుందని టీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎల్పీ నేత జానారెడ్డిలకు వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని ఆయన తెలిపారు. నల్లగొండ పార్లమెంట్ నుంచి సీఎం కేసీఆర్ పోటీ చేసే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను పట్టించుకునే స్థితిలో సీఎం కేసీఆర్‌కు గానీ మా ప్రభుత్వానికి కూడా లేదన్నారు. గురువారం ఆయన అసెంబ్లీ లాబీల్లో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కోమటిరెడ్డిపై టీఆర్ఎస్ నుంచి కంచర్ల భూపాల్‌రెడ్డి పోటి చేస్తారన్నారు. రాష్ట్రంలో టీడీపీ పని అయిపోందని, 2 శాతం ఓటు బ్యాంకే ఉందన్నారు.

డిగ్రీ గెస్ట్ ఫ్యాకల్టీ పారితోషికం పెంపు

హైదరాబాద్,ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో పని చేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ పారితోషికాన్ని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు గంటకు రూ. 100 చెల్లిస్తుండగా దానిని రూ. 300కు పెంచింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఉన్నత విద్యా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజీవ్ ఆర్ ఆచార్య గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న 184 మందికి పెంపు వర్తించనుంది. గెస్ట్ ఫ్యాకల్టీ నెలలో 72 గంటలు తగ్గకుండా బోధన చేయాల్సి ఉంటుందని ఉత్తర్వులో పేర్కొన్నారు. పెంచిన పారితోషికం మూలంగా ఒక్కో గెస్ట్ ఫ్యాకల్టీకి నెలకు రూ. 21,600 వేతనం పొందే అవకాశం ఉంది.

బీజేపీకి నాగం గుడ్‌బై



●కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం

నాగర్‌కర్నూల్, ఆంధ్రప్రభ : ఊహించినట్లుగా బీజేపీకి మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి గుడ్‌బైచెప్పారు. ఎంతో కాలంగా ఆయన పార్టీని వీడనున్నారన్న ప్రచారం పెద్దఎత్తున సాగుతోంది. ఈ మేరకు గురువారం నాగం తన అభిమానులు, అనుచర వర్గాలతో నాగర్ కర్నూల్‌లో సమావేశమయ్యారు. భాజపాలో తగు ప్రాధాన్యత లభిస్తుందని ఎంతో కాలంగా ఎదురుచూ సినప్పటికీ...అది దక్కలేదని ఆయన తన అను చరవర్గాల సమక్షంలో ఆవేదన వ్యక్తం చేశారు. నాగం రాజీనామా లేఖను నేరుగా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాకు ఫ్యాక్స్ ద్వారా పంపారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్‌లో చేరేందుకు నాగం ఆసక్తి చూపుతున్నట్లుగా తెలుస్తోంది.

టికెట్ ఆశిస్తే ఊరుకోం: ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వస్తే అభ్యంతరం లేదని, వచ్చే ఎన్నికల్లో పార్టీ టికెట్ ఆశిస్తే ఊరుకునేది లేదని ఆ పార్టీ ఎమ్మెల్సీ కుచుకుళ్ల దామోదర్‌రెడ్డి పేర్కొన్నారు. 60 ఏళ్లు పైబడిన వారికి పోటి చేసే అవకాశం లేదని ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ చెప్పిన మాటలను దామోదర్‌రెడ్డి గుర్తు చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. నాగం కాంగ్రెస్‌లోకి వస్తే చాలామంది నేతలు కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తారని ఆయన హెచ్చరించారు. రాజకీయంగా బతుకునిచ్చిన పార్టీకి ద్రోహం చేసిన వ్యక్తే.. నాగంను పార్టీలోకి తీసుకురావడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డిని ఉద్దేశించి దామోదర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గత 20 ఏళ్లుగా నాగంకు తాను ప్రత్యర్థిగా ఉన్నట్లు, ఆయన కాంగ్రెస్ కార్యకర్తలెందరికో ద్రోహం చేయడమే కాకుండా కేసులు పెట్టించారని దామోదర్‌రెడ్డి వివరించారు.

పార్టీని వీడినా నష్టం లేదు: లక్ష్మణ్


నాగం జనార్దన్‌రెడ్డి భాజపాను వీడడం వల్ల తమకు ఎలాంటి నష్టం లేదని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె. లక్ష్మణ్ అన్నారు. ఆయన తన వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసమే పార్టీని వీడారన్నారు. తెరాసకు వ్యతిరేకంగా పెద్దఎత్తున పార్టీ పక్షాన పెద్దఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు చేస్తున్న విషయాన్ని లక్ష్మణ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. నాగంకు పార్టీలో అన్నిరకాలుగా ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.

శ్రీరామ రథయాత్ర వ్యాజ్యం కొట్టివేత

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో వీహెచ్‌పీ నిర్వహించతలపెట్టిన శ్రీరామ రథయాత్రకు అనుమతి నిరాకరిస్తూ హైదరాబాద్ అదనపు పోలీసు కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన వ్యాజ్యాన్ని హైకోర్టు కొట్టివేసింది. ఇలాంటి రథయాత్రను నిర్వహించాలనే ప్రాథమిక భావన వీహెచ్‌పీ రూపొందించిందని హైకోర్టు వ్యాఖ్యానించింది. రథయాత్ర నిర్వహించేజిల్లాల్లో సంబంధిత అధికారుల అనుమతులను తీసుకోలేదని హైకోర్టు అభిప్రాయపడింది. ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.సీతారామ మూర్తి గురువారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీరామ రథయాత్ర అనుమతి నిరాకరణ ఉత్తర్వులను సస్పెండ్ చేయాలని అభ్యర్థిస్తూ వీహెచ్‌పీ కార్యదర్శి ఎం.గాల్ రెడ్డి హైకోర్టులో వ్యాజ్యాన్ని దాఖలు చేసిన విషయం తెలిసిందే.

పర్యావరణంపై అవగాహన పెంచుకోవాలి

●నిమ్స్ మే డైరెక్టర్ డాక్టర్‌సంజీవ్ చతుర్వేది



తెలంగాణ పర్యావరణ కాంగ్రెస్-2018 సదస్సులో పుస్తకావిష్కరణ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : పర్యావరణంపై అందరూ అవగాహన పెంచుకోవాలని, హానీ కలిగించే కార్యక్రమాలు ఎవరూ చేయవద్దని నిమ్స్ మే డైరెక్టర్ డాక్టర్ సంజీవ్ చతుర్వేది పేర్కొన్నారు. గురువారం సీఈడీ ఆధ్వర్యంలో నిమ్స్ మేలో జరిగిన తెలంగాణ ఎన్విరాన్‌మెంట్ కాంగ్రెస్ (టెక్-2018) కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో పర్యావరణం దెబ్బతీసే విధంగా పరిణామాలు నెల కొన్నాయన్నారు. మొదటిసారి ఈ సదస్సును హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు జరపడం సంతోషకరమన్నారు. ఈ సదస్సుల్లో సాంకేతిక నిపుణులు పాల్గొంటారని వారిచ్చే సలహాలు, సూచనలను అందరూ స్వీకరించాల్సిన అవసరం ఉందన్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ చైర్మన్ వై.వి.ఎన్.కృష్ణమూర్తి, మాజీ డీజీపీ ఎంవీ కృష్ణారావు మాట్లాడారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు సీఈడీ చైర్మన్ వి.కె.దామోదరన్, డాక్టర్ జయచంద్ర, ప్రిన్సిపాల్ అడ్వయిజర్ డాక్టర్ పెరుమాల్ తదితరులు పాల్గొన్నారు.

నీటిపారుదలకు అత్యంత ప్రాధాన్యత

●నేషనల్ డిఫెన్స్ కాలేజీ సభ్యులతో సీఎస్ ఎస్‌కే జోషీ



హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్రం వ్యవసాయం, నీటి పారుదల, పరిశ్రమల రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్‌కె జోషి స్పష్టం చేశారు. గురువారం సచివాయంలో మేజర్ జనరల్ హర్ కిరత్ సింగ్ నేతృత్వంలో నేషనల్ డిఫెన్స్ కాలేజీ సభ్యులు ఎకనామిక్ సెక్యూరిటీ స్టడీ టూర్‌లో భాగంగా సీఎస్‌ను కలిశారు. ఇరిగేషన్ రంగానికి బడ్జెట్‌లో రూ.25వేలకోట్లు కేటాయించామని, కోటి ఎకరాలకు సాగునీరందించేందుకు ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టా మని ఆయన వారికి వివరించారు. మిషన్ కాకతీయ ద్వారా 45 వేల చెరువుల మరమ్మత్తులను చేపట్టి చిన్ననీటి వనరుల పునరుద్ధరణతో గ్రామాల్లో నీటి భద్రతకు చర్యలు తీసుకు న్నట్లు పేర్కొన్నారు. పారిశ్రామికంగా హైదరాబాద్ అభివృద్ధిని చూసిన అనేక పరిశ్రమలు పరిశ్రమల స్థాపనకు ముందుకొస్తున్నాయని ఆయన తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినపుడు 7600 మెగావాట్ల స్థాపిత సామర్థ్యం ఉంటేనేడు 14వేల మెగావాట్లకు చేరిందని ఆయన వారికి వివరించారు. 24 గంటల నిరంతర విద్యుత్‌ను, పవర్ హాలిడేలు లేవని పేర్కొన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం సందర్భంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. మేజర్, మీడియం ఇరిగేషన్‌తోపాటు మైక్రో ఇరిగేషన్‌కు ప్రాధాన్యతనిస్తున్నట్లు స్పష్టం చేశారు.

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలి

●రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో నిర్మాణం చేపట్టాలని రైతు, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఉమ్మడి జిల్లాలైన అదిలాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్

గురువారం సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సాగునీటి ప్రాజెక్టులపై రౌండ్ టేబులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టీజేఏసీ చైర్మన్ కోదండరామ్, మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్త అరబండి ప్రసాద్, పశ్యపద్మ తదితరులు హాజరై మాట్లాడారు.

భారీ ప్రాజెక్టుల నిర్మాణాలు చేపడుతూనే.. చిన్నతరహా ప్రాజెక్టులను కూడా సత్వరమే పూర్తి చేయాలని పలువురు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు రాష్ట్రంలో 33 ప్రాజెక్టులకు రూపకల్పన చేయడమే కాకుండా పనులు కూడా దాదాపు పూర్తికావచ్చాయని వివరించారు. ఈసందర్భంగా పలు తీర్మానాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జల విధానాన్ని ప్రకటించాలని, ఇప్పటి వరకు ప్రాజెక్టులపై పెట్టిన ఖర్చు వివరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. శ్రీరాం సాగర్ వరద కాలువ ద్వారా జనగామలో 60 వేల ఎకరాలు, యాదాద్రిలో 30 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించాలన్నారు. సీతారామ ప్రాజెక్టు, ఎల్ఎల్‌బీసీ, మధ్యతరహా ప్రాజెక్టులను నిర్మించాలని తీర్మానం చేశారు. కొండ పోచమ్మ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పరిహారం ఇచ్చినట్లుగానే అందరికి ఇవ్వాలని, 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలని సమావేశంలో తీర్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో రైతు, ప్రజా సంఘాల నాయకులు సాగర్, అచ్చుత రామారావు, బాబు, గోవింద్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.

సాగుకు ముందే చెక్కులు

●రాష్ట్రంలో 60 లక్షల రైతు ఖాతాలు: వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి

హైదరాబాద్, ఆంధప్రభ: రాష్ట్రంలో రైతుబంధు పథకం కింద సాగుకు ముందుగానే రైతులకు చెక్కులు పంపిణీ చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి సి.పార్ధసారథి అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో సాగుకు పెట్టుబడి పథకం, చెక్కుల పంపిణీలో క్షేత్రస్థాయి సాధకబాధకాలు, సాంకేతిక సమస్యలపై బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. సాగుకు పెట్టుబడి పథకం పేరును గతంలో అనుకున్నట్టు రైతులక్ష్మి కాకుండా ముఖ్యమంత్రి దీన్ని రైతుబంధుగా మార్చారని తెలిపారు. చెక్కుల పంపిణీలో ఎటువంటి పక్షపాతం లేకుండా అక్షర క్రమానుసారం ఆ గ్రామాలకు చెక్కుల పంపిణీ జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 60లక్షలకుపైగా ఖాతాలు ఉన్నట్టు తెలిపారు. ఒకే రైతుకు వివిధ గ్రామాల్లో రెండు అంతకన్నా ఎక్కువ పాసు పుస్తకాలు ఉండే అంశాలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు. బ్యాంకు అధికారులు చెప్పిన సమస్యలు దృష్టిలో ఉంచుకుని, క్షేత్ర స్థాయిలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జిల్లా కలెక్టర్ నాయకత్వంలో, రెవెన్యూ శాఖ అధికారుల సహకారంతో ఆచరణాత్మకమైన, ఖచ్చితమైన పద్దతిలో ముందుకు పోదామన్నారు. బ్యాంకులు ఎక్కడినుంచి చెక్కులు అందిస్తే అక్కడి నుంచి తీసుకునేలా శాఖపరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. చెక్కుపై పథకం పేరు, లబ్దిదారుని పేరు, పట్టాపాసు పుస్తకం నంబరు, ఇవ్వనున్న నగదు మొత్తం, రెవెన్యూ గ్రామం పేరు ఉంటాయని వివరించారు.

ప్రతిరైతుకూ సాగుభూమి అంతటికీ ఈ పథకం వర్తిస్తుందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను పెంచాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. రైతుబంధు పథకానికి సంబంధించిన పోర్టల్‌లో రైతుకు సంబంధించిన సమాచారమంతా అందుబాటులోపెడుతున్నామన్నారు. భూమి వివరాలు తహసిల్దార్ సంతకాలతో ఎన్ఐసి వారు పొందుపరుస్తున్నారన్నారు. నోడల్ బ్యాంకుల ద్వారా చెక్కుల పంపిణీ జరుగుతుందన్నారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్దకార్యక్రమానికి పూనుకోవడం గొప్ప విషయం అన్నారు. ఈ పథకాన్ని వ్యవసాయ శాఖ, బ్యాంకులు ఒక సవాలుగా తీసుకుని సమన్వయంతో విజయవంతం చేయాలని పార్ధసారథి పేర్కొన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ జగన్మోహన్, ఆర్థిక శాఖ సంయుక్త కార్యదర్శి సిహెచ్ సాయిప్రసాద్, బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎస్‌టీపీఐను సందర్శించిన నేపాల్ జర్నలిస్టులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : నేపాల్‌కు చెందిన 15 మంది సీనియర్ జర్నలిస్టుల ప్రతినిధి బృందం సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్కు ఆఫ్ ఇండియా (ఎస్‌టిపిఐ)ను గురువారం సందర్శించింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఐటి విధానం, ఎగుమతులు, ఐటి అభివృద్ధి తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు ఈ ప్రతినిధి బృందం సైబర్ టవర్ పరిసర ప్రాంతాలను సందర్శించింది. రహేజా ఐటి పార్కు, మైండ్‌స్పేస్‌లో ఉన్న మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.

2019లో కాంగ్రెస్‌దే అధికారం

●టీఆర్ఎస్ ప్రభుత్వ పతనానికి నిశ్శబ్ద విప్లవం ఆరంభం ●రైతులు, మహిళలు, నిరుద్యోగుల అభివృద్ధికి పెద్దపీట: పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



నేరేడుచర్ల, ప్రభన్యూస్ : ఎన్నికల వాగ్దానాలతో పాటు అన్ని వర్గాల ప్రజల విశ్వాసం కోల్పోయిన టీఆర్ఎస్ ప్రభుత్వ పతనానికి నిశ్శబ్ద విప్లవం ఆరంభమైందని టీపీసీసీ అధ్యక్షులు, హుజూర్‌నగర్ శాసన సభ్యులు కెప్టెన్ ఎన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామపంచాయతీ పరిధిలోని నర్సయ్యగూడెం గ్రామంలో పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారిని ఆహ్వానించి కండువాలు కప్పారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభనుద్దేశించి ఆయన మాట్లాడారు. 2019 లో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారం చేజిక్కించుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్ చేపడుతున్న నిరంకుశ, కుటుంబ పాలనను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు.

2014 ఎన్నికల మేనిఫెస్టోలో అమలు చేయని వాగ్దానాలపై అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ ప్రస్తావిస్తుందని ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకున్న టిఆర్ఎస్ కాంగ్రెస్ సభ్యులను శాసన సభ నుండి గెంటివేయడానికి కుట్ర పన్నిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా శాసన సభ్యులను సస్పెండ్ చేయడం తెలంగాణ ప్రజలు ఏవగించుకుంటున్నారన్నారు. విడతల వారీగా రుణమాఫీ కారణంగా రైతులపై మోపబడిన వడ్డీభారం అడిగితే శాసన సభ నుంచి పంపించి వేస్తారా అన్నారు. పార్లమెంట్‌లో టిఆర్ఎస్ ఎంపిలు ప్లేకార్డులు స్పీకర్‌పై విసిరి వేస్తే తప్పు లేదు కానీ, అదే పనిని శాసన సభలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు చేస్తే శాసన సభ సభ్యత్వాలు రద్దు చేయడం దుర్మార్గపు చర్యని అభివర్ణించారు. మిషన్ భగీరథ, కాకతీయ మిషన్‌లో జరిగిన అవినీతి, డబుల్ బెడ్‌రూం నిర్మాణాల వైఫల్యం, మూడెకరాల భూ పంపిణీ, నిరుద్యోగ భృతి తదితర ప్రజా సమస్యలపై సభలో ప్రశ్నించకుండా ప్రజా ప్రతినిధుల గొంతు నొక్కివేశారని ఆరోపించారు.

2019లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏకకాలంలో రూ. 2 లక్షల రైతు రుణాలను మాఫీ చేస్తామన్నారు. 60 లక్షల సమభావన సంఘాల్లోని 70 లక్షల మంది మహిళల అభివృద్ధిని కాంక్షిస్తూ ఒక్కో సంఘానికి ఉచిత రివాల్వ్ ఫండ్‌ను అందిస్తామన్నారు. 4,600 ల మంది సెర్ఫ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామన్నారు. లక్షలాధి ఉద్యోగాలను కల్పించి భర్తీ చేస్తామని అప్పటి వరకు నిరుద్యోగ భృతి పంపిణీ చేస్తామన్నారు. రైతుల పంటలకు నష్టం జరగకుండా మద్దతు ధర కల్పించడంతో పాటు వరి క్వింటాలుకు రూ. 2 వేల మద్దతు ధర, మిర్చి, పసుపు పంటలకు రూ. 10 వేలు, పత్తికి రూ. 6 వేలు, కందులు, పప్పుధాన్యాలకు రూ. 7 వేలకు తగ్గకుండా మద్దతు ధర ఇస్తామన్నారు. ఉచితంగా పంటల బీమాను రైతులకు అందజేస్తామన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం నిలిపివేసిన అభయహస్తం పథకాన్ని పునరుద్ధరిస్తామన్నారు.

సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకులు జిన్నారెడ్డి శ్రీనివా స రెడ్డి, కిరణ్ యాదవ్, నాయకులు కొణతం వెంకటరెడ్డి, వల్లంశెట్ల లచ్చయ్య, భూక్య గోపాల్, చలసాని మాధవరావు, నక్కా రమాదేవి, బచ్చలకూరి ప్రకాశ్, రాపోలు నర్సయ్య, సూరిబాబు, పగిడిమర్రి రంగనాధ్, పెండెం శ్రీనివాస్, ఖాదర్ ఖాన్, రామారావు, శేఖర్, మత్స శ్రీను, గున్‌రెడ్డి సైదిరెడ్డి, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, గజ్జల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'గీతం'కు స్వయంప్రతిపత్తిపై హర్షం

హైదరాబాద్,ఆంధ్రప్రభ: విద్యా ప్రమాణాలను ఉన్నతంగా నిర్వహిస్తున్న గీతమ్ యూనివర్సిటీకి పూర్తి స్వయం ప్రతిపత్తి ఇస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిర్ణయం తీసుకుంది. దేశ వ్యాప్తంగా 62 ఉన్నత విద్యా సంస్థలకు యుజిసి ఈ హోదాను కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. యుజిసి తీసుకున్న నిర్ణయంపై గీతం యాజమాన్యం హర్షం ప్రకటించింది. గీతం డీమ్డ్ యూనివర్సిటీకి న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్(3.53)తో డీమ్డ్ టు బి వర్సిటీల కేటగిరి-1లో దేశంలో అత్యుత్తమ విద్యా సంస్థల్లో గీతం ఒకటిగా నిలిచిందని ఉపకులపతి ప్రొఫెసర్ ఎంఎస్ ప్రసాదరావు తెలిపారు. ఈ హోదా పొందడం ద్వారా గీతం అవసరాలకు అనుగుణంగా సొంతంగా కోర్సులు, ప్రాంగణాలు, నైపుణ్యాలను పెంపొందించే కోర్సులు, పరిశోధనా కేంద్రాలు ప్రారంభించేందుకు విదేశీ అధ్యాపకుల నియామకం చేపట్టేందుకు విదేశీ విద్యార్థులను చేర్చుకునేందుకు దూర విద్య కోర్సుల నిర్వహణకు విద్యాపరమైన ఒప్పందాల విషయంలో స్వేచ్ఛ లభించనుందని ఆయన తెలిపారు.

సైబరాబాద్ జాయింట్ సీపీ ఖాసిం బదలీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో సంయుక్త కమిషనర్‌గా పని చేస్తున్న షానవాజ్‌ఖాసీంను బదలీ చేశారు. ఈయనను మైనారిటీ సంక్షేమ శాఖ సంచాలకులుగా నియమించారు. ఇప్పటి వరకు ఈ బాధ్యతలను హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు ఎండి దానకిషోర్ అదనంగా నిర్వహిస్తున్నారు. షానవాజ్‌ఖాన్ పూర్తి స్థాయి సంచాలకులుగా నియమితులవడంతో దాన కిషోర్ తప్పుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ మెప్మా సమాఖ్యలకు అవార్డుల పంట

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : ఆంధ్రప్రదేశ్ మెప్మా సమాఖ్యలకు అవార్డుల పంట పండింది. కేంద్ర గృహ మరియు పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రకటించిన అవార్డులలో 10 ఏపీకి దక్కాయని మెప్మా మిషన్ డైరెక్టర్ చిన్న తాతయ్య తెలిపారు. దేశవ్యాప్తంగా 57 అవార్డులను మున్సిపాలిటీల్లోని మహిళా సమాఖ్యలకు ప్రకటించారు.

సీఎం చంద్రబాబు, పురపాలక శాఖా మంత్రి నారాయణ నిరంతర పర్యవేక్షణలో ఏపీ స్వచ్ఛంద కార్పొరేషన్ ద్వారా పారిశుద్ధ్యం మరియు ఘన పదార్థాల నిర్వహణపై భారీ ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పన జరిగింది. మెప్మా మహిళా సంఘాలూ ఇందులో భాగమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 11 మున్సిపాలిటీలలోని ఏరియా లెవల్ ఫెడరేషన్‌లను అవార్డుల కోసం నామినేట్ చేశారు. ఈనెల 23న ఢిల్లీలో అవార్డుల ప్రదానం జరగనుంది. పురస్కారాలకు ఎంపికైన స్లమ్ సమాఖ్యల ప్రతినిధులు, సభ్యులకు చిన్నతాతయ్య అభినందనలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

మంచిర్యాల, ప్రభ న్యూస్ : మంచిర్యాల జిల్లా, హాజీపూర్ మండలం గుడిపేట ఆర్‌అండ్‌ఆర్ కాలనీ వద్ద గురువారం రాత్రి ఇసుక ట్రాక్టర్ హాజీపూర్ నుంచి మంచిర్యాల వైపు వెళ్తున్న బైక్‌ను ఢీకొట్టగా బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వారిలో మంచిర్యాలకు చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు సాగె రాజయ్య (62) కాగా మరో వ్యక్తి వివరాలు తెలియాల్సివుంది.

ప్రత్యేక హోదానే జనసేన నినాదం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఏపీకి ప్రత్యేక హోదా అంశమే తమ నినాదమని జనసేన స్పష్టం చేసింది. ప్రత్యేక హోదా ఇస్తామని ఒకసారి, ఇవ్వమని మరోసారి కేంద్రం తరుచూ మాటలను మార్చుతుండడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆంధ్రప్రజల ఆత్మగౌరవంతో ఆడుకోవడాన్ని జనసేన తీవ్రంగా ఖండిస్తోందని గురువారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఏపీ రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అన్ని వాగ్దానాలను త్వరగా అమలు చేయాలని, ఆస్తులు తెలంగాణకు, అప్పులు ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వడం ఏ విధంగా సమంజసమో యుపిఏ, ఎన్డీయే నాయకులు ప్రజలకు చెప్పాలని, అలాగే ఊసరవెల్లిలా హోదా అంశంపై చంద్రబాబు మాటమార్చడంపై కూడా జనసేన ధ్వజమెత్తింది.

Andhraprabha business 2018
బిజినెస్
BUSINESS

స్కోడా నుంచి కామిక్, కాడియాక్

ఈ ఏడాదిలోనే మార్కెట్లోకి..



న్యూఢిల్లీ : చెక్ కార్ల తయారీకంపెనీ స్కోడా కొత్త ఎస్‌యూవీ కామిక్‌ను వచ్చే నెల బీజింగ్‌లో ప్రారంభం కానున్న మోటార్‌షోను ఆవిష్కరించబోతోంది. దీంతో పాటు రెండో కొత్త ఎస్‌యూవీ కొడియాక్ జీటీ కూపే ఈ ఏడాది చివర్లో మార్కెట్లో విడుదల చేయనుంది. ఈ రెండు మోడల్స్‌ను మార్కెట్లో విడుదల చేయడం వల్ల కంపెనీ మరింత బలోపేతం అవుతుంది. కాగా ప్రస్తుతం కొడియాక్, కారోక్ ఇప్పటికే మార్కెట్లో విక్రయాలు జరుగుతున్నాయి. కాగా రాబోయే చిన్ని ఎస్‌యూవీ మోడల్ పేరు క్యూ దీన్నే కామిక్ అని పిలుస్తున్నారు. కారోక్ కంటే కాస్తా చిన్నది దీన్ని క్రాస్‌ఓవర్‌గా పిలుస్తున్నారు. కొత్త ఎస్‌యూవీలకు సంబంధించిన ఇమేజ్‌లు గత కొన్ని నెలల నుంచి ఇంటర్నెట్‌లో హల్‌చల్ చేస్తున్నాయి.

నేడు జీఎంఆర్ ఎయిర్‌పోర్టు
దశాబ్ది వేడుకలు
ముఖ్య అతిథిగా హాజరుకానున్న సీఎం కేసీఆర్



హైదరాబాద్, ఆంధ్రప్రభ: శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంకు పదేళ్ళు అవుతున్న నేపథ్యంలో శుక్రవారం విమానాశ్రయ ప్రాంగణంలోనే తొలి దశాబ్ధి వేడు కలను ఏర్పాటు చేశారు. సిఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజ రవుతున్నారు. కేంద్ర వివానయాన శాఖ సహాయ మంత్రి జయంత్ సిన్హా, విమా నయాన శాఖ కార్యదర్శి రాజీవ్ నారాయణ్ చౌటే, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పాల్గొం టారు. ఈ వేడుకల సంద ర్భంగా విమానాశ్రయం విస్తరణ పనులకు కేసీఆర్ శంకు స్థాపన చేస్తారు. హైదరాబాద్ ఎయిర్ పోర్టు సిటీని లాంఛ నంగా ప్రారంభించడంతో పాటు ఎగ్జిబిషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్‌కు కూడా సిఎం కేసీఆర్ శంకుస్థాపన చేస్తారు.

లోతైన తవ్వకాలకు అట్లాస్ కాప్కో కంప్రెషర్లు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : పోర్టబుల్ ఎయిర్ కంప్రెషర్స్ తయారీలో పేరుగాంచిన అట్లాస్ కాప్కో డ్యూయల్ ప్రెషర్ ఎక్స్‌ఆర్‌ఎక్స్ 1350 వాటర్ వెల్ శ్రేణి కంప్రెషర్లను ఆవిష్క రించింది. వీటిద్వారా వ్యవసాయదారులు మరింత సమర్ధ వంతంగా భూగర్భ జలాలను పొందేందుకు వీలుంటుంది. ఈ కంప్రెషనర్లను అతితక్కువ శక్తి వినియోగించుకుని అత్యధిక ప్రెషర్‌ను అందించే రీతిలో డిజైన్ చేశారు. ఇవి వేగవంతమైన, లోతైన డ్రిల్లింగ్‌ను వీలు కల్పిస్తామని పవర్ టెక్నిక్ కస్టమర్ సెంటర్ జనరల్ మేనేజర్ నితిన్ లాల్ అన్నారు. ఎక్స్‌ఆర్‌ఎక్స్ కంప్రెషర్లు సౌకర్యవంతమైనవి కావడంతో పాటుగా అత్యాధునిక సాంకేతిక ఫీచర్లు కలిగి ఉన్నాయని ఆయన అన్నారు. ఇవి డ్రిల్లింగ్ మెషీన్ల ఉత్పాదకతనూ వృద్ధి చేస్తాయని, ధృడమైన రాళ్ళు ఉన్నచోట సైతం ఎక్స్‌ఆర్‌ఎక్స్ 1350 తమ డ్యూయల్ ప్రెజర్‌తో వేగవంతంగా డ్రిల్ చేయడంతో పాటుగా ఈ విభాగంలో మరే ఇతర కంప్రెషర్ చేరుకోలేనట్టి రీతిలో నీటిని చేరుకుంటుందని ఆయన వివరించారు. అట్లాస్ కాప్కో కంప్రెషర్ వ్యాపారం కోసం అత్యంత ముఖ్యమైన విభాగంగా వాటర్ వెల్ నిలిచిందని ఆయన చెప్పారు. ధృడమైన రాతి లేయర్లు, అతి తక్కువ నీటి వనరులు, కరవు పరిస్థితులను ఎదుర్కొనే ప్రాంతంలో బోర్‌వెల్స్‌ను సమర్ధవంతంగా వేసేందుకు అట్లాస్ కాప్కో కంప్రెషర్లు లోతైన తవ్వకాలు చేపడతాయని నితిన్‌లాల్ చెప్పారు.

ఆర్‌కామ్‌కు చుక్కెదురు!

- జియోకు ఆస్తుల విక్రయానికి సుప్రీం నో
- యథాతథ స్థితి కొనసాగండి
- వచ్చే నెల 5వ తేదీకి కేసు వాయిదా

పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిన అనిల్ అంబానీకి చెందిన ఆర్‌కామ్ ఆస్తులను విక్రయించుకొని బయటపడాలనుకున్నారు. ఎస్‌బీఐ నేతృత్వంలోని బ్యాంకుల కన్సార్షియం నుంచి ఆర్‌కామ్ పెద్దమొత్తంలో రుణాలు తీసుకొని డిఫాల్ట్ అయ్యింది. కాగా ఆర్‌కామ్ ఆస్తులను కొనుగోలు చేయడానికి అనిల్ అన్న ముఖేష్ అంబానీ కి చెందిన రిల్‌జియో కొనుగోలు చేయడానికి ముందుకొచ్చింది. కాగా ఆర్‌కామ్‌కు ఎరిక్‌సన్ హ్యాండ్‌సెట్‌లను సరఫరా చేసింది. దీనిపై రూ.1150 కోట్లు బకాయిపడింది. అయితే ఆర్‌కామ్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించి ఆస్తులను విక్రయించుకోవడానికి అనుమతులు సంపాదించింది. దీనిపై బ్యాంకుల కన్సార్షియం సుప్రీంకోర్టును ఆశ్రయించింది యథాపూర్వక స్థితిని కొనసాగించాలని కోరింది. సుప్రీంకోర్టు బ్యాంకుల కన్సార్షియానికి అనుకూలంగా స్పందించింది

న్యూఢిల్లీ : బిలియనీర్ అనిల్ అంబానీకి చెందిన ఆర్‌కామ్ ఆస్తులను సోదరుడు ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్‌జియోకు విక్రయంచడానికి సుప్రీంకోర్టు గురువారం నిరాకరించింది. బ్యాంకుల కన్సార్షియం సుప్రీం కోర్టును ఆశ్రయించి ఆర్ కామ్ ఆస్తులను జియోకు విక్రయించకుండా అడ్డుకోవాలని కోరడంతో, కోర్టు యధాతథ స్థితిని కొనసాగించాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు ధర్మాసనం జస్టిస్ ఎ కె గోయెల్, ఆర్ ఎఫ్ నారిమన్, యుయు లలిత్‌లు బొంబాయి హై కోర్టు ఆర్ కామ్ ఆస్తుల స్టేట్ ఆర్డర్ తొలగింపును ఎత్తివేయడానికి నిరాకరించింది.

బ్యాంకుల కన్సార్షియం అభ్యర్ధనను సుప్రీంకోర్టు ఏప్రిల్ 5వ తేదీన విచారణకు స్వీకరిస్తుంది. ఇదిలా ఉండగా స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బుధవారంనాడు ట్రైబ్యునల్ ఆర్డర్‌ను సుప్రీంకోర్టులో సవాలు చేసింది. బొంబాయి హైకోర్టుఆర్డర్‌ను నిలిపివేసింది. ఆర్‌కామ్ ఆస్తులను ముందుగా చేజిక్కించుకోడానికి ఎరిక్‌సన్‌ను అనుమతించింది.

ఇదిలా ఉండగా అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కమ్యూనికేషన్స్ భారతీయ బ్యాంకులకు మొత్తం రూ.42వేల కోట్లు బకాయిపడింది. కాగా రిలయన్స్ కమ్యూనికేషన్స్ గ్రూపులో రిలయన్స్ కమ్యూనికేషన్స్, రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్, రిలయన్స్ టెలికంలున్నాయి.

ఇదిలా ఉండగా ఎస్‌బీఐ నేతృత్వంలో మొత్తం 24 బ్యాంకులు కలిసి ఆర్‌కామ్‌కు రుణాలు ఇచ్చాయి. వాటిలో బ్యాంకు ఆఫ్ బరోడా, బ్యాంకు ఆఫ్ ఇండియా, కెనెరా బ్యాంకు, సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పీఎన్‌బీఐ, ఐడిబీఐ బ్యాంకు, యూకోబ్యాంకు, ఐఓబీ, దేనాబ్యాంకు, కార్పొరేషన్ బ్యాంకు, యూనియన్ బ్యాంకు, యూనైటెడ్ బ్యాంకు, ఎల్ఐసీ, బార్క్‌లే బ్యాంకులున్నాయి. ఈ బ్యాంకులన్నీ కలసి ఆర్‌కామ్ ఆస్తులను బిడ్డింగ్ ద్వారా విక్రయించాలని నిర్ణయించాయి. కాగా రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ (జియో) మాత్రం స్పెక్ట్రమ్, సెల్ టవర్లను, ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కొనుగోలు చేయడానికి అంగీకరించియి. వాటిలో 1.78 లక్షల కిలోమీటర్ల ఆప్టిక్ ఫైబర్‌లైన్‌తో పాటు ఆర్‌కామ్ రూ.17,300 కోట్ల అప్పులను కూడా జియో బాధ్యత తీసుకుంటుంది. వీటితో పాటు స్థిరాస్తులు, ఆర్‌కామ్‌కు చెందిన ఢిల్లీ, చెన్నైలలో స్థిరాస్తులను థర్డ్‌పార్టీకి రూ.800 కోట్లకు విక్రయించాలని నిర్ణయించాయి. ఇదిలా ఉండగా జియో ఆర్‌కామ్ ఆస్తులను కొనుగోలు చేయడానికి సన్నద్ధం అవుతుండగా.. ఎరిక్‌సన్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించి ఆర్‌కామ్ ఆస్తులను విక్రయించకుండా అడ్డుకోవాలని కోరింది. ఆర్‌కామ్ తమకు రూ.1,150 కోట్లు బకాయిపడిందని విన్నవించుకుంది. మార్చి 5వ తేదీన ట్రైబ్యునల్ ఎరొక్‌సన్ అనుకూలంగా ఆర్డర్ ఇచ్చింది. కాగా మార్చి 8వ తేదీన హైకోర్టు ఆర్‌కామ్ విజ్ఞప్తిని తోసిపుచ్చింది. కాగా ఎస్‌బీఐ ఆర్‌కామ్‌కు మొత్తం రూ.4,027 కోట్లు రుణం ఇచ్చింది. కాగా ఎస్‌బీఐ తన న్యాయవాది సంజయ్‌కపూర్ ద్వారా హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేశారు.. అన్‌సెక్యూర్డ్ క్రెడిటార్ (ఎరిక్‌సన్).. ఎలాంటి తనఖా పెట్టుకోకుండా రుణాలు ఎలా ఇచ్చిందని ప్రశ్నించింది. తాము తనఖా పెట్టుకొని రుణాలు ఇచ్చామని (సెక్యూర్డ్ క్రెడిటార్స్) ముందుగా తమకే బకాయిలు రాబట్టుకోవడానికి అవకాశమివ్వాలని ఎస్‌బీఐ కోర్టును కోరింది.



వీలైనంత త్వరగా ఆస్తులు విక్రయిస్తాం: ఆర్‌కామ్

సుప్రీంకోర్టు తాజా నిర్ణయంపై ఆర్‌కామ్ స్పందించింది. ఆర్‌బీఐ విధించిన ఆగస్టు 31 డెడ్‌లైన్ కంటే ముందుగానే ఆర్‌కామ్ ఆస్తులను విక్రయాన్ని వేగవంతం చేస్తామని పేర్కొంది. కాగా సుప్రీంకోర్టు ఆర్‌కామ్‌కు సంబంధించిన కొన్ని ఆస్తులను జియోకు విక్రయించకుండా యధాతథస్థితిని కొనసాగించాలని బ్యాంకుల కన్సార్షియం అభ్యర్ధను సుప్రీంకోర్టు అంగీకరించింది. ఆర్‌కామ్ ఆస్తులపై బొంబాయి హైకోర్టు స్టేఆర్డర్‌ను ఎత్తివేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. కాగా ఆర్‌కామ్ న్యాయవాదులు మాత్రం ఆగస్టు 31వ తేదీలోగా ఆర్‌కామ్ ఆస్తులను విక్రయించి బ్యాంకుల రుణాలు తీర్చేస్తామని ఒక ప్రకటనలో పేర్కొంది. ఆర్‌కామ్ ఒక ప్రకటనలో ఎస్‌బీఐ నేతృత్వంలోనే బ్యాంకుల కన్సార్షియం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ)ని ప్రవేశపెట్టి.. కింద రెండు కోర్టులు కంపెనీకి చెందిన ఆస్తుల విక్రయించుకోవడానికి అనుమతించాయని, దానిపై స్టేని కోరాయని తెలిపింది. ఇదిలా ఉండగా ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ జియో తమ్ముడు అనిల్ అంబానికి చెందిన ఆర్‌కామ్ మొబైల్ వ్యాపారం, స్పెక్ట్రమ్, మొబైల్ టవర్లు, ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్కును కొనుగోలు చేస్తామని ప్రకటించింది. ఆర్‌కామ్ మొత్తం రూ.45వేల కోట్ల అప్పులతో సతమతమయ్యింది. ఈ ఆస్తులను విక్రయించి రుణ విముక్తుడు కావాలని అనిల్ భావించారు.

సీఐఐ ఐడబ్ల్యూఎస్ చైర్ విమెన్‌గా శోభా దీక్షిత్


శోభా దీక్షిత్


నందితా సేథి

హైదరాబాద్ : శోభా దీక్షిత్, డైరెక్టర్ అల్ఫా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఐఐ ఇండియన్ వియెన్ నెట్ వర్కు తెలంగాణకు 2018-19 ఆర్థిక సంవత్స రానికి రెండవ సారి ఎంపి కయ్యారు. కాగా ఆమె బహుళజాతి కంపెనీలు రెకెటి బెనికిషైర్, జాన్సన్ అండ్ జాన్సన్‌కు కాంట్రాక్టు మాన్యూ ఫ్యాక్చరర్‌గా అనుభవం సంపా దించారు. డాక్టర్ నందితా సేథి జెన్ స్కిల్‌ప్రో ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. బిజినెస్ స్కూలులో పోస్టుగ్రాడ్యుయేషన్ టీచింగ్‌లో అనుభవం సంపదించారు. కాగా 2017-18 ఆర్థిక సంవత్సరానికి డాక్టర్ సేథి ఐడబ్ల్యుఎన్ తెలంగాణలో లెర్నింగ్ అండ్ డెవెలప్‌మెంట్ వ్యవహారాలను చూస్తారు.

4జీ స్పీడ్‌లో ఎయిర్‌టెల్ టాప్
జియో, ఐడియా, వోడాలు వెనక్కి

న్యూఢిల్లీ : టెలికం దిగ్గజం ఎయిర్‌టెల్ ట్రాయ్ 4జీ డౌన్‌లోడ్ స్పీడ్‌లో రిలయన్స్ జియో, వోడాఫోన్‌ను మరోసారి మట్టి కరిపించాయి. దేశంలోని మొత్తం 10 నగరాల్లో జరిగిన స్పీడ్ టెస్టుల్లో పోటీకంపెనీలైన జియో, వోడాఫోన్, ఐడియాల కంటే మంచి స్కోర్‌ను ఎయిర్‌టెల్ సాధించింది. వివరాల్లోకి వెళితే స్పీడ్ పరీక్షలో ఎయిర్‌టెల్ సరాసరి డౌన్‌లోడ్ స్పీడ్ 9.64 ఎంబీపీఎస్ అయితే, జియో 4జీ డౌన్‌లోడ్ స్పీడ్ 6.57 ఎంబీపీఎస్, ఐడియా సెల్యూలార్ సరాసరి 7.41 ఎంబీపీఎస్, వోడాఫోన్ సరాసరి స్పీడ్ 10.5 ఎంబీపీఎస్‌గా నిలిచింది. జియో సరాసరి స్పీడ్‌లో పోల్చుకుంటే ఎయిర్‌టెల్ డౌన్‌లోడ్ స్పీడ్ 44శాతం వేగంగా ఉంది. తాజా టెస్టులను దేశంలోని మొత్తం పది నగరాలు .. భివానీ హర్యానా, కోటా, రాజస్థాన్, కాలికట్, కేరళలో నిర్వహించింది.

41.16 లక్షల ఎస్‌బీ ఖాతాలు కోల్పోయిన ఎస్‌బీఐ

న్యూఢిల్లీ : ప్రభుత్వరంగానికి చెందిన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జనవరి వరకు సుమారు 41.16లక్షల పొదుపు ఖాతాలను కోల్పోయింది. దీనికి ప్రధాన కారణం ఈ ఖాతాదారులు సరాసరి నెలసరి బ్యాలెన్స్ నిర్వహించలేకపోవడమేనని సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా తెలిసింది. గతేడాది ఏప్రిల్ నుంచి పొదుపు ఖాతాలో కనీస నిల్వలు ఉంచాలని లేదంటే అదనంగా రుసుము వసూలు చేస్తామని ఎస్‌బీఐ ప్రకటించింది. అటు తర్వాత గత అక్టోబర్‌లో రుసుమును కాస్తా తగ్గించింది. అటు తర్వాత ఎస్‌బీఐ ఒక వివరణ ఇస్తూ.. ఖాతాదారుడు కోరిక ప్రకారమే పొదుపుఖాతాలను మూసివేయడం జరిగిందని, బ్యాంకులో కనీస నిల్వలు లేని కారణంగా ఖాతా మూసివేయడం జరగలేదని ఎస్‌బీఐ వివరణ ఇచ్చింది.

విదేశ్ ఆయా ప్రదేశ్
ప్రాంతీయ ప్రసార మాధ్యమాలతో విదేశాంగ శాఖ సమన్వయం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ప్రజలకు విదేశాంగ విధానం దృక్పథాన్ని వివరించేందుకు 'విదేశ్ ఆయా ప్రదేశ్ కే ద్వార్' పేరిట ఒక కార్యక్రమాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖకు చెందిన ఎక్స్ టర్నల్ పబ్లిసిటీ అండ్ పబ్లిక్ డిప్లొమసీ డివిజన్ హైదరాబాద్‌లో గురువారం ప్రారంభించింది. దేశంలో వివిధ నగరాలలో జనాదరణ పొందిన ప్రాంతీయ ప్రసార మాధ్య మాలకు చెందిన ప్రతినిధులతో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక సమన్వయాన్ని నెలకొల్పాలన్నది ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశం. స్థానిక ప్రసార మాధ్యమాల ప్రతినిధులతో ముఖాముఖి నిర్వహించి విదేశాంగ విధాన ప్రాధాన్యతలను వివరించడంతో పాటు దేశ దౌత్యవర్గాల ప్రయత్నాల ద్వారా సామాన్య ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో చాటి చెప్పాలని మంత్రిత్వశాఖ యోచిస్తోంది. ప్రజలకు చేరువగా విదేశాంగ విధానాన్ని తీసుకువెళ్ళాలని ఆ శాఖ భావిస్తోంది. విదేశాంగ విధానంపట్ల ఆసక్తి తో ఉన్న ప్రసార మాధ్యమాలకు చెందిన వృత్తి నిపుణులతో ఒక బృందాన్ని రూపొం దించి, వారిని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో సమన్వయ పరచనుంది.

విస్తరణబాటలో ఇండియన్ ఆయిల్



రిఫైనరీపై 350 కోట్ల డాలర్ల పెట్టుబడులు

న్యూఢిల్లీ : దేశంలోనే అతి పెద్ద రిఫైనరీ సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) విస్తరణ కోసం వచ్చే ఏప్రిల్ 1 నుంచి 350 కోట్ల డాలర్ల పెట్టుబడులు పెడుతోంది. ఈ పెట్టుబడులతో మార్కెటింగ్ నెట్‌వర్కును విస్తరించుకోవడంతో పాటు రిఫైనరీని అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా సమాచారం అందింది. క్రితం ఏడాదితో పోల్చుకుంటే పెట్టుబడిలో ఇది ఐదవంతుగా తేలింది.

మూలధనం వ్యయం కోసం కావాల్సిన నిధలను అంతర్గతంగా సమకూర్చుకుంటామని ప్రకటించింది. బ్యాంకుల నుంచి రుణాలను తీసుకోవడం .. లేదా బాండ్ల ద్వారా నిధులను సేకరించే ఉద్దేశం లేదని పేరు చెప్పడానికి ఇష్టపడని అధికారి తెలియజేశారు. అన్నీ రిఫైనరీలు లాభాలను ఆర్జిస్తున్నాయని, ఈశాన్య ప్రాంతాల్లో పారాదీప్ రిఫైనరీ కూడా మొట్టమొదటిసారి లాభాలను ఆర్జించిందని ఆయన తెలిపారు. అయితే తాజా పరిణామాలపై న్యూఢిల్లీలోని కంపెనీ అధికార ప్రతినిధి మాత్రం దీనిపై స్పందించడానికి నిరాకరించారు. మార్కెట్లో నెంబర్‌వన్ స్థానంలో కొనసాగాలంటే రిఫైనింగ్ విస్తరణతో పాటు మార్కెట్‌ను విస్తరించుకుపోవాల్సిందేనని అన్నారు. కాగా చమురు వినియోగంలో భారత్ శరవేగంగా ముందుకు దూసుకుపోతోంది. దేశీయ రిఫైనింగ్‌లో 35 శాతం వాటాను ఐఓసీ ఆక్రమించింది. అదే విధంగా మార్చి 31, 2017 నాటికి చూస్తే దేశీయ పెట్రోలియం ఉత్పత్తుల్లో 45శాతం వాటా ఇండియన్ ఆయిల్‌దే. ఇటీవల కాలంలో ప్రైవేట్ రిఫైనరీలతో ఇండియన్ ఆయిల్ గట్టిపోటీని ఎదుర్కొంటోంది. గత మూడు సంవత్సరాల నుంచి ప్రైవేట్ రిటైల్ మార్కెట్ వాటా రెట్టింపు పెరిగింది. కాగా ఇండియన్ ఆయిల్ రిఫైనింగ్‌తో పాటు పెట్రోరసాయనాల సామర్థ్యాన్ని పెంచుకోవడానికి రూ.19,000 కోట్ల పెట్టుబడులను పెంచింది. పైప్‌లైన్ నెట్‌వర్కుతో పాటు మార్కెటింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై మార్చి 31లోగా పెట్టుబడులు పెడుతామని ప్రకటించింది. గతంలో కూడా వచ్చే 5-7 సంవత్సరాల కాలంలో సామర్థ్యం పెంచడానికి, కొత్త ప్లాంట్‌ల కోసం రూ.1.8 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు పెడతామని ప్రకటించింది.



ఎయిర్ ఇండియా టేకోవర్ ఆలోచన లేదు
ఇండిగో స్పష్టీకరణ

న్యూఢిల్లీ : ఎయిర్ ఇండియా కొను గోలు పట్ల ఆసక్తి లేదని బడ్జెట్ ఎయిర్‌లైన్ ఇండిగో స్పష్టం చేసింది. గల్ఫ్‌కు చెందిన ఎయిర్‌లైన్‌తో కలిసి ఎయిర్‌ఇండియా కొనుగోలుకు చర్చలు జరుపుతున్నట్లు వస్తున్న వార్తలపై వివరణ ఇచ్చింది. మీడియాలో వస్తున్న వార్తల ప్రకారం ఇంటర్ గ్లోబల్ ఏవియేషన్‌కు చెందిన ఇండిగో.. ఖతర్ ఎయిర్‌వేస్‌లు సంయుక్తం గా ఎయిర్‌ఇండియా కొనుగోలుకు బిడ్‌లు దాఖలు చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. సాధారణంగా మార్కెట్లో వస్తున్న పుకార్లపై తాము స్పందించమని ఇండిగో పేర్కొంది. అయితే ఈసారి ప్రత్యేకంగా స్పందించాల్సి వస్తోందని.. ప్రస్తుతం ఎయిర్‌ఇండియా టేకోవర్ బిడ్‌లో పాల్గొనడం లేదని ఇండిగో మీడియాలో వస్తున్న వార్తలను ఖండించింది. ఇదిలా ఉండగా బుధవారం నాడు ఖతర్ ఎయిర్‌వేస్ కూడా ఎయిర్‌ఇండియా టేకోవర్‌పై వస్తున్న వార్తలను ఖండించింది. పీకల్లోతు నష్టాల్లో కూరుకుపోయిన ఎయిర్‌ఇండియాను విక్రయించాలని ప్రభుత్వం ఆమోదం తెలిపిన వెంటనే ఇప్పటికే పలు కంపెనీలు ఎయిర్ ఇండియాను టేకోవర్ చేసుకోవడానికి ఆసక్తిని కనబరుస్తున్నాయి. కాగా ఈ ఏడాది జనవరిలో ప్రభుత్వం ఎయిర్‌ఇండియాలో 49శాతం వాటాలను కొనుగోలు చేసుకోవడానికి విదేశీ ఇన్వెస్టర్లను అనుమతించింది. దీంతో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, టాటాగ్రూపు, టర్కీకి చెందిన సెలిబి ఏవియేషన్ హోల్డింగ్స్ ఎయిర్‌ఇండియా టేకోవర్‌కు ఆసక్తిచూపాయి. 2012 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం ఎయిర్‌ఇండియాను గాడిలో పెట్టడానికి 360 కోట్ల డాలర్ల ప్యాకేజీ ఇచ్చింది. అయినా సంస్థ మాత్రం గాడిలోపడలేదు. దీనికి తోడు ఎయిర్ ఇండియా అప్పులు ఏకంగా 850 కోట్ల డాలర్లకు పెరిగిపోయాయి. ఇకలాభం లేదనుకొని ప్రభుత్వం ఎయిర్‌ఇండియాను విక్రయించాలనే నిర్ణయానికి వచ్చింది.


మళ్లీ ఆల్టో నంబర్ 1

- టాప్10 కార్ల అమ్మకాల్లో బొలెరో
- రెండేళ్లలో మొట్టమొదటిసారి

న్యూఢిల్లీ : దేశంలో అత్యుత్తమ ప్యాసింజర్ వాహనాలు (పీవీ)అమ్మకాల్లో మహీంద్రా అండ్ మహీంద్రాకు చెందిన యుటిలిటి వాహనం బలెరో టాప్ 10లో స్థానం దక్కించుకుంది. ఫిబ్రవరి నెలలో టాప్ 10 ప్యాసింజర్ కార్ల అమ్మకాల్లో మారుతిసుజుకి ఇండియాకు చెందినవి ఆరు వాహనాలు స్థానం దక్కించుకుని తన హవాను కొనసాగిస్తున్నాయి. రెండేళ్ల తర్వాత బలెరో టాప్ 10 స్థానాన్ని దక్కించుకుంది. ఫిబ్రవరిలో బలెరో మోడల్ 8,001 యూనిట్లు విక్రయించింది. క్రితం ఏడాది బలెరో 6,442 యూనిట్లు విక్రయించిందని సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యూఫ్యాక్చరర్స్ (సియామ్) ఒక ప్రకటనలో వివరించింది. అయితే 2016లో తొమ్మిదవ స్థానం ఆక్రమించింది. సియామ్ తాజా గణాంకాలను బట్టి చేస్తే మారుతి సుజుకికి చెందిన ఎంట్రీ లెవెల్ మోడల్ ఆల్టో ఇప్పటికి నెంబవర్ వన్‌స్థానంలో కొనసాగుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో 19,760 యూనిట్లు విక్రయిస్తే, క్రితం ఏడాది ఇదే నెలలో 19,524 యూనిట్లు విక్రయించింది.

మారుతి సుజుకి చెందిన కాంపాక్ట్ సెడాన్ డిజైర్ రెండవ స్థానాన్ని ఆక్రమించింది మొత్తం 17,784 యూనిట్లు విక్రయించింది. క్రితం ఏడాది 16,613 యూనిట్లు విక్రయించింది. మార్కెట్లో కొత్తగా విడుదల చేసిన కొత్త స్విఫ్ట్ మూడవ స్థానాన్ని ఆక్రమించింది మొత్తం 17,291 యూనిట్లు విక్రయించింది. క్రితం ఏడాది ఈ మోడల్ ఐదవ స్థానం ఆక్రమించింది. 12,862 యూనిట్లు విక్రయించింది. ఎంఎస్ఐ ప్రీమియం హెచ్‌బ్యాక్ బలెనో నాలుగవ స్థానానికి చరింది. గతనెలలో 15,807 యూనిట్లు విక్రయించింది. క్రితం ఏడాది ఇద నెలలో తొమ్మిదవ స్థానంలో ఉంది 7658 యూనిట్లు విక్రయించింది. వ్యాగెన్ ఆర్ ఐదవ స్థానంలో నిలిచింది. గత నెలలో 14,029 యూనిట్లు విక్రయించింది. క్రితం ఏడాది మూడవ స్థానం ఆక్రమించింది. 13,555 యూనిట్లు విక్రయించింది. హ్యుందాయ్ ఎలైట్ ఐ20 ఆరవ స్థానంలో నిలిచింది. గత నెలలో 13,378 యూనిట్లు విక్రయించింది. కాగా మారుతి కాంపాక్ట్ ఎస్‌యూవీ విటారా బ్రెజ్జా ఏడవ స్థానంలో నిలిచింది. 11,620 యూనిట్లు విక్రయించింది. హ్యుందాయ్ కాంపాక్ట్ హెచ్‌బ్యాక్ గ్రాండ్ ఐ10 ఎనిమిదవ స్థానంలో నిలిచింది. 10,198 యూనిట్లువిక్రయించగా.. ఎస్‌యూవీ క్రెటా తొమ్మిదవ స్థానంతో 9,278 యూనిట్లు విక్రయించింది. మారుతి సెలారియో, రెనో క్విడ్‌లు టాప్ 10లో స్థానం దక్కించుకోలేకపోయాయి. ఫిబ్రవరి 2017లో ఈ రెండు కార్లు టాప్ 10లో స్థానం దక్కించుకున్నాయి.

లాభాల స్వీకరణ
130 పాయింట్లు పతనం
చైనాపై అమెరికా ఆంక్షలతో గ్లోబల్ మార్కెట్లు ఢమాల్



ముంబై : మదుపరులు రియల్టీ, క్యాపిటల్ గూడ్స్, టెక్, ఆటో, బ్యాంకింగ్ రంగానికి చెందిన షేర్లపై లాభాలను స్వీకరించడంలో సెన్సెక్స్ 130 పాయింట్ల వరకు నష్టపోయింది. మరోసారి గ్లోబల్ ట్రేడ్ వార్‌కు తెరతీస్తుందన్న ఆందోళనతో యూరో పియన్ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. బీఎస్ఈ గురువారం నాడు లాభాలతోనే 33,206.99 వద్ద మొదలైంది. అటు తర్వాత ఇది కాస్తా 33,281.77 పాయింట్ల వరకు ఎగబాకింది. అటు తర్వాత నుంచి తిరోగమనం మొదలైంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనాపై కొత్త వాణిజ్య ఆంక్షలు ప్రకటిస్తారన్న వార్తలు గ్లోబల్ మార్కెట్లను వణించాయి. దీంతో సెన్సెక్స్ 32,963.31 మార్కుకు దిగివచ్చింది. మార్కెట్ ముగిసే నాటికి 129.91 పాయింట్లు నష్టంతో 33,006.27 వద్ద ముగిసింది. వరుసగా రెండు రోజుల లాభాలకు గురువారం వారం గండిపడింది. నిఫ్టీ 40.50 పాయింట్లు క్షీణించి 10,114.75 వద్ద ముగి సింది. బ్యాంకింగ్ షేర్లు నష్టపోయాయి. నిఫ్టీ 10, 207.85 నుంచి 10,105.40 మధ్య ఊగిసలా డాయి. స్టాక్ మార్కెట్లు లాభాలతో దూసుకుపోతే మదు పరులు... ఇదే మంచి అవకాశం అనుకొని అమ్మ కాలకు పాల్పడుతున్నారని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మేధో సంపత్తి ఆస్తులతో పాటు టెక్నాలజీ ట్రాన్స్ ఫర్ నిబంధనలను బీజింగ్ ఉల్లంఘించిందని అమెరికా ట్రేడ్ రెప్రెజెంటేటివ్ (యూఎస్‌టిఆర్) బలంగా నమ్ముతోంది. దీంతో వైట్‌హౌజ్ శుక్రవారం నాడు చైనాపై ఆక్షలు విధిస్తుందని ఊహాగానాలు వినిపి స్తున్నాయి. దీనికి తగ్గట్టుచైనా కూడా తమ హక్కులను ప్రయోజనాలను కాపాడుకుంటామని చెబుతోంది.

ప్రారంభ లాభాలు చివర్లో ఆవిరయ్యాయి. రియల్టీ, క్యాపిటల్‌గూడ్స్, టెక్, ఆటో, పీఎస్‌యు, ఐటి, విద్యుత్, బ్యాంకెక్స్ రంగానికి చెందిన సూచిలు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. 1.28 శాతం వరకు నష్టపోయాయి. బ్యాంకింగ్ రంగానికి చెందిన షేర్లు భారీగా నష్టపోయాయి. వచ్చే గురువారంతో మార్చి నెల డెరివేటివ్ కాంట్రాక్టు ముగుస్తుంది. ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంకు, పీఎన్‌బీ, కెనెరాబ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బ్యాంకు, బ్యాంకు ఆఫ్ బరోడా షేర్లు 2.62 శాతం వరకు నష్టపో యాయి. వీటితో పాటు విప్రో, ఎంఅండ్ ఎం, మారుతి సుజుకి, డాక్టర్ రెడ్డీస్, అదానీపోర్ట్స్, ఇన్ఫోసిస్, బజాజ్ ఆటో, ఎల్‌అండ్‌టి, టీసీఎస్, కోల్ ఇండియా, భారతి ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ, పవర్‌గ్రిడ్, హీరో మోటోకార్ప్, ఐటీసీ, టీటాస్టీల్, హెచ్ యూఎల్‌లు 2.32 శాతం వరకు నష్టపోయాయి. దీనికి వ్యతిరేకంగా ఓఎన్‌జీసీ, ఇండస్‌ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, రిల్, సన్‌ఫార్, ఏషి యన్ పెయింట్స్, ఎన్‌టీపీసీలు 2.45 శాతం వరకు లాభపడ్డాయి. ఇక గ్లోబల్ మార్కెట్ల విషయానికి వస్తే ఆసియా మార్కెట్లలో మిశ్రమ స్పందన కనిపించింది యూరోపియన్ మార్కెట్లు నష్టాలతో ట్రేడ్ అయ్యా యి. యూఎస్ ఫెడరల్ రిజర్వు ఈ ఏడాది మొట్టమొదటిసారి వడ్డీరేట్లు పెంచింది. 2015 నుంచి ఫెడరల్ రిజర్వువడ్డీరేట్లు పెంచడం వరుసగా ఇది ఆరోసారి. ఈ ఏడాది చివరి నాటికి మరోరెండు సార్లు వడ్డీరేట్లు పెంచే అవకాశా లున్నాయని చెబుతున్నారు.



అసెంబ్లీ సమావేశాలు



అధికార ఎమ్మెల్యేలే విపక్ష సభ్యులైన వేళ

- ప్రభుత్వంపై తెరాస ఎమ్మెల్యేల ధ్వజం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : శాసనసభలో ప్రతిపక్ష పార్టీ లేని లోటును అధికార పార్టీ తెరాస ఎమ్మెల్యేలు భర్తీ చేశారు. శాసనసభలో గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలే విపక్ష పార్టీ పాత్ర పోషించి సంచలనం సృష్టించారు. కాంగ్రెస్ పార్టీని వీడి తెరాసలో చేరిన నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్ రావు ఒక అడుగు ముందుకేసి పార్టీ మారినందుకే శాసనసభలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని తన అక్కసును వెల్లగక్కారు. దీంతో శాసనసభలో ఒక్కసారిగా ఎమ్మెల్యేలంతా బిత్తరపోవలసిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో అధ్వాన్నంగా ఉన్న రహదారులను మరమ్మతు చేయడం లేదని దీంతో ప్రజలు తమతో పాటు ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారని తెరాస ఎమ్మెల్యేలు రామలింగారెడ్డి, బాబుమోహన్, రమేష్ తదితరులు ఆరోపించారు.

డిసెంబర్‌కు టీ-హబ్ ఫేజ్ 2

- గోవా, అసోం, ఢిల్లీ రాష్ట్రాలకు కూడా సహకారం
- శాసనసభలో మంత్రి కేటీఆర్

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : రెండేళ్ల క్రితం ప్రారంభించిన టీ - హబ్ ఏటేటా విజయాలను సొంతం చేసుకుంటోందని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కె తారకరామారావు చెప్పారు. టీ -హబ్ ద్వారా 346 అంకుర ఇంక్యుబేటర్స్, 835 అనుబంధ అంకురాలు పని చేస్తున్నాయని వెల్లడించారు.టీ - హబ్ ఫేజ్ 2 ను డిసెంబర్ ఆఖరుకు పూర్తి చేస్తామన్నారు. గురువారం శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంగా టీఆర్ఎస్ సభ్యులు బిగాల గణేష్ గుప్తా, పువ్వాడ అజయ్‌కుమార్, గాదరి కిషోర్‌కుమార్ అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. భవిష్యత్తులో నిరుద్యోగులకు ఐటి రంగంలో పెద్ద యెత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. హైదరాబాద్ నగరం ఐటి హబ్‌గా ఏర్పాటైన విషయం తెలిసిందేనన్నారు. గోవా, ఢిల్లీ, అస్సోం రాష్ట్రా లకు టెక్నాలజీ పరంగా సహకరిస్తున్నట్లు వెల్లడించారు. ఉన్నత చదువులు చదివిన వారికే ఐటి రంగంలో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభిస్తాయని , కానీ, తమ ప్రభుత్వం జూనియర్ కళాశాల స్థాయి నుంచే ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇస్తున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా శిక్షణా కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. నిజామాబాద్, ఖమ్మంలలో ఇప్పటికే టాస్క్ సెంటర్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఐటి పరిశ్రమలు ఇప్పటి వరకు హైదరాబాద్‌కే పరిమితమయ్యాయని, వరంగల్,ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్,



మహబూబ్‌నగర్‌లలో సాండ్ బాక్సస్ ఏర్పాటు చేస్తున్నామని కేటీఆర్ వెల్లడించారు. వరంగల్‌లో ఇప్పటికే ఎస్ ఆర్ ఇన్నోవేషన్ ఎక్స్చేంజ్ పేర సాండ్ బాక్సెస్‌ను ఇటీవలే ప్రారంభించినట్లు తెలిపారు. చేనేత కళాకారుడు చింతకింది మల్లేషంకు కోటి రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఐటి పరంగా ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్రంలో టీ హబ్ పనితీరును కేంద్రమంత్రులు, అధికారులు స్వయంగా పరిశీలించి ప్రశంసలు కురిపిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. టీ - హబ్ ఏర్పాటు ద్వారా 346 అంకుర ఇంక్యుబేటీస్, 835 అనుబంధ అంకురాలు, 190 పూర్వ అంకురాలు ఏర్పాటయ్యాయని, 117 మెంటర్స్, 32 సామాజిక భాగస్వామ్యాలు నిర్వహిస్తున్నామని, 27 ఐపీలు నమోదయ్యాయని, 23 వ్యాపార మద్దతు సేవలు నిర్వహించామని కేటీఆర్ వెల్లడించారు. అదే విధంగా నెలకు 376 మెంటర్ సెషన్స్, 16 ఈవెంట్లు , 19 సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు. 33.6 మిలియన్ డాలర్ల మేరకు నిధులను సమీకరించడమైంది. జాతీయ , అంతర్జాతీయంగా 13 అంకుర కార్యక్రమాలు నిర్వహించామని, 14 అంతర్జాతీయ ఒప్పందాలు కుదుర్చుకున్నామని వెల్లడించారు. 27 మంది వైస్ చాన్స్‌లర్లు టీ - హబ్‌ను సందర్శించారని తెలిపారు. 3320 మంది టీహబ్‌ను సందర్శించారని తెలిపారు.ఐఐటీ, ఐఐఐటీ, ఐఐఎం ఇతర సంస్థలకు మొట్టమొదటిగా ఉండే డీఎస్టీ ధృవీకృత టీబీఐ, సీఈఓ సదుపాయం కల్పిస్తున్నట్లు వివరించారు. అంతకు ముందు గణేష్ గుప్తా, పువ్వాడ అజయ్ మాట్లాడుతూ, తమ ప్రాంతాలలో ఐటి కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు.

గ్రేటర్‌కు బాండ్ల ద్వారా రూ.200 కోట్ల సమీకరణ

- మున్సిపల్, ఐటీశాఖ మంత్రి కేటీఆర్

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) తన పటిష్టమైన , భారీ రెవెన్యూ సమీకరణ, స్థిర క్రెడిట్ రేటింగ్ ఆధారంగా రూ.1000 కోట్ల బాండ్ల జారీకి ప్రతిపాదించగా, రూ. 200 కోట్లు సమీకరణ జరిగిందని రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కె తారకరామారావు వెల్లడించారు. ఈ నిధులను ఆర్థిక వ్యూహాత్మక రోడ్డు అభివృద్ధి కార్యక్రమం (ఎస్ఆర్‌డిపి) కి వినియోగించనున్నట్లు చెప్పారు. గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో టీఆర్ఎస్ సభ్యులు టి ప్రకాష్‌గౌడ్, మాగంటి గోపినాథ్, కేపి వివేకానంద అడిగిన ప్రశ్నలతో పాటు మజ్లిస్ సభ్యుడు మౌజాం ఖాన్ అడిగిన అనుబంధ ప్రశ్నకు మంత్రి కేటీఆర్ సమాధానం ఇచ్చారు. బాండ్ల సొమ్ము ద్వారా భారీ కారిడార్లు, ప్రధాన రోడ్లు, స్కైవేలు, గ్రేడ్ సెపరేటర్లు, ఫ్లైఓవర్లు నిర్మించనున్నట్లు వెల్లడించారు. 8.9 శాతానికి బాండ్లు విడుదల చేశామని, కేంద్ర సహకారాన్ని కూడా కోరుతున్నట్లు చెప్పారు.

ప్రధాని శభాష్ అన్నారు - కేటీఆర్

నగరంలో ఎస్ఆర్‌డిపి ద్వారా అభివృద్ధి పనులు చేపడుతున్న విషయాన్ని తెలుసుకున్న మోడీ కూడా శభాష్ అని ప్రశంసించినట్లు మున్సిపల్ , ఐటి శాఖమంత్రి కె తారకరామారావు చెప్పారు. జీహెచ్ఎంసీలో మౌలిక సదుపాయాలపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ , మెట్రోరైల్ ప్రారంబోత్సవానికి వచ్చిన సందర్భంగా ఎస్ఆర్‌డిపి పథకాన్ని గూర్చి తాను వివరించగా ప్రశంసించారని తెలిపారు.

ఒప్పంద ఉద్యోగులను పర్మినెంట్ చేయండి



హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఎన్నికల మానిఫెస్టోలో టీఆర్ఎస్ ఒప్పంద ఉద్యోగులందర్నీ పర్మినెంట్ చేస్తానని పేర్కొందని, నేడు న్యాయపరమైన సమస్యలను సాకుగా చూపుతూ తప్పించుకునేందుకు ప్రభుత్వం యత్నిస్తోందని తెదేపా ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య మండిపడ్డారు. ఇక్కడి అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ శాఖలలోని వివిధ విభాగాలలో ఒప్పంద కార్మికులుగా పనిచేస్తున్న వారు ఎప్పటికైనా తాము పర్మినెంట్ కాగలమనే భావనతో ఉన్నారన్నారు. కానీ ఈ ప్రభుత్వం ఓ వైపు పర్మినెంట్ అంటూ మరో వైపు న్యాయ పరమైన సమస్యలను సాకుగా చూపుతోందని ఆయన ఘాటుగా ఆరోపించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, కానీ తెలంగాణ రాష్ట్రంలో ఇది అమలు కావడం లేదన్నారు. రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల మంది ఒప్పంద కార్మికులు వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్నారన్నారు. శాసనసభలో ఈ మేరకు ఓ చట్టం చేస్తే న్యాయ పరమైన సమస్యలకు ఆస్కారమే ఉండబోదన్నారు. కానీ, ఆ పని చేయడంలో సైతం ప్రభుత్వం చొరవ కనబర్చడం లేదని ఆరోపించారు.

ఎమ్మెల్యే క్వార్టర్స్ నిర్మాణం పూర్తి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : హైదరాబాద్ నగరంలో ఎమ్మెల్యేక్వార్టర్స్ నిర్మాణాలు పూర్తయ్యాయని, త్వరలో హైదరాబాద్ ఎమ్మెల్యేలకు వాటిని అప్పగిస్తామని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వర రావు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 31 రెసిడెన్స్ కమ్ క్యాంపు కార్యాలయ భవనాల నిర్మాణం పూర్తయిందని, మిగతా భవనాల నిర్మాణాలను ఈ ఏడాది ఆఖరుకు పూర్తి చేసి ప్రారంభోత్సవాలు జరుపుకుంటామని హామీ ఇచ్చారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో టీఆర్ఎస్ సభ్యులు చల్లా ధర్మారెడ్డి దాస్యం వినయ్‌కుమార్, రమావత్ రవీంద్రకుమార్ అడిగిన లిఖిత పూర్వక ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. హైదరాబాద్‌లో 120 ఎ క్లాస్ క్వార్టర్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. క్యాంపు కార్యాలయాలను నియోజకవర్గ కేంద్రాలలోనే ఏర్పాటు చేయాలని సీఎం కె చంద్రశేఖరరావు చెప్పారని, ఆ విధంగానే స్థల సేకరణ జరపాలని కోరారు. ఎక్కడైనా నిధులు మిగిలితే వాటితో ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవచ్చని కోరారు.

జీరోఅవర్‌లో సమస్యల ప్రస్తావన

శాసనసభ జీరో అవర్‌లో 17 మంది సభ్యులు తమ నియోజకవర్గాల సమస్యలను ప్రస్తావించారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజె చేయాలని ఆర్ కృష్ణయ్య, చెన్నూరులో 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలని నల్లాల ఓదేలు కోరారు. అదే విధంగా టీఆర్ఎస్ సభ్యులు మనోహర్ రెడ్డి, భాస్కర్ రావు, పాయం వెంకటేశ్వర్లు, తాటి వెంకటేశ్వర్లు, విద్యాసాగర్ రావు, కాలే యాదయ్య, గ్యాదరి కిషోర్ కుమార్, కౌసర్ మొహీయుద్దీన్, భూపాల్ రెడ్డి, సీపీఎం సభ్యుడు సున్నం రాజయ్య, బీజేపీ సభ్యుడు ప్రభాకర్ తదితరులు తమ నియోజకవర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చారు.

త్వరలో ఆర్టీసీ కార్మికుల వేతనాల పెంపు

- రవాణాశాఖ మంత్రి మహేందర్ రెడ్డి



హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : ఆర్టీసీ కార్మికుల వేతనాల పెంపుపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి వెల్లడించారు. గురువారం శాసనసభలో టీఆర్ఎస్ సభ్యుడు శ్రీనివాసగౌడ్ అడిగిన లిఖిత పూర్వక ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో ఆర్టీసీకి బస్‌స్టేషన్లు, బస్ డిపోలు, పరిపాలక కార్యాలయాల ప్రాంగణాలలో 1474.54ఎకరాల భూమి ఉందని తెలిపారు. ఇందులో నిర్మాణం - నిర్వహణ - బదలీ విధానంలో 31 ప్రాంతాలలో 54.39 ఎకరాల స్థలాలను గుర్తించామని వెల్లడించారు. గుర్తించిన స్థలాలలో వాణిజ్య సముదాయాల నిర్మాణం కోసం 7 ప్రాజెక్టులకు 33 సంవత్సరాల పాటు లీజుకు ఇచ్చామని తెలిపారు. కరీంనగర్ పాతబస్టాండ్, బండ్లగూడ బస్సు డిపోలో చమురు ఔట్‌లెట్, తల్లాడ బస్‌స్టేషన్ వద్ద మూడు ప్రాజెక్టులు పూర్తయ్యాయని మంత్రి చెప్పారు. ఆర్టీసీకి దుకాణాల కిరాయిల ద్వారా రూ. 50 కోట్లు, ప్రకటనల ద్వారా రూ.17 కోట్లు, స్టాల్స్ ద్వారా రూ. 2కోట్లు, సరకుల రవాణా ద్వారా రూ. 6 కోట్ల ఆదాయం వస్తోందని మహేందర్ రెడ్డి వెల్లడించారు. రిటైల్ అవుట్ లెట్స్ ఏర్పాటుకు హెచ్‌పిసీఎల్‌కు 87 స్థలాలు, ఐఓసీఎల్‌కు 27 స్థలాలు కేటాయించామన్నారు. చమురు కంపెనీల ద్వారా రూ. 32 కోట్ల రెవెన్యూ వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.

9శాఖల పద్దులకు సభ ఆమోదం

- ఎంతోచేశాం.. ఇంకాచేస్తాం: ప్రభుత్వం
- పనుల్లో వేగరౌంచండి: ప్రతిపక్షం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్ర వార్షిక బడ్జెట్ 2018-19కి సంబంధించి 9 ప్రభుత్వ శాఖల పద్దులకు శాసనసభ గురువారం ఆమోదం తెలిపింది. ఇందులో విద్యాశాఖ, మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ బీసీ, స్త్రీశిశు సంక్షేమ శాఖలు, గృహ నిర్మాణం, వైద్యఆరోగ్యం, క్రీడలు - యువజన సర్వీసుల పద్దులకు సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ పద్దులను ఆయా శాఖలకు సంబంధించిన మంత్రులను సభలో ప్రతిపాదించగా, సుదీర్ఘంగా చర్చించిన తర్వాత అన్ని పద్దులను ఒకేసారి సభ ఆమోదించింది. విద్యాశాఖ, సంక్షేమ శాఖలకు సంబంధించిన అంశాలపై ఎక్కువ సేపు చర్చించగా, మిగిలిన వాటిపై నామమాత్రంగానే సభ్యులు ప్రస్తావించారు. సభలో అధికారపక్ష సభ్యులతో పాటు భాజపా, తెదేపా, సిపిఎం, ఎంఐఎం సభ్యులు నిధుల కేటాయింపులు, వ్యయాలపై ప్రసంగించారు. ఈ శాఖలకు సంబంధించిన కేటాయింపులను ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఖర్చు చేయలేదని, వెంటనే నిధులు విడుదలచేసి మంజూరైన ప్రాజెక్టులకు ఖర్చు చేయాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. ఈ ఏడాది కేటాయింపుల్లో కొన్ని శాఖల్లో నామమాత్రంగానే ఖర్చు చేశారని, అనేకశాఖల్లో కేటాయింపులేగానీ ఖర్చు లేదని ఆరోపించారు. నిధుల కొరత లేదంటూనే కోత విధిస్తున్నారని, ప్రభుత్వం ఆచరణలో చూపించలేకపోతోందని ప్రతిపక్ష సభ్యులు దుయ్యబట్టారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రులు సమాధానం ఇచ్చారు. కొన్ని పథకాలు ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా తెలంగాణలో చేపట్టామని, అనేక రాష్ట్రాలు ఈ పథకాలను పరిశీలిస్తున్నాయని చెప్పారు.

పేదలకు నాణ్యమైన విద్య : కడియం

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా ప్రోత్సహిస్తున్నామని విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి చెప్పారు.

షాదీ ముబారక్ మొదటిది: ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ

దేశంలోనే ఎక్కడా లేనివిధంగా షాదీ ముబారక్ పథకం ప్రవేశపెట్టి పేద ముస్లిం మహిళలకు పెళ్ళికానుకగా అందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ చెప్పారు. గడిచిన నాలుగేళ్ళలో 87వేల మందికి దాదాపు రూ.200 కోట్లు ఈ పథకం కింద ఖర్చు చేశామని ఆయన చెప్పారు. మైనారిటీ సంక్షేమానికి రూ.2వేల కోట్లు నిధులు కేటాయించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని మహమూద్ అలీ చెప్పారు. మైనారిటీ వర్గాలకు చెందినవారు పరిశ్రమలు ఏర్పాటు చేసుకుంటే 80 శాతం వరకు రాయితీలు, ప్రోత్సాహకాలు ఇస్తున్నామని, ఇందుకోసం రూ.160 కోట్లు కేటాయించామని ఆయన చెప్పారు.

పోలీసు వ్యవస్థ ఆధునికీకరణ

హోంమంత్రి నాయిని

హైదరాబాద్,ఆంధ్రప్రభ: రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడటమే లక్ష్యంగా పోలీసు వ్యవస్థను ఆధునీకరిస్తున్నట్టు రాష్ట్ర హోంశాఖ మంత్రి నాయిని నరసింహారెడ్డి వెల్లడించారు. గురువారం శాసనమండలిలో జరిగిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో భాగంగా పాతురి సుధాకర్ రెడ్డి , ఎం.ఎస్ ప్రభాకర్ రావు , ఎం.హన్మంతరావు తదితర సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి బదులిచ్చారు. కార్యనిర్వాహక చర్యలు , మౌలిక సదుపాయాలు , సిబ్బంది అందుబాటు, సిటిజన్ ఫీడ్ బ్యాక్ అంశాల ఆధారంగా దేశంలోని ఉత్తమ పోలీస్‌స్టేషన్‌ల ఎంపికలో పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు దేశంలోనే రెండవ స్థానం లభించిందన్నారు. తమిళనాడులోని రామచంద్రాపురం పీఎస్‌కు ప్రథమ స్థానం లభించిందన్నారు. పోలీసు వ్యవస్థలో పారదర్శకతకు పెద్ద పీట వేశామన్నారు. ప్రతి పీఎస్‌కు నిర్వహణ వ్యయం కింద ప్రతినెల రూ.75వేలు అందచేస్తున్నట్టు తెలిపారు. నగరంల్ పోలీసు శాఖకు సంబంధించి రూ.40కోట్లతో కొత్త భవనాలు నిర్మించనున్నట్టు తెలిపారు. రూ.140కోట్లతో సీసీటీవీ కెమరాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమం చేపట్టి డీజీపి కార్యాలయంలో అధికారులందరికీ శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. పంజాగుట్ట పీఎస్ ఉత్తమ పోలీస్‌స్టేషన్‌గా ఎంపికైనందుకు అక్కడి అధికారులను, సిబ్బందిని అభినందిస్తున్నట్టు తెలిపారు. ఈ పీఎస్‌ను బీహార్ ఉప ముఖ్యమంత్రితోపాటు ఐపీఎస్ అధికారులు పరిశీలించి వెళ్లారని హోంమత్రి నాయిని నరసింహారెడ్డి పేర్కొన్నారు.

పెద్దనోట్లు కావాలి

రాష్ట్రంలో పెద్దనోట్ల ఆవశ్యకత ఎక్కువగా ఉందని మంత్రి ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. సయ్యద్ అమీనుల్ హుసేన్ జాఫ్రీ అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల డిమాండ్‌ను తీర్చడానికి సరిపడా నగదును సరఫరా చేయాలని రాష్ట్రప్రభుత్వం ఆర్‌బీఐ గవర్నర్ ,కేంద్ర ప్రభుత్వానికి ఇదివరకే తెలియచేసిందని మంత్రి ఈటెల పేర్కొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు :మంత్రి ఈటల


రాష్ట్రంలో అర్హతగల వారందరికీ రేషన్ కార్డులు అందచేస్తామని ఆర్థిక పౌర సరఫరాల శాఖల మంత్రి ఈటెల రాజేందర్ వెల్లడించారు. ఎమ్మెల్సీ రామచంద్రరావు అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిస్తూ కొత్త రేషన్ కార్డులకోసం ఎప్పుడైనా దర ఖాస్తులు చేసుకో వచ్చున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కూడా ఈ నెల ఒకటి నుంచి రేషన్ కార్డుల పంపిణీ తిరిగి ప్రారంబిం చామన్నారు. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లిన వారికి కూడా అడ్రస్ మార్పులు చేర్పులు చేసి సమస్యలు చక్కదిద్దుతున్నట్టు వెల్లడించారు. నకిలీలను నివారిం చేందుకు ఇపిఓఎస్ మిషన్లు ఉపయో గిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటివరకూ విచారణలు పూర్తి చేసి 20298 కార్డులను పునరుద్దరించినట్టు వెల్లడించారు. రేషన్ అక్రమాలకు ఈ పాస్‌మిషన్లద్వారా రేషన్ అక్రమాలకు చెక్ పెడుతు న్నామన్నారు. రాష్ట్రప్రభు త్వం పేదలకు సన్నబియ్యం అందిం చాలన్న లక్ష్యంతో రూ. 3000 కోట్లు ఖర్చు పెడుతున్నట్టు మంత్రి ఈటెల రాజేందర్ పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఆధునిక రైతుబజార్లు

రాష్ట్రంలో అధునిక రైతు బజార్ల నిర్మాణాలు చేపడుతున్నట్టు మంత్రి హరీష్ రావు వెల్లడించారు. పాతూరి సుధాకర్ రెడ్డి, ఫారూక్ హుస్సేన్ , భూపాల్ రెడ్డి తదితరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి హరీష్ రావు బదులిస్తూ సిద్దిపేటలో మూడు అంతస్తుల భవనంలో ఆధునిక సదుపాయాలన్నింటితో రైతు బజారు నిర్మించామన్నారు. అంతే కాకుండా మహబూబ్‌నగర్, భువనగిరి, చేరియాల, జోగిపేట , సిరిసిల్ల, మెదక్ , జమ్మికుంట, హుజూరాబాద్ తదితర పట్టణాల్లో అధునిక రైతు బజార్ల నిర్మాణాలు చేపట్టినట్టు మంత్రి హరీష్ రావు వెల్లడించారు.

నిబంధనలు పాటించని వైద్యులపై చర్యలు:మంత్రి లక్ష్మారెడ్డి

వైద్యరంగంలో నిబంధనలు పాటించని వైద్యులపై చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.లక్ష్మారెడ్డి తెలిపారు. ఎంఎస్ ప్రభాకర్ రావు అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిస్తూ అత్యవసర సేవల వరకే గ్రామీణ , ప్రైవేటు వైద్యులు పరిమితమని వారిని కమ్యూనల్ పారా మెడిక్‌గా గుర్తించామన్నారు. నిబంధనలు పాటించని వైద్యుల పైన , ఆస్పత్రులపైనా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కూడా చర్యలు తీసుకుంటుందన్నారు. డా. ఇఫ్రతుల్లా ఖాన్ అనే ఎంబిబిఎస్ వైద్యుడు బంజారాహిల్స్‌లో అక్రమంగా ఖాన్స్ హెయిర్ ట్రాన్స్ ప్లాంట్‌క్లీనిక్‌ను నడుపుతున్నట్టు గుర్తించా మన్నారు. మెడికల్ కౌన్సిల్ రెండేళ్లపాటు ఇతని గుర్తింపు రద్దు చేసి శిక్ష విధించిందన్నారు సరైన అర్హతలు , గుర్తింపు లేకుండా ప్రాక్టీస్ చేసే వారిపై క్రిమినల్ కేసులు కూడా పెట్టే అధికారం ఉందని మంత్రి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబందించి అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిస్తూ కేంద్రప్రభుత్వ ఆరోగ్య మంత్రిత్వశాఖ నాణ్యతా ప్రమాణాల కింద ధృవీకరణ కోసం రాష్ట్రం నుంచి 22 పీహెచ్‌సీలు చేసుకున్న ధరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. 2017లో జాతీయ నాణ్యతా హామీ ప్రమాణాల ధృవీకరణ అదిలాబాద్ జిల్లా భీంపూర్ పీహెచ్‌సీకి లభించిందని మంత్రి లక్ష్మారెడ్డి వెల్లడించారు.



2.24లక్షల గొర్రెల పంపిణీ: మంత్రి తలసాని

రాష్ట్రంలో 242349 గొర్రెలను పంపిణీ చేసినట్టు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. కర్నె ప్రభాకర్ అడిగిన ప్రశ్నకు మంత్రి బదిలిస్తూ గొర్రెల పంపిణికి సంబంధించి 2017-18లో 365520 గొర్రెల యూనిట్లు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా 66.30శాతం లక్ష్యాలు సాధించినట్టు మంత్రి శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.

రూ.1024కోట్లతో 364 గిడ్డంగులు :మంత్రి హరీష్

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తరువాత రాష్ట్రంలో రూ.1024కోట్ల వ్యయంతో 364 గిడ్డంగులు నిర్మిస్తున్నట్టు రాష్ట్ర నీటిపారుదల మార్కెటింగ్ శాఖల మంత్రి హరీష్ రావు వెల్లడించారు.

దుబ్బాకలో రోడ్ల విస్తరణపై లొల్లి

ముక్కు నేలకు రాస్తా: రామలింగారెడ్డి

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : మెదక్ జిల్లా దుబ్బాకలో రోడ్ల విస్తరణకు సంబంధించి రాష్ట్ర పంచాయతిరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం శాసనసభలో చేసిన ప్రకటనకు స్థానిక శాసనసభ్యుడు సోలిపేట రామలింగారెడ్డి విభేధించారు. మంత్రి ప్రకటన వాస్తవాలకు దూరంగా ఉందని వ్యాఖ్యానించారు. అంతేగాక మంత్రి చేసిన ప్రకటన నిజమైతే ముక్కునేలకు రాస్తానని సవాల్ చేశారు. అంతకు ముందు మంత్రి జూపల్లి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బ్యాక్‌లాగ్ రోడ్లను కూడా పరిగణలోకి తీసుకుని బీటీ రెన్యూవల్స్‌ను మంజూరు చేసినట్లు తెలిపారు. దుబ్బాక నియోజకవర్గంలో 119.45 కిలోమీటర్ల పొడవునా బీటీ రోడ్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. 2018-19 లోఅర్హత కలిగిన రెన్యూవల్స్‌కు మరో88.60 కిలోమీటర్లు గుర్తించామన్నారు. దుబ్బాకలో ఆర్ అండ్ బి రోడ్ల పొడవు 366 కిలోమీటర్లు కాగావాటిలో 160 కిలోమీటర్ల రోడ్డును మరమ్మతు చేసినట్లు తెలిపారు. టీఆర్ఎస్ సభ్యులు ఆరూరి రమేష్, భాస్కర్‌రావు, రమావత్ రవీంద్రకుమార్ తదితరులు తమ నియోజకవర్గాలలో రహదారులు ఏర్పాటుచేయాలని మంత్రికి విజ్ఞప్తిచేశారు.

మహిళా సంక్షేమానికే కేసీఆర్ కిట్ పథకం

- కిట్స్‌తో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగాయి
- ఇటువంటి పథకం దేశంలో ఎక్కడా అమలు కావడం లేదు
- శాసనమండలిలో పథకంపై చర్చ


హైదరాబాద్,ఆంధ్రప్రభ: తెలంగాణ ప్రభుత్వం గర్భిణీల కోసం ప్రవేశ పెట్టిన కేసీఆర్ కిట్స్ పథకం ప్రజల కోసం రూపొందించిన పథకం అని, ఓట్ల కోసం రూపొందించలేదని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ చర్లకోల్ లక్ష్మారెడ్డి తెలిపారు. కేసీఆర్ కిట్స్ పథకం ప్రారంభించిన తరువాత ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. గురువారం శాసనమండలిలో కేసీఆర్ కిట్స్ పథకంపై లఘుచర్చ జరిగింది. చర్చకు మంత్రి సమాధానం ఇచ్చారు. చర్చలో బిజెపి సభ్యుడు రాంచందర్‌రావుతోపాటు అధికారపార్టీ సభ్యులు పల్లారాజేశ్వర్‌రెడ్డి, కాటేపల్లి



జనార్ధన్‌రెడ్డి, రాములు నాయక్, ఏ కృష్ణారెడ్డి, ఫారూఖ్ హుస్సేన్ తదితరులు చర్చలో పాల్గొన్నారు. కేసీఆర్ కిట్స్ పథకం విజన్‌తో కూడుకున్న పథకమని మంత్రి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఆరోగ్య తెలంగాణను రూపొందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఈ పథకాన్ని రూపొందించారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం కల్పించడమే పథకం లక్ష్యమన్నారు. కేసీఆర్ కిట్స్ పథకాన్ని ప్రారంభించిన అనంతరం తెలంగాణ రాష్ట్రంలో మాతా శిశు మరణాల సంఖ్య గణనీయంగా తగ్గిందని స్పష్టం చేశారు. కేసీఆర్ కిట్స్ పథకాన్ని ప్రారంభించిన అనంతరం గర్భిణీలకు క్రమం తప్పకుండా పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. తద్వారా వారి ప్రసూతి కష్టంగా ఉంటుందనిపిస్తే వారికి సరైన చికిత్సను అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో 9 నెలలకాలంలో 2 లక్షల డెలివరీలు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4.60 లక్షల మంది నమోదు చేసుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో 100 శాతం టీకాలను వేస్తున్నామని, వంద శాతం టీకాలను వేస్తున్న రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటేనని మంత్రి సభ దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,83,382 కేసీఆర్ కిట్లను పంపిణీ చేసినట్టు మంత్రి తెలిపారు.

ఇప్పటి వరకు రూ. 201.37 కోట్లను పంపిణీ చేసినట్టు స్పష్టం చేశారు. కేసీఆర్ కిట్స్ పంపిణీ తరువాత ప్రభుత్వ ఆసుపత్రుల్లో 55 శాతం ప్రసవాలు పెరిగాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 6.50 లక్షల ప్రసవాలు జరుగుతుండగా వాటిలో కేవలం 30 శాతం మాత్రమే ప్రభుత్వ దవఖానాల్లో జరిగేవని గుర్తు చేశారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎక్కువ ప్రసవాలు జరిగే క్రమంలో అనవసరంగా ఎక్కువ సిజేరియన్ ఆపరేషన్లను చేసేవారని మంత్రి తెలిపారు.

రైతు సమన్వయ సమితులతో బంగారు తెలంగాణ సుసాధ్యం



హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : ముఖ్యమంత్రిగా కె చంద్రశేఖరరావు బంగారు తెలంగాణ సువర్ణ అధ్యాయాన్ని రైతు సమన్వయ సమితులు సుసాధ్యం చేస్తాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి చెప్పారు. గురువారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో టీఆర్ఎస్ సభ్యులు చింతా ప్రభాకర్ అడిగిన లిఖిత పూర్వక ప్రశ్నతో పాటు బీజేపీ పక్ష నాయకుడు జి కిషన్ రెడ్డి అడిగిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పోచారం ఇచ్చిన సమాధానం పట్ల బీజేపీ సభ్యులు సంతృప్తి చెందలేదు.

'పెద్ద'లెవరు?

నేడు రాజ్యసభ ఎన్నికలు

- బరిలో హేమాహేమీలు
- యూపీలో ఉత్కంఠభరితం



జరుగనుంది. కేరళలో ఓ రాజ్యసభ స్థానానికి ఉప ఎన్నిక జరుగనుంది. వామపక్ష కూటమి మద్దతుతో జేడీయూ తరపున వీరేంద్ర కుమార్ బరిలో ఉండగా, బాబు ప్రసాద్‌ను కాంగ్రెస్ పోటీ పెట్టింది. దీంతో ఎన్నిక అనివార్యమైంది.

న్యూఢిల్లీ: రాజ్యసభ ఎన్నికలు శుక్రవారం జరుగనున్నాయి. మొత్తం 58 స్థానాలకు గాను 33 మంది అభ్యర్థులు 10 రాష్ట్రాల నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన 25 స్థానాలకు ఓటింగ్ జరుగనుంది. ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్‌తో సహా ఆరు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగనున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో రాజ్యసభ ఎన్నికలపైనే అందరి దృష్టి. యూపీలో 10 స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా, అధికార బీజేపీ తన సంఖ్యాబలంతో సునాయాశంగా 8 స్థానాలు చేజిక్కించుకుంటుంది. అయితే తొమ్మిదో స్థానంకు అభ్యర్థిని రంగంలోకి దింపడంతోనే, పరిస్థితి ఉత్కంఠకు దారితీసింది. ప్రతిపక్ష పార్టీల అనైక్యతను తనకనుకూలంగా మార్చుకోవాలని బీజేపీ అధినాయకత్వం భావించి, బలం లేకున్నా, తొమ్మిదో అభ్యర్థిని బరిలోకి దించిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.రాజ్యసభ ఎన్నికల బరిలో నిలిచిన కేంద్ర మంత్రులు రవిశంకర్ ప్రసాద్, ప్రకాశ్ జవదేకర్ తదితర ఏడుగురు మంత్రులు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే.ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ నుంచి బరిలో నిలిచిన ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ విజయం సాధించడం ఖాయం. మొత్తం 10 స్థానాల్లో 8 బీజేపీ సునాయాశంగా గెలుపొందుతుంది. సుహెల్‌దేవ్ భార తీయ సమాజ్ పార్టీ (ఎస్‌బీఎస్‌పీ) 4 ఎమ్మెల్యేలు, అప్నాదల్ (సోనేలాల్)కు చెందిన 9 మంది ఎమ్మెల్యేలు బీజేపీ అభ్యర్థులకు ఓటేయనున్నారు.

ఇదే విషయాన్ని బుధ వారంనాడు బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా నిర్వహించిన సమా వేశంలో ఆయా పార్టీ నేత లు స్పష్టమైన హామీనిచ్చారు. యూపీ అసెంబ్లీలో 403 ఎమ్మెల్యేలకు గాను, బీజేపీకి మిత్రపక్షాలతో కలిపి 324 ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కో రాజ్యసభ అభ్యర్థికి 37 ఓట్లు చొప్పున పది స్థానాల్లో ఎనిమిది సీట్లు కైవసం చేసు కుం టుంది. మిగిలిన 28 ఓట్లతో తొమ్మిదో స్థానం కోసం బీజేపీ అభ్యర్థిని బరిలోకి దించింది. 9 మంది ఎమ్మెల్యేల ఓట్ల కోసం బీజేపీ అధినాయకత్వం ప్రతిపక్ష పార్టీల సభ్యులకు గాలం వేసింది. ఎంతవరకు విజయం సాధిస్తుందో వేచి చూడాలి. ఇక ఎస్పీ, బీఎస్పీలు చెరో అభ్యర్థిని బరిలో నిలిపాయి. తమ తమ ఎమ్మెల్యేల సం ఖ్యా బలంతో విజయం సాధిం చగలమనే ధీమాలో ఉన్నాయి. ఎస్పీ తరపున జయాబచ్చన్, బీఎస్పీ తరపున భీమ్‌రావ్ అం బేడ్కర్ బరిలో ఉన్నారు. బీఎస్పీకి 19మంది ఎమ్మెల్యేల బలం ఉండగా, 18 మంది ఓట్లు (తొలి ప్రాధాన్యత ఓట్లు) తక్కువ పడుతున్నాయి. ఎస్పీ తరపున గెలిచిన నరేష్ అగర్వాల్ తనయుడు నితిన్ బీజేపీకి క్రాస్-ఓటు వేసే అవకాశముంది. ఇటీవల నరేష్ అగర్వాల్ బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. దీంతో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీ అభ్యర్థి గెలుపు సంక్లిష్టంగా మారింది. బీఎస్పీ అధినాయకత్వం మాత్రం తమ అభ్యర్థి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది స్వతంత్ర అభ్యర్థులు తమకు ఓటేయనున్నారని చెబుతున్నారు. ఎస్పీకి 47 మంది ఎమ్మెల్యేలు ఉండగా, 10 ఓట్లు అధికంగా ఉన్నాయి. ఈ ఓట్లు బీఎస్పీ అభ్యర్థికి వేయాలని ఎస్పీ అధినాయకత్వం నిర్ణయించింది. 7 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఆర్ఎల్‌డీ సభ్యుడొకరు బీఎస్పీకి ఓటేయనున్నట్లు సమాచారం. ఇదే జరిగితే బీఎస్పీ అభ్యర్థి విజయం సాధించడం ఖాయమని చెప్పవచ్చు. అయితే నితిన్ అగర్వాల్, మరికొంత మంది బీజేపీకి ఓటేస్తే పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకం.ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, కర్నాటక, జార్ఖండ్, చత్తీస్‌గఢ్, తెలంగాణల్లోనూ రాజ్యసభ అభ్యర్థిత్వాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. సాయంత్రం 5 గం.ల వరకు పోలింగ్, అనంతరం కౌంటింగ్ జరుగనుంది.

రాజ్యసభలో పెరగనున్న బీజేపీ బలం



245 సభ్యుల రాజ్యసభకు ఉత్తరప్రదేశ్ నుంచి 31 మంది సభ్యులు ప్రాతినిథ్యం వహిస్తారు. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించి, యూపీలో అధికారం కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో యూపీ నుంచి రాజ్యసభకు బీజేపీ సభ్యులు అత్యధికులు ఎంపిక కానున్నారు. ప్రస్తుతం రాజ్యసభలో బీజేపీకి 58 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు. ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బీజేపీ విజయం సాధించి, రాజ్యసభలో బలం పెంచుకోనుంది.యూపీ నుంచి బీజేపీ తరపున అరుణ్‌జైట్లీ, అశోక్ బాజ్‌పేయ్, విజయ్ పాల్ సింగ్ తోమర్, సకల్ దీప్ రాజ్‌భర్, కంట కర్దమ్, అనిల్ జైన్, హర్నాథ్ సింగ్ యాదవ్, జీవీఎల్ నరసింహారావు, అనిల్ కుమార్ అగర్వాల్ బరిలో ఉన్నారు. కాంగ్రెస్ తరపున అభిషేక్ మను సింఘ్వీతో పాటు ఐదు స్థానాలకు గాను పశ్చిమ బెంగాల్‌లో ఆరుగురు అభ్యర్థులు బరిలో నిలిచారు. ఐదుగురు తృణమూల్ కాంగ్రెస్ తరపున పోటీ పడుతున్నారు. కర్నాటకలో 4 స్థానా లకు ఐదుగురు అభ్యర్థులు పోటీలో ఉండగా, కాంగ్రెస్ ముగ్గురు, బీజేపీ, జేడీ యూ చెరో అభ్యర్థిని బరిలోకి దించాయి. జార్ఖండ్‌లో రెండు స్థానాలకు ముగ్గురు, చత్తీస్‌గఢ్‌లో ఒకస్థానానికి కాంగ్రెస్, బీజేపీ పో టీపడుతున్నాయి. తెలంగాణలో 3స్థానాలకు నలుగురు అభ్యర్థులు, ఇందులో ముగ్గురు అధికార టీఆర్ఎస్ నుంచి, మరొకరు ప్రతిపక్ష కాంగ్రెస్ నుంచి బరిలో ఉన్నారు.

బ్రహ్మోస్ క్షిపణి సక్సెస్



న్యూఢిల్లీ / పోఖ్రాన్: రాజస్థాన్‌లో పోఖ్రాన్ టెస్ట్ రేంజ్ నుంచి గురువారం నిర్వహించిన బ్రహ్మోస్ సూపర్‌సానిక్ క్షిపణి ప్రయోగం విజ యవం తంమైందని అధికారులు తెలిపారు. ఈసందర్భంగా భారత రక్షణశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ డీఆర్‌డీవో అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రహ్మోస్ క్షిపణి లక్ష్యసాధనలో విజయం సాధించిందన్నారు. అత్యంత ఖచ్చితత్వంతో క్షిపణి తన టార్గెట్‌ను ఛేదిం చిందని ట్విట్టర్ వేదికగా తెలిపారు. ఈ విజయం ద్వారా జాతీయ భద్రత మరిం త కట్టుదిట్టమైందన్నారు. గురువారంఉదయం 8.30నిమిషాల ప్రాంతంలో రాజస్థాన్‌లో పోఖ్రాన్ టెస్ట్ రేంజ్‌నుంచి ఈ ప్రయోగాన్ని నిర్వ హించారు. ఇండో- రష్యా సంయుక్తంగా రూపొందించిన బ్రహ్మోస్ క్షిపణి రూపొందించాయి. భారత్‌కు చెందిన డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్(డీఆర్‌డీవో), రష్యాకు చెందిన ఎన్‌పీవోఎం సంస్థలు జాయింట్ ఉమ్మడిగా ఈ క్షిపణికి రూపకల్పన చేశాయి. కాగా 2017 నవంబర్‌లో బ్రహ్మోస్ క్షిపణి ప్రయోగం భారత వైమానిక దళంలోని సుఖోయ్-30 యుద్ధ విమానం నుంచి విజయవంతంగా ప్రయోగించారు. తాజాగా భూమి నుంచి చేసిన ప్రయోగం విజయవంతమవటం ద్వారా బ్రహ్మోస్ క్షిపణి భూమి, ఆకాశం, నీటినుంచి ప్రయోగించవచ్చని తేలింది. భారత్, రష్యాలోని నదులు బ్రహ్మపుత్ర, మోస్క్వా పేరులను తలపించేలా క్షిపణికి బ్రహ్మోస్ పేరు పెట్టారు. బ్రహ్మోస్ 2006లో ఆర్మీలో ప్రవేశపెట్టారు.

లాలూ కుమారుడికి ఊరట



న్యూఢిల్లీ: ఆర్జెడి అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ కుమారుడు,బీహార్ మాజీ మంత్రి తేజ్‌ప్రతాప్‌కు ప్రమేయం ఉన్న హత్య కేసు విచారణను నిలి పివేయాల్సిందిగా సుప్రీంకోర్టు ఆదేశించింది. సివాన్‌కి చెందిన ఒక జర్నలిస్టు హత్యకేసులో తేజప్రతాప్ అభియోగాలు ఎదుర్కొంటున్నారు.జర్నలిస్టు హత్య కేసుకు సంబంధించి దర్యాప్తు చేయాల్సిందిగా సీబీ ఐని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించింది.అయితే,అదనపు సొలిసిటర్ జనరల్ అమన్ లేఖి గురు వారం కోర్టుకు ఈ కేసు పురోగతి గురించి వివరిస్తూ,తేజ్‌ప్రతాప్ కి వ్యతిరేకంగా ఎటువంటి సమాచారం లభ్యం కాలేదని తెలిపారు. దాంతో ఈ కేసు విచారణ నిలిపి వేయాల్సిందిగా ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ ఎఎం ఖాన్ విల్కారప్,డివై చంద్రచూడ్‌లతో కూడిన బెంచ్ ఆదేశించింది.

కొరియాపై నిర్మాణాత్మక చర్చలు

తాలిన్ : ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లు వచ్చే మేలో జరపనున్న శిఖరాగ్ర చర్చలకు నాందిగా ఉభయ కొరియాల ప్రతినిధులు, అమెరికా ప్రతినిధితో జరిపిన చర్చలు నిర్మాణాత్మకంగా సాగాయని ఫిన్‌లాండ్ ప్రభుత్వం ప్రకటించింది.త్రైపాక్షిక చర్చలు సుహృద్భావ వాతావరణంలో సాగాయని ఫిన్‌లాండ్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.కొరియా ద్వీపంలోని దేశాల మధ్య విశ్వాసాన్ని ప్రోది చేసేందుకు,ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఈ త్రైపాక్షిక చర్చలు జరిగాయని ఫిన్ లాండ్ విదేశాంగ శాఖ ఆ ప్రకటనలో పేర్కొంది.ఈ చర్చల్లో మూడు దేశాలకు చెందిన మొత్తం 18 మంది ప్రతినిధులు, ఐక్యరాజ్యసమితి ప్రతినిధులు హాజరయ్యారు

మిగులు బడ్జెట్‌తో అప్పగిస్తే..

అప్పుల మయం చేస్తారా?

ఖమ్మం, ప్రభ న్యూస్ సిటీ బ్యూరో : దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే మిగులు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని అప్పగిస్తే 4ఏళ్ల కాలంలో రూ.70వేల కోట్ల అప్పులు చేసి, మరో రూ.30 వేల కోట్ల అప్పుల ప్రతిపాదనలతో తెలంగాణా ప్రజలను వాణిజ్య బ్యాంకులకు తాకట్టు పెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పనున్నారని తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి (టీపీసీసీ) వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క హెచ్చరించారు.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో రూ.70వేల కోట్ల అప్పులు చేస్తే తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నాలుగేళ్లలోనే లక్ష కోట్ల అప్పుల ఘనతను సొంతం చేసుకుందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలు ఒక్కొక్కరి తలపై రూ.60వేల అప్పుల భారం మోపిందని ఆరోపించారు. మొత్తం లక్ష కోట్ల అప్పులు చేసి రాష్ట్ర భవిష్యత్‌ను అంధకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని మండిపడ్డారు. గురువారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తొలిరోజే ప్రతిపక్ష పార్టీ సభ్యులను సస్పెండ్ చేసి బడ్జెట్ ప్రవేశపెట్టడం సి.ఎం కెసిఆర్ నిరంకుశత్వానికి నిదర్శనంగా మండిపడ్డారు. ఏ ప్రభుత్వానికైనా మెజార్టీ ఉంటేనే అధికారంలోకి వస్తుందని, అదే రీతిలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, ప్రతిపక్ష పార్టీలపై ఉంటుందని గుర్తుచేశారు. అటువంటిది ఏమీ లేకుండా మెజార్టీ సభ్యుల తీర్మానం, అభిప్రాయం అంటూ కాంగ్రెస్ సభ్యులను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. ప్రతిపక్షాలు ప్రశ్నించే అవకాశం ఉండడంతో కాంగ్రెస్ సభ్యులు సభలో లేకుండా బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధంగా అభివర్ణించారు. రాష్ట్రంలో 7లక్షల భూమిలేని దళిత కుటుంబాలు ఉండగా, వారికి 3ఎకరాల చొప్పున 21లక్షల ఎకరాలు పంపిణీ చేయాల్సి ఉండగా, కేవలం ఇప్పటివరకు 4,939మందికి 12,745ఎకరాలు పంపిణీ చేశామని చెప్పారని, మిగిలిన వారికి ఎప్పుడు పంపిణీ చేస్తారో చెప్పాలని, ఈ చివరి బడ్జెట్‌లో కేటాయించకుండా ఏవిధంగా, ఎప్పుడు చేస్తారనే విషయాన్ని ప్రతిపక్షాలు నిలదీస్తాయనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ సభ్యులను సస్పెండ్ చేశారన్నారు.

మాల్దీవుల్లో ఎమర్జెన్సీ ఎత్తివేత

మాలి: మాల్దీవుల్లో అత్య వసరస్థితిని ఎత్తివేసినట్టు ఆ దేశ అధ్యక్షుడు అబ్దుల్లా యమీన్ ప్రకటించారు. రాజకీయ సంక్షోభం తలెత్తడంతో గత 45రోజులుగా మాల్దీవుల్లో కొనసాగుతున్న ఎమర్జెన్సీకి దీంతో తెరపడింది. దేశంలో సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు భద్రతా దళాలు సూచనలు మేరకు ఎమర్జెన్సీ తొలగించినట్టు అధ్యక్షుడు యమీన్ కార్యాలయం ప్రకటించింది. రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని అనర్హత వేటు ఎదుర్కొంటున్న ఎంపీలను తిరిగి పదవుల్లోకి తీసుకోవాలని ఆ దేశ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును యమీన్ వ్యతిరేకించి, సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసేందుకు నిరాకరించి దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించారు. ఎమర్జెన్సీ సమయంలో మాజీ అధ్యక్షుడు గయూంను, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్లా సయీద్, న్యాయమూర్తి తదితరులను అరెస్టు చేశారు. సుమారు 45రోజుల సంక్షోభం అనంతరం మాల్దీవుల్లో ఎమర్జెన్సీ ఎత్తివేశారు.

ఎయిర్‌సెల్-మాక్సిస్ కేసులో

కార్తీ చర్యలు నేరపూరితం

- ఈడీ ఆస్తుల జప్తు సమర్థనీయం
- పీఎంఎల్ఏ అథారిటీ నిర్ధారణ

న్యూఢిల్లీ: మాజీ ఆర్థిక మంత్రి పి.చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరం, ఆయనకు సంబంధించిన కంపెనీ ఎయిర్‌సెల్-మాక్సిస్ మనీ లాండరింగ్ కేసులో నేర పూరితమైన కార్యకలాపాలు జరిగాయనేందుకు తగిన ఆధారం ఉందని నియుక్త పిఎంఎల్ఎ అథారిటీ పేర్కొంది. కార్తీ చిదంబరం, ఆయన కంపెనీ పేరుతో ఉన్న 1.16 కోట్ల విలువైన ఆస్తుల జప్తుపై ఈడీ ఉత్తర్వును నిర్ధారించింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం(పిఎంఎల్ఎ) పరిధిలోకి వచ్చే సదరు అథారిటీ 117 పేజీల ఆదేశాన్ని ఇటీవల జారీ చేసింది. ఈ ఆస్తులకు మనీలాండరింగ్ కేసుతో సంబంధం లేదని నిరూపించడంలో ప్రతివాదులైన కార్తీ చిదంబరం, ఆయన చెంది నట్టుగా చెప్పబడుతున్న కంపెనీ(అడ్వాంటేజ్ స్ట్రాటెజిక్ కన్సెల్టింగ్ ప్రయివేట్ లిమిటెడ్), తదితరులు విఫలమయ్యారని అథారిటీకి సభ్యుడు(లా) తుషార్ వి షా జారీ చేసిన ఆదేశం పేర్కొంది. జప్తు చేసిన అన్ని ఆస్తులకు మనీ లాండరింగ్ కేసులో ప్రమేయం ఉందని కనుగొన్నట్టు వెల్లడించింది. కేసు విచారణ అధికారి(ఈడీ జాయింట్ డైరెక్టర్ రాజేశ్వర్ సింగ్) చేసిన దర్యాప్తును అథారిటీ సమర్థించింది. నేర కార్యకలాపాల ఉనికి జప్తు ఉత్తర్వులో కనిపించిందని తెలిపింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) గతేడాది సెప్టెంబర్‌లో కార్తీ చిదంబరం పేరిట, ఆయన పరోక్ష నియంత్రణలో ఉన్న కంపెనీ పేరుతో ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బ్యాంక్ బ్యాలెన్సులను జప్తు చేసింది. చెన్నయ్‌లోని ఒక బ్యాంక్ శాఖలో జప్తు చేసిన రూ.1,16,09,380 కోట్ల విలువైన



బ్యాంక్ డిపాజిట్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్ల స్వాధీనానికి ఈడీ ప్రస్తుతం రంగం సిద్ధం చేసుకుంటున్నది.

నేడు కార్తీ బెయిల్‌పై తీర్పు

కార్తీ చిదంబరం దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు తన నిర్ణయాన్ని శుక్రవారం వెల్లడించే అవకాశం ఉంది. జస్టిస్ ఎస్.పి.గార్గ్ బెయిల్‌పై ఆదేశం ఇవ్వవచ్చు. కార్తీ తరపున, సిబిఐ తరపున వాదనలు విన్న జస్టిస్ ఎస్.పి.గార్గ్ ఈ నెల 16న తీర్పు రిజర్వ్ చేశారు. పలుకుబడి కలిగిన కార్తీ ఇప్పటికే ఆధారాలను నాశనం చేశారు కాబట్టి ఆయనకు బెయిల్ ఇవ్వవద్దని సిబిఐ వాదించింది. అవినీతి నిరోధక చట్టం కింద కార్తీపై ఎలాంటి కేసు నమోదు కాలేదని, దీనికి సంబంధించి సిబిఐ ప్రభుత్వ అధికారులను ప్రశ్నించడం కానీ వారిని నిందితులుగా కానీ చేయలేదని కార్తీ తరపు న్యాయవాది వాదించారు.

జయ ఐసీయూలో

సీసీటీవీలు నిలిపివేశాం



చెన్నై: తమిళనాడు దివంగత సీఎం జయలలిత 2016లో అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో జరిగిన ఆసక్తికర సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. చెన్నై అపోలో ఆస్పత్రిలో అంతిమఘడియల్లో జయ చికిత్స పొందుతున్న సమయంలో సీసీ టీవీలను స్విచ్ ఆఫ్ చేసినట్టు అపోలో చైర్మన్ ప్రతాప్‌రెడ్డి వెల్లడించారు. ప్రతి ఒక్కరికి ఆమె చికిత్స పొందుతున్న విధానం బహిరంగంగా చూడకూడదనే తమ ఉద్దేశమన్నారు. జయలలిత ఉన్న ఐసీయూలో 24 గదులు ఉంటే ఒక్క గదినే వాడామని, మిగిలిన రోగులను వేరే ఐసీయూకు తరలించామని తెలిపారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండటం వల్లే ఐసీయూలోకి ఎవరినీ అనుమతించలేదన్నారు. తీవ్రమైన గుండెపోటు రావటంతో ఆమె మరణించారన్నారు. అన్నాడీఎంకే చీఫ్, సీఎం జయలలిత సెప్టెంబరు 2016లో ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యారన్నారు. డిసెంబర్ 5న ఆమె తుదిశ్వాస విడిచారన్నారు. సుమారు 75 రోజులు ఆమెకు వైద్య చికిత్స అందించామన్నారు. ఆమె చికిత్సకు స్పందించి తిరిగి వేగంగా కోలుకుంటారని భావించి ఆధునిక వైద్య చికిత్స అందించామన్నారు. కానీ దురదృష్టవశాత్తు ఆమెకు అకస్మాత్తుగా గుండెపోటు రావటం జరిగిందని అప్పటికీ తమ వైద్యులు ఆమె ప్రాణాలు కాపాడేందుకు విశ్వప్రయత్నం చేశారని తెలిపారు.

కనిష్క్ గోల్డ్ డైరెక్టర్లను ప్రశ్నించిన సీబీఐ

న్యూఢిల్లీ: రూ.824 కోట్ల రుణ ఎగవేత కేసుకు సంబంధించి కనిష్క్ గోల్డ్ ప్రయివేట్ లిమిటెడ్ డైరెక్టర్లు భూపేష్ జైన్, నీతా జైన్‌ను సిబిఐ గురువారం ప్రశ్నించింది. కంపెనీ ప్రమోటర్లు, డైరెక్టర్లు దేశం విడిచి పారిపోకుండా వారిపై లుక్ అవుట్ సర్క్యులర్లు(ఎల్ఒసి) జారీ చేసింది. 14 కంపెనీల సహ వ్యవస్థ తరపున ఎస్‌బిఐ చేసిన ఒక ఫిర్యాదు ఆధారంగా సిబిఐ బుధవారం కేసు నమోదు చేసింది. ప్రమోటర్లు, డైరెక్టర్ల కు చెందిన కార్యాలయాలు, నివాసాల్లో సోదాలు చేపట్టింది.

ఆర్థిక నేరస్థులు


మామీద కేసులా?

- విభజన హామీలు అమలు చేయాల్సిందే
- శాసన సభలో ఏపీ సీఎం చంద్రబాబు

అమరావతి, ఆంధ్రప్రభ : ప్రధానమంత్రిని దొడ్డిదారిన కలిసే అవినీతిపరులు, ఆర్థిక నేరస్తులు తాజాగా బీజేపీ నేతలు ఒక్కటై తన ప్రభుత్వంపై కేసులు పెడతామని వ్యాఖ్యానిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విమర్శించారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి ప్రజాహిత కార్యక్రమంపై బురదజల్లే రీతిలో వ్యవహరిస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, విజయసాయిరెడ్డి లాంటి నేతలు ఏ అంశాలపై తమ ప్రభుత్వం మీద కేసులు పెడతారని ఆయన ప్రశ్నించారు. ప్రపంచ జలదినోత్సవంపై గురువారం శాసనసభలో ప్రసంగించిన అనంతరం ఆయన పోలవరంతో సహా పలు ప్రాజెక్టుల నిర్మాణంనిమిత్తం ఇప్పటి వరకు 1320 కోట్లు ఖర్చు చేశామని 54 శాతం పనులు పూర్తయ్యాయని వివరించారు. నీతి అయోగ్ చేసిన సూచన ప్రకారం కేంద్రం అందించే నిధులతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును చేపట్టిన విషయాన్ని విపక్షాలు తెలుసుకోవాలన్నారు. మిగిలిన నిర్మాణ పనులకు, పునరావాస కార్యక్రమాలకు మరో 42 వేల కోట్లు మొత్తాన్ని కేంద్రమే భరించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. నవయుగ సంస్థ అధిక లాభాలను ఆశించకుండా ఈ ప్రాజెక్టును ఓ సదావకాశంగా చేపట్టిందని, ప్రజలు చిరకాల కోరికైన పోలవరంను 2019 నాటికి పూర్తి చేసి 2 కోట్ల ఎకరాలకు సాగునీరు అందించి తీరుతామన్నారు. పోలవరం రాష్ట్రానికి వరం అని, ఈ ప్రాజెక్టును అడ్డుకోవడానికి కుట్రలు, కుతంత్రాలు చేస్తున్న ప్రతిపక్ష పార్టీల దుర్నీతిని ప్రజలు ఎండగడతారని హెచ్చరించారు. పోలవరం సాకారమైతే ఎన్ని ఇబ్బందులను అధిగమించగల్గుతామో విపక్షాలు విశ్లేషించాలని, రాజకీయాలు వేరు- అభివృద్ధి వేరు అనే విషయాన్ని వైకాపా, బీజేపీ నేతలు గుర్తుంచుకోవాలన్నారు. పట్టిసీమపై కోర్టుకెక్కి, పోలవరంపై జాతీయ హరిత ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేసి వైకాపా నేతలు సాధించిందేమిటని చంద్రబాబు నిలదీశారు. ఇటీవల పవన్ కళ్యాణ్ కూడా నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. 15 నీటి ప్రాజెక్టులు త్వరలో పూర్తి కానున్నాయని, ఆ తర్వాత కరువు అనే పదం తెలుగునేలపై వినబడదని సీఎం స్పష్టం చేశారు.

ఇచ్చిన హామీనే అడుగుతున్నాం..

మోడీ ప్రభుత్వం నుంచి తాము ఉదారంగా ఏది కోరడం లేదని చంద్రబాబు అన్నారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలు ఏమిటో.. చట్టంలో పొందుపరిచిన సదుపాయం ఏమిటో.. వాటినే అమలు చేయాలన్నది తమ ప్రభుత్వ డిమాండ్ అని ఆయన పునరుద్ఘాటించారు. తనకు 100 ప్రశ్నలు సంధిస్తామని ప్రగల్భాలు



పలుకుతున్న నేతలు కేంద్రం నుంచి రాష్ట్రానికి వర్తింపజేసిన విభజన హామీల వివరాలను ఊకదంపుడుగా చెప్పకుండా శ్వేతపత్రం విడుదల చేయాలని సీఎం సవాలు విసిరారు. అభ్యర్థనను ప్రశ్నవేస్తున్నట్లుగా వ్యక్తీకరిస్తున్న బీజేపీ నేతల ధోరణిపై చంద్రబాబుపై మ ండిపడ్డారు. సమాఖ్య స్ఫూర్తి(కో-ఆపరేటివ్ ఫెడరలిజం) అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఏ కేసులకు తాను భయపడనని, ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా తన ప్రభుత్వం సాగుతుందన్నారు.

మీరు విచారణకు ఆదేశిస్తారా..?

పట్టిసీమ ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి చోటు చేసుకుందని తన ప్రభుత్వంపై బీజేపీ ఎమ్మెల్యేలు, కాగ్ వ్యాఖ్యలు ఆధారంగా విమర్శించడంపై చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ అవినీతి నిగ్గు తేల్చడానికి సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జిచేత విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేయడం నీతి బాహ్యమన్నారు. ఎన్డీయేలు ప్రభుత్వ పనితీరుపై కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ పలు వ్యాఖ్యలు చేసిందని, వాటిపై బీజేపీ ప్రభుత్వం విచారణకు ఆదేశిస్తుందా..? అని చంద్రబాబు ఎదురు ప్రశ్నించారు.

రహదారుల దిగ్బంధనం విజయవంతం

అమరావతి, ఆంధ్రప్రభ: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా, విభజన హామీల అమలు కోసం ప్రత్యేకహోదా సాధన సమితి ఇచ్చిన పిలుపు మేరకు గురువారం నిర్వహించిన జాతీయ రహదారుల దిగ్బంధన కార్యక్రమం విజయవంతమైంది. ఒకటి రెండు సంఘటనలు మినహా రాష్ట్ర వ్యాప్తంగా ఈ రహదారుల దిగ్బంధన కార్యక్రమం విజయవంతమైంది. రాష్ట్రంలో పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీ నుండే ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. మొత్తం మీద అధికార, ప్రతిపక్షాలు కలిసి చేసిన ఆందోళన ఇదే మొట్టమొదటిది కావడంతో అందరూ ఎటువంటి ఇబ్బందిలేకుండా పాల్గొని విజయవంతం చేశారు. పోలీసులు కూడా ఆందోళన విషయం పెద్దగా పట్టించుకోలేదు. ప్రత్యేక హోదా కావాలని, విభజన హామీలు వెంటనే అమలు చేయాలంటూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేతలు కార్యకర్తల నినాదాలతో మారుమ్రోగాయి.

తక్కువ కోతతో తుంటి కీళ్ల మార్పిడి

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : తక్కువ కోతతో రెండు తుంటి కీళ్ల మార్పిడి (డబుల్ హిప్ రీప్లేస్‌మెంట్)ను విజయవంతంగా నిర్వహించి నట్టు అపోలో ఆస్పత్రి డాక్టర్ శరత్‌కుమార్ పేర్కొ న్నారు. జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రిలో జరిగిన విలే కరుల సమావేశంలో గురువారం ఆయన శస్త్రచికిత్సకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సోమాలియా దేశానికి చెందిన ముక్తార్ హిలోవ్లిక్లు 1986 సంవత్సరంలో తీవ్ర మైన ఇన్‌ఫెక్షన్ ఏర్పడడంతో అతని రెండు తుంటి కీళ్లు కలిసిపోయాయి. తుంటి జాయింట్‌లో బంతి ఆకా రంలో ఉండే తొడ ఎముక పైభాగం (ఫెమోరల్ హెడ్) మరియు తొడ ఎముక ఇమిడిపోయే గిన్నెవంటి భాగం (యాక్సిటబులమ్) అనేవి ఉంటాయి. తుంటి భాగం సులభంగా కదిలేందుకు యాక్సిటబులమ్‌లో ఫెమోరల్ హెడ్ కదులుతుంటుంది. ఈ కేసు విషయం వచ్చేసరికి కుడి మరియు ఎడమతుంటి కీలులో ఇన్‌ఫెక్షన్ కార ణంగా బంతి ఆకారంలో ఉండే తొడ ఎముక పైభాగం (ఫెమోరల్ హెడ్) మరియు తొడ ఎముక ఇమిడిపోయే గిన్నెవంటి భాగం (యాక్సిట బులమ్)లు దెబ్బతిని ఫెమోరల్ హెడ్ మరియు యాక్సిటబులమ్ రెండూ కలిసిపోయాయి. దీంతో అతను కూర్చోలేక నిలబడలేక పోయారని డాక్టర్ శరత్‌కుమార్ పేర్కొన్నారు. 31 సంవత్సరాలుగా



అతను నడవలేక, కూర్చోలేక ఇబ్బందులు పడుతున్నాడని, ప్రస్తుతం అపోలో ఆస్పత్రిలో ఆయనకు శస్త్రచికిత్స నిర్వహించామని దీంతో అతను విజయవంతంగా నడవగలుగుతున్నాడని ఆయన పేర్కొన్నారు. ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను నిర్వహించేందుకు తక్కువ కోత కలిగిన డైరక్ట ఆంటీరియర్ అప్రోచ్‌ను ఉపయోగించినట్టు డాక్టర్ శరత్‌కుమార్ తెలిపారు.

తెలుగు రాష్ట్రాలపై ఆపరేషన్ గరుడ

నటుడు శివాజీ సంచలనం

అమరావతి, ఆంధ్రప్రభ: పసి బిడ్డ అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై గత ఏడాదిగా జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున కుట్ర జరుగుతోందని ప్రముఖ సినీ నటుడు శివాజీ ఆరోపించారు. రాష్ట్ర విభజన అనంతరం కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసిన రోజైన సెప్టెంబర్ 1 వ తేదీ లక్ష్యంగా తాజా ఎత్తుగడలు వేయడం జరుగుతోందని పేర్కొన్నారు.ఒక్కో రాష్ట్రా నికి ఒక్కో విధంగా పేరు పెట్టడం జరిగిందని ఆయన గురువారం నాడిక్కడ ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలియజేశారు.దక్షిణాది రాష్ట్రా లే లక్ష్యంగా ఆపరేషన్ ద్రవిడ పేరుతో వ్యూహరచన సాగిందన్నారు. దక్షిణ భారత దేశంపై పట్టు సాధించడమే ఈ ఆపరేషన్ లక్ష్యమని ఆయన ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు గరుడ పేరుతో ఆపరేషన్ ప్రారంభమైందని ఆయన తెలిపారు. కర్ణాటకకు కువమార పేరును ఖరారు చేశారని,అదే విధంగా కేరళ, తమిళనాడులకు రావణగా పేరు పెట్టారన్నారు. సంస్కృతిని వేరు చేయకుండా పేర్లు పెట్టడం జరిగిందని, చిన్న బిడ్డ అయిన ఆంధ్రప్రదేశ్‌ను కబ్జా చేసేందుకు జాతీయ పార్టీ బిజెపి చేస్తున్న కుట్ర వివరాలు ఇప్పుడిప్పుడే బాహ్య ప్రపంచానికి తెలుస్తోందన్నారు. 2017 లో ఢిల్లీ వెళితే జాతీయ పార్టీ అనుబంధ సంస్థ మిత్రుల ద్వారా ఈ విషయాలు తెలిశాయని వివరించారు.

కళ్యాణ్‌జీ అనే మిత్రుడి ద్వారా తనకు ఈ విషయాలు తెలిసాయని తెలిపారు. ఇదే వ్యక్తి జాతీయ పార్టీలో స్లీపర్ సెల్‌గా పనిచేస్తున్నారన్నారు. ఇద్దరు కీలకమైన వ్యక్తులకు కూడా ఈ ఆపరేషన్‌లో



ప్రమేయముందని, వారిలో కీలకమైన వ్యక్తిని గురుగా పిలుచుకుంటారని చెప్పారు. రాజ్యాంగబద్ధంగా పదవులలో వున్నవారు ఈ వ్యూహాన్ని అమలు చేస్తారని, ఏ.పి కి సంబంధించి మరో ముఖ్య పార్టీ నేతలుకూడా పాలకపక్షాన్ని టార్గెట్ చేశారన్నారు.

బీసీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: ఓబీసీ రిజర్వేషన్ల అమలులో క్రీమీ లేయర్ నిబంధనను తొలగించే ఆలోచనేదీ కేంద్ర ప్రభుత్వానికి లేదని సామాజిక న్యాయ శాఖ మంత్రి కృష్ణపాల్ గుర్జర్ గురువారం రాజ్యసభలో వెల్లడించారు. ఓబీసీలలో క్రీమీ లేయర్ కేటగిరికి ఆదాయ పరిమితిని ఏడాదికి 6 లక్షల నుంచి 8 లక్షల వరకు పెంచాలని నేషనల్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కమిషన్ సిఫార్సు చేసిందా అన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రశ్నకు ఆయన లేదని చెప్పారు. ఓబీసీ రిజర్వేషన్లలో క్రీమీ లేయర్ నిర్ధారణ కోసం వినియోగదారుల ధరల సూచీని ప్రాతిపదికగా చేసుకుని 2013లో ఎలాగైతే ఆదాయ పరిమితిని ఏడాదికి 6 లక్షల రూపాయలకు ప్రభుత్వమే నిర్ణయం తీసుకుందో ఆ ప్రాతిపదికనే ప్రస్తుత ప్రభుత్వం ఆదాయ పరిమితిని ఏడాదికి 8 లక్షల రూపాయలకు పెంచినట్లు మంత్రి తెలిపారు. ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే ఓబీసీలలో క్రీమీ లేయర్ పరిమితిని తొలగించి రిజర్వేషన్లను అమలు చేయాలని ఓబీసీ నాయకులు, సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న విషయం వాస్తవమేనా అన్న మరో ప్రశ్నకు మంత్రి అవునని సమాధానమిచ్చారు. క్రీమీ లేయర్ నిబంధనను తొలగించాలంటూ ఓబీసీ నాయకులు, సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని తెలిపారు. అయితే ఇందిరా సహానీ, ఇతరులు భారత ప్రభుత్వం మధ్య నడిచిన కేసుపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించాలనే ప్రభుత్వం క్రీమీ లేయర్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

అభయారణ్యాల్లోని ఆదివాసీల వివరాల్లేవు

భారతదేశంలోని పెద్దపులుల అభయారణ్యాల్లో నివసించే ఆదివాసీలు, ఇతర అరణ్యవాసుల వివరాలేవీ తమ వద్ద అందుబాటులో లేవని ఆదివాసీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి సుదర్శన్ భగత్ వెల్లడించారు. విజయసాయి రెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. వన్యప్రాణుల అభయారణ్యాలుగా గుర్తించిన ప్రాంతాలు క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లుగా అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ గుర్తించిన నేపథ్యంలో పులుల అభయారణ్యాలలో నివసించే ఆదివాసీలు, ఇతరుల అటవీ హక్కుల చట్టం కింద వారి హక్కులను పరిరక్షించాల్సిన విషయం వాస్తవమేనా అన్న ప్రశ్నకు మంత్రి అవునన్నారు.




రూల్స్ ప్రకారం ఉంటే
అనుమతించాల్సిందే!

- గొడవలు ఆపేందుకూ నిబంధనలున్నాయి • విచక్షణ బట్టి నిర్ణయాలు • అవిశ్వాస తీర్మానాలు అలా కాదు
- ఖచ్చితంగా రూల్స్ ప్రకారం పోవాల్సిందే • లోక్‌సభ మాజీ స్పీకర్ల మనోగతం

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ ప్రతినిధి: లోక్‌సభలో అయిదు రోజులుగా జరుగుతున్న అవిశ్వాస తీర్మానాల హైడ్రామా ఉభయసభల మీద దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్నది. అవిశ్వాస తీర్మాల యోగ్యతను నిర్ణయించడానికి వీలు కుదరని పరిస్థితి సభలో నెలకొన్నట్లు స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రతిరోజు వాయిదా వేస్తున్నారు. అటు తెలుగుదేశం, ఇటు వైకాపా చెరొక అవిశ్వాస తీర్మానం ఇవ్వడంతో ఈ అంశం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఏరోజుకారోజు సభలో తెరాస, అన్నాడీఎంకె సభ్యులు ప్లకార్డులతో సభలో నిలబడి నినాదాలు ఇస్తుండటంతో స్పీకర్ సభ ఆర్డర్‌లో లేదంటూ వాయిదా వేస్తున్నారు. అయితే ఇందులోని పరమార్థం ఏమిటన్నదాని మీదే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. ఈ నేపథ్యంలో ఇద్దరు మాజీ స్పీకర్లు శివరాజ్ పాటిల్, సోమనాథ్ చటర్జీలు ఈ అంశం మీద ఎలాంటి అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారన్నది ప్రాముఖ్యాంశంగా మారింది. నోటీసు గనక నిబంధనల ప్రకారం ఉండి, యాభయ్ మంది సభ్యుల మద్దతు ఉంటే స్పీకర్ తప్పనిసరిగా ఆ తీర్మానాన్ని చర్చకు చేపట్టాల్సి ఉంటుందని శివరాజ్ పాటిల్ స్పష్టం చేశారు. వాయిదా తీర్మానాల విషయంలో స్పీకర్ తన విచక్షణ ఉపయోగించి ఆమోదించడమో లేదా తిరస్కరించడమో చేయవచ్చని, అవిశ్వాస తీర్మానాల విషయంలో మాత్రం స్పీకర్ తన విచక్షణతో నిర్ణయం చేసే అవకాశమే లేదని, తప్పకుండా నిబంధనల ప్రకారమే పోవాల్సి ఉంటుందని ఆయనన్నారు. 1991-96 మధ్య ఆయన లోక్‌సభ స్పీకర్‌గా పనిచేశారు. అవిశ్వాస తీర్మానం పార్లమెంటరీ ఆయుధమని, అది సభ్యుల హక్కులకు సంబంధించినదని, అదే సమయంలో ప్రభుత్వం పార్లమెంటుకు జవాబుదారీగా ఉండేలా ఉపకరించే సాధనమని ఆయనన్నారు. సభలో యాభయ్ మంది సభ్యులు లేచి నిలబడి ఆమోదం తెలిపితే ఇక దాన్ని చర్చకు అనుమతించకుండా ఆపే శక్తి ఎవ్వరికీ లేదన్నారు. గతంలో అత్యధిక తీర్మానాలు ఓటమి చెందాయన్నారు. అవిశ్వాస తీర్మానం మీద చర్చలో సభ్యులు ప్రభుత్వ



నిర్ణయాలకు సంబంధించిన ఏ అంశం మీదనైనా మాట్లాడొచ్చన్నారు. అలాగే ప్రతిపక్షసభ్యులు లేవనెత్తిన అంశాలకు ప్రభుత్వం తగిన సమాధానాలిచ్చుకునే వెసులుబాటు కూడా ఈ తీర్మానంమీద చర్చలో లభిస్తుందని వివరించారు. అందువల్ల ఇతర అంశాల మీద నిరసనలకు దిగుతున్న సభ్యులు ఈ చర్చలో పాల్గొని తమ అంశాలను లేవనెత్తి ప్రభుత్వాన్ని ప్రశ్నించవచ్చని పాటిల్ చెప్పారు. ఇక మరో మాజీ స్పీకర్ సోమనాథ్ చటర్జీ కూడా ఇలాంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేశారు. ఆయన 2004-09 మధ్య కాలంలో స్పీకర్‌గా వ్యవహరించారు. ఒక్కసారి అవిశ్వాస తీర్మానాన్ని నిబంధనల ప్రకారం ప్రవేశపెట్టాక, ప్రభుత్వ బలాబలాలతో నిమిత్తం లేకుండా దాన్ని చర్చకు చేపట్టక తప్పదని, నిరాకరించడానికి ఎలాంటి అవకాశం లేదని ఆయనన్నారు. నిబంధనలకు అనుగుణంగా ఉన్న



తీర్మానాన్ని ఆమోదించాలి, వెంటనే చర్చకు పెట్టి, ఆ తర్వాత ఓటింగు పెట్టాల్సి ఉంటుందని అన్నారు. ఇందుకోసం సభలో ఇతరత్రా అన్ని కార్యకలాపాలను ఉపసంహరించుకోవాల్సి ఉంటుందన్నారు. తీర్మానాన్ని ఆమోదించాక, ఇక ఆ రోజు జరపాల్సిన సభా కార్యక్రమాల కన్నా ఈ తీర్మానమే అత్యంత ప్రధానమవుతుందన్నారు. ఆ సమయంలో ఎవరైనా కొందరు సభ్యులు నిరసనలకు దిగి, సభ ఆర్డర్‌లో లేకపోతే ఏమి చేయాలన్న విషయం ప్రస్తావిస్తూ, అలాంటి సభ్యుల విషయంలో ఏమి చెయ్యాలో కూడా నిబంధనలున్నాయన్నారు. ఈ నేపథ్యంలో అవిశ్వాస తీర్మానాల నోటీసులు ఇచ్చినప్పుడు వాటిని చేపట్టకుండా సభలోగొడవగా ఉందని వాయిదాలు వేయడంలో ఎలాంటి ఔచిత్యం లేదని ప్రతిపక్షసభ్యులు అంటున్నారు.

ప్రజాస్వామ్యానికి ముప్పు

- కొన్ని పార్టీలను మా మీద ప్రయోగిస్తున్నారు • రేపు వారికి ఇదే గతి పట్టొచ్చు • అవిశ్వాసంపై తెలుగుదేశం నేతల ఆవేదన • పారిశుద్ధ్య కార్మికుడి వేషంలో ఎంపీ శివప్రసాద్ • మోడీని జనం ఊడ్చేస్తారని హెచ్చరిక

(న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ)

అవిశ్వాస తీర్మానంపై చర్చ జరగకుండా కొన్ని పార్టీలను తమపై ప్రయోగిస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఆరోపించింది. ఈ మేరకు తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత వై.ఎస్. చౌదరి (సుజనా) తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. అధికార బీజేపీ ఒకట్రెండు రాజకీయ పార్టీలను ప్రయోగించి, అవిశ్వాస తీర్మానంపై చర్చ జరగకుండా చేస్తోందని దుయ్యబట్టారు. ఆయా పార్టీలు వాస్తవాన్ని గ్రహించి తమకు సహకరించాలని, లేదంటే రేపు వారికి కూడా ఇదే గతి పడుతుందని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించకపోతే అందరూ ప్రమాదంలో పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం కూడా అవిశ్వాస తీర్మానాన్ని స్వీకరించకుండా సభను వాయిదా వేయడంతో సుజనా మధ్యాహ్నం తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మరీ ఆవేదన వెళ్లగక్కారు. లోక్‌సభ స్పీకర్ అనుసరిస్తున్న వైఖరిని తప్పుబట్టారు. ''అవిశ్వాస తీర్మానాన్ని చర్చకు స్వీకరిస్తే ఏమవుతుంది? కేవలం చర్చ మాత్రమే జరుగుతుంది. అంతకు మించి ఏమీ కాదు. దీంతో ప్రభుత్వమేమీ పడిపోదు. వారికి కూడా ఈ విషయం తెలుసు'' అని సుజనా వ్యాఖ్యానించారు. పార్లమెంటు నడుస్తోంది కాబట్టి తాము ఎన్ని మార్గాల్లో ప్రయత్నించాలో అన్ని మార్గాల్లోనూ ప్రయత్నిస్తున్నామని, ఎక్కడా పద్ధతి మరచి వ్యవహరించడం లేదని అన్నారు. సభను గందరగోళపరిచే సభ్యులను ఒకటి లేదా రెండు రోజులు సస్పెండ్ చేయవచ్చని, ఈ మేరకు స్పీకర్‌కు విచక్షణాధికారం కూడా ఉందని ఆయనన్నారు. ఈ సందర్భంగా విభజన చట్టం ఆమోదించేసమయంలో



సొంత పార్టీ ఎంపీలను సైతం నాటి స్పీకర్ మీరాకుమార్ సస్పెండ్ చేసిన ఉదంతాలను ఆయన గుర్తు చేశారు. గురువారం సభ వాయిదాపడ్డ వెంటనే లోక్‌సభ స్పీకర్‌ను కలిశామని సుజనా చెప్పారు. ''అవిశ్వాస తీర్మానంపై చర్చకు అనుమతించాలని విజ్ఞప్తి చేయగా, సభలో సభ్యులు ఎంతమంది ఉన్నారో కనిపించడం లేదని ఆమె బదులిచ్చారు. నిజానికి సమయం ఇచ్చి సభ్యులను లెక్కించవచ్చు. కానీ ఆమె ఆ ప్రయత్నమే చేయలేదు. ఆమె స్పందన కూడా సానుకూలంగా లేదు'' అని సుజనా ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు ఒక దేవాలయం వంటిదని, అక్కడే తమకు న్యాయం జరగనప్పుడు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు. అవిశ్వాస తీర్మానం చాలా అరుదుగా వస్తుందని, ఈ సందర్భంగా సభను సజావుగా నిర్వహించాల్సిన బాధ్యత స్పీకర్‌పై ఉందని సుజనా చౌదరి అన్నారు. ఈ క్రమంలో మిగతా పార్టీలు కూడా అర్థం చేసుకుని సహకరించాలని అన్నారు. తాను పార్లమెంటరీ పార్టీ నేతగా మిగతా పార్టీల పార్లమెంటరీ నేతలను కలిశానని, సహకరించాలని కోరానని చెప్పారు. కొందరు తమ అధినేతలను సంప్రదించి చెబుతామన్నారని తెలిపారు. అన్ని పార్టీల అధినేతలను తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు స్వయంగా కలవాల్సిన అవసరం లేదని అన్నారు. అన్నాడీఎంకే, టీఆర్ఎస్ పార్టీలు సైతం తమ అవిశ్వాస తీర్మానం సబబు అనుకుంటే సహకరించాలని సుజనా చౌదరి వ్యాఖ్యానించారు. రేపు వారికి కూడా ఇలాంటి పరిస్థితి ఎదురుకావొచ్చునని అన్నారు.



'స్వచ్ఛ భారత్ కాదు, స్వచ్ఛ మోడీ కావాలి'

పార్లమెంటు ఆవరణలోని మహాత్మ గాంధీ విగ్రహం వద్ద ప్రతిరోజు మాదిరిగానే తెలుగుదేశం పార్టీ ఎంపీలు ప్లకార్డులు పట్టుకుని ధర్నా చేశారు. ప్రతిరోజూ సరికొత్త వేషధారణతో, ఏదో ఒక కొత్త సందేశాన్ని కళారూపం ద్వారా చాటుతున్న చిత్తూరు ఎంపీ శివప్రసాద్, గురువారం పారిశుద్ధ్య కార్మికుడి వేషంలో పార్లమెంటుకు వచ్చారు. ధర్నా చేస్తున్న తోటి తెలుగుదేశం పార్టీ ఎంపీలతో కలిసి ఆయన ఓ స్కిట్ ప్రదర్శించారు. తాను పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు బహిష్కరిస్తున్నానని చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని టార్గెట్ చేస్తూ.. ''చెత్త పేరుకుంటే పేరుకుపోనీ.. ఆయన చెప్పే నీతులు ఎదుటివారి కోసమే కదా.. స్వచ్ఛభారత్ మిషన్ అంటూ గ్రామాలు శుభ్రంగా ఉండాలంటారు. వ్యక్తిగత మరుగుదొడ్లు కావాలంటా రు. కానీ ఆయన మనసు నిండా ద్వేషం ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అన్యాయం చేయాలన్న దురుద్దేశం ఉంది. దుర్బుద్ధితో మోడీ మనసు నిండా చెత్త పేరుకుపోయింది. ఇప్పుడు కావాల్సింది స్వచ్ఛ భారత్ కాదు-స్వచ్ఛ మోడీ'' అని శివప్రసాద్ ప్రదర్శించారు.

దేశంలోని అన్ని రాష్ట్రాలనూ ఒకేలా చూడడం లేదని, ముఖ్యంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రత్యేకంగా చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ''ఆయన శుభ్రంగా ఉంటే సరిపోతుందా.. మనసు కూడా స్వచ్ఛంగా ఉండాలి.

మన్ కీ బాత్ అంటారు. జనం మనసులో మాట నిజంగా మీకు వినిపిస్తుందా? ప్రత్యేక హోదా ఇవ్వండి. లేదంటే మీరు చెత్తను ఊడ్చి పడేయమంటారు కదా.. అలాగే జనం మిమ్మల్నే ఊడ్చి పడేస్తారు'' అని తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు.



స్పీకర్ సుమిత్రా మహాజన్‌తో టీడీపీ ఎంపీలు

ఐదో సారీ..!

- లోక్‌సభలో టీఆర్ఎస్, అన్నాడీఎంకె ఎంపీల ఆందోళన • సభ సజావుగా లేదని అవిశ్వాసం చేపట్టని స్పీకర్
- ఆర్డర్‌లో ఉంటేనే అవిశ్వాసం చేపట్టాలి: అనంత్‌కుమార్ • ఏపీకి పదేళ్లు ప్రత్యేక హోదా ఇవ్వాలి: రాజ్యసభలో సీఎం రమేష్

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: అవిశ్వాస తీర్మానానికి మోక్షం కలగడం లేదు. వరుసగా అయిదో రోజు కూడా అవిశ్వాస తీర్మానం నోటీసు ముందుకు కదల్లేదు. లోక్‌సభ వెల్‌లో అన్నాడిఎంకె, టిఆర్ఎస్ ఎంపీల ఆందోళనతో సభా కార్యక్రమాలు స్తంభించిపోయాయి. గురువారం పార్లమెంటు సమావేశాలు ఉదయం 11గంటలకు ప్రారంభంకాగానే విపక్షాల ఆందోళనతో క్షణాల వ్యవధిలోనే లోక్‌సభ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. తిరిగి సభ ప్రారంభం కాగానే స్పీకర్ సుమిత్రా మహాజన్ పలు వాయిదా తీర్మానాలను తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అనంత్‌కుమార్ కు మాట్లాడే అవకాశం కల్పించారు. అవిశ్వాస తీర్మానం సహా అన్ని అంశాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అనంత్‌కుమార్ లోక్‌సభలో స్పష్టం చేశారు. ప్రభుత్వం అన్ని అంశాలపై చర్చకు సిద్ధంగా ఉందని తెలిపారు. విపక్ష సభ్యులు ఆందోళన విరమించి సభ సక్రమంగా జరిగేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చోవాలని కోరారు. పదే పదే అవిశ్వాస తీర్మానాన్ని తెస్తున్నారని, అయితేసభ సజావుగా జరిగితేనే దాన్ని చేపట్టాలని సూచించారు. అనంతరం స్పీకర్ సుమిత్రా మహాజన్ టిఆర్ఎస్, అన్నాడిఎంకె ఎంపీల ఆందోళనల మధ్యనే అవిశ్వాస తీర్మానాలకు సంబంధించిన నోటీసులను లోక్‌సభలో చదివి వినిపించారు.

టీడీపీ ఎంపీ తోటనరసింహం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వైవి.సుబ్బారెడ్డి అవిశ్వాస తీర్మానాలను ఇచ్చారని ఆమె సభకు తెలిపారు. ఆ వెంటనే, అవిశ్వాస తీర్మానాలకు మద్దతుగా సభలో కాంగ్రెస్, టిఎంసి, వామపక్షాలు, ఆర్జేడీ, ఆమ్ ఆద్మీ పార్టీ, సమాజ్‌వాదీ, ఎంఐఎం పార్టీల ఎంపీలు లేచి నిల్చున్నారు. అయితే సభ సజావుగా ఉంటే దీనిపై తదుపరి చర్యలు చేపడతామని ఆమె ప్రకటించారు. అవిశ్వాస తీర్మానాన్ని అనుమతించాలా లేదా అనే దానికి మద్దతిస్తున్న 50 మంది ఎంపీలు తమ తమ స్థానాల్లో నిలబడితే లెక్కించాల్సి ఉందన్నారు. అయితే అదే సమయంలో టిఆర్ ఎస్, అన్నాడిఎంకె పార్టీలు వెల్‌లో ఆందోళన కొనసాగించాయి. కావేరి నదీ జలాల బోర్డు ఏర్పాటు చేయాలని అన్నాడిఎంకె ఎంపీలు, రిజర్వేషన్ల కోటా పెంచాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి వ్యవసాయానికి అనుసంధానం చేయాలని నినాదాలు చేశారు. స్పీకర్ సుమిత్రా మహాజన్ , వారిని తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చోవాలని ఆమె పదే పదే విజ్ఞప్తి చేశారు. కనీసం తనకు ఎంపీలెవరూ కనిపించడం లేదన్నారు. తీర్మానానికి మద్దతిస్తున్న ఎంపీలను లెక్కించాల్సి ఉందని, వెల్‌లో ఉన్న సభ్యులు కూర్చోవాలని కోరారు. అయినా వెల్‌లో నిరసన వ్యక్తంచేస్తున్న టిఆర్ఎస్, అన్నాడిఎంకె సభ్యులు పట్టించుకోలేదు. దాంతో సభ కార్యక్రమాలు సజావుగా నడిచే పరిస్థితి లేనందున అవిశ్వాస తీర్మానాన్ని చేపట్టలేమని స్పీకర్ ప్రకటించారు. అనంతరం సభను శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

అవిశ్వాసానికి మళ్లీ నోటీసులు

అవిశ్వాస తీర్మానంపై టిడిపి, వైఎస్సార్సిపిలు ఆరోసారి స్పీకర్ కు నోటీసు ఇచ్చాయి. తమ అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగేలా చర్యలు తీసుకోవాలని రెండు పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. వైఎస్సార్‌సీపీ తరుపున ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, టిడిపి తరుపున ఎంపీ తోటనరసింహం అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చారు. అవిశ్వాస సమయంలో ఎంపీలంతా విధిగా హాజరై మద్దతుగా నిల్చోవాలని విప్ కూడా జారీచేశారు.

ఏపికి పదేళ్ల పాటు ప్రత్యేక హోదా ఇవ్వాలని టిడిపి ఎంపీ సీఎం రమేష్ రాజ్యసభలో డిమాండ్ చేశారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఆ సమయంలో మీరు (వెంకయ్య నాయుడు) సైతం ఏపికి పదేళ్లు ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరారన్నారు. నాలుగేళ్లు గడిచినా హామీ అమలు కాలేదన్నారు. దీనిపై చర్చ జరగాలని డిమాండ్‌చేశారు. ఏపీ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఏపీకి రాజధాని లేదని, తలసరి ఆదాయం తక్కువగా ఉందన్నారు.

రిజర్వేషన్లపై అదే పట్టు

- మెట్టు దిగని తెరాస ఎంపీలు

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : బడుగు బలహీన వర్గాల కోసం రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని, రిజర్వేషన్ల అధికారాన్ని రాష్ట్రాలకే ఇవ్వాలని బడ్జెట్ సమావేశాలు పునఃప్రారంభమైన నాటి నుంచి చేస్తున్న ఆందోళనను మూడో వారమూ తెరాస విరమించలేదు. రోజులాగే పార్లమెంట్ ప్రాంగణంలో నిరసన చేపట్టారు ఆ పార్టీ ఎంపీలు. అనంతరం విజయ్ చౌక్‌లో మీడియాతో మాట్లాడుతూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. కేంద్రం దిగి వచ్చే వరకూ తమ ఆందోళననను ఆపేదే లేదని పార్లమెంట్ సభ్యులు వినోద్ వెల్లడించారు. మా ఆందోళనను సాకుగా చూపి అవిశ్వాస తీర్మానం మీద చర్చ జరపకుండా మమ్మల్ని దోషులను చేస్తున్నారని ఎంపీ సీతారాం నాయక్ ఆరోపించారు.

పది మాసాల నుంచి కాలయాపన.... ఎంపీ వినోద్ కుమార్

మూడు వారాలుగా ఆందోళన చేస్తూనే ఉన్నాము. అయినా ఎన్డీయే చర్చకు అనుమతివ్వడం లేదు. పది మాసాల నుంచి కేంద్రం కాలయాపన చేస్తూ వస్తోంది. ఇప్పటి వరకూ ఎలాంటి స్పందన లేదు. బుధవారం స్పీకర్ సుమిత్రా మహాజన్‌ని కలిసి మా డిమాండ్లు విన్నవించాం. మధ్యప్రదేశ్ రెండుగా విడిపోయినప్పుడు కూడా ట్రైబల్స్ ఎక్కువగా ఉన్నారని రిజర్వేషన్ల శాతాన్ని పెంచారు. ఇప్పుడు మీ సమస్యను కూడా పరిశీలిస్తామని స్పీకర్ చెప్పారు.



అద్వానీ దృష్టికి కూడా మా సమస్యను తీసుకెళ్లాము.

కేంద్రం మమ్మల్ని బూచిగా చూపిస్తోంది... సీతారాం నాయక్

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లపై పోరాడడం మా హక్కు. రిజర్వేషన్ల శాతంలో తేడా ఉంది. అందుకే అడుగుతున్నాం. మేము సభలో రిజర్వేషన్ల మీద ఆందోళన చేపడుతున్నామని అవిశ్వాస తీర్మానాన్ని చర్చకు రానివ్వడం లేదా అనే దాని మీద సమాధానం చెప్పాలి. మమ్మల్ని ఎందుకు దోషులుగా నిలబెడుతున్నారు. రాష్ట్రాల ప్రాతిపదికన మేం రిజర్వేషన్లు కోరుతున్నాము. కొత్తగా ఏర్పడిన తెలంగాణాకు తప్పకుండా రిజర్వేషన్ల అధికారాన్ని ఇవ్వాల్సిందే. కేంద్రం మమ్మల్ని బూచిగా చూపిస్తోంది.



ఎదురు దాడికి
కాషాయతంత్రం

- ప్రతి వ్యూహాలతో సిద్ధపడుతున్న బీజేపీ
- ఏపీ పార్టీల తీరును ఎండగట్టాలని నిర్ణయం



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: ప్రత్యేకహోదా సహా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారతీయ జనతా పార్టీ ఏమీ ఇవ్వలేదంటూ తెలుగుదేశం పార్టీ సహా పలు పార్టీలు చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీజేపీ నిర్ణయించింది. ఈ మేరకు ఎదురుదాడి చేసేందుకు స్క్రిప్టు సిద్ధం చేస్తున్నట్టు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఎన్నికల్లో లబ్ధి కోసం బీజేపీని రాష్ట్ర ప్రజల ముందు దోషిగా నిలబెట్టిన రాజకీయ పార్టీల అసలు రంగు బయటపెట్టేందుకు సమాయత్తమవుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏమిచ్చారో చెబుతూ ఇప్పటికే ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు పలుమార్లు గణాంకాలు విడుదల చేశారు. అయితే కేవలం గణాంకాలతో ప్రజలు సంతృప్తి చెందరని గ్రహించిన అధినేతలు, భావోద్వేగాలతోనే ప్రజల్లోకి చొచ్చుకెళ్లవచ్చని భావిస్తున్నారు. హోదా సెంటిమెంట్‌కు డెవలప్‌మెంట్‌తోనే సమాధానం చెబుతానన్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్ ఈ కసరత్తులో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలుస్తోంది. ఈక్రమంలో సభలోనే ధీటైన జవాబివ్వాలని కూడా పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే అవిశ్వాస తీర్మానాన్ని చర్చకు స్వీకరించి, ఆ సందర్భంగా జవాబివ్వాలా లేక, వేరే రూపంలో సభలో ప్రకటన చేయాలా అన్న విషయంపై ఇంకా స్పష్టత రాలేదని చెబుతున్నారు. ఏదేమైనా జవాబు కోసం మొత్తం ఆరుగురు సీనియర్లు సిద్ధపడుతున్నారని తెలుస్తోంది. బీజేపీ ఇవ్వలేదని ప్రచారం చేస్తున్నవాటిలో ప్రత్యేక హోదాకు బదులుగా ప్యాకేజి ఇచ్చామని, ఆ ప్యాకేజీ బహు బాగు అంటూ కీర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే ఇప్పుడు యూ-టర్న్ తీసుకున్నారని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీఎల్ నరసింహారావు గతంలోనే అన్నారు.

సోషల్ మీడియా వార్

ఇదే సమయంలో బీజేపీ నేతలు ఏం చెప్పినా వాటికి మీడియాలో అంతగా ప్రాధాన్యత దక్కడం లేదని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజల్లోకి బలంగా తమ సందేశాన్ని పంపించే ప్రత్యామ్నాయ వ్యవస్థలపైనా దృష్టి సారించారు. ఇందులో భాగంగా సామాజిక మాధ్యమాల్లో బీజేపీ ఇప్పటికే ప్రచారపర్వం మొదలుపెట్టింది. పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం, పన్ను రాయితీలు, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు సహా అనేకాంశాలను ప్రస్తావిస్తూ గణాంకాలను అందులో పొందుపరిచింది. అలాగే నిజం ఎప్పటికీ అబద్ధమాడదు అని అర్థం వచ్చే క్యాప్షన్‌ను కూడా జోడించింది. సామాజిక మాధ్యమాల్లో జరిగే ఈ ప్రచారం కూడా కొన్ని వర్గాల వరకే పరిమితం అవుతుందని నేతలు భావిస్తున్నారు. తెలుగు టీవీ ఛానెళ్లు, పత్రికల్లో అత్యధికం తెలుగుదేశం పార్టీ వంతపాడతాయని, తమ వాదన ప్రజల్లోకి తీసుకెళ్లే మరో ప్రత్యామ్నాయ వేదిక కూడా అవసరమని నేతలు భావిస్తున్నారు.



కౌంటర్ ఆపరేషన్

కేవలం ధీటుగా జవాబివ్వడంతోనే సరిపెట్టకుండా తమను రాజకీయంగా రాష్ట్రంలో ఎదగకుండా అడ్డుకుంటున్న పార్టీలను దెబ్బతీసే ప్రతివ్యూహాలను సైతం సిద్ధం చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఇన్నాళ్లూ బీజేపీకి అసలు ఉనికే లేని రాష్ట్రాల్లో కూడా స్థానిక ప్రాంతీయ పార్టీలను కలుపుకుని, సరికొత్త రాజకీయ తంత్రాలను అమలు చేస్తూ దూసుకుపోతున్న బీజేపీ దక్షిణాది రాష్ట్రాల విషయంలోనూ పావులు కదుపుతోంది. తమిళనాట ఒక రాజకీయ పార్టీని పూర్తిగా తమ చెప్పుచేతల్లో ఉండేలా నియంత్రించగల్గుతోంది. కర్ణాటకలో సొంతంగా అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ఒక్కో రాష్ట్రం కోసం ఒక్కో వ్యూహాన్ని అమలు చేయాలని, ప్రతి వ్యూహానికి ఒక పేరు పెట్టి లక్ష్యం సాధించేవరకు నిర్విరామంగా శ్రమించాలని పార్టీ శ్రేణులకు సంకేతాలు పంపినట్టు తెలుస్తోంది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో ఎలాంటి వ్యూహం అమలు చేస్తారన్నదే అందరికీ ఆసక్తి రేపుతోంది. ఇన్నాళ్లూ స్నేహం ముసుగులో తమతో కలిసుండి, ఒక్కసారిగా తమను దోషిగా చిత్రీకరిస్తున్న తెలుగుదేశం పార్టీపై కక్ష సాధింపు ఉంటుందని ప్రచారం జరుగుతోంది. అయితే నేరుగా తమ చేతికి మట్టి అంటకుండా, మూడో వ్యక్తి ప్రమేయంతో దెబ్బతీయవచ్చని చెప్పుకుంటున్నారు. దీనిపై పార్టీ వర్గాలు నోరుమెదపనప్పటికీ, ఈ తరహా ఎత్తుగడల్ని వేర్వేరు చోట్ల బీజేపీ గతంలో అమలుపరిచింది. నయానో, భయానో అవతలివారిని లొంగదీసుకుని, తమ దారికి తెచ్చుకోవడంలో నేటి బీజేపీ అధినాయకత్వం ఆరితేరింది. అలాంటి బీజేపీకి ఏపీలో రాజకీయ పార్టీలని దారిలోకి తేవడం పెద్ద కష్టం కాదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని నడిపేది మొత్తం కాంట్రాక్టర్లేనని, వారిని దారిలోకి తెచ్చుకోవడం పెద్ద కష్టం కాదని కేంద్రంలో కీలక మంత్రి ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. దీన్ని బట్టి చూస్తుంటే ఏపీలో బీజేపీ గేమ్ ప్లాన్ అమలు చేయడానికి సమయం ఆసన్నమైందని తెలుస్తోంది.

సుష్మపై కాంగ్రెస్ ప్రివిలేజ్ మోషన్!

- ఇరాక్‌లో భారతీయుల మృతి ప్రకటనపై సీరియస్
- సభను పలుమార్లు తప్పుదోవ పట్టించారని ఆరోపణ

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: ఇరాక్‌లో ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు అపహరించిన 39 మంది భారతీయులు మృతిచెందారని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుష్మాస్వరాజ్ చేసిన ప్రకటనపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇంతకాలం వారంతా జీవించే ఉన్నారని, సురక్షితంగా ఉన్నారని ప్రకటనలు చేస్తూ సభను, దేశాన్ని తప్పుదోవపట్టించారని ఆ పార్టీ నేతలు ఆరోపించారు. పంజాబ్‌కు చెందిన కాంగ్రెస్ నేతలు అంబికా సోని, ప్రతాప్ సింగ్ బజ్వా విదేశాంగ మంత్రి తీరును తప్పుబట్టారు. రాజ్యసభలో తాము కాలింగ్ అటెన్షన్ మోషన్ ప్రవేశపెట్టిన ప్రతి సందర్భంలో ఐసిస్ ఉగ్రవాదుల చేతిలో బందీలుగా ఉన్న 39 మంది భారతీయులు సురక్షితంగా ఉన్నారని సుష్మ తప్పుదోవపట్టించారని ఆరోపించారు. 2014 నుంచి ఇదే తీరు అనుసరించారు తప్ప వాస్తవ పరిస్థితిని తెలుసుకునే ప్రయత్నం చేయలేదని దుయ్యబట్టారు. నిజానికి తన సోర్సుల ద్వారా భారతీయులందరూ చనిపోయారని చెప్పినప్పటికీ, సుష్మ తనకు 6 సోర్సుల ద్వారా సమాచారం ఉందని, అందరూ సురక్షితంగా ఉన్నారని నమ్మబలికినట్టు అంబికా సోనీ తెలిపారు. కానీ చివరకు తన సోర్సు ద్వారా అందిన సమాచారమే నిజమైందని ఆమె వ్యాఖ్యానించారు. అపహరణకు గురైన భారతీయులతో సుష్మ సోర్సులు నేరుగా మాట్లాడగలిగారా? లేదా వారు బతికే ఉన్నారని చెప్పడానికి వీడియో టేపుల వంటి ఆధారాలేమైనా ఉన్నాయా? కనీసం ఫోన్ ఆడియో టేపులైనా ఉన్నాయా? అని అంబికా సోని ప్రశ్నించారు.

2014 జూన్ నెలలో ఇరాక్‌లోని మోసుల్ పట్టణం ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదుల వశమైనప్పుడు అక్కడ కార్మికులుగా పని చేస్తున్న 40 మంది భారతీయులను అపహరించారని, 2015లో వారిలో నుంచి హర్జిత్ మాసి అనే వ్యక్తి తప్పించుకుని వచ్చాడని ఆమె అన్నారు. తప్పించుకుని బయటపడ్డ వ్యక్తి స్వయంగా మిగతా 39 మందిని ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు హతమార్చినట్టు వెల్లడించాడని గుర్తుచేశారు. బందీగా మారి, తప్పించుకుని వచ్చిన వ్యక్తి చెప్పిన మాటలపై విశ్వాసం లేకుండా, తనకు బలమైన ఆధారాలు లభించేవరకు మిగతా వారంతా బతికే ఉన్నారని వాదించడం యావద్దేశాన్ని తప్పుదోవపట్టించడమేనని అన్నారు. అందుకే తాము సుష్మపై ప్రివిలేజ్ మోషన్ ప్రవేశపెట్టాలని నిర్ణయించుకున్నామని అంబికా సోని తెలిపారు.

క్రీడాప్రభ

విజయోస్తు..

కామన్వెల్త్ అథ్లెట్లకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వీడ్కోలు



న్యూఢిల్లీ: కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజురు కామన్వెల్త్ బృందానికి అభినందనలు తెలిపారు. గోల్డ్‌కోస్ట్ ఈవెంట్‌లో దేశ ప్రజలు గర్వించేలా రాణించాలని అకాంక్షించారు. గురువారం ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో వీళ్లిద్దరు పాల్గొని ప్రసంగించారు. 'నాకు గట్టి నమ్మకం ఉంది. కామన్వెల్త్‌కు వెళ్తున్న ఆటగాళ్లంతా పతకాలు సాధించగల సమర్థులే. ఆర్థికశక్తిగా ఎదుగుతున్న దేశానికి, క్రీడల్లోనూ మంచి పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టాలి' అని రాజ్‌నాథ్ సింగ్ సూచించారు. అనంతరం ఆటగాళ్లతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు. బెంగళూరులో ఉండిపోయిన క్రీడల మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ అనివార్య కారణాల వల్ల ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు. కేవలం పతకాలు సాధించడమే కాకుండా, క్రీడా స్ఫూర్తితో ఆస్ట్రేలియా నుంచి తిరిగిరావాలని హోంశాఖ సహాయమంత్రి కిరణ్ రిజుజు అథ్లెట్లకు పిలుపునిచ్చారు. దేశంలో క్రీడా సంస్కృతిని అభివృద్ధి చేయాలని కోరారు. 2010 ఢిల్లీ గేమ్స్‌లో మనం అగ్రస్థానంలో నిలిచామని, అయితే ఒలింపిక్స్‌లో నిజమైన సవాల్ ఎదురు కానుందని చెప్పారు. ఏప్రిల్ 4-15 మధ్య జరగనున్న గోల్డ్‌కోస్ట్ కామన్వెల్త్ గేమ్స్‌కు మనదేశం నుంచి 222 మంది అథ్లెట్లు పాల్గొంటున్నారు. ఇదిలావుండగా, కామన్వెల్త్ జట్టుతోపాటు వెళ్లేందుకు అదనపు అధికారులకు క్రీడా మంత్రిత్వశాఖ అనుమతి ఇచ్చింది. వీరికయ్యే ఖర్చులను ఆయా జాతీయ క్రీడా సమాఖ్యలే భరించాల్సి ఉంటుంది. ప్రభుత్వం నుంచి ఆర్థికసహాయం లభించదు అని ఐవోఏ అధ్యక్షుడు బాత్రా తెలిపారు. అదేవిధంగా షట్లర్లు పీవీ సింధు, సైనా నెహ్వాల్ తల్లిదండ్రులకు కూడా గోల్డ్‌కోస్ట్ వెళ్లేందుకు అనుమతి ఇచ్చారు.

ఇలవెనిల్‌కు స్వర్ణం



సిడ్నీ: జూనియర్ ప్రపంచకప్ టోర్నీలో ఇండియన్ షూటర్ ఇలవెనిల్ వలవిరన్ మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో స్వర్ణ పతకం సాధించింది. ఈ క్రమంలో ఆమె ప్రపంచ రికార్డును నెలకొల్పింది. 18 ఏళ్ల ఇరవరన్‌కు ఇది రెండో జూ.ప్రపంచకప్. తొలిసారి ఫైనల్ చేరిన ఆమె 249.8 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. మొత్తంగా 631.4 పాయింట్లతో ప్రపంచరికార్డు నెలకొల్పింది. చైనీస్ షూటర్ లిన్ యింగ్ షిన్‌ను ఓడించడం ద్వారా టైటిల్ సాధించింది. శ్రేయా అగర్వాల్, జీనా ఖిట్టా ఇదివరకే పసిడి పతకాలు సాధించారు. కాగా అర్జున్ బబుతా రెండవ జూనియర్ వరల్డ్‌కప్ మెడల్‌ను సాధించాడు. 10 మీటర్ల విభాగంలో అతను కాంస్య పతకం నెగ్గాడు. గతేడాది ఆసియన్ చాంపియన్‌షిప్‌లో ఇతను రజతం సాధించగా, ఈసారి మెరుగైన ప్రదర్శన చేశాడు.

ప్రపంచ కప్‌లో ఆడతా : బ్రావో

చెన్నై: ప్రపంచకప్ టోర్నీకి వెస్టిండీస్ అర్హత సాధించిన నేపథ్యంలో, జట్టులో తన స్థానంపై నమ్మకం ఉందని విండీస్ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో ఆశాభావం వ్యక్తంచేశాడు. 34ఏళ్ల ఈ మాజీ కెప్టెన్ 2014 ఇండియా టూర్ నుంచి వన్డే జట్టుకు దూరమయ్యాడు. చివరిసారిగా 2016లో అబుదాబి మ్యాచ్‌లో జట్టు తరపున ఆడాడు. బుధవారం నాటి మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై ఐదు పరుగుల తేడాతో విజయం సాధించిన యువజట్టుకు అతను అభినందనలు తెలిపాడు. కాగా, బ్రావో ఎక్కువ కాలం జట్టుకు సేవలు అందించలేడు అని ఇటీవల క్రికెట్ వెస్టిండీస్ చైర్మన్ కౌంట్రీ బ్రౌన్ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆల్‌రౌండర్ తోసిపుచ్చాడు.

నా బౌలింగ్‌ను అంచనా వేయలేరు : కుల్దీప్



న్యూఢిల్లీ: భారత క్రికెట్ జట్టులోకి చైనామన్ బౌలర్(ఎడమచేతి మణికట్టు స్పిన్నర్)గా దూసుకొచ్చిన కుల్దీప్ యాదవ్ తన బౌలింగ్‌ను ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్ ఆడటం అంత ఈజీ కాదంటున్నాడు. వీడియోల విశ్లేషణలకు సైతం తన బౌలింగ్ అంతుచిక్కదని ఖరాకండిగా చెబుతున్నాడు. ఒకసారి బంతిని టర్న్ చేసిన తర్వాత అది అవతలి బ్యాట్స్‌మన్‌ను ఆలోచనలో పడేస్తుంది. ఎలా ఆడాలో అప్పటి పరిస్థితిని మాత్రమే బ్యాట్స్‌మన్ డిసైడ్ చేసుకోవాలి. ఇక్కడ వీడియోల ద్వారా నా బౌలింగ్‌ను అంచనా వేయడం కష్టం. అదే నన్ను సక్సెస్ ఫుల్ స్పిన్నర్‌గా నిలిపింది. ఇక మ్యాచ్ పరిస్థితిని బట్టి బౌలింగ్‌ను వేయడం నాకు తెలిసిన విద్య అని కుల్దీప్ పేర్కొన్నాడు.

మళ్లీ ఓడారు

6 వికెట్ల తేడాతో భారత్‌పై ఆసీస్ గెలుపు

- మంధన, గోస్వామి పోరాటం వృథా
- మహిళల టీ 20 ముక్కోణపు సిరీస్



బౌలర్లు ధారాళంగా పరుగులు సమర్పించుకోవడంతో పర్యాటక జట్టుకు విజయం తేలికైంది.

ముంబై: వన్డే సిరీస్‌లో వైట్‌వాష్ అయిన భారత మహిళలకు మరో షాక్ తగిలింది. ముక్కోణపు టీ 20 సిరీస్‌లో భాగంగా ఇక్కడ బార్బోర్న్ స్టేడియంలో ఆస్ట్రేలియాతో జరిగిన తొలి మ్యాచ్‌లో భారత మహిళలు ఆరు వికెట్ల తేడాతో ఘోర పరాజయం చెందారు. వన్డే సిరీస్‌లో 3-0తో ఎదురైన పరాభవానికి ప్రతీకారం తీర్చుకునే అవకాశాన్ని సంక్లిష్టం చేసుకున్నారు. ఫార్మాట్ మారినా ఫలితం మాత్రం మారలేదు. తొలుత టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత మహిళల జట్టు నిర్ణీత ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 152 పరుగులు చేసింది. వైస్‌కెప్టెన్ స్మృతి మంధాన 41 బంతుల్లో 67 పరుగులతో చెలరేగి ఆడటంతో నిర్ణీత ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి భారత జట్టు 152 పరుగుల గౌరవప్రద స్కోరు సాధించింది. ఆసీస్‌పై పొట్టి క్రికెట్‌లో భారత మహిళల జట్టుకిదే అత్యధిక స్కోరు. స్మృతికితోడుగా అనుజా పటిల్(35)లు మాత్రమే మెరవగా, మిథాలీ రాజ్(18), వేదా కృష్ణమూర్తి(15), హర్మన్ ప్రీత్ కౌర్(13)లు నిరాశపరిచారు.
అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన ఆస్ట్రేలియా జట్టు తడబడకుండా గమ్యాన్ని చేరింది. భారత మహిళలు నిర్దేశించిన 153 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ 18.1 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఆసీస్ మహిళల్లో బెత్ మూనీ(45), ఎలైస్ విలానీ (39), మెగ్ లాన్నింగ్(35 నాటౌట్)లు రాణించి జట్టుకు విజయాన్ని అందించారు. గోస్వామి 3 వికెట్లు పడగొట్ట ప్రత్యర్థి శిబిరంలో ఆందోళన రేపినా, మరోవైపు నుంచి ఆమెకు సరైన మద్దతు లభించలేదు. గోస్వామి దెబ్బకు ఒక దశలో ఆసీస్ 29 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. కానీ ఆ తర్వాత భారత బౌలర్లు ధారాళంగా పరుగులు సమర్పించుకోవడంతో పర్యాటక జట్టుకు విజయం తేలికైంది.

ఆసీస్ బ్యాట్స్‌ఉమన్లు 21 బౌండరీలు, ఒక సిక్స్ కొట్టారంటే మన బౌలింగ్ ఎంత పేలవంగా సాగిందో అర్థం చేసుకోవచ్చు. సిరీస్‌లో భాగంగా శుక్రవారం రెండో మ్యాచ్ ఆస్ట్రేలియా- ఇంగ్లండ్ మధ్య జరుగుతుంది.

ఇండియా బ్యాటింగ్

మిథాలి (స్టంప్) హేలీ (బి) గార్డనర్ 18, మంధన (సి) సోఫీ (బి) గార్డనర్ 67, హర్మన్‌ప్రీత్ కౌర్ (సి) సోఫీ (బి) పెర్రి 13, జెమిమా రోడ్రిగ్ (సి) గార్డనర్ (బి) పెర్రి 1, వేద క్రిష్ణమూర్తి (నాటౌట్) 15, అనుజా పాటిల్ (సి) గార్డనర్ (బి) కిమ్మిన్స్ 35, శిఖా పాండే (నాటౌట్)1. మొత్తం స్కోరు 152/5 (20ఓవర్లు)

బౌలింగ్: మేగన్ 4-1-23-0, గార్డనర్ 4-1-22-2, జెస్ జొనాస్సెన్ 20-0-22-0, డెలిస్సా 4-0-38-1, పెర్రి 4-0-31-2, సోఫీ 2-0-15-0.

ఆస్ట్రేలియా బ్యాటింగ్

బెత్ మూనీ (సి) శిఖా పాండే (బి) గోస్వామి 45, హేలీ (బి) గోస్వామి 4, గార్డనర్ (బి) గోస్వామి 15, ఎలిసె విల్లాని (సి-బి) పూనం యాదవ్ 39, మెగ్ లాన్నింగ్ (నాటౌట్) 35, రాచీల్‌హెనెస్ (నౌటౌట్) 12. మొత్తం 156/4 (1801 ఓవర్లు)

బౌలింగ్: గోస్వామి 4-0-30-3, శిఖా పాండే 2-0-24-0, అనుజా పాటిల్ 4-0-25-0, పూనం యాదవ్ 4-0-22-1, రుమేలి ధార్ 201-0-28-0, హర్మన్‌ప్రీత్ కౌర్ 1-0-12-0, జెమిమా 1-0-11-0

సౌమ్యజిత్‌పై సస్పెన్షన్ వేటు!



న్యూఢిల్లీ: టేబుల్ టెన్నిస్ మాజీ జాతీయ చాంపియన్ సౌమ్యజిత్ ఘోష్‌ను కామన్వెల్త్‌లో పాల్గొనకుండా సస్పెన్షన్ విధించే అవకాశం ఉన్నట్లు టేబుల్‌టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలిపింది. 18 ఏళ్ల యువతి చేసిన అత్యాచార ఫిర్యాదు మేరకు ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు పేర్కొంది. పశ్చిమబెంగాల్ రాష్ట్రం 24 పరగణాల జిల్లా బారాసాత్ మహిళా పోలీస్ స్టేషన్‌లో అతనిపై అత్యాచార కేసు నమోదైంది. గోల్డ్‌కోస్ట్ కోసం ఘోష్ ప్రస్తుతం జర్మనీలో శిక్షణ పొందుతున్నాడు. అతనిపై చర్యల విషయాన్ని ఫెడరేషన్ కార్యదర్శి ఎంపీ సింగ్ కూడా ధ్రువీకరించారు. అతనిపై తీవ్ర నేరారోపణలు వచ్చాయి. పురుషుల విభాగంలో అతను కీలక ఆటగాడే. కానీ సస్పెన్షన్ వేటు వేయడం మినహా ప్రత్యామ్నాయం లేదు. శుక్రవారం కార్యనిర్వాహక కమిటీ సమావేశంలో తుదినిర్ణయం తీసుకుంటామని సింగ్ వెల్లడించాడు. కాగా అతని స్థానంలో వేరొకరిని ప్రకటించే అవకాశం లేదని, రీప్లేస్‌మెంట్‌కు కామన్వెల్త్ ఫెడరేషన్ అనుమతించదని ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాత్రా స్పష్టంచేశారు.

పథకం ప్రకారమే కుట్ర: ఘోష్

తనపై వచ్చిన అత్యాచార ఆరోపణలను సౌమ్యజిత్ ఘోష్ ఖండించారు. మామధ్య సంబంధం తెగినందున ఉద్దేశపూర్వకంగానే బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశాడు. నేనెలాంటి తప్పు చేయలేదని, ఆమె తప్పుడు ఆరోపణలు చేసిందని అన్నాడు. కామన్వెల్త్ క్రీడలకు బయలు దేరివెళ్లడానికి ముందు నాపై పథకం ప్రకారమే కుట్ర జరిగిందని ఘోష్ ఆరోపించాడు. తనపై కంప్లయింట్ ఇచ్చిన మహిళ కుటుంబ సభ్యులతోనూ మంచి సంబంధాలే ఉన్నాయని, అర్జున అవార్డు వేడుకకు కూడా ఆమె తల్లి హాజరైన విషయాన్ని ఈ సందర్భంగా ఘోష్ గుర్తుచేశాడు.

ఇంగ్లాండ్ 58 ఆలౌట్

- డై నైట్ టెస్టులో దుమ్ము రేపిన కివీ బౌలర్లు
- 10 వికెట్లు పడగొట్టిన బౌల్ట్, సౌథీ
- విలియమ్సన్ సెంచరీ మిస్
- న్యూజిలాండ్ స్కోరు 175 / 3



ఆక్లాండ్: ఇంగ్లండ్‌తో జరుగుతున్న డై నైట్ టెస్టు సిరీస్‌లో న్యూజీలాండ్ పటిష్ట స్థితికి చేరింది. మొదటి టెస్టు తొలిరోజు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న న్యూజీలాండ్, పర్యాటక జట్టుకు ముచ్చెమటలు పట్టించింది. కివీ పేసర్లు వారికి చుక్కలు చూపించారు. స్వింగ్, బౌన్సర్లతో బ్యాటింగ్ ఆర్డర్‌ను పేకమేడలా కూల్చివేశారు. పేసర్లు బౌల్ట్, సౌథీ ధాటికి ఇంగ్లండ్ 20.4 ఓవర్లలో 58 పరుగులకే చాపచుట్టేసింది. జట్టుపరంగా ఆరో వ్యక్తిగత అత్యల్ప స్కోరును నమోదు చేసింది. 1955లో ఇదే గ్రౌండ్‌లో ఆతిథ్య జట్టు ఇంగ్లండ్‌ను 26 పరుగులకు ఆలౌట్ చేసింది. ఇంగ్లండ్ టెస్టు చరిత్రలో ఇప్పటికీ వారికిదే అత్యల్ప స్కోరు. ఈసారి ఆ రికార్డు బద్దలవుతుందేమో అనిపించింది. కానీ, ఓవర్టన్ ఒంటరి పోరాటంతో భారీ అవమానం నుంచి జట్టును కాపాడాడు. మరోవైపు కివీస్ కెప్టెన్ విలియమ్సన్ 91 పరుగులతో రాణించడంతో ఆతిథ్య జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి మూడు వికెట్ల నష్టానికి 175 పరుగులతో పటిష్ట స్థితిలో నిలిచింది. తద్వారా తొలి ఇన్నింగ్స్‌లో 117 పరుగుల ఆధిక్యం సాధించింది. టేలర్‌ను 20 పరుగుల వ్యక్తిగత స్కోరువద్ద అవుట్ చేయడం ద్వారా ఇంగ్లండ్ సక్సెస్‌ఫుల్ బౌలర్ జేమ్స్ అండర్సన్ కెరీర్‌లో 525వ వికెట్ సాధించాడు.

400 క్లబ్‌లో బ్రాడ్

ఇంగ్లండ్ బౌలర్ స్టువార్ట్ బ్రాడ్ అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌లో నాలుగు వందల వికెట్లను సాధించిన క్లబ్‌లో బ్రాడ్ చేరిపోయాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న డే-నైట్ టెస్టు మ్యాచ్‌లో కివీస్ బ్యాట్‌మెన్ లాథమ్ వికెట్‌ను పడగొట్టడం ద్వారా బ్రాడ్ ఈ రికార్డును సాధించాడు. 2007లో శ్రీలంకపై టెస్ట్ ఆరంగ్రేటం చేసిన బ్రాడ్,అతి కొద్ది కాలంలోనే ఇంగ్లండ్ స్టార్ బౌలర్ అయ్యాడు.115 టెస్టుల్లో ఈ ఘనత సాధించాడు.

ప్రణయ్ @ 12

టాప్ 20లో చిరాగ్, సాత్విక్

న్యూఢిల్లీ: ప్రపంచ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ తాజా ర్యాంకింగ్స్‌లో భారత షట్లర్లు మెరుగైన ర్యాంకులు సాధించారు. ఇండియన్ స్టార్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ ప్రపంచ 12వ ర్యాంకు సాధించగా, సాత్విక్, చిరాగ్ టాప్ 20లో చోటు దక్కించుకున్నారు. కాలి గాయం నుంచి కోలుకున్న తర్వాత పాల్గొన్న ప్రణయ్, ఆల్ ఇంగ్లండ్ చాంపియన్‌షిప్‌లో క్వార్టర్ ఫైనల్‌కు చేరాడు. బర్మింగ్‌హామ్ ప్రి కార్టర్‌ఫైనల్‌కు చేరడం సాత్విక్, చిరాగ్‌కు కలిసొచ్చింది. ఇక టాప్ షట్లర్లు కిదాంబి శ్రీకాంత్ ప్రపంచ నంబర్ 2 ర్యాంకులో కొనసాగుతున్నాడు. పీవీ సింధు, సైనా నెహ్వాల్ వరుసగా మూడు, 12వ ర్యాంకుల్లో నిలిచారు. ఇంగ్లండ్ చాంపియన్ షిప్‌లో తొలిరౌండ్‌లోనే నిష్క్రమించిన సాయి ప్రణీత్ 15వర్యాంకుకు పడిపోయాడు. మరోవైపు ప్రణవ్ జెర్రీ, సిక్కిరెడ్డి సైతం ర్యాంకును మెరుగుపరుచుకుని 24 స్థానానికి చేరారు.

థామస్ - ఉబర్ ఫైనల్‌లో భారత్‌కు సానుకూలం

బీడబ్ల్యూఎఫ్ థామస్ -ఉబర్ కప్ ఫైనల్ టోర్నీలో భారత షట్లర్లకు తేలికైన డ్రా లభించింది. దీంతో నాకౌట్ దశకు చేరుకునేందుకు మార్గం సుగమం అయింది. మహిళలు, పురుషులు రెండు విభాగాల్లో జట్లకు గ్రూప్ -ఎ లో చోటు దక్కింది. థామస్, ఉబర్ రెండు కప్‌లకు సంబంధించి బ్యాంకాక్‌లో గురువారం డ్రా తీశారు. గత రెండు ఎడిషన్స్‌లో సెమీఫైనల్స్‌కు చేరిన మహిళల జట్టు, ఐదు సార్లు విజేత జపాన్‌తో కలిసి గ్రూప్-ఎలో ఉంది. తొమ్మిదిసార్లు విజేత అయిన చైనా, ఫ్రాన్స్, ఆస్ట్రేలియాలతో కలిసి పురుషుల జట్టు కూడా గ్రూప్-ఎలో ఉంది.

ఆ పోస్ట్... హార్దిక్‌ది కాదు...



రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించేలా ట్వీట్ చేశాడంటూ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాపై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో జోధ్‌పూర్(రాజస్థాన్) ఆదేశాల మేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేశారు. అయితే ఈ వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఆ పోస్ట్ అయ్యింది హార్దిక్ అఫీషియల్ అకౌంట్ నుంచి కాదని తేలింది. పాండ్యా అసలు ట్విట్టర్ అకౌంట్ యూజర్ నేమ్ @ Hardikpandya7 ఉండగా.. ఆ పోస్ట్ మాత్రం @sir hardik 3777పేరుతో ఉంది. పైగా పోస్ట్ చేసిన ఆ అకౌంట్ డిలేట్ అయి ఉన్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో అది ఫేక్ అకౌంట్ కావటంతో కేసు వీగిపోయే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని నిపుణులు పేర్కొంటున్నారు.

షమీకీ బీసీసీఐ క్లీన్-చిట్

'బి' గ్రేడ్ కాంట్రాక్టుకు ఎంపిక



ముంబై: భార్య హసీన్ జహాన్ ఆరోపణలతో గత కొన్ని రోజులుగా ఉక్కిరిబిక్కిరవుతున్న టీమిండియా క్రికెటర్ మహ్మద్ షమీకి భారీ ఊరట లభించింది. పేసర్ షమీ ఎలాంటి మ్యాచ్ ఫిక్సింగ్‌లకు పాల్పడలేదని తేలింది. ఈ మేరకు బీసీసీఐ అవినీతి నిరోధక శాఖ విభాగం చీఫ్ నీరజ్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ నిర్ణయంతో వచ్చేనెల 7నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్‌లో ఢిల్లీ డేర్‌డెవిల్స్‌కు ఆడేందుక ు షమీకి మార్గం సుగమమైంది. హసీన్ జహాన్ చేసిన ఫిక్సింగ్ ఆరోపణల్లో మ్యాచ్ ఫిక్సింగ్ ఒకటి కాగా, వారం రోజుల కిందట బీసీసీఐ నేతృత్వంలోని అవినీతి నిరోధక విభాగం షమీ కేసును దర్యాప్తు చేసింది. అయితే అతడు మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు తమకు ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదని నీరజ్ కుమార్ వివరించారు. తమ నివేదికలో షమీకి క్లీన్ చిట్ ఇవ్వడంతో అతడి క్రికెట్ కెరీర్‌కు ఎలాంటి ఢోకా లేదని తేలింది. మరోవైపు బీసీసీఐ ఇటీవల పునరుద్ధరించిన వార్షిక కాంట్రాక్టు ఆటగాళ్ల జాబితాలో అతడి పేరును గ్రేడ్ 'బి'లో చేర్చింది. దీని ప్రకారం షమీ వార్షిక జీతభత్యాలు రూ.3 కోట్లు అందుకోనున్నాడు. పాకిస్తాన్‌కు చెందిన అలిష్‌బా అనే మహిళ ద్వారా మహ్మద్ భాయ్ ఇతనికి ముడుపులు ఇచ్చారన్నది అభియోగం. దీనిపై విచారణ జరిపించాలని సుప్రీం బీసీసీఐ పాలక మండలిని ఆదేశించింది. దాంతో ఢిల్లీ మాజీ పోలీస్ కమిషనర్‌కు దర్యాప్తు బాధ్యతలు అప్పగించారు.

ద.ఆఫ్రికా 185 / 2

రాణించిన ఎల్గర్, డివిలియర్స్

కేప్‌టౌన్: ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్టులో ద.ఆఫ్రికా జట్టు నిలకడగా బ్యాటింగ్ కొనసాగిస్తోంది. డీన్ ఎల్గర్, ఏబీ డివిలియర్స్ రాణించడంతో టీ విరామ సమయానికి రెండు వికెట్లు కోల్పోయి 185 పరుగులు చేసింది. టాస్‌గెలిచిన ద.ఆఫ్రికా కెప్టెన్ డుప్లెసిస్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. హాజిల్‌వుడ్ బౌలింగ్‌లో అనవసర షాట్‌కు యత్నించిన ఓపెనర్ మక్రమ్ సున్నా పరుగులకే పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత ఆమ్లా, ఎల్గర్ ఆచితూచి ఆడారు. రెండో వికెట్‌కు హసిమ్ ఆమ్లాతో కలిసి 86 పరుగులు సాధించి పెట్టిన ఎల్గర్, ఆమ్లా అవుటైన తర్వాత డివిలియర్స్‌తో కలిసి మూడో వికెట్‌కు 96 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పాడు. రెండో సెషన్‌లో ఆమ్లాను బోల్తా కొట్టించడంలో ఆసీస్ విజయంసాధించింది.

హాజిల్‌వుడ్ బౌలింగ్‌లో కట్‌షాట్‌కు ప్రయత్నించిన ఎల్గర్ అవుటయ్యే పమాదం నుంచి బయటపడ్డారు. పాయింట్ ఆఫ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న లయన్ క్యాచ్‌ను నేలపాల్జేశాడు. కాగా, డివిలియర్స్ తనదైన శైలిలో ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు. స్వేచ్ఛగా బౌండరీలు బాదేశాడు. మూడో వికెట్ జోడీని విడగొట్టేందుకు ఆసీస్ చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. టీ విరామ సమయానికి ఎల్గర్ 91 పరుగులు, డివిలియర్స్ 46 పరుగులతో నాటౌట్‌గా ఉన్నారు. ద.ఆఫ్రికా ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు హాజిల్‌వుడ్‌కే దక్కడం విశేషం.



మాస్టర్ బ్లాస్టర్ సచిన్ మరోసారి అభిమానుల మనసులు గెలుచుకున్నాడు. తన బాల్యమిత్రుడు కాంబ్లి కాళ్లకు నమస్కరించే ప్రయత్నం చేయగా, వారించిన సచిన్ స్నేహితుడ్ని ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నాడు.

Printed & Published by **MOOTHA GOUTAM** on behalf of Andhra Prabha Publications Ltd., and printed at Andhra Prabha Publications Ltd., 13-6-445/a/b1, Konejeti Enclave, Mehdhipatnam, Hyderabad-500028. Published from Andhra Prabha Publications Ltd., 8-2-293/82/A/75, Plot No.75, Road No.9, Jubilee Hills, Hyderabad-500033. Phones: 23559940/41/42/45, Fax No.23558812. Editor: Y S R Sarma, Responsible for News selection under PRB ACT. RNI Regd.No.32178/1977.

హీరోయిన్ సినిమా అంటే హారరేనా!



కాజల్ అగర్వాల్...దక్షిణాది ప్రేక్షకులకు పరిచయం అక్కరలేని నాయిక. మొత్తం తన నట ప్రయాణంలో 90శాతం విజయాలు అందుకోవడం ఈ అందాల తార ప్రత్యేకత. తెలుగు, తమిళంలో అగ్ర కథానాయకులందరితోనూ నటించింది. వాణిజ్య ప్రధాన చిత్రాలతో సాగిపోయినా...ప్రతిభ చూపించే పాత్రల్లో మెప్పించినా...రెండింట్లో కాజల్ సమతూకం పాటించింది. ఆమె తెరంగేట్రం చేసి దాదాపు పుష్కరకాలమవుతోంది. 50 చిత్రాలు పూర్తి చేసుకుంది. శత చిత్రాల ఘనత వైపు అడుగులు వేస్తోంది. ఇన్నేళ్లు ఒక నాయికగా చిత్ర పరిశ్రమలో నిలబడటం వెనుక ఉన్న కారణం...తన అంకితభావమే అంటోంది వెండితెర జాబిలి. ఇకపై ప్రతి చిత్రాన్ని ఎంచుకునే ముందు మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తానంటోంది. తన పాత్ర ద్వారా ప్రేక్షకులకు ఉపయోగపడే విషయమేదైనా చెప్పాలనుకుంటున్నట్లు తెలిపింది. ప్రవాహంలా సాగే పరిశ్రమలో కొత్త నాయికల పోటీ ఎప్పుడూ ఉంటుందని, ఎవరి అవకాశాలు వాళ్లకు వస్తాయంది. ఇప్పటిదాకా నటించిన కథానాయకులందరితో మరోసారి నటించాలని ఉందని చెప్పేసింది. కాజల్ పంచుకున్న మరిన్ని సంగతులు ఆంధ్రప్రభ లైఫ్‌లో మీకోసం

2004లో తెరపైకి వచ్చిన క్యోం హోగయా నా...అనే బాలీవుడ్ చిత్రాన్ని మనం ప్రత్యేకంగా చెప్పుకోవచ్చు. ఎందుకంటే అది కాజల్ అగర్వాల్ బాలీవుడ్ అరంగేట్రం చిత్రం. ఇందులో ఐశ్వర్యారాయ్ నాయిక. ఆమెకు స్నేహితురాలి పాత్రలో నటించింది కాజల్. ఆ తర్వాత మూడేళ్లకు లక్ష్మీకళ్యాణం చిత్రంతో తెలుగు తెరపై అడుగుపెట్టింది. ఈ చిత్రం సాధించిన విజయం...కాజల్‌ను మన ప్రేక్షకులకు అందించడమే. ఇక ఆ తర్వాత ఆమె విజయ పరంపర అందరికీ తెలిసిందే. ఆ విశేషాలు ఆమె మాటల్లోనే-



మగధీరతో ధైర్యం వచ్చింది...

తొలి చిత్రం లక్ష్మీ కళ్యాణంలో నటించేప్పుడు ఒకటీ రెండు సినిమాలు చేస్తే చాలు అనుకున్నా. అంతకంటే ఎక్కువ ఆశలు ఉండేవి కావు. బెరుకుగా ఉండేదాన్ని. భాష తెలియదు. అలా మొదటి సినిమా చేశాను. బాగా నటించాననే పేరొచ్చినా...నాకైతే నమ్మకం కుదరలేదు. ఐదారు సినిమాలు చేసేదాకా గందరగోళం పోలేదు. జీవితం నాకోసం మరో ప్రయాణాన్ని సిద్ధం చేసింది.

నా ఏడో చిత్రం మగధీర విడుదలై ఘన విజయం సాధించాక...ఇక నాయికగా మనం స్థిరపడిపోయినట్లే అనే ధైర్యం వచ్చింది.

కొన్నిసార్లు హీరో కూడా...

నేను ఏ చిత్రాన్ని అంగీకరించినా...ముందు కథకే ప్రాధాన్యత ఇస్తాను. ఆ తర్వాత పాత్ర ఎంత బలంగా ఉందన్న విషయం గమనిస్తాను. ఈ రెండింటి తర్వాత కథానాయకుడు ఎవరన్నది ముఖ్యంగా తీసుకుంటా. కొన్నిసార్లు హీరోనే సినిమా చేసేందుకు కారణమవుతారు. ఇవన్నీ కాకుండా ఒక్కోసారి కొత్త విషయాలు సినిమా చేసేందుకు కారణవుతుంటాయి.

నాయిక ప్రధాన చిత్రాలంటే అవేనా...

భయపెట్టే కథలు లేదంటే యాక్షన్ చిత్రాలు మాత్రమే నాయిక ప్రధాన చిత్రాలు కాదు. హారర్ సినిమాల్లో దెయ్యాలుగా కనిపించడం హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమా అనుకోను. అమ్మాయిలుగా మన జీవితంలో ఎన్నో అంశాలుంటాయి. అవన్నీ నాయిక ప్రధాన చిత్రాల కథలు కావొచ్చు.

నేనేనా నటించింది...

మనుషులుగా మనం కాలంతో పాటే ఎదుగుతుంటాం. నటిగా నేను ఇప్పుడు ఒక స్థాయికి వచ్చాను. నటనలో పరిపక్వత సాధించాను. నా తొలినాళ్ల చిత్రాలు చూస్తుంటే...నేనేనా ఇలా నటించింది అనిపిస్తుంటుంది. అలా నటించి ఉండాల్సింది కాదు. హెయిర్ స్టైల్, దుస్తులు ఇలా ఉన్నాయేంటి అనిపిస్తుంది. అప్పుడు ఆ సమయాన్ని ఆస్వాదించినా....ప్రస్తుతం మాత్రం...ఇంకాస్త మెరుగ్గా ఉండాల్సింది... అనే భావన కలుగుతుంటుంది.

ఎలాగైనా విమర్శిస్తారు..

నేను బాలీవుడ్ సినిమాలు ఎక్కువ చేయలేదు. నాకొచ్చిన అవకాశాల్లో మంచివి ఎంచుకున్నాను. వాటిలో కొన్ని హిందీ సినిమాలూ ఉన్నాయి. అయితే హిందీ సినిమా చేయాలనే ఆశతో అక్కడి చిత్రాలు అంగీకరించను. నిజంగా బాగుంటే తప్పకుండా నటిస్తా. తెలుగు, తమిళంలోనే నచ్చిన చిత్రాలు వచ్చాయి. వాటితోనే తీరిక లేకుండా నా ప్రయాణం కొనసాగింది. నేను బాలీవుడ్‌లోనే సినిమాలు చేస్తే....దక్షిణాదిని వదిలేశారా అంటారు. ఎలాగైనా విమర్శిస్తారు.

ఇకపై సమతూకం పాటిస్తా...

నాయికగా పేరొచ్చాక...అవకాశాలు ప్రవాహంలా వచ్చేశాయి. దాదాపు ప్రతి నాయిక ఆ హోరులో పడి వెళ్లిపోతుంటారు. కొన్నాళ్లు నాకూ అది తప్పలేదు. ఇందులో కొన్ని చెప్పుకోదగిన పాత్రలూ చేశాను. అయితే ఇప్పుడున్న నా గుర్తింపునకు ఇంకా మంచి ప్రభావవంతమైన పాత్రలు చేయాలని అనుకుంటున్నాను. నాకున్న పేరును కాపాడుకుంటూ కొనసాగితే చాలు. కమర్షియల్ సినిమాలతో పాటు విభిన్నమైన ప్రయోగాత్మ చిత్రాలూ చేస్తాను. అలా నా భవిష్యత్‌కు ప్రణాళిక వేసుకుంటున్నాను. అయితే ఆడిపాడే పాత్రలు చేసినందుకు నేనేమీ బాధపడటం లేదు. వాటినీ ఆస్వాదించా.

హద్దులు దాటలేదు...

ఇన్నేళ్ల నా నట ప్రయాణంలో తోటి నటులతో ఎంత వరకు ఉండాలో అంత వరకే ఉన్నాను. అసలు కొందరితో స్నేహం కూడా చేయలేదు. మిత్రులైన నటులు ముంబై వస్తే ఇంటికి పిలిచి విందు ఇచ్చేదాన్ని. అదంతా అక్కడికే పరిమితం. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నన్ను నేను మెరుగుపర్చుకునేందుకు ఎప్పుడూ ప్రయత్నిస్తుంటాను. పాత్రకు తగిన భావోద్వేగాలు పలికించేందుకు ప్రయత్నిస్తాను. రకరకాల సినిమాలు చూస్తాను. మనుషులను కలుస్తాను. నటనలో, అందంలో కొత్తగా కనిపించాలని శ్రమిస్తుంటాను. నన్ను ప్రేక్షకులు, మీడియా అందాల రాణిగా అభివర్ణిస్తుంటారు. అలా పిలిచినందుకైనా పేరు నిలబెట్టుకోవాలి కదా.

నాయిక కాకుంటే...

వ్యోమగామి కావాలన్నది నా చిన్నప్పటి కల. అయితే నాయిక కావడం వల్ల అది నెరవేరలేదు. నటిగా లక్షలాది ప్రేక్షకుల అభిమానం పొందడం అదృష్టంగా భావిస్తున్నాను. గతేడాది మంచి విజయాలతో గడిచింది. ఎన్నో జ్ఞాపకాలు మిగిల్చింది. ప్రస్తుతం విభిన్నమైన చిత్రాల్లో నటిస్తున్నాను. వాటిలో క్వీన్ తమిళ రీమేక్ నాకొక సవాలు లాంటి సినిమా. తెరపై కనిపించడాన్ని ఎప్పుడూ ఆస్వాదిస్తాను.

అవకాశాలు ఉంటాయి...

నేనెవరికీ పోటీ అనుకోను. ఎందుకంటే చిత్ర పరిశ్రమలో ప్రతి ఒక్కరికీ కావాల్సినన్ని అవకాశాలున్నాయి. ఇదో సముద్రం. ఇక్కడ ఎవరికైనా అవకాశాలు దొరుకుతాయి. నా కోసం పాత్రలు ఊహించుకునే దర్శకులు ఉన్నంత కాలం నేను అభద్రతా భావానికి ఎందుకు గురవ్వాలి.

పాత స్నేహితుడిని కలిసినట్లుంది..

నా సినిమా ఎమ్మెల్యే శుక్రవారం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ చిత్రంలో రెండోసారి కళ్యాణ్‌రామ్‌తో కలిసి నటించాను. నా తొలి చిత్ర కథానాయకుడిగా ఆయన నాకు ప్రత్యేకం. దశాబ్దం తర్వాత కలిసి నటించాను. అప్పటికీ ఇప్పటికీ నేనూ కళ్యాణ్ రామ్ మారిపోయాం. లక్ష్మీ కళ్యాణం తర్వాత మేమిద్దరం కలిసింది లేదు. ఒకటీ రెండు సార్లు ప్రైవేట్ కార్యక్రమాల్లో కలుసుకున్నాం. తీరిక లేని సినిమాలతో మాకు దొరికే సమయమే తక్కువ. ఆ తక్కువ సమయం కుటుంబ సభ్యులతో గడుపాలని చూస్తాం. స్నేహితులకు సమయమే దొరకదు. కళ్యాణ్ రామ్‌తో ఎమ్మెల్యే చిత్రంలో నటించడం సంతోషంగా ఉంది. నా పాత స్నేహితుడిని కలిసినట్లు భావించాను. ఈ చిత్రంలో ప్రవాస భారతీయురాలి పాత్రలో నటించాను. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని, విదేశాల నుంచి మన దేశానికి వస్తుంది. ఆమె చేసే పనులు కొన్ని ఆశ్చర్యకరంగా ఉంటాయి. అలా ఎందుకు చేస్తుంది అనేది విశ్రాంతి దాకా తెలియదు.

వాస్తవ పాత్రలు చేయాలని...

నిజ జీవితంలో మనం పాటలు పాడుకోలేం. అలాంటివి సినిమాల్లో చేస్తుంటాం. కానీ నిజ జీవితంలో మనం ఎలా ఉంటామో అలాంటి పాత్రలను తెరపై చేయవచ్చు. నాకు అలాంటి క్యారెక్టర్ చేయాలని ఉంది. వాటిలో సహజత్వం ఉంటుంది.

చేదు అనుభవాలేం లేవు...

నేను ఇప్పటిదాకా నటించిన కథానాయకులు అంతా స్నేహంగా ఉన్నవాళ్లే. ఎవరూ నేను హీరోను అనే దర్పాన్ని చూపించలేదు. నాయికగా చిత్ర పరిశ్రమలో చేదు అనుభవాలు ఎదురుకాలేదు.

- రమేష్ గోపిశెట్టి



'యాక్షన్' చేస్తా

నేను వ్యక్తిగతంగా డ్రామా కథలు, ప్రేమ చిత్రాలు చూసేందుకు ఇష్టపడతాను. నటిగా చాలా రకాల పాత్రల్లో నటించాను. యాక్షన్, కామెడీ చిత్రాలు అందులో లేవు. ఆ పాత్రల్లో నటించాలని ఉంది. నటిగా నాకు భాషా హద్దులు లేవు. నటించాల్సిన పాత్ర ఉంటే ఏ భాషా చిత్రంలోనైనా నటిస్తాను. ఇక ఏ చిత్రంలో నటించాలి అనేది నాకు వస్తున్న అవకాశాల్లో ఉత్తమమైన దాన్ని బట్టి ఉంటుంది. కథ, నా పాత్ర బాగుంటే ప్రాంతీయ భాషలే కాదు అంతర్జాతీయ చిత్రాల్లోనూ నటించేందుకు సిద్ధమే.

సోనం ఫ్యాషన్ మెరుపులు... ఈమెవే!



సోనం కపూర్, అనామిక ఖన్నా



బాలివుడ్ తారలు అందానికి అధిదేవతల్లా కనిపించడం వెనుక వారికి దుస్తులను డిజైన్ చేసే డిజైనర్ల కృషి ఎంతో ఉంటుంది. తారలతో పాటు ఇటీవల వారి దుస్తుల డిజైనర్లు సైతం ఎంతో పాపులర్ అవుతున్నారు. సోనమ్ కపూర్‌కి దాదాపు పదిహేనేళ్లుగా దుస్తులను డిజైన్ చేస్తున్న వ్యక్తి అనామికా ఖన్నా. ఈమె రూపొందించిన అనేక రకాల ఫ్యాషన్లకు సోనం ఎంతో పేరు తెచ్చిపెట్టింది. గతనెలతో ఒక ఆంగ్ల పత్రికపై కవర్ ఫొటోగా అనామిక డిజైన్ చేసిన పెళ్లికుమార్తె దుస్తులను ధరించిన సోనం...ఆ దుస్తులకే ఎంతో అందాన్ని తీసుకువచ్చింది. అనామిక దేశంలోనే పేరున్న డిజైనర్లలో ఒకరని సోనం చెబుతుంటే...సోనంకి దుస్తుల డిజైన్ల గురించి బాగా తెలుసునని...ఆమె ఇచ్చిన సలహాల మేరకు డిజైన్ చేసిన దుస్తులు ఎంతో పేరు తెచ్చిపెట్టాయని అనామిక అంటోంది. సోనం కోసమని ప్రత్యేకంగా డిజైన్ చేసిన దుస్తులు...తరవాత మీకు బాగా పేరు తెచ్చిపెట్టిన సందర్భాలు ఉన్నాయా....అంటే ...అలా ఎన్నో సార్లు జరిగిందని అనామిక తెలిపింది. కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లోనూ, గత ఏడాది ఫిలిం ఫేర్ ఫంక్షన్లోనూ సోనం తాను డిజైన్ చేసిన దుస్తులను ధరించిందని...ఆ వెంటనే ...ఫ్యాషన్ ప్రియులు తమ వెంటపడ్డారని అనామిక చెప్పుకొచ్చింది. 2013 కేన్స్ ఫెస్టివల్‌లో సోనం ధరించిన లాంగ్ జాకెట్, చీర మేళవింపుతో రూపొందించిన దుస్తులు తనకు ఎంతో నచ్చాయని...ఆ దుస్తులను అక్కడ ధరించాలంటే చాలా ధైర్యం ఉండాలని అనామిక తెలిపింది. సోనం తన పెళ్లికి కూడా అనామిక డిజైన్ చేసిన దుస్తులే వేసుకుంటానంటుంటే...అది తనకు ఎంతో గర్వకారణమని అనామిక అంటోంది.

రంగుల వైద్యం!

శరీరంలో ఏదైనా వ్యాధి వచ్చిందంటే అందుకు ప్రధానకారణం..శరీర పనితీరులో తలెత్తిన అసమతౌల్యమే. ఈ సమస్యని తొలగించి శరీరానికి తిరిగి స్వస్థతని ఇవ్వడానికి ప్రపంచ వ్యాప్తంగా అనేక హీలింగ్ ప్రక్రియలు అందుబాటులో ఉన్నాయి. ఇవన్నీ మన శరీరానికి ఎలాంటి హాని చేయకుండా వ్యాధి మూలకారణాన్ని తొలగిస్తాయి. ఈ ఆధ్యాత్మిక వైద్యాన్ని యతు విద్య అంటారు.

ఆధ్యాత్మిక వైద్యం గురించి నాలుగువేదాల్లో ఒకటైన అథర్వవేదంలో ఉంది. ఈ విషయాలను అంగీరస రుషి ...యతు విద్య అనే విభాగంలో అందించారు. ఇందులో దీని గురించి చాలా వివరంగా తెలిపారు. ఆధునిక వైద్యశాస్త్రంలా యతు విద్య...అనారోగ్యాన్ని లోలోపల అణచివేయదు. లేదా అనారోగ్యం కారణంగా నాశనం అయిన కణాలను మాత్రమే చంపి ఊరుకోదు. ఆధ్యాత్మిక వైద్యం వ్యాధికి కారణమైన అంశాన్ని పూర్తిగా మార్చేస్తుంది. ఇది..రంగుల ఆధారంగా అనారోగ్యాలనుండి శరీరాన్ని రక్షిస్తుంది. ఈ ప్రపంచంలో ఎన్నో రకాల రంగులు ఉన్నాయి...అంతేనా ఆ రంగుల్లో లక్షల షేడ్స్ ఉన్నాయి. రంగుల తాలూకూ ప్రతిషేడ్ కూడా ఒక ప్రత్యేకమైన లక్షణంతో అనుసంధానమై ఉంటుంది. కొన్ని రంగులు ప్రశాంతతని హాయిని ఇస్తే కొన్ని మాత్రం కోపాన్ని, డిప్రెషన్‌ని కలిగిస్తాయి. కొన్ని రంగులు ప్రేమకు దైవత్వానికి శక్తికి ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి. ఈ రంగులే మన శరీర ఆరోగ్యాన్ని కానీ, వ్యాధులను కానీ నిర్ధారిస్తున్నాయి. ఈ రంగుల ద్వారానే ఆధ్యాత్మిక వైద్యం చేసే వైద్యుడు ... హీలర్...హీలింగ్ చేయించుకునే వ్యక్తి చుట్టూ పొరలుగా ఉన్న ఆరాని ప్రభావితం చేసి...తద్వారా భౌతిక శరీరానికి వచ్చే అనారోగ్యాలను తగ్గిస్తాడు. ధ్యాన ఆశ్రమంలోని సాధకులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సమక్షంలో ఈ సైన్స్‌ని ప్రదర్శించి చూపారు. వైద్యులు ఇచ్చిన చిత్రాల్లోని వ్యక్తులకు శరీరంలో ఎలాంటి అసమతౌల్యాలు ఉన్నాయో వారు తెలిపారు. వారి శరీరాల్లో శక్తి ఏ తీరుగా ఉందో తెలుసుకుని... దాన్ని బట్టి ఈ వివరాలు వెల్లడించారు.



మార్చి 30 నుండి ఏప్రిల్ 1 వరకు న్యూఢిల్లీలో
ప్రపంచ హీలింగ్ విధానాల సదస్సు




శరీరాన్ని శుద్ధి చేసి సంతులనం చేయటం ఒక్క కలర్‌ప్రాణ వల్లనే సాధ్యమవుతుంది. అయితే ఇదే కాకుండా ఈ ప్రపంచంలో మూలికలు శబ్దాలు ఆలోచనలు కాంతి స్పర్శ ఆకారాలు శక్తి... వీటన్నింటితో కూడిన హీలింగ్ విధానాలు అనేకం ఉన్నాయి.

-యోగి అశ్విని

చింతన

శ్రీ రమణాశ్రమ లేఖలు, స్మృతులు

స్వప్నాత్యంత నివృత్తి



శ్రీరమణాశ్రమం
6-9-47

గతమాసంలో వదినె ఇక్కడ ఉండగా తెలుగు 'విచారమణిమాల' ప్రూఫు వచ్చింది. భగవాన్‌దిద్ది, మధ్యాహ్నం మూడింటికి నాకిచ్చారు. వదినె ప్రూఫు చదివి, అందులో 'స్వప్నాత్యంత నివృత్తి' అనే దానికి అర్థం నన్నడిగింది. నాకూ సరిగ తెలియక ఏమో చెబితే ఆమెకు నచ్చలేదు. భగవాన్ అది చూచి ''ఏమది? తప్పులు ఏమైనా ఉన్నవా యేమి?'' అన్నారు. ''లేదు. స్వప్నాత్యంత నివృత్తి'' అంటే అర్థం ఏమిటని అడుగుతున్నది'' అన్నాను. కరుణతో ''స్వప్నాత్యంత నివృత్తి అంటే, స్వప్నమే లేని స్థితి అన్నమాట'' అన్నారు భగవాన్. ''అదా అర్థం. జ్ఞానులకు అసలు స్వప్నమే లేదంటారా?'' అన్నాను. ''అవును'' అన్నారు భగవాన్. వదినెకు ఇంకా సందేహం తీరలేదు. వేరే ప్రసంగం రావడం వల్ల ఈ ప్రశ్న అంతటితో ఆపినాము. ''వాసిష్ఠంలో జ్ఞాని గమనాగమనాదులు చేస్తున్నట్లు ఇతరులకు తోస్తుందే గాని, వారికి ఏమీ అంటవని చెప్పి వున్నదే, దాని భావం కూడా శ్రీవారిని అడిగితే బాగుండేది'' అని రాత్రి నాతో అన్నది వదినె. ''భగవాన్ కరుణామయులు గదా; ఏదోవిధంగా అవకాశం కల్పించి, నీ సందేహం తీర్చకపోరులే'' అని సమాధానపరిచారు. మర్నాడు ఉదయం ఎనిమిది గంటలకు మేమిద్దరం వెళ్లాం. సుందరేశయ్యర్ ఈ స్వప్నాత్యంత నివృత్తిని గురించే అడగడం, భగవాన్ బదులీయడం జరుగుతున్నది. సందు దొరికిందే చాలని ''స్వప్నాత్యంత నివృత్తి అంటే స్వప్నమే లేని స్థితి అని భగవాన్ సెలవిస్తున్నారే, జ్ఞానికి అసలు స్వప్నమే రాదా?''అన్నది వదిన, ''అవును, స్వప్నమే కాదు, జాగ్రత్స్వప్న సుషుప్తులు మూడూ లేవన్నమాటే. మూడవస్థలూ లేని స్థితి ఏదో అదే జ్ఞాని యొక్క యథార్థ స్థితి'' అని సెలవిచ్చారు భగవాన్. ''జాగ్రదవస్థ కూడా స్వప్నతుల్యమే గదా?'' అన్నా నేను. ఆ స్వప్నతుల్యమే. అది క్షణిక స్వప్నం. ఇది దీర్ఘ స్వప్నం. అంతే'' అన్నారు భగవాన్. ''సుషుప్తిని స్వప్నమంటారా?'' అన్నాను. ''లేదు, అది విషయమే. తోపకమే (దృశ్యమే) లేనప్పుడు స్వప్నమనుడమెట్లా? అయితే అది ఏమీ తెలియని స్థితి గనుక అవిద్య వున్నది. అందువల్ల అదీ తోసివేయవలసిందే'' అన్నారు భగవాన్. ''సుషుప్తిని కారణ స్వప్నమనటం కద్దా?'' అన్నాను. ''ఏదో పరిభాషకు కొందరు ఆవిధంగా చెప్పవలసి చెప్పారే గాని వేరే ఏమీ లేదు. క్షణికం, దీర్ఘం, స్వప్న జాగ్రదవస్థలకే. అయితే, ఇన్నేళ్ళు బ్రతికామే, ఇళ్లూ, వాకిళ్లూ ఇవన్నీ ఇంత స్పష్టంగా కళ్లకు కనబడుతున్నవే. ఇదెట్లా స్వప్నమౌతుంది అంటే, నిద్రలో స్వప్నం గూడా దీర్ఘంగా ఉన్నట్లే తోస్తుంది. లేచిన వెనుక గదా క్షణికమని తెలియడం? అదే రీతిగా జ్ఞానం కలిగితే, ఇదీ క్షణికంగానే తోస్తుంది. అందువల్ల 'స్వప్నాత్యంత నివృత్తి' అంటే, అవిద్య పూర్తిగా రాకుండా పోవాలన్న మాట. అత్యంత నివృత్తి, రవంత కూడా రాని స్థితి' అని సెలవిచ్చారు భగవాన్. ''సుషుప్తిలో ఉన్న ఆనందమే సమాధిలో పొందాలని అంటారే. సుషుప్తిలోనూ అవిద్య ఉండనే ఉన్నది గదా అది ఎట్లా పొసగుతుంది?'' అన్నది వదినె. ''అందుకే సుషుప్తిని కూడా తోసివేయాలన్నారు. సుషుప్తిలో తాను ఆనందమయుడుగా ఉన్నప్పటికీ ఉన్నావన్న తెలివి లేదు గనుక దాన్నీ తోసివేయాలి. అయితే, ఆ ఆనందం ఎలా తెలుసుకోవడం అంటే, నేను సుఖంగా నిద్రపోయినాను. ఆనందంగా ఉన్నది అని లేచిన తర్వాత అంటారు గదా. ఆ ఆనందమే జాగ్రత్తలో అనుభవించాలి. అదే సమాధి'' అన్నారు భగవాన్. ''జాగ్రత్తతో నిద్రపోవాలన్న మాట'' అన్నా నేను. ''అవును. అంతే'' అన్నారు భగవాన్.

''జ్ఞాని గమనాగమనాదులు చేస్తున్నట్లు ఇతరులకు తోస్తుందే గాని, వారికి ఏమీ లేవని వాసిష్ఠంలో చెప్పారే. దృష్టి భేదం వల్ల ఇతరులకు ఆవిధంగా తోస్తుందా? నిజంగా వారికి అంటవా?'' అన్నది వదినె. ''చూచేవారి దృష్టిననుసరించి ఆవిధంగా తోస్తుంది. వాస్తవంగా వారిని అంటనే అంటవు'' అన్నారు భగవాన్. ''స్వప్నదర్శనాలూ, సాక్షాత్కారాలూ అంటారే, అవన్నీ ఏమిటి?''అన్నది. జ్ఞాని దృష్టికి అవన్నీ ఒకటిగానే తోస్తవి'' అన్నారు భగవాన్. ''గణపతి మునికి తిరువత్తూరులో భగవాన్ దర్శనమిచ్చి అనుగ్రహించిన విషయమై భగవానుకున్నూ అదే వేళకు అక్కడికి వెళ్లి అనుగ్రహించినట్లు తోచిందని చరిత్రలో వ్రాశారే? అదేమిటి?'' అన్నది మళ్లీ. ''అటువంటివే దివ్యదర్శనాలంటారని లోగడ చెప్పి వున్నానే?'' అంటూ మౌనం వహించారు భగవాన్.

- సూరి నాగమ్మ

శ్రీ రమణాశ్రమము, తిరువణ్ణామలై వారి సౌజన్యంతో

Facebook page https://www.facebook.com/ Sri Ramana Telugu
website http://www.sriramanamaharshi.org/ tel/

దినఫలాలు

మేష రాశి: విద్యా ప్రయత్నాలు అనుకూలం. కుటుంబసఖ్యత పెరుగుతుంది. శారీరిక శ్రమ అధికమవుతుంది. ఆరోగ్యంలో చిరుజాగ్రత్తలు పాటించాలి. రుణ ఒత్తిడులు క్రమక్రమంగా తగ్గుతాయి. ఆదాయంలో మెరుగైన వాతావరణం ప్రారంభమవుతుంది.

వృషభ రాశి: వాహన నిర్ణయాలు ఉపకరిస్తాయి. ఆరోగ్య ప్రతికూలత ఉంటుంది. ఆరోగ్యంలో ఖర్చులు పెరుగుతాయి. రాజకీయ ఒత్తిడులు పెరుగుతాయి. ఆదాయం పర్వాలేదు.

మిథున రాశి: దూరప్రయాణాలు అనుకూలం. ఆర్థిక ప్రయత్నాలు పర్వాలేదు. మానసిక రుగ్మతలు పెరుగుతాయి. ఆరోగ్యం పర్వాలేదు. పిల్లల విషయంలో శ్రద్ధ తప్పనిసరి. అధిక ప్రయత్నాలతో అనుకూల పరిస్థితులు ఆర్థికంగా ఉంటాయి.

కర్కాటక రాశి: ఆర్థికలావాదేవీలు, ప్రక్రియలు ఉపకరిస్తాయి. పనులలో ఒత్తిడులు పెరుగుతాయి. ఆరోగ్య ఖర్చులు కొనసాగుతాయి. మిత్రుల ప్రోత్సాహం లోపిస్తుంది. ఆదాయంలో అసహన పరిస్థితులు పెరుగుతాయి.

సింహ రాశి: స్థిరాస్తి నిర్ణయాలు అనుకూలం. ఆర్థిక క్రమశిక్షణ ఉంటుంది. రుణ ఒత్తిడులు తగ్గుతాయి. మానసిక ధైర్యం పెరుగుతుంది. ఆరోగ్యం అనుకూలత పెరుగుతుంది. వ్యాపార విజయాలు దగ్గరవుతాయి. ఆదాయంలో ఆయోమయ పరిస్థితులున్నా అధిగమించగలుగుతారు.

కన్యా రాశి: విదేశీ లావాదేవీలు అనుకూలం. స్వతంత్ర నిర్ణయాలు లాభిస్తాయి. వ్యయం పెరుగుతుంది. ఆరోగ్యంలో అనుకూల మార్పులు ఉంటాయి. పనులలో వేగం తగ్గుతుంది. ఆదాయంలో అనుకూల మార్పులు ఉంటాయి.

తులా రాశి: వాహన కొనుగోళ్ళు లాభిస్తాయి. ప్రోత్సాహ పరిస్థితులు వృత్తిలో కొనసాగుతాయి. శ్రమ అధికంగా ఉంటుంది. ఆరోగ్య ప్రతికూలత తగ్గుతుంది. అసహన పరిస్థితులు ఆర్థికంగా ఉంటాయి. ఆదాయాన్ని పెంచుకొనే మార్గాలు కూడా సులభతరమవుతాయి.


వృశ్చిక రాశి: ఉద్యోగ ప్రయత్నాలలో విజయాలు సాధించగలుగుతారు. అసంతృప్తి సంఘటనలు అన్ని రంగాల వారికి కొనసాగుతాయి. ఆరోగ్యం పర్వాలేదు. అసహన పరిస్థితులను పరిష్కరించుకోలేకపోతారు. ఆదాయం పర్వాలేదు.

ధనూ రాశి: గృహకార్యాలు, కార్యక్రమాలు అనుకూలం. ఉద్యోగ ప్రయత్నాలు లాభిస్తాయి. ఆకస్మిక ఖర్చులు లేకపోలేదు. ఆరోగ్యంలో మంచి మార్పులు చేకూరుతాయి. గతంలోని పొరపాట్లు వెలుగు చూస్తాయి. ఆదాయంలో మెరుగైన అవకాశాలు దగ్గరవుతాయి.

మకర రాశి: రుణ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆకస్మిక ఖర్చులు పెరుగుతాయి. ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరి. వ్యాపారంలో అవమానకర సంఘటనలు ఉంటాయి. ఆదాయ మార్గాలు ఇబ్బందులను పెడతాయి.

కుంభ రాశి: ఒత్తిడులు ఉద్యోగపరంగా పెరుగుతాయి. ప్రయాణాల విషయంలో జాగ్రత్తలు పాటించాలి. రుగ్మతలు తగ్గుతాయి. చేపట్టే కార్యాలలో అలసత్వం పెరుగుతుంది. ఆదాయం పర్వాలేదు.


మీన రాశి: విద్యాప్రయత్నాలు కలసి వస్తాయి. నూతన కార్యాలలో ప్రోత్సాహం. ఉద్యోగ వ్యవహారాల్లో విజయాలు ఉంటాయి. ఆరోగ్యంలో మెరుగైన మార్పులు ఉంటాయి. ముఖ్య కార్యక్రమాలు సగంలోనే ఆగిపోతాయి కాబట్టి జాగ్రత్తలు తప్పనిసరి. ఆదాయాన్ని ఆశించినంతగా పొందలేకపోతారు.



శ్రీ నూకల సూర్యనారాయణ
nookalasuryanarayana@gmail.com

జంతువులకూ ఉత్తమ గతులు

ఉన్న జన్మ నుంచి మంచి జన్మకు, ఉదాహరణకు జంతు జన్మ నుంచి వివేచన జ్ఞానం ఉన్న మానవ జన్మకు వెళ్ళడం ఉన్నత స్థితే. మానవుల్లో పుట్టినవారు మరింత మంచి స్థితికి వెళ్లే యోగ్యత ఉన్న ఇంటిలో జన్మించడం వారికి ఉన్నత గతే. ఇటువంటి ఉన్నత స్థితికి వెళ్ళే మార్గం మానవులకే కాదు జంతువులకు మహనీయుల వల్ల కలుగుతుంది.



మనుషులు ఎప్పుడూ కోరికలతోనే ఉంటారు. మహాత్ములను సందర్శించినపుడు వారి అనుగ్రహం వల్ల కోరికలు తీరవచ్చు. మానవులు తమ కోర్కెలను మహాత్ములకు తెలియపరచటానికి వారికి వాక్కు ఉంది. జంతువులకు వాక్కు లేదు. కోరికలను అవి వెల్లడించలేవు. ఆ మూగజీవుల మనసులోని కోర్కెలను సైతం తెలుసుకోగలిగేది, వాటిని తీర్చగలిగేది కూడా మహనీయులే! ఉన్న జన్మ నుంచి మంచి జన్మకు, ఉదాహరణకు జంతు జన్మ నుంచి వివేచన జ్ఞానం ఉన్న మానవ జన్మకు వెళ్ళడం ఉన్నత స్థితే.

మహనీయుల జీవకారుణ్యం

మానవుల్లో పుట్టినవారు మరింత మంచి స్థితికి వెళ్లే యోగ్యత ఉన్న ఇంటిలో జన్మించడం వారికి ఉన్నత గతే. ఇటువంటి ఉన్నత స్థితికి వెళ్ళే మార్గం మానవులకే కాదు జంతువులకు మహనీయుల వల్ల కలుగుతుంది.

షిరిడీ సాయినాథుని భక్తుల్లో బాపూ సాహెబ్ జోగ్ ఒకరు. ఆయన భార్య కూడా భక్తురాలే. ఒకసారి జోగ్ భార్య సాయిబాబా వద్దకు వచ్చింది. సాయి ఆమెను నేతి పోళీలు తయారుచేయమని ఆదేశించారు. వాటిని జోగ్ గృహానికి వచ్చే ఒక గేదెకు పెట్టమని కూడా సాయి చెప్పారు. పోళీలలో నేతిని ఎక్కువగా వేయమని, ఆ గేదె తనంతట తానే వారి పెరటి గుమ్మం వద్దకు వస్తుందని తెలిపారు. ఆమె ఇంటికి వెళ్ళి నేతి పోళీలను చేసింది. సమయానికి ఒక గేదె వారి పెరటి గుమ్మం వద్దకు వచ్చి నిలబడింది. జోగ్ భార్య ఆ పూర్ణ పోళీలు గేదె ముందుంచింది. అది తృప్తిగా పోళీలు తినటం ఆమెకు ఆనందం కలిగించింది. అంతలోనే ఆ గేదె కింద కూలబడి అక్కడికక్కడే ప్రాణాలు వదిలింది. అతిగా తినడం వల్ల ఆ గేదె చనిపోయి ఉండవచ్చని, ఆ గేదె యజమాని దాని చావుకు తాను బాధ్యురాలనంటాడేమో అని జోగ్ భార్య భయపడి సాయి వద్దకు వెళ్ళింది. 'దాని యజమాని నిన్నేమీ అనడు. నువ్వు ఏ తప్పూ చేయలేదు. దానికి నేతి పోళీలు తినాలనే కోరిక ఒక్కటే మిగిలిపోయింది. నీ ద్వారా దాని కోరిక తీర్చాను. ఆ గేదె కోర్కె తీరింది. ఈ జన్మ నుంచి విముక్తి పొంది, మరో ఉత్తమ జన్మ ఎత్తుతుంది. దీనిలో నీ తప్పు ఏమీ లేదు' అన్నారు సాయి. కోరిక మిగిలిపోవడం వల్ల అది ఉత్తమ గతికి అవరోధం కాకుండా దానిని సాయి తీర్చాడు. గేదె తన మనసులోని కోర్కెను ఎవరికి ఎలా చెప్పుకుంటుంది? షిరిడీలో ఉన్న సాయినాథుడు ఆ గేదె మనసు తెలుసుకున్నాడు. ఉత్తమ గతి ఇచ్చాడు.

ఒక సారి ద్వారకామాయి వద్దకు ఒక ఎద్దుల బండి వచ్చి ఆగింది. అందులో ఎంతో భయంకరమైన పులి సంకెళ్లతో బంధింపబడి ఉంది. అది ఎంతో బాధతో ఉన్నది. దానికి ఎన్నో వైద్యాలు చేయించారు దాని యజమానులు. ఫలితం లేదు. అదే వారి జీవనం. దానిని అన్ని చోట్లా ఆడించి పొట్టపోసుకునేవారు. ఆ పులి అస్వస్థత వారికి కష్టాన్ని కలిగించింది. వారు సాయి మహిమ విని దానిని ఆయన వద్దకు తెచ్చారు. బాబా అనుమతి తీసుకుని గట్టి గొలుసులతో బంధించి దానిని బాబా ఎదుటకు తీసుకువచ్చారు. అది సృష్టి పాలన చేస్తున్న సాయిని చూచి అత్యంత ఆదరంగా తలను కిందకు వంచి, మెట్లెక్కి సాయిని ప్రేమగా చూసి, తోకెత్తి మూడు సార్లు భూమిపైన కొట్టి, తక్షణం సాయి బాబా పాదాల వద్ద నిశ్చేష్టగా పడి ప్రాణాలు విడిచింది. అనంతరం సాయిబాబా 'ఈ పులి చాలా పుణ్యం చేసుకున్నది. అందువల్లనే ఇక్కడకు వచ్చి మరణించింది. దీనిని తీసుకువెళ్ళి శంకరుని దేవాలయం వద్ద ఖననం చేయండి. దానికి సద్గతి కలుగుతుంది' అన్నారు. దాని యజమానులు అలానే చేశారు.

ఒకసారి నెల్లూరులోని అక్కిం వెంకటరామిరెడ్డి అనే ఆసామి ఇంట్లో బర్రెకు జబ్బు చేసింది. వైద్యాలేవీ ఉపకరించలేదు. అది చావు బతుకుల్లో ఉంది. వారు దాన్ని అవధూత వెంకయ్య స్వామి వద్దకు తీసికెళ్లి విషయం విన్నవించుకున్నారు. వెంకయ్య స్వామి దాని చుట్టూ కర్రతో ఒక గీత గీసి, 'అయ్యో ఆమె రేపటికి ఈ లోకం వదలి పైలోకాలకు వెళ్లిపోతుంది. నువ్వేమీ బాధపడకు. అక్కడకు (పై లోకాలకు) చేరటం ఎంతో మేలు' అన్నారు. స్వామి చెప్పినట్లే మరుసటి రోజు అది మరణించింది. దానిని మాదిగ వారికిచ్చి కోత పెట్టించవద్దని, పూడ్చమని చెప్పారు వెంకయ్య స్వామి. స్వామి చెప్పినట్లే దానికి అంతిమ సంస్కారం చేశారు. అది ఎంత ధన్య జీవియో కదా!

- ముళ్లపూడి పాండురంగ సాయినాథ్
మున్నలూరి బోస్

దానం జీవితంలో భాగం కావాలి



దానానికి సనాతన ధర్మంలో ప్రముఖ స్థానం ఉంది. దానాలు చాలా రకాలు. అన్న దానం, హిరణ్యదానం, వస్త్ర దానం, విద్యా దానం, భూదానం, గోదానం ఇలా ఎన్నో ఉన్నాయి. అయితే ఆకలితో ఉన్న వానికి పిడికెడు అన్నం పెట్టడాన్ని మించిన దానం మరొకటి ఉండదు. భర్తృహరి సుభాషితాల్లో దానం గురించి పేర్కొన్నాడు. మన చేతులు బంగారు మురుగులు ధరించడంతో ప్రకాశించవు. దానం చేతే అవి ప్రకాశిస్తాయని ఆయన ఒక శ్లోకంలో పేర్కొన్నారు. దానం గొప్ప కోసం చేయకూడదు. దేవాలయాల్లోనో, కళ్యాణ మంటపాల్లోనో గోడలకు రంగులు వేయించి, సీలింగ్ ఫ్యాన్లు పెట్టించి పెద్ద పెద్ద అక్షరాలతో బ్యానర్లు, ఫ్లెక్సీలు వేయించి మరీ ఈ దానాలు చేస్తుంటారు. దీనివల్ల ఎంతో కొంత పుణ్యం లభిస్తుంది కాని పూర్తి స్థాయిలో పుణ్యం లభించదని గ్రహించాలి. దానం చేయడం మన జీవితంలో ఒక భాగం కావాలి. నిరాపేక్షగా, నిష్కామంగా దానం చేయాలి. అలాగే దానం చేసిన మర్నాటి నుంచే దాని వల్ల వచ్చే పుణ్యం గురించి అంచనాలు వేయకూడదు. తనకున్న దానిలో ఎంతో కొంత దానం చేయాలి. దానం వారి స్తోమతకు తగ్గట్టు ఉండాలి. శక్తికి మించి దానం చేయడం పనికిరాదు. డబ్బు ఉండి కూడా తక్కువ దానం చేయరాదు. మన పురాణేతిహాసాల్లో దానం గురించి అనేక కథలున్నాయి. శిబి చక్రవర్తి, బలి చక్రవర్తి, దధీచి, రంతిదేవుడు, కర్ణుడు మొదలైన ఎందరోదాతలు ఉన్నారు. కర్ణుడి దానం గురించి ఒక విచిత్రమైన జనశ్రుతి కథ ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనైనా దానం చేయాలని చెప్పే కథ ఇది.

దుర్యోధనుడు కర్ణుణ్ని అంగరాజ్యానికి రాజును చేశాడు. అతనికి కర్ణుడు ప్రియమిత్రుడైనా దాతగా అతనికున్న పేరు చూసి దుర్యోధనుడు ఈర్ష్య పడ్డాడు. ఈర్ష్య అతని సహజ గుణం. తను చక్రవర్తి, కర్ణుడు ఒక రాజు మాత్రమే. అయితే దాతగా అతనికి వచ్చినంత కీర్తి తనకు లేదు అని ఆతని బాధ. తాను కూడా కర్ణునిలా గొప్ప కీర్తి పొందాలని భావించాడు. విరివిగా దానాలు చేయడం ప్రారంభించాడు. ఎక్కడెక్కడివారో వచ్చి దుర్యోధనుని నుంచి దానాలు పొందుతుండేవారు. తాను గొప్ప దాతనయ్యానని దుర్యోధనుడు తనకు తాను సంతృప్తిపడసాగాడు. ఇలా కొన్నాళ్లు గడిచింది. ఒకసారి దుర్యోధనుని రాజధానిలో కొన్ని రోజుల పాటు కుండపోతగా వర్షాలు పడ్డాయి. వీధులు జలమయం అయ్యాయి. ఆ సమయంలో ఒక బ్రాహ్మణుడు దుర్యోధనుని వద్దకు వచ్చి తాను పెద్ద యాగం తలపెట్టానని, అందుకు కొన్ని బండ్ల ఎండు కట్టెలు కావాలని కోరాడు. దుర్యోధనుడు ఎంత ప్రయత్నించినా ఎక్కడా ఎండు కట్టెలు లభించలేదు. ఆ బ్రాహ్మణుని కోరిక తీర్చలేక నిస్సహాయత వ్యక్తం చేశాడు. ఆ బ్రాహ్మణుడు ఆ సమయంలో ఆ రాజ్యంలోనే ఉన్న కర్ణుని వద్దకు వెళ్లి ఎండు కట్టెలు దానం చేయమని అడిగాడు. కర్ణుడు కూడా ఎండు కట్టెల కోసం ఎంతో ప్రయత్నించాడు. అవి ఎక్కడా దొరకలేదు. వెంటనే అతను అక్కడ తాను నివసిస్తున్న భవనంలో కొంత భాగాన్ని కూల గొట్టించి దానిలో లభ్యమయ్యే కలపను ఆ బ్రాహ్మణునికి ఇచ్చి అతని కోరిక తీర్చేడు. అది తెలుసుకున్న దుర్యోధనుడు నివ్వెర పోయాడు. తాను పెద్ద చక్రవర్తిని అయినా, గొప్ప ఐశ్వర్యం ఉన్నా ఆ బ్రాహ్మణుని కోరిక తీర్చలేకపోయానే అని సిగ్గుపడ్డాడు.

దుర్యోధనునిది గొప్ప కోసం, కీర్తి కోసం తెచ్చిపెట్టుకున్న దాన గుణం. కర్ణునికి అది సహజ గుణం. మానవుడు ధర్మం తప్పకుండా ధనం ఆర్జించవచ్చు. కాని దానినం తటినీ కూడబెట్టి తనే అను భవించాలనుకోవడం కూడదు. కొంత సమాజ హితం కోసం వెచ్చించాలి. దాన ధర్మాలు చేయకుండా ఎవరు ధనం కూడబడతారో అతనిని దొంగగా భావి స్తాయి మన ధర్మశాస్త్రాలు. తనకున్న దానిలో కనీసం 6వ శాతం దానం చేయాలంటాయి శాస్త్రాలు. తనకున్న దానిలో తృణమో, పణమో ఇతరులకు దానం చెయ్యటం విధ్యుక్త ధర్మంగా అందరూ భావించాలి.

- ఉలాపు బాలకేశవులు
9704527928

భగవద్గీత



శుక్ల మార్గ ప్రయాణంతో మరుజన్మ ఉండదు

అధ్యాయం 8
శ్లోకం 26

శుక్లకృష్ణే గతీ హ్యేతే
జగతః శాశ్వతే మతే।
ఏకయా యాత్యనావృత్తిమ్
అన్యయావర్తతే పునః॥

తాత్పర్యం

ఈ జగత్తు వీడేందుకు వేదాభిప్రాయమునను సరించి శుక్ల, కృష్ణపక్షములనే రెండు మార్గాలు ఉన్నాయి. శుక్లమార్గము నందు మరణించువాడు తిరిగి రాకుండా ఉంటాడు. చీకటిమార్గమున మరణిం చువాడు మాత్రము వెనుకకు తిరిగి వస్తాడు.

భాష్యం

ఎవరైతే ఫలాసక్తితో కర్మలు చేస్తూ ఉంటారో, తర్క జ్ఞానాన్ని ఉపాసిస్తారో వారు అనాదిగా వస్తూ పోతూ ఉంటారే తప్ప ముక్తిని పొందరు. నిజానికి శ్రీకృష్ణుని ఆశ్రయించనిదే ముక్తి సాధ్యం కాదు. దీనిని చాందోగ్య ఉపనిషత్తు (5.10.3-5) ఆధారంగా ఆచార్య బలదేవ విద్యాభూషణులు నిరూపించారు.


అంతర్జాతీయ కృష్ణ చైతన్యసంఘ సంస్థాపకాచార్యులు కృష్ణ కృపామూర్తి శ్రీశ్రీల ఎసి భక్తి వేదాంతస్వామి ప్రభుపాదులు రచించిన 'భగవద్గీత' యధాతథము ఆధారంగా సమర్పిస్తున్నాము.

మానసిక ఒత్తిడి నుంచి విముక్తికి మంత్రం

ఓం పూతాత్మనే నమః
(లేదా)
ఓం యజ్ఞపురుషాయ నమః
మంత్ర జప విధానం

ప్రాతఃకాలమునే లేచి స్నానాదులు ముగించుకుని పరిశుద్ధమైన వస్త్రాలు ధరించి నుదుటన తిలకాన్ని దిద్దుకుని పూజామందిరంలో దీపారాధన చేసి తమ నిత్య కృత్యములైన సంధ్యావందనాది కార్యక్రమాలను ముగించుకుని నిశ్చలమైన, పరిశుద్ధమైన మనస్సుతో తమ శక్తికి అనుగుణంగా మంత్రాన్ని జపించాలి.

ధర్మం-మర్మం



- డా॥ కందాడై రామానుజాచార్య

Business సరిగమలు



స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు తగ్గించాలి

2018లో స్టాక్ మార్కెట్‌లో ఆశించిన రిటర్న్స్ వచ్చే అవకాశం లేదు. 2017 సంవత్సరంలో 15శాతం రిటర్న్స్ ఇచ్చిన క్యాపిటల్ మార్కెట్లు ఈ సంవత్సరం అదే స్థాయిలో లాభాలు అందించే అవకాశం కన్పించడంలేదు. జనవరిలో 36వేల స్థాయికి ఎగువనున్న బిఎస్‌ఇ సెన్సెక్స్ ప్రస్తుతం 33వేల స్థాయికి దిగివచ్చింది. 11వేల ఎగువనున్న నిఫ్టి50 సూచిక ప్రస్తుతం 10వేల స్థాయిలో దోబూచులాడుతోంది. ఫిబ్రవరి నెలలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు 12,500 కోట్ల విలువ చేసే షేర్లను అమ్మివేశారు. 17,800 కోట్ల విలువ చేసే షేర్లను స్వదేశీ ఇన్వెస్టర్లు కొనుగోలు చేయడంతో భారీ పతనం నుంచి భారతస్టాక్ మార్కెట్లు ఊపిరిపీల్చుకున్నాయి. దేశంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ అనిశ్చితితోపాటు పలు జాతీయ, అంతర్జాతీయ సంఘటనలు మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం కల్పిస్తోంది.

ఫలితంగా వచ్చే 12 నెలలు భారత స్టాక్ మార్కెట్లకు గడ్డుకాలమే అని చెప్పాలి. ఆ తర్వాత 2019లో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలు మార్కెట్లపై ప్రభావం చూపుతాయి. ఒకడుగు ముందుకు వేస్తే రెండడుగులు వెనక్కు వేసే పరిస్థితి రావచ్చు. కాబట్టి మదుపర్లు గతం నుంచి బయటపడి ఇతర ఆదాయ మార్గాల వైపు దృష్టిసారించడం ఎంతైనా మంచిది.

2017 సంవత్సరంలో స్టాక్ మార్కెట్లలో బుల్‌రన్ కొనసాగింది. ఈక్విటీ మార్కెట్స్ 15శాతం రిటర్న్స్ అందించాయి. బిఎస్‌ఇ స్మాల్ క్యాప్ ఇండెక్స్ 25శాతం, మిడ్‌క్యాప్ 16శాతంలాభాలు అందించాయి. ఇతర ఆదాయ మార్గాలతో పోలిస్తే ఎక్కువే. ఫిక్స్‌డ్ డిపాజిట్స్ 6శాతం రిటర్న్స్, బంగారం 8శాతం, మ్యూచువల్ ఫండ్స్ 6శాతం వరకు రిటర్న్స్ అందించాయి. పబ్లిక్ ఇష్యూకు వచ్చిన కంపెనీలు భారీప్రీమియంతో లిస్టయ్యాయి. పలు కంపెనీలు బోనస్‌లు అందించాయి. ఆర్థిక వృద్ధి రేటు ఆశాజనకంగా వుండటం, కేంద్రంలో సుస్థిరమైన ప్రభుత్వం, భారత ఆర్థిక వృద్ధిపట్ల ఇతర దేశాలు విశ్వాసం ప్రకటించడం, మోడి ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు స్టాక్ మార్కెట్లకు కలిసి వచ్చాయి. కొన్నిసార్లు అంతర్జాతీయ, జాతీయ ప్రతికూల పరిస్థితులను సైతం మార్కెట్లు లెక్కచేయలేదు సరికదా సరికొత్త శిఖరాలకు చేరుకున్నాయి. 2019లో మళ్లీ బిజెపి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందన్న అంచనాతో ఈ సంవత్సరం జనవరి వరకూ స్టాక్ మార్కెట్లో మెరుపులు చూశాం. అయితే ఫిబ్రవరి నుంచి సీన్ రివర్స్ అయ్యింది.

రాజకీయ అనిశ్చితి

గత రెండునెలలుగా దేశంలో నెలకొన్న రాజకీయ అనిశ్చితి మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తోంది. ఉత్తరప్రదేశ్, బీహార్ పార్లమెంట్ ఉప ఎన్నికల్లో బిజెపి ఘోర పరాజయం ఇంతకాలం ఎన్‌డిఎలో మిత్రులుగా ఉన్న తెలుగుదేశం పార్టీ తెగదెంపులు చేసుకోవడంతో మరో పక్క బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా తృతీయ ఫ్రంట్ ఏర్పాటు చేసేందుకు తెలంగాణ రాష్ట్రసమితి ముందుకురావడం ఊహించని రాజకీయ పరిణామాలుగా చెప్పుకోవచ్చు. దీనితో త్వరలో జరుగనున్న కర్నాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్ శాసనసభ ఎన్నికలను స్టాక్ మార్కెట్లు నిశితంగా పరిశీలిస్తున్నాయి. మరో పక్క కెసిఆర్‌తో కలిసేందుకు సిద్దమైన తృణమూల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మమతాబెనర్జీ కేంద్రంలో కాంగ్రెస్‌ను కలుపుకుపోయేందుకు చూస్తోంది. ఏది ఏమైనా కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు ప్రాంతీయపార్టీలన్నీ సిద్దమవుతున్నాయి. ఈ తరుణంలో 2019 ఎన్నికల్లో మోడి ప్రభావం తగ్గే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. స్థిరమైన ప్రభుత్వం వుంటేనే ఆర్థిక వృద్ది స్థిరంగా ఉంటుంది. ప్రభుత్వం నిర్ణయాలు త్వరితగతిన తీసుకోగలదు. సంస్కరణలు సులభమౌతాయి.

గత ఐదు సంవత్సరాల్లో ఇది స్పష్టంగా కనిపించింది. బిఎస్‌ఇ సెన్సెక్స్ గత ఐదు సంవత్సరాల్లో 11.45శాతం రిటర్న్స్ అందించడానికి ఇదే కారణం. 2019లో సంకీర్ణ ప్రభుత్వం కేంద్రంలో ఏర్పాటయితే స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోయే ప్రమాదముంది. మరోపక్క ట్రేడ్ సైకిల్స్ లాగానే స్టాక్ మార్కెట్లో సైకిల్స్ చూస్తూ వుంటాం.

ఇంతకాలం పరుగెత్తి మార్కెట్లు కొంతకాలం అలుపు తీర్చుకునే అవకాశం కనిపిస్తోంది. అయితే ప్రస్తుతమున్న రాజకీయ అనిశ్చితి ఎక్కువకాలం వుండదని రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శత్రువులు అంటూ వుండరని రాజకీయ విశ్లేషకులు చెపుతున్నారు. మళ్ళీ కేంద్రంలో బిజెపి వచ్చే అవకాశం వస్తే చంద్రబాబు, కెసిఆర్ మళ్లీ జతకల్సినా ఆశ్చర్యపోనక్కరలేదని వీరంటున్నారు.

ఏది ఏమైనా ప్రస్తుతము నెలకొన్న రాజకీయ పరిస్థితులు మార్కెట్స్‌పై ప్రతికూల ప్రభావం చూపుతాయని చెప్పక తప్పదు. స్టాక్ మార్కెట్లో దీర్ఘకాలిక పెట్టుబడులకు ఎప్పటికీ ఢోకా వుండదు. అయితే స్వల్పకాలంలో లాభాలు కోరుకునే మదుపర్లు ఈ సమయంలో జాగ్రత్త పడాలి.



- ☆ మ్యూచువల్ ఫండ్స్ ద్వారా సిప్ పెట్టుబడులు క్షేమదాయకం.
- ☆ రిస్క్ ఉన్న షేర్లకు దూరంగా ఉండాలి.
- ☆ మార్కెట్లు మరో 10 నుంచి 15 శాతం పతనమయ్యే అవకాశం
- ☆ ఫండమెంటల్స్ బాగా ఉన్న లార్జ్ షేర్లపై దృష్టిసారించాలి
- ☆ వచ్చే ఆరునెలల్లో స్టాక్ మార్కెట్లో ఫోకస్ తగ్గించండి
- ☆ ఇతర ఆదాయ మార్గాలను అన్వేషించండి
- ☆ మార్కెట్లు బాగా పతనమప్పుడు కొంత ఇన్వెస్ట్ చేయవచ్చు
- ☆ నిపుణుల సలహాతోనే పెట్టుబడులు పెట్టడం మంచిది



ప్రభావితం చేసే ఇతర అంశాలు

భారత స్టాక్ మార్కెట్లను రాజకీయాలతో పాటు పలు అంశాలు ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా రానున్న మాన్‌సూన్ సీజన్ ఏప్రిల్‌లో వెలువడనున్న కార్పోరేట్ కంపెనీల ఆర్థిక ఫలితాలు, గ్లోబల్ అంశాలు, యుఎస్ ఫెడ్ రిజర్వ్ అనుకున్న విధంగానే పావుశాతం వడ్డీ రేట్లు పెంచింది.

స్టాక్ మార్కెట్లు ముందుగా ఊహించి డిస్కౌంట్ చేయడంతో ప్రస్తుతం పెద్దగా ప్రభావం కన్పించలేదు గాని ప్రస్తుతం 1.75 శాతంగా ఉన్న వడ్డీరేటును మున్ముందు మరింతగా పెంచే అవకాశం ఉందని నూతన ఫెడ్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ సంకేతాలు ఇవ్వడంతో ఎమర్జింగ్ కంట్రీస్ అమెరికావైపు చూసే అవకాశాలు ఎక్కువగాఉన్నాయి. దిగుమతులపై అమెరికా అనుసరిస్తున్న ధోరణివల్ల అంతర్జాతీయ వాణిజ్య యుద్దాలకు దారితీసే అవకాశం ఉంది. అమెరికా, ఉత్తర కొరియాల మధ్య సంబంధాలు మెరుగుపడుతున్నాయనుకుంటే రష్యా, యుకెల మధ్య సంబంధాలు దెబ్బతింటున్నాయి. ముడిచమురు ధరలు ప్రస్తుతానికి స్థిరంగానే ఉన్నాయి. ఏది ఏమైనా వచ్చే సంవత్సరంపాటు భారత స్టాక్ మార్కెట్లో ఒడిదుడుకులు తప్పవు. ఈ తరుణంలో మార్కెట్లో పెట్టుబడులను ట్రిమ్ చేసుకోవడం ఎంతైనా మంచిది. ఇతర ఆదాయ మార్గాలవైపు దృష్టి సారించడు. మార్కెట్లో అనుకూల సంకేతాలు వచ్చేవరకు వేచిచూ సే ధోరణి అన్ని విధాల మంచిది.



- స్కెర్జి రాజన్ బందెల
ఆర్థిక విశ్లేషకులు

పాకెట్ ఫ్రెండ్లీ ఇళ్లకు రుణాలు

భారతదేశంలో పెరుగుతున్న జనాభాకు తగ్గట్లుగా నివాసాలు అవసరం అవుతాయి. 2022 నాటికి అవసరమైన సరసమైన ఇళ్ల సంఖ్య 10 కోట్ల వరకు ఉంటుందని నివేదికలు తెలియజేస్తున్నాయి.

రియల్ ఎస్టేట్ ధరలు ఎక్కువగా ఉండటం, పారదర్శకత లేకపోవడం, నిర్మాణానికి సంబంధించిన కాలవ్యవధి అస్పష్టంగా ఉండటం, ఆలస్యం కావడం, సర్వీస్ కూడ సక్రమంగా లేకపోవడం వల్ల మార్కెట్ నుంచి కొనుగోలుదారులు వైదొలుగుతున్నారు. ఈ అంతరాలను అర్థంచేసుకుని సరసమైన ఇళ్ల కొరకు అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని హౌసింగ్ యూనిట్‌ల డిమాండ్, సప్లయ్ రెండింటితో ఉండే సమస్యలను సరిచేయడానికి చౌకగా ఫైనాన్స్ సప్లయ్ చేయడానికి ప్రభుత్వానికి కీలక ప్రాధాన్యతగా ఉండాలి.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద గృహరుణాలపై సబ్సిడీ అందించడం (ఎంఐజిలకు కూడా కవర్ అయ్యే విధంగా పొడిగించబడింది), రియల్ ఎస్టేట్ రెగ్యులేషన్ యాక్ట్ (ఆర్‌ఈఆర్ఏ)లు వంటి రెండు కార్యక్రమాలను ప్రభుత్వం ప్రవేశపెట్టడం ద్వారా సరసమైన హౌసింగ్‌ని టాప్ అజెండాలో ఉంచడమే కాకుండా ఇళ్లు కొనుగోలు చేసేవారి పనిని సులభతరం చేసింది. పాలసీ విప్లవాత్మక దృక్పథం, ప్రజల కేంద్రితంగా ఉండటం పాకెట్ ఫ్రెండ్లీ ఇళ్లు పెట్టుబడికితగ్గ జవాబుదారితనాన్ని ఏర్పరుస్తుంది. ఇది ప్రాపర్టీ మార్కెట్‌లో ఇళ్లు కొనుగోలుదారులు ధైర్యంగా పెట్టుబడి పెట్టడానికి దోహదపడుతుంది. నిజం చెప్పాలంటే గడిచిన 12 సంవత్సరాల కాలంలో నేడు ఉన్నంత అతి తక్కువ మార్టిగేజ్‌రేట్‌లు, ప్రభుత్వ సబ్సిడీలు ఇవన్నీ కలిసి అత్యుత్తమ పరిస్థితులను కలిగించాయి.

అన్నిరకాల కేటగిరిల్లో ఉన్న 90మందికి పైగా భారతీయులకు లబ్దిని చేకూర్చడం కొరకు హెచ్‌ఎఫ్ఏ స్కీం ఫండింగ్‌లో గ్యాప్‌ని పూడ్చే లక్ష్యాన్ని కలిగి ఉంది.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన, క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ స్కీం గ్రాంటింగ్‌వల్ల వడ్డీ 3నుంచి 5శాతం తగ్గుతోంది.

సరసమైన హౌసింగ్ మౌలిక సదుపాయాల స్థితికి అనుగుణంగా సప్లయ్ ఉంది.

అతితక్కువ ఫైనాన్స్ వల్ల వారు తమ స్వంత ఇంటికొనుగోలు చేసే అవకాశం లభిస్తుంది. స్వంత ఇంటిని కొనుగోలు చేసే ఖర్చు చాలా ఎక్కువగా ఉండటంతో మనలాంటి దేశాల్లో ఇల్లు అత్యధిక భావోద్వేగ పెట్టుబడితో ముడిపడి ఉంటుంది. తేలికగా ఫైనాన్స్ లభించడం కొనుగోలుదారులను తప్పక ప్రోత్సహిస్తుంది. ఆకర్షణీయమైన పథకాలు లేకుండా ఇప్పటివరకు హోమ్ ఫైనాన్స్ చాలా తక్కువ చేసింది. భారతదేశపు జిడిపిలో మార్టిగేజ్ వాటా అమెరికాలోని 52శాతంతో పోలిస్తే 9శాతంగా ఉంది. పిఎంఎవై పథకం ద్వారా సబ్సిడీ ఇవ్వడంతో వ్యక్తులకు ఈక్విటీ సపోర్ట్ అందించడానికి బ్యాంకులకు సహాయపడుతోంది. డెవలపర్లకు రుణాలు చౌకగా లభించడం వల్ల దాని ఫలితంగా తుది వినియోగదారుడికి బదిలీ చేయబడే ప్రోత్సాహకాల ద్వారా కొనుగోలుదారులు లబ్దిని పొందాలని అనుకుంటారు. అదనంగా ఆధార్ ఆధారిత ఈకెవైసీ వెరిఫికేషన్ ద్వారా సమాచారాన్ని పంచుకోవడం, డిజిటలైజేషన్ మీద ఇప్పుడు పాలసీలు రూపకల్పన చేయడం, ఇంటిఫైనాన్సింగ్ కంపెనీల(హెచ్‌ఎఫ్‌సి)కు మద్దతు ఇవ్వడానికి ఇతర అనుకూలమైన నిబంధనల వల్ల డెబిట్ మ్యూచువల్ ఫండ్స్ 40శాతం వరకు తమ అసెట్‌లను హెచ్‌ఎఫ్‌సిల్లో పెట్టుబడి పెట్టడానికి ఎఎఎ రేటెడ్ హెచ్‌ఎఫ్‌సిలను సెక్టార్ వారీ క్యాప్ కొరకు పెట్టుబడులను ఫైనాన్షియల్ బీమా రంగాల్లో పెట్టడం మినహాయించడం జరిగింది.

అన్నింటిని మించి నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఎన్‌హెచ్‌బి) సమాజంలోని బలహీన వర్గాలకు క్రెడిట్‌ని పొడిగించడం కొరకు. అలానే మధ్య ఆదాయ గ్రూపులవారికి మద్దతు కల్పించడం కొరకు రీఫైనాన్సింగ్‌కు నిలకడైన వనరులను అందిస్తోంది. ఈ పథకాల వల్ల హెచ్‌ఎఫ్‌సిలు రెగ్యులేటర్ నుంచి తక్కువ ఖరీదు ఫండింగ్‌ని యాక్సెస్ చేసుకోవడానికి దానిని ఒక ఫిక్స్‌డ్ స్ప్రెడ్ వద్ద అప్పు ఇవ్వడానికి అనుమతిస్తుంది. ఇంతకుముందు 2శాతంగా ఉంది. ఇప్పుడు 3.5శాతానికి పెరిగింది. ఈ సెగ్మెంట్‌కు లాభదాయకంగా మార్చడం కొరకు హెచ్‌ఎఫ్‌సిలు దృష్టిసారించడం ఫలితంగా ఇంటిరుణాలను ప్రాసెస్ చేయడానికి తక్కువ ఖర్చులు టర్న్ ఎరౌండ్ సమయంగా వేగంగా ఉండటం జరుగుతుంది. తద్వారా అసలైన వినియోగదారుల అంతరాలను తొలగిస్తుంది.

సిఎల్‌ఎస్ఎస్ స్కీం క్రింద అర్హతను తదుపరి పెంచడానికి ఆదాయం బ్రాకెట్ రూ 6 లక్షల నుంచి రూ 18 లక్షలు (ఒక్క సంవత్సరానికి), గణనీయంగా పట్టణ మధ్య ఆదాయం జనాభాకు ప్రయోజనాలకు కలిగిస్తుంది.

స్టాంప్ డ్యూటీ చార్జీలను తగ్గించడం కూడా ఇంటిని స్వంతం చేసుకునే మొత్తం ఖర్చును గణనీయంగా తగ్గిస్తుంది.

చర్చించాల్సిన మరో ముఖ్యమైన అంశం, ప్రాజెక్టు పూర్తిచేయడంలో ఆలస్యం కావడం, మనదేశంలో రియల్ ఎస్టేట్ ఖర్చులు గణనీయంగా పెరగడానికి ప్రధాన కారణం. రియల్ ఎస్టేట్ రెగ్యులేషన్ యాక్ట్ (ఆర్‌ఈఆర్ఏ) అమల్లోనికి రావడంతో ఇల్లు కొనుగోలు చేసేవారి ఆసక్తులు సంరక్షించబడతాయి. 27 నగరాల్లోని సుమారు 19,000 ప్రాజెక్టులు (సుమారు 2.5 మిలియన్ హౌసింగ్ యూనిట్‌లు) ఆర్‌ఈఆర్ఏ ప్రివ్యూ కిందకు వస్తారు. ఇది ప్రాజెక్టు ఫైనాన్సింగ్ మూలాలు ప్రాజెక్టునిధుల వినియోగానికి జవాబుదారితనాన్ని కలిగి ఉంటాయి. ఆర్‌ఈఆర్ఏ కింద భూమి ప్రాజెక్ట్, కన్‌స్ట్రక్షన్ ప్రోగ్రామ్‌కు సంబంధించిన సమాచారం దాచిపెట్టడం పరిహరించబడుతుంది. తద్వారా ఇది కొనుగోలుదారుడికి నమ్మకాన్ని కలిగిస్తుంది. దీనివల్ల రియల్ ఎస్టేట్ రంగంలో మరింత పారదర్శకత ఉంటుంది. ఇది ఈ రంగానికి అత్యధిక జవాబుదారితనాన్ని అందిస్తుంది. అలానే వినియోగదారుల్లో ఆత్మ విశ్వాసం పెంపొందిస్తుంది.

ఆర్ ఈఆర్ఏ కొనుగోలుదారుడి వైపుకు మొగ్గు చూపించే విధంగా ఉంటుంది. రియల్ ఎస్టేట్ కొరకు రెగ్యులేటరీ అథారిటీ ఏర్పాటు చేయడం వల్ల అన్ని ప్రాజెక్టులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయాలి. ప్రమోటర్‌ల ద్వారా నిరంతరం వెల్లడి ఆవశ్యకతలను, సేల్ అగ్రిమెంట్ స్టాండర్డైజేషన్ వల్ల కొనుగోలుదారుడికి సౌకర్యం లభిస్తుంది. అదనంగా ప్రాజెక్టు ఇన్‌ఫ్లో అవుట్ ఫ్లో పారదర్శకత నిధులను ఇతర ప్రాజెక్టులకు మళ్లించడం లేదా భూములు కొనుగోలు చేయడానికి మళ్లిస్తుంది. తద్వారా కొనుగోలుదారుల డబ్బుకు భారీగా భద్రత కల్పిస్తుంది.

ఆర్‌ఈఆర్ఏ వల్ల మిస్ సెల్లింగ్ వ్యూహాలు కూడా నెమ్మదిగా అదృశ్యం అవుతాయి. కస్టమర్‌లు ఇప్పుడు ప్రాజెక్టుప్లాన్‌ల గురించి ఇక ఏ మాత్రం తెలుసుకోకుండా ఉండలేరు. సేలబుల్ ప్రాంతానికి సంబంధించి నేడు అనుసరిస్తున్న విధానాలకు విరుద్దంగా తాము ఏమి చేస్తున్నాం అనే విషయాన్ని స్పష్టంగా తెలుసుకోగలుగుతారు. డెవలపర్‌ల కాస్ట్ కాంప్లయన్స్ వల్ల ఆస్తి ధరలు పెరిగే సంభావ్యత ఉంది. దీనివల్ల పారదర్శకత పెరుగుతుంది.

ఇది మరింతపోటీని కల్పిస్తుంది. ఇప్పుడు హెచ్‌ఎఫ్‌సిలు, సిఎఫ్, పాక్షికంగా పంపిణీ చేయబడ్డ గృహరుణాలను సులభంగా మానిటర్ చేయడాన్ని ప్రతి ఒక్కరూ ఆశించవచ్చు.

భారతదేశంలో చౌకగా ఇళ్లు కొనుగోలు చేయడానికి ఉజ్వలమైన రోజులు వచ్చాయి. మిలియన్ కలలు సాకారం అయ్యే మార్గం ఇది.

RELIANCE Home Finance





- రవీంద్ర సుదాల్కర్
ఈడీ అండ్ సీఈవో,
రిలియన్స్ హోమ్ ఫైనాన్స్

బిగ్ బ్యాంగ్ హోమ్ కార్నివాల్

ఎస్బిఐ - మ్యాజిక్ బ్రిక్స్‌లు సంయుక్తంగా నిర్వహించిన 'బిగ్ బ్యాంగ్ హోమ్ కార్నివాల్' ఉత్సాహభరితమైన ఫలితాన్ని అందించింది. గృహకొనుగోలు లేదా ఫైనాన్సు కోసం 70,000లకు పైగా కొనుగోళ్లకు అనుకూలమైన బయ్యర్లు సిద్దంగా ఉన్నారు.

ఈ ప్రత్యేకమైన ఆన్‌లైన్ హౌసింగ్ ఫెస్టివల్ 22 భారతీయ నగరాల్లో దాదాపు 16,000ల యూనిట్లను ప్రదర్శించి 2018 మార్చి 9న ముగిసింది. ఎస్‌బిఐ, రేరా ఆమెదించిన ప్రాపర్టీలపై ఆకర్షణీయమైన లోన్ డీల్స్‌ను ఎస్‌బిఐ అందిస్తుండగా దాదాపు 85మంది డెవలపర్లు 130 ప్రాజెక్టులను ప్రదర్శించారు. గృహకొనుగోలుదారులకోసం 1000కిపైగా ప్రాపర్టీలు ప్రత్యేకమైన డీల్స్‌ను అందిస్తున్నాయి. అదనంగా ఆసక్తిగల ఇళ్ల కొనుగోలుదారులందరికీ భాగస్వామి పార్టనర్ ఏషియన్ పెయింట్స్ ఉచిత హోమ్ కన్సల్టేషన్‌ను అందిస్తోంది.

బిగ్ బ్యాంగ్ హోమ్ కార్నివాల్‌ను ఉద్దేశించి ఎస్‌బిఐ (రిటైల్, డిజిటల్ బ్యాంకింగ్)ఎండి పికె. గుప్తా మాట్లాడుతూ. ''ఎస్‌బిఐ , మ్యాజిక్ బ్రిక్స్ కలిసి చేపట్టిన ప్రత్యేకమైన ఉమ్మడి ప్రయత్నమే బిగ్ బ్యాంగ్ హోమ్ కార్నివాల్, కస్టమర్లకు కావాల్సిన ప్రాపర్టీలకోసం అన్వేషణ జరపడంతో గృహరుణాలకు సంబంధించి ఉత్తమమైన అవకాశాలను ఒకే ఫ్లాట్‌ఫామ్‌పై కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. ఎస్‌బిఐ, రేరా ఆమోదిత ప్రాజెక్ట్‌లపై కావాలసిన సమాచారం, ఇంటివద్దే డాక్యుమెంట్లను కలెక్ట్ చేయడం, వారం రోజుల్లో హోమ్ లోన్, ప్రశాంతమైన ఆన్‌లైన్ అప్లికేషన్ అనుభవాన్ని కాబోయే గృహకొనుగోలుదారులకు అందించడం వంటి సృజనాత్మక ప్రొడక్ట్‌లు, సేవలను ప్రాపర్టీ కార్నివల్‌లో భాగంగా ఎస్‌బిఐ అందిస్తోంది. ఈ అంశాలన్నీ కలిసి మొదటిసారి గృహ కొనుగోలుదారుల నుండి ఆశాజనకమైన ఫలితాన్ని అందించాయి'' అని అన్నారు.



కీర్తి సురేష్

మహానటి కోసం కన్నీరు పెట్టుకుంది

సావిత్రి జీవితం ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రం మహానటి. టైటిల్ పాత్రలో కీర్తి సురేష్ నటిస్తోంది. నాగఅశ్విన్ దర్శకుడు. ఈ చిత్రం చిత్రీకరణ బుధవారంతో పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. నిర్మాత ప్రియాంక దత్ మాట్లాడుతూ మా సాంకేతిక బృందం ఎంతో నేర్పుతో క్రియేట్ చేసిన బ్లాక్ అండ్ వైట్ ఎరా ప్రేక్షకులను ఆశ్చర్యానికి, అనుభూతికి గురిచేస్తుంది. కీర్తి సురేష్, సమంత, మోహన్‌బాబు, రాజేంద్రప్రసాద్, దుల్కర్ సల్మాన్, విజయ్ దేవరకొండ, ప్రకాష్ రాజ్, షాలిని పాండే, మాళవిక నాయర్, భానుప్రియ, దర్శకుడు క్రిష్, తరుణ్ భాస్కర్ వంటి వారితో కలిసి మా సంస్థలో పనిచేయడం ఆనందంగా ఉంది. అక్కినేని పాత్రలో నటించిన నాగచైతన్యకు రుణపడి ఉంటాం. ఆఖరి రోజు, కీర్తి సురేష్ ఆఖరి సన్నివేశం చిత్రీకరణ పూర్తయిన తర్వాత గుమ్మడికాయ పూజలో భాగంగా సావిత్రిగారి చిత్ర పటం వద్ద ప్రతిమ వెలిగిస్తున్న తరుణంలో కన్నీరు పెట్టుకుంది. మే 9న మహానటి చిత్రాన్ని విడుదల చేస్తున్నాం అని చెప్పారు. ఈ చిత్రానికి సంగీతం మిక్కీ జె. మేయర్, ఛాయాగ్రహణం డాని.

చరణ్ మామ కోసం



రంగస్థలం చిత్రం ఈ నెల చివర్లో ప్రేక్షకుల ముందుకువస్తోంది. భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రానికి సుకుమార్ దర్శకుడు. మైత్రీ మూవీస్ సంస్థ నిర్మిస్తోంది. రామ్‌చరణ్, సమంత నటిస్తున్నారు.

రంగస్థలం చిత్ర ప్రచారానికి మెగా కంపౌండ్ కదిలింది. ఇప్పటికీ ప్రీ రిలీజ్ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి హాజరై ఆశీర్వదించారు. ఇప్పుడు మరో బుడతడు సైతం ప్రచారంలో చేరిపోయాడు. ఆ కుర్రాడు అల్లు అర్జున్ కొడుకు అయాన్. రంగస్థలంలోని చరణ్ పాత్ర గెటప్ వేసుకుని హల్ చెల్ చేస్తున్నాడు. ఈ చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో ట్రెండింగ్ అవుతున్నాయి.



అందరూ ఇది మన కథ అనుకుంటారు

- ప్రీ రిలీజ్ వేడుకలో శ్రీవిష్ణు

ప్రతీఒక్కరినీ అలరింపజేసేవిధంగా నీది నాది ఒకే కథ చిత్రం ఉంటుంది అని హీరో శ్రీవిష్ణు పేర్కొన్నారు. శ్రీవిష్ణు, సాట్నా టైటస్ జంటగా వేణు ఊడుగుల దర్శకత్వంలో అరాన్ మీడియా వర్క్స్, శ్రీ వైష్ణవి క్రియేషన్స్ పతాకాలపై ప్రశాంతి, కృష్ణవిజయ్, అట్లూరి నారాయణరావు నిర్మించిన ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవిష్ణు మాట్లాడుతూ, దర్శకుడు ఈ చిత్రకథ చెప్పినపుడు ఇదేదో నా జీవితానికి దగ్గరగా ఉన్నట్లు అనిపించింది. నన్ను పక్కింట్లోనో...ఎదురింట్లోనో ఉండి ఈ కథను రాసుకున్నారా? అనుకున్నాను. ఇలాంటి సినిమా చేసినందుకు చాలా గర్వంగా ఉంది. సినిమాను చూసిన వాళ్లంతా చాలా బావుందన్నారు. జీవితం కోసం ఎంత ఒప్పించాలనేదే సినిమా. తల్లిదండ్రులే వారి పిల్లల్ని నమ్మాలి. లేకుంటే ప్రపంచం ఏం నమ్ముతుంది. మొత్తంమీద మనకు దగ్గరగా ఉండే సినిమా. అందరూ ఇది మన కథ అని అనుకుంటారు అని అన్నారు. అతిథిగా పాల్గొన్న నారా రోహిత్ మాట్లాడుతూ, ఈ కథను శ్రీవిష్ణు చెప్పినపుడు నాకు నా స్నేహితుడు గుర్తుకు వచ్చాడు. తను ఇంటర్ చదివే రోజుల్లో నేషనల్ బాస్కెట్ బాల్‌కి ఎంపికైతే వాళ్ల ఇంట్లో వాళ్లు ఒప్పుకోకపోవడంతో తను సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయ్యాడు. అలాంటి వాళ్ల జీవితాలను తెరపై చూపే చిత్రమిది. అందరికీ కచ్చితంగా కనెక్ట్ అవుతుంది. ఈ కార్యక్రమంలో శర్వానంద్, జి.నాగేశ్వరరెడ్డి, రాజ్ కందుకూరి, దేవీప్రసాద్, సురేష్ బొబ్బిలి, దర్శకుడు వేణు, చిత్ర నిర్మాతలు, ఇతర చిత్రబృందం పాల్గొన్నారు.



మహేష్‌బాబు

పాటలతో సందడి


సూపర్‌స్టార్ మహేష్‌బాబు, దర్శకుడు కొరటాల శివ కలయికలో తెరకెక్కుతున్న చిత్రం భరత్ అనే నేను. డి.పార్వతి సమర్పణలో డి.వి.వి.ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై దానయ్య డి.వి.వి. నిర్మిస్తున్న ఈ చిత్రం చిత్రీకరణ చివరిదశకు చేరుకుంది. మరోవైపు డబ్బింగ్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఇటీవలే టెంపుల్ సెట్‌లో ఓ పాటను చిత్రీకరించారు. దీని తర్వాత ఈ నెల 25 నుంచి స్పెయిన్ షెడ్యూల్ కోసం చిత్రబృందం పయనమవుతోంది. ఏప్రిల్ 20న చిత్రాన్ని విడుదల చేయాలని నిర్ణయించడంతో ఆ దిశగా ప్రమోషన్ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయబోతున్నట్లు తెలిసింది. సినీరంగంలో ఆడియో విడుదలలో చోటుచేసుకున్న కొత్తరకమైన పబ్లిసిటీలో భాగంగా ఒక్కోపాటను విడుదల చేస్తూ ప్రేక్షకాభిమానుల్లో చిత్రబృందాలు ఆసక్తిని రేకెత్తిస్తున్న సంగతి తెలిసిందే. ఆ కోవలోనే ఈ చిత్రంలోని రెండు పాటల్ని ఈ నెలలో...మూడవ పాటను ఏప్రిల్ మొదటివారంలో...అన్ని పాటలున్న ఆడియోను ఏప్రిల్ 7న విడుదల చేయాలని చిత్రబృందం సన్నాహాలు చేస్తున్నట్లు పరిశ్రమలో వినిపిస్తోంది. అయితే దీనిని చిత్రబృందం అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. మహేష్‌బాబు సరసన కైరా అద్వాని నటిస్తున్న ఈ చిత్రంలోని ఇతర ముఖ్యపాత్రల్లో ప్రకాష్‌రాజ్, శరత్ కుమార్ తదితరులు తారాగణం. ఈ చిత్రానికి సంగీతం: దేవిశ్రీప్రసాద్, పాటలు: రామజోగయ్యశాస్త్రి, సినిమాటోగ్రఫీ: రవి కె.చంద్రన్, ఎస్.తిరునవుక్కరసు.



మనీష్ బాబు, అక్షిత

ప్రశ్నించే యువకుడు

దర్శకుడు రాజా వన్నెంరెడ్డి ప్రశ్నిస్తా పేరుతో కొత్త చిత్రాన్ని మొదలుపెట్టారు. అక్షిత, మనీష్ బాబు ఈ చిత్రంలో జంటగా నటిస్తున్నారు. జనం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సత్యారెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రశ్నిస్తా చిత్ర ప్రారంభోత్సవం హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో జరిగింది. ముహూర్తపు సన్నివేశం అనంతరం నిర్మాత సత్యారెడ్డి మాట్లాడుతూ...గతంలో కొన్ని చిత్రాలు చేసిన మా సంస్థ నుంచి మనీష్ రెడ్డిని కథానాయకుడిగా పరిచయం చేస్తున్నాం. మనీష్ రెడ్డితో సినిమా చేస్తానని రాజా వన్నెంరెడ్డి చెప్పారు. అన్ని అంశాల్లో శిక్షణ ఇప్పించారు. మంచి ప్రేమ కథతో దర్శకుడు ఈ సినిమాను రూపొందిస్తున్నారు. అక్షిత తెలుగు నాయిక. గుర్తింపు తెచ్చుకుని టాలీవుడ్‌లో స్థిరపడుతుంది. అన్నారు. దర్శకుడు రాజా వన్నెంరెడ్డి మాట్లాడుతూ...నిర్మాత సత్యారెడ్డి తన కొడుకు మనీష్‌ను నాకు అప్పగించాడు. మంచి చిత్రంతో హీరోగా చేయమని బాధ్యత ఇచ్చారు. నేను ఈ మధ్య సినిమాలు చేయలేదు. అయినా నాపై నమ్మకం ఉంచారు. నేను తొలి చిత్ర దర్శకుడిగా అన్ని విషయాల్లో జాగ్రత్తలు తీసుకుంటూ సినిమా తెరకెక్కిస్తాను. మా గురువు గారు దాసరి బతికుంటే ఎంతో సంతోషించేవారు. ఈ చిత్ర కథ ఆయనకు కూడా బాగా తెలుసు. ఆయన ఆశీస్సులు మాకు ఎప్పుడూ ఉంటాయి. అన్నారు. ఈ చిత్రానికి రచన - రాజేంద్ర కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - సతీష్ రెడ్డి, సహ నిర్మాతలు - శంకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, ఛాయా గ్రహణం - యోగి, ఎడిటర్ - కోటగిరి వెంకటేశ్వరరావు, సంగీతం - ప్రేమ్



ఎ.గురురాజ్

అందరికీ ఆనందం

మలయాళ హిట్ ఫిల్మ్ ఆనందం అదే పేరుతో తెలుగులో అనువాదమవుతోంది. సుఖీభవ మూవీస్ సంస్థ ఈ చిత్రాన్ని టాలీవుడ్‌లోకి తీసుకొస్తోంది. గణేష్ రాజ్ దర్శకత్వం వహించారు. ప్రేమమ్ ఫేమ్ నివీన్ పూలే అతిథి పాత్ర పోషించిన ఈ చిత్రంలో మిగతా వారంతా నూతన నటీనటులే. సచిన్ వారియర్ సంగీతాన్ని అందించారు. ఆనందం సినిమా శుక్రవారం విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా నిర్మాత ఎ.గురురాజ్ మాట్లాడుతూ...మన తెలుగులో స్టార్ హీరోలు చిన్న చిత్రాల్లో నటించరు. కానీ మలయాళం, హిందీలో నూతన నటీనటుల చిత్రాల్లో పేరున్న హీరోలు అతిథులుగా నటిస్తారు. సినిమా స్థాయిని పెంచుతారు. అలా మలయాళంలో అంతా కొత్తవాళ్లతో దర్శకుడు గణేష్ రాజ్ రూపొందించిన చిత్రం ఆనందం. ఈ సినిమాలో నివీన్ పూలే అతిథిగా నటించారు. అతి తక్కువ నిర్మాణ వ్యయంతో రూపొందిన ఆనందం...మలయాళంలో ఇరవై కోట్ల రూపాయలు వసూళు చేసింది. అంత ఘన విజయం సాధించిన చిత్రాన్ని అదే పేరుతో తెలుగులోకి తీసుకొస్తున్నాం. ప్రేక్షకులకు ఈ సినిమా మంచి అనుభూతిని పంచుతుంది. ముఖ్యంగా ద్వితీయార్థం సినిమా కొత్త అనుభూతిని అందిస్తుంది. యువతతో పాటు కుటుంబమంతా ఈ సినిమాను ఆస్వాదించవచ్చు. ఆనందం చూస్తున్నవారికి విద్యార్థిగా తమ అనుభవాలు గుర్తొస్తాయి. అన్నారు.



నిర్మాత సంగిశెట్టి దశరథ కన్నుమూత

సినీ నిర్మాత సంగిశెట్టి దశరథ అనారోగ్యంతో గురువారం ఉదయం హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఆయనకు దాదాపు 65 ఏళ్ల వయసు ఉంటుంది. స్థానిక బోయిన్‌పల్లిలో ఆయన నివాసం ఉంటున్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన డయాలసిస్ కూడా చేయించుకుంటున్నారు. దాదాపు ముప్పై ఏళ్లకు పైగా ఆయన తెలుగు సినీరంగంలో ఉంటూ పలు సినిమాలను స్నేహితులతో కలిసి నిర్మించారు. ఇంద్రధనుస్సు, ఆత్మబంధం, టార్గెట్ వంటి పలు సినిమాలు ఆయన తీసిన వాటిలో ఉన్నాయి. తాజాగా విశ్వప్రసాద్ దర్శకత్వంలో నిర్మించిన భార్య చిత్రం విడుదల కావాల్సివుంది. చిన్న చిత్రాల నిర్మాతలకు ఎదరవుతున్న కష్టనష్టాలపై ఆయన ఎన్నోసార్లు స్పందించారు. సినీరంగంలోని అనేక సమస్యలపై జరిగిన పోరాటాల్లో కూడా ఆయన పాల్గొన్నారు. చిన్న సినిమాల విడుదలలో నెలకొన్న థియేటర్ల సమస్యపై తెలుగు చలనచిత్ర పరిరక్షణ సమితి తరపున జరిగిన ఆందోళన కార్యక్రమాల్లో కూడా ఆయన చురుకుగా పాల్గొన్నారు. దశరథ మృతిపట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపాన్ని వ్యక్తంచేస్తూ, వారి కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు.





